RNI No. APTEL/2003/12253

# భావ వీణ

తెలుగు సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Telugu Literary, Culture & Language Study

Vol : 16 Issue No. 7(2) Monthly July 2019 ISSN No. : 2456-4702 Rs. : 15/-

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Approved Journal
No. 42500



## అబ్బూరి ఛాయాదేవి




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

**Journal of Telugu Literary, Culture & Language Study**

(తెలుగు సాహిత్య, సాంస్కృతిక, భాషాధ్యయన పత్రిక)



Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.



**Vol. 16 - Issue. 7(2) - July 2019 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**



## EDITORIAL BOARD

*Chief Editor*
**PITTA SANTHI**
***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,***
**C/o. Dr. Busi Venkataswamy**
Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

## ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
HOD & Research Guide, Dept. of Telugu
PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Ponnama Reddy Kumari Neeraja** M.A., Ph.D.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Puttur, Chittor Dist.

## ASSOCIATE EDITORS

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Dr.V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Asst. Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Dr. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr.D.ESWARA RAO,** M.A.,
Associate Professor, Dept.of English,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr.P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

14. **Dr.K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu, C.R. Reddy College,
West Godavari District. A.P.

15. **Dr. G. Swarnalatha,** M.A., PhD.
Asst. Proffesor, Dept. of Telugu,
Govt. Women's College (A), Guntur.

16. **Dr. V. Naga Rajyalakshmi,** M.A., PhD.
Rt Principal,Govt .Degree College,
Chebrole , Guntur, A.P.

17. **Dr. Guntupalli Gowri,** M.A., PhD.
Dept. of Telugu,
Govt. College for Women, Guntur - 522 002.

18. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
S.S.N. College, Narasaraopet - 522 601.

19. **Dr. K. Pushpamma,** M.A., PhD.
HOD, Dept. of Telugu,
SVRM College,
Nagaram - 522 035.

20. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Andhra University, Visakhapathan.

21. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

22. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, CIIL, Mysore.

23. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

24. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

25. **Dr. M. Prasad,** M.A., M.A.(San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

26. **Dr. V. Triveni**
Head & Assistant Professor,
Dept. of Telugu Studies,
Telangana University, Dichpally, Nizamabad.

**LEGALADVISER**

**Dr. A. GURAVAIAH**, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

**COVER PAGE & PAGE SETTING**

**TENALI PRAKASH**, G.L.S. ENTERPRISES, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar,
Guntur - 522 002. Ph. 94 94 660 509.

# సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత అబ్బూరి ఛాయాదేవి

మధ్య తరగతి కుటుంబాలలోని మహిళలు ఎదుర్కొనే సమస్యల గూర్చి, పురుషాధిక్యతకు లోబడిన స్త్రీల పరిస్థితుల గురించి తన రచనల్లో ప్రస్తావించి, స్త్రీవాద రచయిత్రిగా గుర్తింపు పొందారు ప్రముఖ కథా రచయిత్రి అబ్బూరి ఛాయాదేవి గారు. 1933 అక్టోబరు 13న రాజమహేంద్రవరంలో సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన ఛాయాదేవి గారు 1951-53 మధ్య నిజాం కళాశాల నుండి ఎం.ఎ పట్టా పొందారు. 1953లో కాలేజి మ్యాగజైన్‌లో ప్రచురించిన 'అనుభూతి' వీరి మొదటి కథ. అప్పటి నుండి ఛాయాదేవి రాసిన అనేక రచనల్లో చాలా వరకు మధ్య తరగతి కుటుంబాలలోని మహిళలు సమస్యలు గూర్చి, పురుషాధిక్యతకు లోబడిన స్త్రీల పరిస్థితుల గూర్చి గళం విప్పి, కలాన్ని సంధించారు.

ఆమె రాసిన కొన్ని కథలు హిందీ, తమిళ, మరాఠీ, కన్నడ భాషల్లోకి అనువదించారు. ఆడపిల్లల పెంపకంలోని వివక్షతను "బోన్‌సాయ్ బ్రతుకు" కథ ద్వారా ఎత్తిచూపారు. ఆడపిల్లల్ని బోన్‌సాయ్ చెట్టులా ఎదగనివ్వడం లేదని ఈ కథలో వివరించారు. ఈ కథని 2000 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10వ తరగతి తెలుగు వాచకంలో చేర్చింది. వీరి మరో కథా రచన 'సుఖాంతం'. ఇది 1972లో నేషనల్ బుక్ ట్రస్ట్‌కు చెందిన 'కథా భారతి'లో ప్రచురించబడింది.

ఛాయాదేవి వృత్తిరీత్యా డిప్యూటి లైబ్రేరియన్ అయినప్పటికి వారికున్న సాహితీ రచనా వ్యామోహం, స్త్రీల పట్ల జరుగుతున్న అన్యాయాలు ఆమెను కథా రచయిత్రిని చేసింది. కేవలం కథా రచయిత్రిగానే కాకుండా తెలుగు సాహిత్య విమర్శ కూడా చేశారు అబ్బూరి గారు.

స్త్రీల కొరకే కాకుండా పిల్లల కోసం కూడా రచన చేశారు అబ్బూరి గారు. 'అనగనగా...' అనే జానపద కథల సంపుటిని పిల్లల కోసం వెలువరించారు. 1991లో 'అబ్బూరి ఛాయాదేవి కథలు' పేరుతో సంకలనం వచ్చింది. 1993లో 'మృత్యుంజయ' అనే దీర్ఘ కథ కూడా రాశారు. ఆమె రాసిన కథల్లో 'బోన్‌సాయ్ బ్రతుకు', 'ప్రయాణం సుఖాంతం', 'ఆఖరికి ఐదు నక్షత్రాలు', 'ఉడ్‌రోజ్ కథలు' చాలా ప్రసిద్ధి పొందాయి.

పెళ్లయిన స్త్రీలు ఉద్యోగాలు మానేసి కేవలం భర్త సేవలోనే ఉంటూ, అతని చుట్టూరా తిరుగుతుండే పరిస్థితిని 'ఉపగ్రహం' అన్న కథను రాశారు. స్త్రీలు స్వేచ్ఛనే కాకుండా, వ్యక్తిత్వాలను కూడా చేజార్చుకోవడమనే పరిస్థితి 'సతి', 'ఆయన కీర్తి వెనక' వంటి కథలలో మనకి కన్పిస్తుంది.

1933లో వాసిరెడ్డి రంగనాయకమ్మ సాహిత్య పురస్కారం, 1966లో మృత్యుంజయ పుస్తకానికి ఉత్తమ రచయిత్రిగా, 2000 సంవత్సరంలో కళాసాగర్ పందిరి సాహితీ పురస్కారం, 2005 సంవత్సరంలో 'తనమార్గం' అనే కథా సంకలనానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వంటి ఎన్నో పురస్కారాల్ని అందుకున్న అబ్బూరి ఛాయాదేవి 85 సంవత్సరాల వయస్సులో అనారోగ్యం కారణంగా ఇటీవలే 29-06-2019న తుదిశ్వాస విడిచారు. వారి మరణం సాహితీ లోకానికి తీరని లోటు. వారు తెలుగు జాతికి సదా స్మరణీయులే.

- సంపాదక వర్గం

# Contents (విషయ సూచిక)

| | | | |
|---|---|---|---|
| 1. | 'శ్రీకృష్ణ తులాభారం' నాటకంలో ఆలంకారికత | - ధర్మకారి అశోక్ బాబు | 6 |
| 2. | ప్రాచీన సాహిత్యంలో జానపదకర రూపం - తోలుబొమ్మలాట ప్రసక్తి | - డా॥ అజ్మీరా సిల్మానాయక్ | 15 |
| 3. | నాట్య ముద్ర - యోగ ముద్రల సారూప్యత | - డా॥ యు. హిమబిందు | 18 |
| 4. | నేటి సమాజానికి నిలువుటద్దం-మట్టి మనిషి నవల | - జోగు సంతోష్‌కుమార్ | 24 |
| 5. | సినారె కవిత - మానవత్వ వైశిష్ట్యము | - ఎల్. పద్మజ | 27 |
| 6. | శ్రీ శివభారతం - మానవీయ విలువలు | - కె. లలిత & - డా. యన్. నరసింహులు | 31 |
| 7. | వైష్ణవభక్తి సాహిత్యము-జీవన విధానం మరియు సంస్కృతి | - జె. పద్మమాలిని | 36 |
| 8. | సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి కథల్లో - ఫ్యాక్షనిజమ్ | - పి.వి. రమణారెడ్డి | 39 |
| 9. | ప్రజా జీవనంలో - ప్రకృతి వైద్యం | - సాలి రాజా | 42 |
| 10. | జాతీయోద్యమస్ఫూర్తి - తెలుగు కవయిత్రులు | - డా. సుధాకర్ భట్టు | 48 |
| 11. | ఆధునిక తెలుగు కవిత్వంలో పర్యావరణ స్పృహ | - డా॥ కె.వి.యన్.డి. వరప్రసాద్, | 55 |
| 12. | గురజాడ నాటక విమర్శ | - డా॥ గంగు కిషన్ ప్రసాద్ | 59 |
| 13. | సామెతలు - కంప్యూటర్ విశ్లేషణ | - శ్రీ గణేష్ తొట్టెంపూడి | 65 |
| 14. | భావ, అభ్యుదయ కవిత్వాలలో సి.నా.రె ముద్ర | - డా॥ మృణాళినిరాజ్ (కె.డి.డి. మృణాళిని) | 67 |
| 15. | జానపద కథ - సంస్కృతి - ఆత్మారాధన | - బి. నారాయణ | 71 |
| 16. | మహిళ వివక్షకు మూలం పితృస్వామ్యం | - ఆచార్య కిన్నెర శ్రీదేవి & - వి.అనితా | 77 |
| 17. | "మహీధర రామమోహనరావు నవలా సాహిత్యం - సామాజిక స్పృహ" | - కచ్చళ్ళ బలరామ్ | 84 |
| 18. | హోసూరు తెలుగు కథల్లో జన జీవన పరిణామం - మాండలిక పద ప్రయోగ విధానం - విశ్లేషణ | - మహేంద్ర | 88 |
| 19. | తెలుగులో సంస్కరణోద్యమం - నాటకం | - డా॥. ఎస్. యజ్ఞశేఖర్ | 96 |
| 20. | ఆరుద్ర జీవితం - సినీగేయ ప్రస్థానం | - డా॥ విస్తాలి శంకరరావు | 99 |
| 21. | ఉద్భటారాధ్యచరిత్రలోని 'వాస్తవికత' | - వరిగొండ సునంద | 104 |
| 22. | విశ్వనాథ నవలల్లో యోగ రహస్యాలు | - ఆతుకూరి వేంకటేశ్వర్లు (యోగి) | 109 |
| 23. | ప్రిన్సెస్ యశోధర నాటకం - పరిశీలన | - డా॥ బూసి వెంకటస్వామి | 112 |
| 24. | ధార్మిక కేంద్రంగా కొలనుపాక ఐతిహ్యము ప్రాశస్త్యము | - డా॥. మఠపతి మాంతయ్య | 114 |

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# ముత్తరాజు సుబ్బారావు 'శ్రీకృష్ణ తులాభారం' నాటకంలో ఆలంకారికత

- ధర్మకారి అశోక్ బాబు, జూ॥ లెక్చరర్, తెలుగుశాఖ, ప్రభుత్వ జూ॥ కళాశాల(టౌన్), కర్నూలు.

మానవశరీరానికి భూషణాదులు అలంకారాలై, మరింత సౌందర్యాపాదకాలు ఎలా అవుతాయో అలాగే కావ్య శరీరానికి కూడా అలంకారాలు శోభాస్పదాలవు తాయి. అపరిచిత వస్తువులను పరిచిత వస్తువులతో పోల్చుకొని అవగాహన చేసుకోవడానికి అలంకారాలు పాఠకులకు ఉపయోగపడతాయి. వీటిని దృష్టిలో పెట్టు కొనే అలంకారాలు కావ్యశోభాహేతువులై తప్పక పోషింప బడాలని లాక్షణికులు చెప్పారు. శోభ అంటే సౌందర్యం. సౌందర్యమెప్పుడూ రసానందహేతుకమే. చెప్పదలచుకున్న విషయం పాఠకుని లేదా ప్రేక్షకుని హృదయానికి సూటిగా హత్తుకు పోయేందుకు అలంకారాలు ఉపయోగపడి, నాటక సౌందర్యాన్ని భాసింపజేస్తాయి. కావ్యంలో గాని నాటకంలో గానీ అలంకారాలు సందర్భానుసారంగా ఉంటేనే వాటికి ప్రయోజనం. పనిగట్టుకొని వాడిన అలం కారాలు పనికిమాలినవని ఈసడించుకున్నాడు మహాకవి శ్రీశ్రీ. అయితే మానవుడు ఎంత సామాన్యంగా (సింపుల్) ఉన్నా అంతో ఇంతో కేశసంస్కారం చేసుకోక తప్పదు. దుస్తులు అందంగా వేసుకోక తప్పదు. అందంగా ముస్తాబు కావడమనేది సౌందర్యం కోసమే. మహిళలకు ఆభరణాలు మరీ ఎక్కువైతే గంగిరెద్దుకు, గంగిరావుకు సింగరించినట్లుగా ఉందని వాపోవడం కూడా కద్దు. అది వేరే సంగతి. మాటకు కూడా సౌందర్యం అవసరమే. చమత్కారంగా మాట్లాడటం ఒక కళ. తన మాటలతో అందరినీ ఆకట్టుకుంటాడు- అని అనడం లోకంలో చూస్తూ ఉంటాం.

ఇక కావ్యం, నాటకం అన్న తర్వాత కవులు చమత్కా రంగా సౌందర్యంగానూ, అలంకారయుతంగా రచియించ కుండా ఎలా ఉంటారు! అది కవికి సహజం. అలా చమత్కారంగా వ్రాయకపోతే ఆ కావ్యం లేదా నాటకం చప్పగా ఉంటుంది. అందువల్ల అలంకారాలు పలుకు బళ్ళు, చమత్కార సంభాషణలు నాటకానికి అత్యంత ప్రాముఖ్యం. అదే ప్రాణం కూడా.

ఇక్కడ శ్రీకృష్ణతులాభారంలో కూడా కవి ముత్తురాజు సుబ్బారావుగారు అవసరమైన చోట్ల తగుమాత్రంగా అలంకారాలు పలుకుబళ్ళు, చమత్కార సంభాషణలు రచియించాడు. అవి తెచ్చిపెట్టుకున్నవాటిలాగా కాకుండా సహజంగా ఉన్నాయి.

'శబ్దాలంకారాలు, అర్థాలంకారాలు' అని రెండు రకాలుగా ఉంటాయి. ఈ నాటకంలో మొదట శబ్దాలం కారాలను వివరించుకొని, తర్వాత అర్థాలంకారాలను ప్రయోగించిన తీరు చూద్దాం.

**1. శబ్దాలంకారాలు :**

శబ్దాన్ని ఆశ్రయించుకొని విన్నవెంటనే చెవులకు ఇంపుగా ఉండి పాఠకులను/ శ్రోతలను/ ప్రేక్షకులను ఆకట్టుకునేవి 'శబ్దాలంకారాలు'. శబ్ద ప్రధానమైనది శబ్దాలంకారం.

**1.1. వృత్యను ప్రాసం :**

'ఏక ద్విప్రభృతీనాం తు వ్యంజనానాం భవేత్
పునరుక్తి రసానామ వృత్యానుప్రాస ఇస్యతే'
(ప్రతాపరుద్రీయం)

ఒక పద్యంలో గాని, వాక్యంలో గాని, పాదంలో గాని ఒకే హల్లు పలుమార్లు ఆవృత్తి చెందడం 'వృత్యను ప్రాసాలంకారం'.

అ)'నారదుడ **ఘటన ఘటనా**నమర్థుడు' (ప్ర. అం.ద్వి.రం.)

ఆ) '**వీ**నులు చల్లంబడ **వి**న్నదాక, వనమందు పారిజాతంబుగ కన్నులు
చల్లంబడ **కన్న**దాక నెటు సంతోషింతునో నారదా!' (ప్ర. అం. ద్వి. రం.11)

ఇ) మా గ్రహచారవశంబున కాబోలు సు**రో**పకా**రి**వి సు**రా**పకా**రి** వైతివి (ప్ర.అం.ద్వి.రం.)

ఈ) గర్వభంగమే **నిక్కు**వమంచు నమ్ముమి **నిక్కె**డు వారలు **పొక్క**కుందురే!

ఉ) కన్ను బొడిచి కన్నీటికి **కా**రణమేమని అడిగిన మేమేమని చెప్పగలము ?

అ) లో ఘటన రెండు మార్లు ఆవృత్తి అయింది.

ఆ) లో వీ- ఆవృత్తి అయింది. అదేవిధంగా ద్విత్వ'న' (**న్న**) కారావృత్తి అయింది.

ఇ) లో ఉపకారి, అపకారి అని ఒక్క అక్షరం తేడాతో ఆవృత్తి అయింది.

ఈ) లో ద్విత్వ (**క్క**) క కారావృత్తి మూడుసార్లు అయ్యింది.

ఉ) లో 'క' కారావృత్తి మూడుసార్లు అయింది.

**1.2. ఛేకానుప్రాసం :**

అర్థభేదంతో ఒకే రకమైన హల్లుల జంటలు వ్యవధానం లేకుండా ఆవృత్తి చెందడం 'ఛేకానుప్రాసాలంకారం'.

అ) ఇంద్ర : 'నారదా! మా గ్రహచారవశంబున కాబోలు **సురోపకారివి సురాపకారి** వైతివి (ప్ర. అం. ద్వి.రం.)

ఇక్కడ ఉపకారి, అపకారి అని ఒక్క అక్షరం తేడాతో అర్థం మారిపోయింది. ఒకప్పుడు నారదుడు సురులకు పకారి. ఇప్పుడు సురులకపకారి అని ఇంద్రుడు నిందిస్తున్నాడు. చక్కని చమత్కారం.

ఆ) **నారద : 'కృష్ణుడు భార్యా విధేయుడు గాక భక్త విధేయుండని నిరూపించెద'**. (ప్రం. అం. ద్వి.రం.)

విధేయుడు అని రెండు సార్లు ఆవృత్తి అయింది. మొదటిది భార్యా విధేయుడు, రెండవది భక్త విధేయుడు.

ఇ) **'భక్త వత్సలుడో, భార్యా వత్సలుడో మొన్ననే తెలియలేదా** (ప్ర. అం. ద్వి.రం.)

**1.3. అనుప్రాసలు :**

రసానుగతంగా ప్రకృష్టమైన వర్ణవిన్యాసం అనుప్రాస. అనుప్రాసలు అంటే ప్రాసనియమం వీటికి వర్తిస్తుంది. ప్రాసాక్షర నియమం, ప్రాస పూర్వ నియమం ఉండాలి. అంటే ప్రాసాక్షరం ముందు దీర్ఘముంటే తర్వాతది దీర్ఘమే ఉండాలి. లఘువుంటే లఘువే ఉండాలని భావం.

అ) సత్య : 'శ్రీకృష్ణుడిటు వచ్చిన వచ్చుగాక! వచ్చి **అచ్చిక బుచ్చిక**
**నాలుగు మాటలాడి బేలనగు నన్ను వలలో వైచుకొనుగాక!**" (ద్వి. అం.తృ.రం.)

ఆ) "అన్యకాంతలకైవడి హాయివీడి
**బేల** నీ**కేల యీ లీల జాలి దూల".** (ద్వి. అం. తృ.రం.22)

ఇ) **ఇంద్ర** : "నీ మందహాసచంద్రిక మరలగాంచు భాగ్యమబ్బెను.
ఇక నీ **వంత అంత** మొందె గాదా?

ఈ) **ఈతకు మించిన లోతు** గూడ నుండునా?" (ద్వి.అం. ద్వి.రం.)

(అ) లో వచ్చిన, వచ్చు (ఇ) లో **బేల, ఏల, లీల, జాలి, దూల అని వంత, అంత** అని (ఈ) లో **ఈత - లోతు** అని అనుప్రాసలు ఉన్నాయి, చెప్పవలసిన విషయానికి ఒక తూగు, బరువు వచ్చింది.

**1.4. యమకం :**

ఒకే రకమైన హల్లుల జంట వ్యవధానంతో ప్రయోగించబడి అర్థభేదమున్నట్లయితే అది 'యమకాలంకార' మవుతుంది.

అ) **"ఏణి** వెంటనంటు **ఏణంబు** మౌఢ్యంబు
దూరనేల? యెట్టి ధీరనకును
వెలది వేగుచుక్క ..... (ద్వి. అం. ద్వి.రం. 6.)

మొదటి 'ఏణి' - పదానికి ఆడు ఇర్రి అని, రెండవ 'ఏణంబు' అన్న పదానికి మగ ఇర్రి అని అర్థం.

**1.5. అంత్యాను ప్రాసలు :**

వాక్యాంతంలోగాని, పదాంతంలో గాని, పాదాంతంలో గాని ఒకే పదం లేదా ఒకే అక్షరం పలుమార్లు ఆవృత్తి చెందితే అది అంత్యానుప్రాసాలంకారమవుతుంది.

అ) ''స్వస్త్యస్తు సర్వగీర్వాణ క్షమాభార **భరణ** మానిత భుజా**వరణ!** నీకు
శ్రీరస్తు శరణాగతారతి సంఘాత సంపాలన వ్రతా**చరణ** నీకు
విజయోస్తు ప్రుథుల దోర్వీర్య గర్వోపేత దైత్య విధ్వంసనా **చరణా!** నీకు
మహానీయతాస్తు భామామణీ మానసహరణైక చారుతా**భరణ!** నీకు (ప్ర. అం. ద్వి.రం.7)

**అ)** భ్రమరంబు భ్రమరికి సుమరసంబును జూపి త్రాగించి శేషంబు త్రాగు**చుండు**
మృగము మృగిని జేరి శృంగంబుతో గీరి స్పర్శన సుఖము కన్పఱచు**చుండు**
హంసంబు హంసికి నర్ధభుక్తములగు బిసకాండ ముల తిన నొసగు**చుండు**
కరినోట కరిణి పంకజ రేణుగంధిల నీరంబు కరముతో నించు**చుండు**

ఇలా **(అ)** లో, రణ, రణ అని, **(ఆ)** లో చుండు, చుండు అని అంత్యానుప్రాసలు ఉన్నాయి. ఇలా ఉండడం పద్య సౌందర్యం మరింత భాసిస్తుంది.

## 2. అర్థాలంకారాలు :

అర్థాన్ని ఆశ్రయించుకొని చమత్కారం కలిగించేవి అర్థాలంకారాలు. అర్థప్రధానమైనవి. శబ్దాలంకారాల్లో శబ్దం ప్రధానమైతే ఇక్కడ అర్థం ప్రధానం. శబ్దాలంకారాల్లో నైనా, అర్థాలంకారాల్లోనైనా పద్యానికి గాని, వర్ణించే విషయానికి గాని సొగసు తెప్పించడమే ఉద్దేశం. పాఠకులు లేదా ప్రేక్షకుల హృదయాలకు సూటిగా హత్తుకుపోతాయి.

**2.1. ఉపమాలంకారం :**

**ఉపమాయత్ర సాదృశ్యలక్ష్మీ రుల్లసతి ద్వయోః**

ఉపమేయానికి , ఉపమానానికి - ఈ రెండింటికీ సామ్యరూపమైన సౌందర్యం సహృదయరంజకంగా ఎక్కడ వర్ణితమవుతుందో అక్కడ అది 'ఉపమాలంకార'మవుతుంది.

1.అ.) పుణ్యకవ్రతం చేసి శ్రీకృష్ణుడిని దానమిచ్చి ఆయనెత్తు ధనం బంగారం పెట్టి తూచి మళ్ళీ ఆయనని తనకి మాత్రమే దక్కించుకోవాలన్న సత్యాదేవి సాహసాన్ని చూసి నారదుడిలా అనుకుంటున్నాడు.
''ఏమీ! మూఢ విశ్వాసము! సమగ్రజ్ఞానంబు నుంబోలె
**సంపూర్ణమగు నజ్ఞానంబును నిర్భీతి హేతువుగదా!"**
(ద్వి. అం. తృ.రం.)

ఇక్కడ ఉపమేయం సత్యాదేవి అజ్ఞానం. ఉపమానం సంపూర్ణ జ్ఞానం - రెండింటి మధ్య సామ్యం నిర్భీతి (భయం లేకపోవడం). సమగ్రజ్ఞానం అంటే భయముండటం. బొత్తిగా జ్ఞానం లేకపోయినా కూడా భయముండదు. కాబట్టి పోలిక రెండింటిలోనూ సమానమే అందువల్ల ఇది సృదయరంజకంగా వర్ణితమయింది కాబట్టి ''ఉపమాలంకార''మైనది.

1. ఆ) మరొక ఉదాహరణ. శ్రీకృష్ణుడు భక్తులనెందుకు కష్టాలపాలుజేసి మళ్ళీ రక్షిస్తాడో నారదునికి చెబుతున్నాడు. **"పిల్లల నేడ్పించిన గాని ముద్దు రాని విధమున నాకు ప్రాణుల కష్ట పరంపరల పాలుజేసి పరీక్షించిన దనుక మోక్షమొసగు బుద్ధి జనింపదు."** (తృ.అం.ప్ర.రం.)

ప్రాణుల కష్టాలపరంపరల పాలుజేయడం - ఉపమేయం. పిల్లను నేడ్పించడం ఉపమానం. ముద్దు రావడం, మోక్షమొసగడం సామ్యం ఇది అందమైన భావన.

**2.2. లుప్తోపమాలంకారం :**

ఉపమేయం, ఉపమానం, సమానధర్మం, ఉపమ వాచకం అనే నాలుగింటిలో ఒకదానిని గాని, రెండింటిని గాని, మూడింటినిగాని ప్రయోగించకపోయినట్లయితే 'లుప్తోపమాలంకార' మవుతుంది.

**"అడుగో కృష్ణులవారి నీడ వసంతయ్య వచ్చుచున్నాడు"**. (ద్వి.అం.చ.రం.)

సత్యభామ చెలికత్తె నళిని తనలో అనుకున్న మాటలివి.

మనిషి వెన్నంటి నీడ ఎలా వస్తుందో అలా వసంతయ్య (శ్రీకృష్ణుని చెలికాడు) శ్రీకృష్ణుని వెంట వస్తున్నాడు. అంటే పుర్ణోపమాలంకారమవుతుంది. ''కృష్ణులవారి నీడ వసంతయ్య వచ్చుచున్నాడు'' అని మాత్రమే ఉన్నది. ఇక్కడ 'వలె' అన్న వాచకం లోపించింది కాబట్టి ఇది **'వాచకలుప్తోపమాలాంకార'**మైనది.

### 2.3. అనన్వయాలంకారం :

**ఉపమానోపమేయత్వం యదేకస్యైవ వస్తునః**

ఒకే వస్తువుకు ఉపమానత్వమూ ఉపమేయత్వమూ కూడా కల్పింపబడినట్లయితే అది **'అనన్వయాలంకారం'** అవుతుంది. సాధారణంగా రెండు వస్తువులను గ్రహించి పోల్చడం లోకధర్మం. వర్ణించే వస్తువొకటి. అదే ఉపమేయం. అవర్ణ్యం ఇంకొకటి. అదే ఉపమానం. 'అనన్వయం' అంటే 'అన్వయం కాకుండటం' అనేది శబ్దార్థం. ఉపమేయమైన వస్తువు మరొక వస్తువుతో అన్వయాన్ని పొందకుండటం- ఇక్కడ విశేషం. ఈ విశేషాన్ని బట్టి 'అనన్వయాలంకారం' అన్నపేరు సార్థకమవుతుంది. అనన్వయం అంటే రెండవ వస్తువుతోడి సాదృశ్యాన్ని అంగీకరింపదని తాత్పర్యం. ఉపమేయంగా వర్ణితమైనదే ఉపమానంగా వర్ణితమవుతుంది. వర్ణ్యానికి దేనితోనూ పోలిక కుదరదన్నది ఇక్కడి తాత్పర్యం.

సత్యా శ్రీకృష్ణులు ప్రేమ గొప్పతనాన్ని గురించి మాట్లాడే సందర్భంలో సత్యభామ ''ఈ ప్రణయము మహిమ నిర్వర్ణనీయము'' (వర్ణించడానికి సాధ్యం కానిది) అంటూ ఇలా చెబుతోంది.

తే. సార సంసారభవన సంస్థాపనంబు
మానసిక దుఃఖముల మాన్పు మచ్చు మందు
కొలువగా రాని తరుగని వెలకు రాని
**ప్రేమతోడుత సరిసాటి యేమిగలదు?**
(ద్వి.అం.ద్వి.రం.3)

ప్రేమ అనేది ఈ సంసారంలోని మానసిక దుఃఖాలను మాన్పే మచ్చుమందు. దాన్ని దేనితోనూ కొలువలేము. అది తరుగనిది, వెలలేనిది. అటువంటి ప్రేమకు సరిసాటియైనది ఈ ఇలలో ఏమీ లేదు. ఇలా ప్రేమకు సరిసమాన వస్తువు ఇంకొకటి లేనేలేదు అని చెప్పడంతో ఇది **'అనన్వయాలంకారం'** అయింది. 'ప్రేమ' ఉపమేయం. దానికి ఏ ఉపమానమూ సాటియైనది లేదు అని వర్ణించడంతో దీనికి 'అనన్వయాలంకారం' అన్న పేరు సార్థకమయింది.

### 2.4. రూపకాలంకారం :

**విషయ్యభేద తాద్రూప్య రజ్ఞనం విషయస్య యద్**

ఉపమేయానికి ఉపమానంతోడి అబేధాన్ని గాని, తాద్రూప్యాన్ని గాని వర్ణించినట్లయితే రూపకాలంకారమవుతుంది.

అ) **'ఎంతకాల మిట్లు దుఃఖారణ్యమున నిల్లుగట్టుకొని కాపుమొనర్చెదవు"** (ప్ర. అం.ద్వి.రం.)

ఇంద్రుడు శచీదేవిని ఓదారుస్తూ చెప్పిన మాటలివి. శ్రీకృష్ణుడు సత్యభామతో పాటు వచ్చి దేవలోకంలోని పారిజాతవృక్షాన్ని పెళ్ళగించుకొని ఇంద్రుణ్ని ఓడించి తీసుకుపోయాడు. దానితో శచీదేవి అనునిత్యమూ బాధపడుతున్న విధానాన్ని చూసి ఇంద్రుడు శచీదేవితో అన్న మాటలివి. 'దుఃఖారణ్య' మంటే దుఃఖమనే అరణ్యంలో ఎన్నాళ్ళు ఇలా ఇల్లు కట్టుకొని కాపురం చేస్తావన్నాడు. దుఃఖాన్ని అరణ్యంతో పోల్చాడు. 'దుఃఖారణ్యము' దుఃఖమే 'అరణ్యమన్న అర్థంలో 'దుఃఖారణ్యము' అన్న సమాసం ప్రయుక్తమైనది. దుఃఖంవేరు అరణ్యం వేరు- భిన్నత్వం స్పష్టంగా ఉన్నది. అయినప్పటికీ అరణ్యత్వం ఆరోపం జరుగుతోంది. **'ఆరోపయతి రూపయుక్తం కరోతీతి రూపకమ్'** అన్న నిర్వచనాన్ని బట్టి రూపకం సార్థకమవుతోంది. ఇక్కడ విషయమైన దుఃఖానికి అరణ్యత్వారోపం చేత తాద్రూప్యరూపకమవుతోంది.

ఆ) నారదుడు సత్యవతి ఇంటికి వెళ్ళినప్పుడు ఆమె చింతిస్తూ ఉండడాన్ని చూసి ''నీకేమి తక్కువని

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


నా సాయ మాకాంక్షించెదవు" అన్నాడు. అప్పుడు సత్యవతి ఇలా అంటుంది.

సత్య: ఆర్యా! మీరు చెప్పిన వెన్నియున్నను నేమి ప్రయోజనము? కుసుమకోమలుల జీవన కుసుమములకు ప్రణయమే గదా వృంతము.

నారదా! మీరు చెప్పినవి నాకు ఎన్ని సౌకర్యాలు, ఎన్ని భోగాలు ఉన్నా స్త్రీలు అనే బ్రతుకు పుష్పాలకు ప్రేమయే (పుష్ప) వృంతం (తొటిమ) గదా! అని సత్యభామ అన్నది.

ఇక్కడ స్త్రీలు ఉపమేయం, పుష్పాలు ఉపమానం; నాథుడి ప్రేమ ఉపమేయం, పుష్పవృంతం (తొటిమ) ఉపమానం. ఇక్కడ ఉపమేయాలకు, ఉపమానాలకు అభేదం వర్ణితమయింది కాబట్టి ఇది **'అభేదరూప కాలంకారం'** అయింది.

ఇక్కడ పూబోణుల జీవన కుసుమాలకు ప్రణయమే వృంతం అన్నది సత్యభామ. పుష్పాలకు తొటిమ ఆధారం. అదే విధంగా స్త్రీలకు ప్రేమే మూలం (ఆధారం) అని తాత్పర్యం.

**2.5. ఉల్లేఖాలంకారం :**

బహుభి ర్బహుధోల్లేఖా దేక స్యోల్లేఖ ఇష్యతే

అనేక ధర్మసంయుక్తమైన విషయాన్ని వేరువేరు వ్యక్తులు తమ కిష్టమైన ధర్మాన్ని బట్టి తద్ధర్మ విశిష్టమైన ఉపమానంతో పోల్చి వర్ణించినట్లయితే అది **'ఉల్లేఖా లంకారం'** అవుతుంది.

**ఏకేన బహుధోల్లేఖే ప్యసౌ విషయభేదతః**

ఒక్కడే వేర్వేరు గుణాలను బట్టి ఒక్కనిని వేర్వేరు వ్యక్తులతో అభిన్నునిగా వర్ణించినట్లయితే ఇది కూడా **'ఉల్లేఖాలంకారం'** అవుతుంది.

నారదుడు సత్యాదేవి నుంచి శ్రీకృష్ణుణ్ణి దానంగా తీసుకున్న తర్వాత శ్రీకృష్ణుణ్ణి పురవీధుల్లో పెట్టి అమ్మదలచాడు. యాదవులారా! శ్రీకృష్ణుడు ఎటువంటి వాడో, ఎవరెవరికి ఎలా ఎటువంటివాడుగా ఉంటాడో పలురకాలుగా నారదుడు వర్ణించాడు కాబట్టి ఇది 'ఉల్లేఖాలంకారం' అవుతుంది.

సీ॥ కొలిచెడు వారికి కొంగుబంగారంబు
పతన విహ్వాలులకు పట్టుగొమ్మ
చేమోడ్చు వారికి చేతి చింతామణి
అలసిన వారికి నిలువనీడ
మ్రొక్కెడు వారికి ముంగిట పెన్నిధి
పిలిచెడు వారికి పెరటి సురభి
తపియించువారికి ద్రావంగ నమృతంబు
అర్థించువారికి నమరతరువు
ఆ॥వె॥ వాసుదేవు డంచు పద్మగర్భాదులు
నిత్యమితని పాద నీరజముల
గొల్చుచుందురు గాన కొనగ వెన్దీయక
**ధనము తెచ్చిపోసి కొనుడు కొనుడు.**

(తృ.అం.తృ.రం.19)

శ్రీకృష్ణుడు తనను కొలిచేవారికి కొంగుబంగారంగా ఉంటాడు. క్షోభతో పడిపోయేవారికి పట్టుకొమ్మగా ఉంటాడు. చేతులు మోడ్చి మొక్కేవారికి చింతామణిగా ఉంటాడు. (చింతామణి కోరింది ఇస్తుంది). అలసిపోయిన వారికి నిలువనీడలాగా ఉంటాడు.

తనను మ్రొక్కేవారికి ముంగిట్లోనే ఉన్న పెన్నిధిలాగా ఉంటాడు.

తనను ఎలుగెత్తి పిలిచేవారికి పెరటి కామధేనువులాగా ఉంటాడు. (కామధేనువు కోరింది ఇస్తుంది). దాహమేసిన వారికి త్రాగడానికి అమృతంలాగా ఉంటాడు. ప్రార్థించే వారికి కల్పవృక్షంలాగా ఉంటాడు. (కల్పవృక్షం కోరింది ఇస్తుంది).

ఈ విధంగా వేర్వేరు వ్యక్తులకు వేర్వేరు రకాలుగా కనిపిస్తాడు. కొంతమందికి కొంగుబంగారంగానూ, మరి కొంతమందికి పట్టుకొమ్మగానూ, ఇంకా కొంతమందికి చింతామణిగానూ, మరికొంత మందికి నిలువ నీడలా గానూ, కొందరికి పెన్నిధిలాగానూ, మరికొందరికి కామ ధేనువులాగానూ, కొంతమందికి అమృతంలాగానూ, మరి కొందరికి కల్పవృక్షంలాగానూ కనబడతాడు. ఈ విధంగా వేర్వేరు వ్యక్తులకు వేర్వేరు రకాలుగా వర్ణింపబడ్డాడు కాబట్టి ఇది **'ఉల్లేఖాలంకారం'** అయింది.

### 2.6. సందేహాలంకారం :

**స్యాత్ స్మృతి భ్రాన్తి సన్దేహై స్తదఙ్కాలఙ్కృతి త్రయమ్**

**'అనిశ్చయజ్ఞానం సందేహం'** : సందేహం వల్ల ఏర్పడే అలంకారం **'సందేహా లంకారం'** అవుతుంది.

పుణ్యకవ్రతం చేయదలచి దానికి సత్యాదేవి శ్రీకృష్ణుని అనుమతిని అడుగుతూ "'అందులకొక దానమావశ్యము. దానిని వేడ వెనుదీయుచున్నా"నంటుంది. దానికి కృష్ణుడు "ఏమది? ధనములా? ధాన్యములా? నగలా? హర్మ్య ములా? మణులా?" అని సందేహం వెలిబుచ్చుతాడు (ద్వి. అం.పం. రం.)

సత్యభామకు కావలసినది **ధనములా? ధాన్యములా? నగలా? హర్మ్యములా (మేడలా?), మణులా** అని, సందేహం శ్రీకృష్ణుడు వ్యక్తపరచడంవల్ల ఇది 'సందేహాలంకార' మయినది.

**"దానదాసీజనంబులా? రాజ్యములా?"** (ద్వి. అం.పం.రం.) అని అడగడంలో కూడా సందేహాలం కారముంది.

### 2.7. అసంభవాలంకారం :

అసంభవోర్థ నిష్పత్తే రసంభావ్యత్వ వర్ణనమ్

కార్యోత్పత్తి యొక్క అసంభావ్యత్వాన్ని వర్ణించినట్ల యితే అది **'అసంభవాలంకారం'** అవుతుంది. 'అసంభా వ్యత్వం' అంటే సంభవమని భావింపకపోవడం అని అర్థం. అసంభవమైన కార్యం జరిగి, దాని అసంభావ్యత్వం కూడా పేర్కొనబడినట్లయితే అది 'అసంభవాలంకారం' అవు తుందని తాత్పర్యం.

నారదుడు దేవలోకంనుంచి పారిజాతపుష్పాన్ని తీసు కొని దాన్ని కృష్ణుడికి ఇచ్చినందువల్లనే కదా దాన్ని ఆయన రుక్మిణికి ఇవ్వడమూ, అది సత్యభామకు తెలియడమూ, ఆమె అలక మాన్పడానికి కృష్ణుడు పారిజాత పుష్పమేమిటి, పారిజాతవృక్షాన్నే తెచ్చి నీ పెరటి చెట్టుగా నాటిస్తానని, దేవలోకంలోని నందనవనం నుంచి పారిజాతవృక్షాన్ని కృష్ణుడు సత్యతో కలిసి తీసుకుపోవడమూ జరిగింది. ఈ అవమానాన్ని ఇంద్రుడి భార్య శచీదేవి భరించలేక మిక్కిలి దుఃఖిస్తోంది. దీనికి అంతటికీ కారకుడు నారదుడు కదా! అని శచీదేవి అంటే దానికి బృహస్పతి నారదుడేమీ చేస్తాడు. ఆ ఋషి నిమిత్తమాత్రుడు అంటూ కృష్ణుడి చర్యలు వెనుక ఏమి పరమార్థముందో ఎవ్వరి కెరుక అని ఇలా అన్నాడు.

బృహ : **ఇంద్రాణీ! ఆ మహామహుని చర్య లెవ్వరికేని వేద్యంబులగునా? ఆ విషయ మెట్లున్నను నతడు భక్తవత్సలుండు గాన మనబోటి భక్తుల భక్తికి సంతసింపక పోడు.** (ప్ర.అం.ద్వి.రం.)

ఆ దేవదేవుడైన ఆ శ్రీకృష్ణ పరమాత్ముని చర్యలు ఎవ్వరికైనా ముందుగా తెలుసుకోవడం సాధ్యమవు తుందా! అని భావం. అంటే ఆయన ఏ కారణం చేత ఏ కార్యం చేస్తాడో ముందుగా తెలుసుకోవడం సామాన్యులకు అసంభవమని అర్థం. కార్యమంతా జరిగిన తర్వాత కాని అర్థంకాదు. ముందుగా తెలుసుకోవడం అసంభవం అని చెప్పడం వల్ల ఇది 'అసంభవాలంకారం' అయింది.

### 2.8. లలితాలంకారం :

ప్రస్తుతే వర్ణ్యవాక్యార్థ ప్రతిబింబస్య వర్ణనమ్ లలితం

ప్రస్తుతమునందు వర్ణ్యవాక్యార్థ ప్రతిబింబ వర్ణనం **'లలితాలంకారం'** అవుతుంది. ప్రస్తుతాంశాన్ని తెలుపక, ప్రస్తుతాంశాన్ని వర్ణించే వాక్యార్థానికి ప్రతిబింబం కాదగిన అప్రస్తుత వర్ణనం చేయడం ఇక్కడ జరుగుతుంది.

సత్యాదేవి పుణ్యకవ్రతం చేసిన తర్వాత తన నాథుడైన శ్రీకృష్ణుణ్ణి నారదుడికి దానమిచ్చి, తిరిగి కృష్ణుడి బరువంత ధనకనక వస్తువులతో తులతూచలేపోయింది. నలినీ వసంతకులారా! బ్రాహ్మణులారా మీ మీ నగలను, నాణెములను త్రాసులో వేయండి అని సత్యాదేవి కోరడంతో అందరూ తమ ఆభరణాలను వస్తువులను త్రాసులో వేసినప్పటికీ తూగలేదు. అప్పుడు సత్యాదేవి శ్రీకృష్ణునికి మోకరిల్లి "నాథా నన్ను మీరే రక్షింపవలయును. తప్పు మన్నింపవలయు" అన్నది. అప్పుడు కృష్ణుడిలా అన్నాడు.

కృష్ణు : **సత్యా! మనఃపూర్వకముగా నన్ను దాన మొనర్చి**

**యిప్పు డిట్లాడిననేమి ప్రయోజనము.** (తృ.అం.ద్వి.రం.)

ముందే చెప్పాను కదా! నన్ను తూచే ధనాదులు నీ వద్ద ఉన్నవో లేవో చూసుకొమ్మని ముందుగా హెచ్చరించినా నా మాట **"అలకింపక ప్రవర్తిలి యీగతి నాడె దక్కటా! గతజల సేతుబంధములు కావొకొ కాముక కోటి యోజనల్"** (తృ.అం.ద్వి.రం.9) అన్నాడు కృష్ణుడు.

నీరు పోయిన తర్వాత సేతువును కట్టడం ఎంత నిష్ప్రయోజనమో దానం చేసిన తర్వాత భర్తను తుల తూచలేకపోతున్నానని చింతించడం అంతే వ్యర్థం కదా!

భర్తను దానం చేసి తుతూచలేక చింతించడం ప్రస్తుత విషయం. ప్రస్తుత విషయానికి నీరుపోయిన తర్వాత సేతువు కట్టడం నిష్ప్రయోజనం అన్నది అప్రస్తుత విషయం - ప్రతిబింబం. కాబట్టి ప్రస్తుతమునందు వర్ణ్యవాక్యార్థ ప్రతిబింబవర్ణనం **'లలితాలంకారం'**.

మొత్తం మీద నీరు తొలగిపోయిన తర్వాత సేతువు కట్టడం ఎంత నిష్ఫలమో, భర్తను దానం చేసి, అతని ఎత్తు ధనంతో కాని, ధనేతరంతో కాని తులతూచ లేకపోయి చింతించడం కూడా అంత నిష్ఫలమే అన్నది ఉద్దిష్టాంశం.

### 2.9. రత్నావళి అలంకారం (రత్నావళ్యలంకారం) :

**క్రమికా ప్రకృతార్థానాం న్యాసం రత్నావళిం విదుః**

క్రమబద్ధాలయిన అప్రకృతార్థాల నివేశనం **'రత్నావళి'** అలంకారం అవుతుంది. ప్రసిద్ధమైన అప్రకృతాలను, ప్రసిద్ధమైన క్రమంలో ప్రకృతమునకు అనుకూలంగా వర్ణించినట్లయితే **'రత్నావళి'** అలంకార మేర్పడుతుంది. బంగారు నగలో రత్నాలను ఒక క్రమము ననుసరించి పొదుగడం చేత 'రత్నావళి' అనే ఆభరణం ఏర్పడుతుంది. బంగారం ప్రస్తుతార్థం. రత్నాలు అప్రస్తుతాలు. ప్రస్తుతార్థమునందు అప్రకృతార్థాలను క్రమపద్ధతిలో అమర్చడం ఇక్కడ ఉంటుంది.

తులసీదళంతో తన నాథుణ్ణి - కృష్ణుణ్ణి తులతూచే ముందు భక్తవత్సలుడైన కృష్ణుడి కృప తనపై నిండుగా ఉండాలని రుక్మిణిదేవి ఇలా ప్రార్థిస్తూ స్తుతించింది.

రుక్మిణి :

ఉ॥ సత్త్వ రజస్తమోగుణ వశంబున మూర్తుల మూటి దాల్చి బ్ర
హ్మత్వము నంది లోక నిలయంబుల నెల్లను సృష్టిజేసి, వి
ష్ణుత్వము నంది లోకముల చొక్కపురీతిని నేలు కొంచు రు
ద్రత్వము నంది వానిని హతం బొనరించెద వీవె మాధవా!

సత్త్వం గుణం, రజోగుణం, తమోగుణం అనే మూడు గుణాలతో మూడు మూర్తులను దాల్చి బ్రహ్మరూపాన్ని పొంది లోకాలను సృష్టిజేశాడు; విష్ణురూపాన్ని పొంది లోకాలన్నిటినీ పాలిస్తాడు. శివరూపాన్ని పొంది వాటిని అంతం చేసేవాడివి నీవే. ఈ విధంగా ఆ దేవదేవుడే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల రూపంలో సృష్టి, పాలన, లయం చేస్తాడు. బ్రహ్మ లక్షణం సృష్టించడం, విష్ణులక్షణం పాలించడం, మహేశ్వర (శివుని) లక్షణం లయం చేయడం. ఈ విధంగా ప్రసిద్ధమైన క్రమం ఇక్కడ ఉంది. అప్రకృతములయిన బ్రహ్మ, విష్ణు, మహేశ్వర (రుద్ర) పదాలు క్రమికయై ప్రకృతంతో అన్వయించడం ఇక్కడ ఉంది. త్రిమూర్తులను పేర్కొనేటప్పుడు బ్రహ్మ, విష్ణు మహేశ్వరులని పేర్కొంటాం. ఇదే ప్రసిద్ధ క్రమం. ప్రకృతమైన శ్రీకృష్ణుడితో అన్వయించేటట్లుగా అప్రకృతాలను ప్రసిద్ధక్రమంలో అమరించడం చేత ఇది **రత్నావళ్యలంకారానికి** లక్ష్యమవుతోంది. చంద్రాలోక సమున్మేషంలో జయదేవుడు కూడా ఇలాంటి ఉదాహరణం చూపించాడు. కాకపోతే అక్కడ రాజు ఇక్కడ శ్రీకృష్ణుడు అక్కడా ఇక్కడా బ్రహ్మ విష్ణు మహేశ్వరులే.

### 2.10.లోకోక్త్యలంకారం :

**'లోక ప్రవాదానుకృతి ర్లోకోక్తి రితి కథ్యతే'**

లోక ప్రవాదాన్ని అనుకరించి చెప్పడం 'లోకోక్త్యలంకార'మవుతుంది.

నానుడులు, సామెతలు అనే పేర్లతో ప్రతిభాషలోనూ

కొన్ని పలుకుబళ్ళు ఉంటాయి. వాటి భావం ఆయా పదాల అర్థంవల్ల సిద్ధించే దానికంటే భిన్నంగా ఉంటుంది. అంటే వాచ్యార్థం కంటే అలా లోకవ్యవహారంలో భిన్నంగా ఉంటుంది. 'జిగిదేరి' రూఢిని సంపాదించుకున్న పలుకుబడిని అనుసరించడం జరిగినట్లయితే అది 'లోకోక్తి' అన్న అలంకారమవుతుంది.

అ) సత్య : **(నళినితో) ఈ ప్రేమమాహాత్మ్యమేమో గాని శ్రీకృష్ణుండొరుల యెడ నిసుమంత అనురాగము జూపినను నా ప్రాణములు లేచిపోవునట్లుండు, నిలువు నీరైపోవునట్లుండు.** (ద్వి. అం.తృ.రం.)

ఇక్కడ 'ప్రాణములు లేచిపోవునట్లుండు' అన్న పలుకుబడి, నిలువు 'నీరైపోవునట్లుండు' అన్న పలుకబడి - ఈ రెండూ లోకరూఢిని పొందిన మాటలను అనుకరించడంవల్ల ఇది 'లోకోక్త్యలంకార' మయింది. ఇలాగే 'వెన్నతో పెట్టిన విద్య, తెలివి తెల్లవారు, కొంపమీదికి వచ్చు, ఎత్తినకాలు దించకుండు ' మొదలైనవి కూడా లోకోక్తులే. ఇంకా ఇలాంటి అనేక పలుకుబళ్ళను నుడికారాల కింద చూడవచ్చు.

ఆ)**1.** ఈతకు మించిన లోతు కూడ ఉండునా? (ద్వి.అం.ద్వి.రం.)

2. తాన మాడబోయిన తీర్థమెదురయ్యె (ద్వి.అం. ద్వి.రం.)
3. బెల్లము కొట్టిన ఱాయివలె నూరకుండెద వేమి? (తృ.అం.తృ.రం.)
4. వెన్నెల గొడుగుబట్టువారుందురా? (ద్వి.అం. ద్వి.రం.)

పై చూపిన నాలుగు ఉదాహరణలు సామెతలు.

ఎండకు గొడుగు పట్టుకోవచ్చు కాని, వెన్నెలలో కూడా గొడుగు పట్టేరకం అన్నారంటే అనవసరంగా బడాయి పడుతున్నారని భావం. ఇలాంటి సామెతల వెనుక అంతరార్థం దాగి ఉంటుంది. ఇలాంటి లోకరూడి పొందిన సామెతలను అనుకరించడం చేతనే ఇది **'లోకోక్త్యలంకారానికి'** సార్థకమవుతోంది.

## 2.11. ఉదాత్తాలంకారం :

'ఉదాత్తమృద్ధిశ్చరితం శ్లాఘ్యం వాన్యోపలక్షణమ్'

సమృద్ధిని గాని, అన్యోపలక్షణమైన శ్లాఘ్యచరితాన్ని గాని వర్ణించినట్లయితే అది **'ఉదాత్తాలంకారం'** అవుతుంది. అన్యోపలక్షణమని అంటే వర్ణ్యానికి అంగభూతమైనదని భావం. వర్ణించవలసిన విషయానికి విశిష్టతను గాని, వర్ణ్యాంగపు శ్లాఘ్య చరితను గాని వర్ణించడం కూడా వర్ణ్యానికి ఉత్కర్ష కలుగుతుంది. **"ఉత్కర్షేణాధీయతే గృహ్యతే స్మేత్యుదాత్తమ్"** ఉత్కర్ష చేత గ్రహించబడినదిరుగుతుంది. అంగపు శ్లాఘ్య చరిత వర్ణనం వల్ల వర్ణ్యపు ఉత్కర్షను గ్రహించడం జరుగుతుంది. ఈ రెండుచోట్లా ఉన్నది ఉత్కర్షచేత గ్రహించడమే కాబట్టి దీనికి **'ఉదాత్తమన్న'** పేరు సార్థకమవుతుంది.

దుఃఖంలో ఉన్న సత్యభామను నారదుడు పలుకరిస్తూ ఎంతో శ్లాఘ్యచరిత గలిగిన సత్యాదేవి కేమిటి? ఈ దుఃఖమేమిటీ అని నారదుడు సత్యాదేవి సమృద్ధిని, శ్లాఘ్యచరితను ఇలా వర్ణిస్తున్నాడు.

సీ॥ సూర్యాన్వయాంబోధి శుభ్రాంశుడైన సత్రాజిత్తు
నింట నుద్భవము గాంచి
సౌందర్య సౌశీల్య సౌభాగ్యవతులలో రూపరేఖాదుల
నేవు మీరి
జపతపోనుష్ఠాన సంధానముననైన చిక్కని శ్రీకృష్ణు
చెట్టబట్టి
సేవలందుటె కాని సేవించుటెఱుగని సీమంతినుల
చేత సేవలంది

తే॥ ధన్యురాంధ్రను నెల్లర ధన్యవయ్యు
నెప్పుడానందవారాసి దోప్పదోగ
అన్యకాంతల కైవడి హాయి వీడి
బేల నీకేల యీ లీల జాలి దూల (ద్వి.అం.తృ.రం.)

సూర్యవంశస్థుడైనటువంటి, కీర్తిమంతుడైనటువంటి సత్రాజిత్తుని ఇంటపుట్టి; సౌందర్యంలోనూ, సౌశీల్యంలోనూ, సౌభాగ్యవంతులలోనూ రూపురేఖాదులలోనూ వన్నెమీరి; జపతపాదుల చేతగాని, అనుష్ఠానములచేత గాని, ఎన్నో నోములచేతగాని, ఎన్నో వ్రతాలచేతగాని

లభ్యం కాని శ్రీకృష్ణుణ్ణి భర్తగా చేపట్టి; సేవలందుకోవడమే గాని, సేవించడమే తెలియని ముత్తయిదువలచేత సేవలందుకొని; ధన్యురాంద్రలలోకెల్లా ధన్యురాలవై; ఎల్లప్పుడూ ఆనందసముద్రంలో తేలియాడే నీవు (సత్యాదేవి) అన్యకాంతల మాదిరిగా సుఖం వీడి ఈ రీతిగా ఈ బేలతనం ఎందుకమ్మా! అని నారదుడు సత్య భామను అడిగాడు.

గొప్పవారివంశంలో పుట్టావు; సౌందర్యంలోనూ, సౌశీల్యంలోనూ, సౌభాగ్యంలోనూ ఇలా అన్నిటిలోనూ సత్యాదేవియే మిన్న. ఎంతో కష్టపడి తపస్సు చేస్తే గాని దొరకని శ్రీకృష్ణుణ్ని భర్తగా సులభంగా ఆమె పొందింది. ఇలా ఆమె గుణగణాలు, చరిత్ర మొదలైనవన్నీ ఉత్కృష్టంగానూ, ఉదాత్తంగానూ, వర్ణింపబడడం చేత ఇది **'ఉదాత్తాలంకారమై'** అలరారుతోంది.

❀ ❀ ❀

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# ప్రాచీన సాహిత్యంలో జానపదకర రూపం - తోలుబొమ్మలాట ప్రసక్తి

- డా॥ అజ్మీరా సిల్మానాయక్, ప్రధానాచార్యులు, తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాల, తిలక్ రోడ్డు, హైదరాబాద్.

మన సంస్కృతి, సంప్రదాయం, వారసత్వాలకు ప్రతీకలు జనపద కళారూపాలు. ఏదిఏమైనా సమాజంలో సంభవించే మార్పులకు అనుగుణంగా జానపద కళా రూపాలను జానపద విజ్ఞాన శాస్త్రవేత్తలు క్రొత్తగా అభివృద్ధి చేశారు. ఈనాడు వాటి ప్రదర్శనా విధానంలో వారు చేపట్టిన మార్పులతోపాటుగా, సాంస్కృతిక వాహికలను కూడా స్వీకరించే వీలు ఏర్పడుతుంది. భారతదేశంలోని ఒకనాటి రాచరికపు సైన్యపు కవాతు, ఆంగ్లేయులు భారతదేవాన్ని హస్తగతం చేసుకున్నాక అత్యంత ఆధునిక యుద్ధ సామగ్రి ఆచరణలోనికి వచ్చిన తరువాత కత్తిసాము, కర్రసాము లాంటి అతి ప్రాచీన యుద్ధ పద్ధతులు వదలివేశారు. ఇలా కుల, మత, రాజకీయ, చారిత్రక సామాజిక సంప్రదాయ ప్రక్రియలు ఉల్లాస కళారూపాలుగా రూపొందించాడు. ఆంధ్రదేశంలో జానపద కళారూపాలుగా ప్రసిద్ధి పొందాయి. ఈ జానపద కళారూపాలలో ప్రసిద్ధి చెందిన గొప్ప కళారూపం 'తోలు బొమ్మలాట'. చరిత్ర నేపథ్యాన్ని తెలుసుకుందాం.

జానపద కళా రూపాలలో తోలుబొమ్మలాటకున్న ఖ్యాతి మరే కళకు లేదు. ఆంధ్రదేశంలో ఆబాలగోపాలాన్ని ఆనందింపచేస్తున్న అనేక కళారూపాలతోపాటు దీర్ఘకాలం దివ్యంగా వర్ధిల్లిన, వర్ధిల్లుతున్న కళారూపం 'తోలు బొమ్మలాట'.

అసలు మానవజాతి ఆవిర్భవాన్ని గురించి కొంచెం ఆలోచించినట్లయితే మనిషి మాట్లాడటం నేర్చుకున్న తర్వాత తన నోటి వెంట పాటను, తన చేతి మీదుగా చిత్రాల్ని బయటకు తీసి ఉంటాడని చెప్పవచ్చు.

సంగీతం, సాహిత్యం, చిత్రకళ, నాట్యం, శిల్ప కళలు అనబడే మొదలైన లలిత కళల్లో ఒక శిల్పకళ తప్ప మిగిలిన నాల్గు కళల్ని సమాహారంగా కలుపుకుని ఇముడ్చుకుంది బొమ్మలాట. రస విషయానికి వస్తే మన ప్రధాన కావ్యరసాలైన శృంగారం, 'వీరం'లతో పాటుగా 'హాస్యరసం' కూడా మంచి స్థితిలో ప్రేక్షకుల్ని కడుపుబ్బ నవ్విస్తుంది.

ఇక తోలుబొమ్మలాట కళారూపం విశిష్టత గురించి చెప్పాలంటే - ఆ బొమ్మల్ని తయారు చేసే వారు మంచి చిత్రకారులై ఉండాలి. ఆ చిత్రకారులు, ప్రదర్శకులూ, వాచికం చెప్పేవారు అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారై ఉండటమే విశిష్టత. అసలు జానపదుల నేపథ్యమే ఉమ్మడి కుటుంబ ప్రాతిపదికత. ఈ కుటుంబ సభ్యులందరూ ఎప్పుడు ఏ బొమ్మలు అవసరమనుకుంటే అప్పుడు వాటిని తయారు చేస్తారు.

మేక, జింక, దుప్పి చర్మాలతో ఈ బొమ్మలు తయారవుతాయి. బొమ్మల తయారీలో పాత్రలకనుగుణంగా తోలు మారుతుంది. ఉదా॥ 'రాముడు, కృష్ణుడు, విష్ణువు, ఇంద్రుడు, శివుడు; అలానే 'సీత, ద్రౌపది, సావిత్రి మొదలైన స్త్రీ పాత్రలకు సైతం ఇదే నియమాన్ని పాటిస్తారు.

పై బొమ్మలు తోలుతో తయారు చేయాలంటే ముందు జంతు చర్మాన్ని సేకరించాలి. ఆ తర్వాత దాన్ని శుద్ధి చేసి, దుర్వాసనను పోగొట్టి, ఆ తర్వాత వాటి మీద చక్కని బొమ్మల్ని దిద్దాలి. ఒక చిన్న తప్పు చేస్తే చర్మం అంతా వ్యర్థం అవుతుంది. 'శిల్పి'కి రాయి ఎలాంటిదో, తోలు బొమ్మల కళాకారునికి చర్మం అలాంటిది. గీతలు గీయడమే కాక వాటిని సక్రమంగా కత్తిరించి, రంగులు అద్ది ఆరబెట్టడం వల్ల వాటిల్లో జీవకళ ఉట్టిపడుతుంది.

బొమ్మల ఆటగాళ్ళలో పెద్దవాళ్ళు పురుష పాత్రల్ని - పెద్దవాళ్ళయిన స్త్రీలు, స్త్రీ పాత్రల్ని పోషిస్తారు. స్త్రీ

పురుషులు బాగా పాటలు పాడటం వచ్చి ఉండాలి. చిన్న పిల్లలు సైతం బాల బాలికల పాత్రలు పోషిస్తారు.

ఈ విధంగా ఈనాడు ప్రచారంలో ఉన్న ఈ తోలు బొమ్మలాటల్ని గురించి తెలుగు సాహిత్యంలో ఆదికాలం లోనే కవులు తమతమ గ్రంథాలలో చక్కగా వర్ణించారు. అవి..

- 'పండితారాధ్య చరిత్ర'లో పాల్కురికి సోమనాధుడు 'తోలుబొమ్మలాట'ను వర్ణించాడు. శివరాత్రి మహోత్సవాలలో భాగంగా శ్రీశైలంలో ఈ తోలు బొమ్మలాట జరిగినట్లు ఇలా వర్ణించాడు.
- 'భారతాది కథల జీర మఱుగుల నారంగ బొమ్మ లాడించువారు'...
- దీనికంటే ముందే మహాభారతం విరాటపర్వంలో తోలు బొమ్మలాటను గురించి వివరించడం జరి గింది.
- పల్నాటి వీర చరిత్రలో శ్రీనాథుడు, ఉత్తర హరి వంశంలో నాచన సోమన బొమ్మలాటను గురించి వివరించాడు.
- "ప్రతిమలాడగ బట్టిన యట్లు" - ఉత్తర హరివంశం.
- సురవరం ప్రతాపరెడ్డి గారు తాను వ్రాసిన ఆంధ్రుల సాంఘిక చరిత్రలో ఇలా వివరించారు.
- "బొమ్మలాటల వాళ్ళు గోన బుద్ధారెడ్డి గారి రామాయణంలోని ద్విపదుల్ని పాడేవారు" - ఈ విధంగా భాస్కర శతకంలో చెప్పబడింది.
- అంతేకాదు అసలు "మానవ జీవితమే తోలు బొమ్మలాట"యని దానిని ఆడించేది భగవంతుడ"ని అంగీకరిస్తారు. తెలుగువారు నాటికీ, నేటికీ, ఏనాటికీ
- చాగంటి శేషయ్య గారు బొమ్మలాటల వాళ్ళను గురించి ఒక శాసనాన్ని కూడా వెలువరించారు.
- క్రీ.శ. 1208లో బొమ్మలాట సూత్రధారి 'బొమలయ' అనే అతనికి భూదానం చేసినట్లు శాసనం ఉంది.
- ఇంకా వరంగల్ జిల్లాలోని గూడూరు శాసనాన్ని వ్రాసింది ఒక బొమ్మలాట సూత్రధారేనని, ఇది తెలుగు శాసనమని 'డా॥ మిక్కిలినేని' పేర్కొన్నారు. తోలు బొమ్మలాటలు ఆడేవారు ఎక్కువభాగం మహారాష్ట్ర వాళ్ళేనని వాళ్ళని ఆరె కాపులంటారని వీరు దేశ విదేశాలు తిరిగి వివిధ భాషల్ని నేర్చు కున్నారని ఆయన చెప్పారు.

వీళ్ళతోపాటు మైసూరు ప్రాంతం వారైన వూరు జంగాలు, బొందాలు అక్కడి సరిహద్దు ప్రాంతం వారైన కుతుబు వారు, మధుర తంజావూరు ప్రాంతాలలోని కుత్తాడీలు - వీరు నట్టువ జాతివారు బళ్ళారి జిల్లాలోని బలిజలు, విశాఖ జిల్లాలోని ఈటె - బొందేలి తెగవాళ్ళు, గోదావరి ప్రాంతం వారైన గొల్లలూ, జంగాలు -ఇలా ఎంతోమంది ఉన్నారని 'మిక్కిలినేని' వారి అభిప్రాయం.

తోలు బొమ్మలాట వాళ్ళు వాడుకునే సాహిత్యం ఎక్కడ నుండి పుట్టింది? అనే ప్రశ్నకు సమాధానం దొరకటం కష్టం. మహాభారత, రామాయణ తెలుగు కావ్యాలతోబాటు వాళ్ళ యక్షగానాలను కూడా ఉపయోగించు కుంటారు. దీనికొక ఉదాహరణగా క్రీ.శ. 1850 ప్రాంతాల్లో గంజాం జిల్లా గుజ్జువాడ గ్రామంలో నివసించే మరింగంటి భట్టరం రామానుజాచార్యులు రాసిన 'శ్రీరామ నాటకం' చెప్పొచ్చు. ఇది బొమ్మలాటగా మంచిపేరు సంపాదించు కుంది. ఇందులో లక్ష్మణ మూర్ఛ ప్రధానమైన కథ. దీనికి రచయిత చాలా పాటల్ని, పద్యాల్ని వ్రాస్తే వాటికి దరువుల్ని వాడి బొమ్మలాట వారు వాడుకొనేవారని మిక్కిలినేని గారి అభిప్రాయం. ఈ గ్రంథానికి సంబంధించిన తాళపత్ర ప్రతి చెన్నపురి ప్రాచ్యలిఖిత భాండాగారంలో లభిస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు. తోలు బొమ్మలాటల్లో కన్పించే 'జుట్టు పోలిగాడు' లాంటి పాత్రలు 'బాణాసుర నాటకం'లో ఉన్నాయి. దీనిని క్రీ.శ. 1893లో రచయిత కోటి వెంకటప్పయ్యశాస్త్రి రచించారు. ఆయన పాతపట్నం గ్రామ వాస్తవ్యులు ఇది పర్లాకిమిడి దగ్గర ఉంది. ఇలా 1) లొట్టకిత్తడు, 2) రత్నాల పోలిగాడు అనే అనేక హాస్య పాత్రలనేకం ఉన్నాయి.

ఒకప్పుడు తెలుగు జాతి జానపద విజ్ఞానానికి

ఆయువు పట్టులా విలసిల్లిన తోలు బొమ్మలాటల్ని ప్రజలెంతో ఆదరించారు. ఆనందించారు. కానీ నేడు ప్రపంచీకరణ, నాగరీకరణ, సాంకేతిక వికృత అభివృద్ధి జరిగి ప్రజా కాలక్షేపాల సంస్కృతిని ఛిన్నాభిన్నం చేస్తున్నది. కనుమరుగవుతున్న తోలు బొమ్మలాటల్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించాలి. అందుకు విరివిగా సాహితీ జానపద కళలపై విరివిగా అనేక రచనలు చేసి, తద్వారా ప్రజానీకారిని స్ఫూర్తి సందేశాలని అందించ గలగాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం! ఎందుకంటే ఈ తోలు బొమ్మలాటల వలన ఛాయా నాటికలు, ఈత బొమ్మలు మొదలైన ఎన్నో రకాల బొమ్మలాటలు ఉద్భవించాయి. 'ఒక్క మాటలో చెప్పాలంటే ఈరోజు ప్రేక్షకుడు చాలా ఆనందిస్తున్న అన్ని రకాల దృశ్యకళలకు మూలం తోలు బొమ్మలాటేనేమో?

**ఆధార గ్రంథాలు :**

1. తెలుగువారి జానపద కళారూపాలు - మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి.
2. జానపద కళలు - దృశ్య విధానం - కృష్ణమూర్తి రాంభట్ల.
3. తెలుగు నాటకరంగం - జానపద కళారూపాలు - చిట్టినేని శివకోటేశ్వరరావు.

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# నాట్య ముద్ర - యోగ ముద్రల సారూప్యత

- డా॥ యు. హిమబిందు, సహాయ ఆచార్యులు, సంగీత లలిత కళల శాఖ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

శ్లో : కంఠే నా--లంబయే ద్గీతం హస్తే నార్థం ప్రదర్శయేత్।
చక్షుర్భ్యాం దర్శయేద్భావం పాదాభ్యాం తాల మాచరేత్ ॥
యతో హస్త స్తతో దృష్టిః యతో దృష్టి స్తతో మనః।
యతో మన స్తతో భావో యతో భావా స్తతో రసః ॥

**భావము :** నర్తకి గీతాన్ని కంఠంతో ఆలాపిస్తూ, అర్థాన్ని హస్తాలతో ప్రదర్శిస్తూ, భావాలను కన్నులతో ప్రదర్శిస్తూ, తాళాన్ని పాదాలతో పాటించవలెను. ఆ నర్తకి యొక్క హస్తం ఏ స్థానంలో ఉన్నదో, దృష్టి తదనుగుణంగా ఉండవలెను. దృష్టి ఎక్కడ ఉన్నదో ఆమె మనస్సు అక్కడ లగ్నం కావలెను. మనస్సు ఎక్కడ లగ్నమైనదో తదను గుణంగా భావం వ్యక్తం కావలెను. భావం ఎక్కడ సువ్యక్తమవుతుందో అక్కడ రసం తప్పక నిష్పన్నమవు తుంది.

ఈ శ్లోకమే నాట్యంలోని హస్త ముద్రల ప్రాశస్త్యాన్ని తెలియజేస్తుంది. మనం ఏ పని చేయాలన్న చేయి ఉప యోగించే చేస్తాం. సంస్కృతంలో 'హస్త' అని దానినే తెలుగులో చేయి అని అర్థము.

నృత్యం ప్రధానంగా హస్తాభినయం పైన ఎలా ఆధార పడి ఉందో అలాగే యోగముద్రలపైన ఆధారితమై యున్నది. భారతీయ సంప్రదాయ నృత్యాలైన భరత నాట్యం, కూచిపూచి, ఒడిస్సీ, మణిపూరి, కథక్, కథాకళి, మోహినీ అట్టం, సత్రియ వంటి నృత్య విధానాలలో శరీర భాష మూలస్తంభం.

భావాన్ని ప్రకటించటానికి కళ్లు, ముఖం, హస్తాలు, తదితర అంగాలను వినియోగిస్తారు. చేతివేళ్ళ అమరిక, అరచేతిని పట్టుకునే విధానం వంటి వానిని పూర్వం 'అక్షర ముష్టిక' అని పిలిచేవారు. సంప్రదాయ నృత్యకారుల హస్తాభినయం మరియే ఇతర నాట్యంలో చూడలేం.

నృత్యానికి, యోగాకు అతి సన్నిహిత సంబంధం ఉంది. హస్తముద్రలు ఆసనాలలో సారూప్యత కన్పిస్తుంది.

పరమశివుడు పార్వతీదేవికి నాట్యశాస్త్రం యోగశాస్త్రం ప్రత్యక్షంగా నేర్పినాడని స్వాత్మారామ యోగి, ఘేరండ మహర్షి తమ యోగ గ్రంథాలలో వివరించారు. 84 లక్షల జీవరాశుల ఆధారంగా యోగాసనాలు, నాట్యపు కదలికలు రూపొందాయి.

ఐతే నాట్యంలో వేలాది హస్తముద్రలను అత్యంత ఆకర్షణీయంగా, సుందరంగా, కోమలంగా, ముఖభావా లకు, పదభావాలకు అనుగుణంగా ప్రదర్శిస్తారు. నాట్యంలో ఒక్కొక్క ముద్ర కొన్ని క్షణాలకు మించి ప్రదర్శింపబడదు. అభినయంలో భాగంగా సంకేతాలను ప్రదర్శిస్తాయి ఈ ముద్రలు.

## యోగ ముద్రలు :

సృష్టిలో మానవ శరీర నిర్మాణం అత్యంత నిర్ధిష్టమైనది విశిష్టమైంది. కాళ్ళు, చేతివేళ్ళు వాటి చివరలు (Nerve Endings) ప్రత్యేక లక్షణాలతో వుంటాయి.

వేళ్ళు, చేతులూ శరీరంలోని కీలక నియంత్రణ వ్యవస్థలో అనుసంధానమై ఉంటాయి. అవి జ్ఞానేంద్రియా లతోను, కర్మేంద్రియాలతోను, పంచ ప్రాణాలతోను, ఉప ప్రాణాలతోను, షట్చక్రాలతోను అనుసంధానింపబడి ఉంటాయి. వీటిలోని అసమతుల్యం, అనుసంధాన లోపం వల్లనే శారీరక రుగ్మతలు, మానసిక ఆందోళనలు కలిగి వ్యాధులబారిన పడటం జరుగుతుంది. దీనినే ఆది-వ్యాధి అంటాం. ఒక పద్ధతి ప్రకారం వేసే ఒక ముద్ర శరీరంలోని సమతుల్యతను, మానసిక స్థిరత్వాన్ని పునరుద్ధ రిస్తాయి. భావోద్వేగాలలో సమతుల్యతను నిర్మించి ఆధ్యా త్మిక వికాసాన్ని కలిగిస్తుంది.

ముద్రలు శరీరం మనస్సుల సమన్వయానికి ఉప కరిస్తాయి. ముద్రలో ఉన్నప్పుడు శరీరంలోని నాడీ వ్యవస్థ ద్వారా మెదడు చైతన్యవంతమై మనస్సుపై దాని ప్రభావం

ఉంటుంది. సృష్టిలోని వాతావరణంలో పంచభూతాలున్నాయి. గాలి, నీరు, వాయువు, ఆకాశం, అగ్ని వీటి తత్వాలే మన శరీరంలో ఉన్నాయి. చేతి వేళ్ళు పంచభూతాల తత్వాలను కలిగి ఉంటాయి.

| వేలు | తత్వం | సంబంధం |
|---|---|---|
| బొటనవేలు | అగ్నితత్వం | శరీర ఉష్ణానికి సంబంధించినపని జీర్ణక్రియ |
| చూపుడువేలు | వాయుతత్వం | కదలికకు సంబంధించిన గాలి, ఆక్సీజన్, కార్బన్‌డై ఆక్సైడ్ |
| మధ్యవేలు | ఆకాశతత్వం | అవయవాలు, కీళ్ళ మధ్య నున్న ఖాళీ, చెవి, ధ్వనికి సంబంధించినవి |
| ఉంగరపు వేలు | పృథ్వితత్వం | స్థిరత్వం, కండరాలు, టిష్యూలు, కణాలు, ఎముకలు |
| చిటికెన వేలు | జలతత్వం | శరీరంలోని 70% ద్రవ పదార్థాలు, రక్తం, నీరు, ప్లాస్మా, ఫ్లూయిడ్స్ |

నాట్యంలో సంయుత, అసంయుత ముద్రలు ఏ విధంగానైతే ఉన్నాయో అలాగే యోగాలో ప్రాణముద్రలు, మనో ముద్రలు, బంధాలు అని అనేకం వున్నాయి. యోగ శాస్త్రంలోని మనో ముద్రలు, బంధాలు ఎక్కువసేపు నిశ్చలంగా కళ్ళు మూసుకొని ముద్రపైన దేహంపైన దృష్టి పెట్టాల్సి ఉంటుంది. కొన్ని ముద్రలను శ్వాసతో అనుసంధానం చేసి కుంభక, శూన్యతలతో చేయాల్సి వస్తుంది. ముద్రలు వ్యాధులను నివారించ టానికి, ఆరోగ్యంగా జీవించటానికి వినియోగిస్తారు.

**యోగాలో హస్తముల పేర్లు :**

| నాట్యముద్ర | యోగా ముద్ర |
|---|---|
| మమూర | పృథ్వీముద్ర, సూర్యముద్ర(అగ్నిముద్ర) |
| అరాలము | జ్ఞానముద్ర |
| ముష్ఠి | ముష్ఠి |
| శిఖరము | మేరుదండ |
| కటకాముఖము | సంవృద్ధిముద్ర (కువేరముద్ర), వ్యానముద్ర |
| సూచీ | శ్వాసకోశముద్ర లంగి, బ్రాంకియల్‌ముద్ర |
| సింహ ముఖము | మృగీముద్ర, అపానముద్ర |
| భ్రమరము | భ్రమరముద్ర |
| త్రిశూలము | జలముద్ర, వరుణముద్ర, ఇంద్రజాలముద్ర |

**నాట్యముద్రలు :**

**మయూరము :** కర్తరీ ముఖ హస్తంలోని అనామికా, అంగుష్ఠాల చివరలు సంశ్లిష్టాలు, తక్కిన వేళ్ళు ప్రసారితాలు అయితే అది 'మయూర హస్తం' నెమలి ముఖం, తీగె, పక్షి, కక్కటం, ముంగురులు సరిదిద్దటం లేదా పైకి తోయటం, లలాటం, తిలకం, కన్నీరు గోటితో విదిలించటం, శాస్త్ర చర్చ, ప్రసిద్ధ విషయం. ఈ అర్థాలను అభినయించటంలో మయూర హస్తం వినియోగపడుతుంది.

**అరాలము :** పతాక హస్తంలోని తర్జనిని వంచితే

అరాల హస్తం ఏర్పడుతుంది.
విషం, అమృతం మొదలైనవి తాగటం, ప్రచండంగా వీచే గాలి వీటిని ప్రదర్శిం చటంలో అరాల హస్తం ప్రయుక్తమవు తుంది.

**ముష్ఠి :** నాలుగు వేళ్ళు దగ్గరకు చేర్చి, అరచేతి లోనికి వంచి, వాటిపై బొటనవేలు చేర్చితే, అది 'ముష్ఠి హస్తం' అవుతుంది.
ధృడత్వం, వస్తువులు మొదలగు వాటిని పట్టుకోవటం మల్లయుద్ధం. వీటిని అభినయించటంలో ముష్ఠి హస్తం ఉప యోగపడుతుంది.

**శిఖరము :** ముష్ఠి హస్తంలోని అంగుష్ఠం పైకి ఎత్త బడితే శిఖరహస్తం ఏర్పడుతుంది.
మన్మథుడు, ధనుస్సు, స్తంభం, నిశ్చయం, పితృ తర్పణం పెదవి, దంతం, ప్రశ్నించటం, లింగం, అంగం లేదు అనేమాట, జ్ఞప్తికి తెచ్చుకొనుట, కౌగిలించుకొనటం, భర్త, శక్తితోమరము లను ప్రయోగించటం, ఘంటానాదం, పిండి చేయడం ఈ అర్థాలను అభి నయించటంలో శిఖర హస్తం ప్రయుక్త మవుతుంది.

**కటకాముఖం :** కపిత్థ హస్తమందలి తర్జని చివర బొటన వేలితో నడిమి వేలితో కలిస్తే, అది కటకాముఖ హస్తం అవుతుందని భరత వేదం కీర్తిస్తున్నది.
పూవులు కోయటం, ముత్యాల దండలు, పూలదండలు ధరించటం, వాటి మధ్యభాగమును లేదా బాణ మును మెల్లగా లాగటం, తమలపాకు మడుపు లందివ్వటం, కస్తూరి మొద లగు వస్తువులను మెదపటం, గంధాదు లను పూయటం, మాట, చూపు - ఈ అర్థములందు కటకాముఖ హస్తం వినియోగపడుతుంది.

**సూచీ :** కటకాముఖహస్తమందలి తర్జనిపైకి ప్రసారితమైతే అది 'సూచీ హస్తం' అవుతుంది.
ఒకటి, పరబ్రహ్మ, నూరు, సూర్యుడు, నగరం, లోకం, అవిధం (అనటం) ఏది-అది అనటం, జడ, గొడుగు, సమర్థత, పాణి లేదా కోణం, రోమరాజి, భేరిని మ్రోగించడటం, కుమ్మరి సారె తిరిగటం, రథచక్రం యొక్క అంచు లేదా బండి చక్రం, సమూహం, వివే చన, సాయంకాలం- ఈ అర్థాలందు సూచీహస్తం చెప్పబడినది.

**సింహముఖము :** అంగుష్ఠం, నడిమి వేలు ఉంగరపు వేళు యొక్క చివరలతో కలిసి, తక్కిన రెండు వేళ్ళు ప్రసారితం కాగా, అది "సింహ ముఖ హస్తం" అవుతుంది.
పగడం మంచి ముత్యం, సువాసన, మంగురులు దిద్దటం, వినటం, నీటి బొట్టు, హస్తం రొమ్ముమీద ఉన్న యెడల మోక్ష విషయం, హోమం, కుందేలు, ఏనుగు, దర్భను విదంలిం చటం, పద్మముల దండ, సింహం యొక్క ముఖం, మందుల తయారీ, శోధించటం లేదా వైద్యుడు మందు లను వాడటం, శోధించటం - ఈ అర్థములను నిరూపించటంలో సింహ ముఖహస్తం తగును.

**భ్రమరము :** నిమిడి వేళు బొటనవేళు కలిసినవి, చూపుడు వేళు వంగినది, తక్కిన రెండు వేళ్ళు ప్రసారితములు అయితే అది 'భ్రమర హస్తం' అవుతుంది.
తుమ్మెద, చిలుక, యోగాభ్యాసం లేదా

రెక్క సారస పక్షి, కోకిల మొదలగు పక్షులు- ఈ అర్థాలను నిరూపించటానికి భ్రమర హస్తం తగును అని భరతాగమం (=నాట్య శాస్త్రం)లో చెప్పబడింది.

**త్రిశూలము :** బొటన వేలిని, చిటికెన వేలిని వంచితే త్రిశూలహస్తం ఏర్పడుతుంది.

మారేడు దళం, మూడింటి కూడిక ఈ అర్థములందు త్రిశూల హస్తం చెప్ప బడినది.

## యోగముద్రలు :

**పృథ్వీముద్ర :** 'పృథ్వీముద్ర'లో ఉంగరపు వేలు చివరతో కలిపి ఉంచి, మిగిలిన మూడు వేళ్ళను (చూపుడు, మధ్య, చిటికిన వేళ్ళు) నిటారుగా ఉంచాలి.

శరీరంలో భమితత్వం (సాలిడిటీ) ఎక్కు వగా ఉంటే సోమరితనం ఆవహిస్తుంది. భూమితత్వం శారీరక స్థిరత్వానికి సంబంధించింది కాబట్టి ఈ ముద్ర పట్టు కోవడం వలన సహన శక్తి ఓరిమి కలుగు తుంది.

**జ్ఞానముద్ర :** చూపుడు వేలు బొటన వేలు కొనలను తాకించి ఉంచి మిగతా వేళ్ళను నిటారుగా ఉంచాలి. అవి ఒకదానికి ఒకటి తాకుతూ ఉండాలి.

ఈ ముద్ర వేయడం వలన మెదడు లోని ఎడమ, కుడి భాగాలు ఒకేసారి ఉత్తేజితమవుతాయి. నాభి నుండి క్రింది భాగానికి ప్రాణశక్తిని అందిస్తుంది.

**ముష్ఠి :** చేతి నాలుగు వేళ్ళనూ మూసి పిడికిలిలా మూసి బొటన వేలును ఉంచితే అది ముష్ఠి ముద్ర అవుతుంది.

ఈ ముద్ర ఉద్రేకం వల్ల కాలేయ వ్యాధులు, అజీర్తి, మలబద్ధకం లాంటి సమస్యలను తొలగించే మార్గం అవు తుంది.

**మేరుదండ :** బొటన వేలును నిటారుగా ఉంచి మిగతా వేళ్ళను వాటి మూల భాగాల్లో ఉంచి మడిచిపెడితే వేరుదండ ముద్ర అవుతుంది.

దేవాలయంలలో ధ్వజస్తంభం ఎలాం టిదో మన శరీరమనే దేవాలయంలో వెన్నెముక అలాంటిది. ఈ ముద్ర వెన్ను బాధలను తొలగిస్తుంది.

**వ్యాస ముద్ర :** చూపుడు, మధ్యవేళ్ళ చివరలను బొటన వేలు చివరతో కలిపి ఉంచి, మిగతా వేళ్ళను నిటారుగా ఉంచితే అది 'వ్యాస ముద్ర' అంటారు.

నరాల వ్యవస్థ మరియు శరీరమంతా చైతన్యవంతమవుతుంది.

**శ్వాసకోశ ముద్ర:** మధ్యవేలు చివరను బొటనవేలు చివరతో తాకించి ఉంచి, ఉంగరపు వేలుని వంచి బొటన వేలు రెండవ కణుపువద్ద ఉంచి, చిటికెన వేలుని వంచి బొటన వేలు మొదట్లో పెట్టి ఉంచి చూపుడు వేలును నిటారుగా ఉంచితే అది శ్వాసకోశ ముద్ర అవుతుంది. ఊపిరితిత్తులలోని సూక్ష్మరంధ్రాలు శుద్ధి చేయబడతాయి. దు:ఖం ప్రతి కూల భావాల నుండి బయట పడ వచ్చు. శ్వాసకోశ వ్యాధులను నివారించ వచ్చు.

**మృగీముద్ర :** మధ్యవేలు మరియు ఉంగరపు వేలు యొక్క బొటనవేలు చివరతో కలిపి ఉంచినప్పుడు ఏర్పడే వేళ్ళ అమరికను "అపాన లేక మృగీముద్ర" అంటారు.

అపాన లేక మృగీముద్ర మూత్రవిసర్జన సమస్యలను తొలగిస్తుంది. మూత్ర విస ర్జన సాఫీగా జరిగేటట్లు చేస్తుంది. శరీ రంలో విషపదార్థాలు (టాక్సిన్స్)

పేరుకొని ఉన్నప్పుడే మత్తుపదార్థాలు సేవించాలనే కోరిక కలుగుతుంది. ఈ ముద్రవల్ల మద్యం అలవాటును నియంత్రించవచ్చు.

**భ్రమర ముద్ర :** మొదటి చూపుడు వేలిని అరచిలోకి మడచి, బొటనవేలితో నొక్కి పెట్టి, తదుపరి మడచిన మధ్యవేలి పక్క భాగమునకు బొటనవేలి చివరను తాకించి ఉంచండి. ఉంగరపు వేలు, చిటికెన వేలును చాచి ఉంచితే అది భ్రమర ముద్ర అవుతుంది.

క్రమంగా గొంతు, ముక్కు భాగములో దురదకు కారణమైన ధూళి రేణువులు (డస్ట్‌మైట్స్) బయటకు నెట్టి వేయబడుతాయి. శరీరపు వ్యాధి నిరోధక శక్తి రెట్టింపు కాగలదు.

**జలముద్ర :** ఈ ముద్రలో చిటికెన వేలు చివరను బొటనవేలు చివరతో కలిపి ఉంచి మిగతా మూడు వేళ్ళను నిటారుగా ఉంచాలి.

చర్మం తడారిపోవడం వల్ల చర్మ వ్యాధులు వస్తాయి, కాబట్టి జలముద్రతో చర్మం పొడారిపోవడం తగ్గించుకొని, శరీరంలో నీటిశాతం పెరిగి మలబద్ధక సమస్యలుండవు.

వివిధ రకాలైన ముద్రలను ఉపయోగించటం వలన శరీరంలోని వివిధ భాగాలకు శక్తి ప్రవహించి, నాడులలో ఏర్పడిన ప్రతిబంధకాలను తొలగించి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని అందిస్తాయి. ముద్రలన్నీ ఇంచుమించుగా నాట్యంలో ఉపయోగించే హస్త ముద్రలను పోలి ఉండటం గమనించవచ్చు.

ఋషులు, మునులు వారి తపస్సులో కొన్ని విధాల వేళ్ళ అమరికలను రూపొందించారు. అలాంటి వాటిలో కొన్నింటిని (గౌతమబుద్ధుడు) దయ, కరుణ వర్షిస్తున్నట్టుగ ఉండే వరద ముద్ర, నేనున్నానని భరోసా యిచ్చే అభయ ముద్ర, పరస్పరం నమస్కరించుకునే అంజలి ముద్ర, పిడికిలి బిగించిన ముష్ఠి ముద్ర వంటివి రూపుదిదుకున్నాయి. వీటి వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.

ముద్రలు శరీరంలోని దోషాలను తొలగించి సమతుల్యతను చేకూర్చి, చిన్న శారీరక సమస్యల నుండి దీర్ఘకాలిక వ్యాధులను కూడా సాధనతో నివారించుకోవచ్చని అనుభవ పూర్వకంగా, శాస్త్రీయంగా ఋజువు చేయబడింది.

పూర్వకాలం నాటి ఋషులు ధ్యాన నిమగ్నులై నిశ్చల మనస్కులై, అంతర్ముఖులై శరీరంలోని వివిధ ప్రక్రియలను గమనించి రూపొందించబడినవే ఈ ముద్రలు. శరీరంలో జరిగే సూక్ష్మాతి సూక్ష్మ తరంగ ప్రవాహాలను గమనించి తదనుగుణంగా చేతులు, చేతి వేళ్ళ ద్వారా వాటిని నియంత్రించి శరీరం, మనస్సులను అనుసంధానించి ఆరోగ్యంగా జీవించడానికి ప్రేరేపింపచేసి సమస్త మానవాళికి అందించిన గొప్ప శాస్త్రం.

వీటి ద్వారా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక అభివృద్ధికి, వ్యక్తిలో పరివర్తనకు దాని ప్రభావంతో సమిష్ఠి శ్రేయస్సుకు ఏర్పరచిన శాస్త్రమే యోగముద్రలు.

మనదేశంలో కళలు మానసిక ఉల్లాసానికే కాకుండా, నిగూఢంగా, అంతర్లీనంగా ఆధ్మాత్మిక వికాసానికి ఉపయోగపడే విధంగా రూపొందించబడినాయి. యోగ ముద్రలు, నాట్యముద్రలలో ఎంతో సారూప్యతను గమనించవచ్చు.

యోగం అంటే కలయిక, అత్యున్నతమైన అంటే పరిపూర్ణమైన అనుభవస్థితి. నాట్యం చూసేవారికి ఆనందం, లీనమై నర్తించే నర్తకికి భావాతీతానందం. నాట్యంలో ముద్రల వలన నవరసాలు ఉత్పన్నమవుతాయి. అభినయానికి ముద్రలు తోడైనప్పుడు ఆ నాట్యం భావ ప్రకటనని సభికులకు స్పృశింపచేయగలదు.

మానవ శరీరంలో నరాల వ్యవస్థలోని అడ్డంకులు తొలిగి రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతులు అవడానికి ముద్రలు ఎంతగానో దోహదపడతాయి.

యోగా వలన శరీరంలో మనసులో సరళత్వం ఏర్పడితే నాట్యం ద్వారా బుద్ధి వికాసం, ప్రశాంతత వివేకం, మంచి ఆలోచనాశక్తి అంతిమంగా జీవన్ముక్తి.

యోగా నాట్యం సమాంతర సాధనాలు - మనో రంజకాలు, ఆరోగ్య ప్రదాయనిలు, ఆత్మానందభరితాలు. మోక్షస్థితి కారకాలు. పూర్ణత్వంతో కొత్త ఆవిష్కరణ కారకాలు. నిత్య నూతనం యోగ నాట్యం.

**ఆధార గ్రంథాలు:**

1. 'భరతముని ప్రణీతం నాట్యశాస్త్రమ్', ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు, 2014, సంహిత గ్రాఫిక్స్(ముద్రణ)
2. 'హస్తాభినయము' - 'కూచిపూడి నాట్య మిత్రమ్', సాంబశివ మునుకుంట్ల, డిసెంబరు 2014, సంహిత గ్రాఫిక్స్(ముద్రణ).
3. 'అభినయదర్పణం', డా॥ పోణంగి శ్రీరామ అప్పారావు.
4. 'మద్రాస్ క్యూర్ డిసీజెస్', అరుళ్‌నిధి జే.సి.యస్,యం. పన్నీర్‌సెల్వం, 2014, మెజర్స్ పౌనం పత్తిపాగం పి.వి గ్రాఫిక్స్.

# నేటి సమాజానికి నిలువుటద్దం - మట్టి మనిషి నవల

- జోగు సంతోష్‌కుమార్, పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

మట్టి మనిషి నవల 1972లో తొలిసారి గ్రంథ రూపంలో వెలువడింది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారి ఉత్తమ నవల పురస్కారాన్ని అందుకుంది. ఈ నవల డాక్టర్ వాసిరెడ్డి సీతాదేవి గారు రచించిన నవలలో ఐదవది. సమాజంలోని వర్ణ సంబంధాలను, వివిధ మానసిక ప్రవృత్తులను, వాటికి గల ఆర్థిక కారణాలను విశ్లేషణ చేస్తూ, మూడు తరాల జీవితాలలో వివిధ పరిణామాలను ఈ నవలలో రచయిత్రి చాలా సామర్థ్యంతో చిత్రించారు.

### నవల పదం పుట్టుక :

1869 నుంచి 1872 జనవరి దాకా భారతదేశానికి గవర్నర్ జనరల్‌గానూ, వైశ్రాయిగానూ ఉన్న లార్డ్‌మేయో "బెంగాలీ వారి ఆచారాలు తెలిపే గ్రంథం రచించిన వారికి బహుమానం ఇస్తానని 1871లో కలకత్తాలో ప్రకటన చేయగా, నరహరి గోపాలకృష్ణమశెట్టిగారు తెలుగుదేశము వారి ఆచారాలు తెలిపే" శ్రీరంగరాజ చరిత్ర " అనే నవల రాసి నవీన ప్రబంధం అన్నాడు. 1878లో కందుకూరి వీరేశలింగం గారు "రాజశేఖర చరిత్ర" నవల రాసి "వచన ప్రబంధం అన్నాడు. 1896లో వీరేశలింగం గారి "రాజశేఖర చరిత్ర"ను సమీక్షిస్తూ కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి గారు వచన ప్రబంధాన్ని "నవల" అనవచ్చునని ననంలాలీతి నవలా" అనే వ్యుత్పత్తి అర్థాన్ని ఇచ్చారు. 1872లో తొలి నవీన ప్రబంధం ప్రభవిస్తే 1896 నుంచి "నవల" అన్న పదం ప్రచారంలోకి వచ్చింది.

### ముఖ్యాంశాలు :

పాలేరు నుంచి సొంత భూమిదారుగా వెంకయ్య: వెంకయ్య పొట్టచేత పట్టుకొని వలసవచ్చి వీరభద్రయ్య దగ్గర పాలేరుగా కుదిరి వెంకయ్య భార్య మంగమ్మతో సహా వివిధ పనులు చేసి, తర్వాత పాలేరు పని మానేసి, చినవీరయ్య గారి పొలం 2 ఎకరాలు కమతానికి తీసుకొని అహర్నిశలు పనిచేసి పన్నెండు ఎకరాలు కౌలు వ్యవసాయం చేసి పది సంవత్సరాలకు రెండు ఎకరాల భూమిని సొంతం చేసుకున్నాను. "కష్టే ఫలి" అనే మాటకి నిదర్శనంగా "వెంకయ్య"ను చెప్పకోవచ్చు.

బలరామయ్య పాత్రచిత్రణ: బండ్లు ఓడలు అవడం, ఓడలు బండ్లు అవడం అనే మాట బలరామయ్య పాత్రని చూస్తే మనకు స్పష్టమవుతుంది. బలరామయ్య రెండు వందల ఎకరాల భూమికి అధిపతి ఆస్తితోపాటు అహంకారాన్ని వారసత్వంగా పొందినవాడు. ఉన్నవాటి కంటే హెచ్చులుపోవడం, తనకు మించిన పనులు చేయడం అతనికి స్వతహాగా వచ్చిన గుణాలు నలుగురు కొడుకులను బస్తీకి పంపించి, వారి చదువుల నిమిత్తం వేలకు వేలు ఖర్చు చేసినా కొందరికి చదువు అబ్బలేదు. ఇద్దరు కూతుర్లకి పెళ్లిళ్లు చేశాడు. నలుగురు కొడుకులు ఎవరి దారి వారు చూసుకున్నారు. నలభైవేల అప్పు అయింది.

ఆస్తి కొడుకులకి పంచగా 18 ఎకరాల మాగాణీ, మేడా వచ్చాయి. మూడో అమ్మాయి పెళ్లి చేయాలి. నలభై వేల అప్పు పెరిగి అరవైవేలయింది. పరువుగా ఉన్న గత్యంతరం లేక తన దగ్గర పని చేసిన సాంబయ్య కొడుకుకే ఆ మూడో అమ్మాయిని ఇచ్చి పెళ్లి చేశాడు. చివరికి ఇస్తానన్న కట్నం కూడా ఇవ్వలేడు. బతికి చెడి చెడి బతికి పోయిన భూస్వామ్యం చివరకు చిట్లిపోయింది.

### దళారి వ్యవస్థ :

ఏనాడూ నేలను దున్నక, రైతులకూ, పెట్టుబడిదారులకు మధ్య దళారిగా వ్యవహరించి, ఊరివాళ్ల దయా ధర్మాల మీద కుటుంబాన్ని పోషించుకొని చిన్న చిన్న పెట్టుబడులతో వ్యాపారం ప్రారంభించి, కాలక్రమంలో పెద్ద భూస్వాములయ్యే వారు కూడా ఉంటారు. అలాంటి పాత్రే కనకయ్య. మొదట్లో ఏమీలేని కనకయ్య పదెకరాల పొలం కొని, రైసు మిల్లులో పావలా వాటా

పెట్టడం, కారు కొనడంలాంటి వాటికి కారణం ఈ దళారి వ్యవస్థనే. పాత భూస్వాములు పోయినా వారిస్థానంలో కొత్త భూస్వాములు వస్తారు గానీ ఈ వ్యవస్థ సమూలంగా మారదు.

పట్టణానికి వెళ్లిమారిన వరూధిని: ఊరిలో వుండగా తండ్రి చాటు బిడ్డగా ఉండి, వెంకటపతిని, తన మాట లతో, చేతలతో తన వైపుకి తిప్పుకొని, ప్రసవం వంకతో ఆస్పత్రుల వంకలతో పట్టణంలో నివాసముండి, సినిమాకి వెళ్లి, రామనాథబాబుతో పరిచయం పెంచుకొని, సినిమా థియేటర్‌ని కొని, బస్తీలోని మోసాలు, దగలు, అక్రమాలకు అక్కరకొచ్చే పోలీసు యంత్రాంగం, అమానుషాలకు వెనుకాడని గుండాల సాలెగూట్లో చిక్కుకుంది రామనాథబాబు, డిఎస్‌పిలకు తనను తాను అర్పించుకొని చివరికి రామనాథబాబుని హత్య చేయిం చేందుకు పథకం వేసి, తన పన్నాగం నెరవేరిందని అను కొని, రామనాథబాబు చనిపోయి ఉంటాడన్న నిర్ణయానికి వచ్చి, తప్పతాగి ప్రాణాలు తీసుకుంటుంది. స్త్రీలు ఎంత కర్కశంగా ప్రవర్తించినా హృదయాంతరాళంలో ప్రేమ ఉంటుందని సీతాదేవిగారు చక్కగా వరూధిని పాత్ర ద్వారా చూపించారు.

### రామనాథబాబు కాముకత :

పట్టణంలో థియేటర్ యజమానిగా ఉండి, వరూ థినితో పరిచయం పెంచుకొని, తనతో భూములు, థియే టర్ కొనిపించి, తన భార్య, వరూథినికి మధ్య ఏమీ చేయలేని వాడిగా ఉండి, -చివరికి వరూథిని పథకంలో భాగంగా చావకుండా, వరూథిని కొడుకు దగ్గరకు వెళ్లి తనని పట్టణంలో చదివిస్తాననడం ద్వారా మొదటి నుండి పాఠకులకు రఘునాథబాబుపై అసహ్యం కలిగినా, చివరలో జుగుప్స కలగకుండా రామనాథబాబు పాత్రని మలిచారు సీతాదేవిగారు.

### భార్య చాటు భర్త వెంకటపతి :

సాంబయ్య కొడుకుగా ఊరిలో పనితప్ప వేరే ధ్యాసలేని వెంకటపతి వివాహం కాగానే పనులను తప్పించుకోవడం, భార్య ప్రసవం వంకతో పట్టణంలో నివాసమున్నాడు. ముప్పై సంవత్సరాల వయసుదాకా "మట్టి మనిషిగానే బతికిన వెంకటపతి భార్య మోజుల కోసం పల్లెలో తండ్రి ఆర్జించిన సొమ్ము బస్తీకి తరలిం చాడు. సాంబయ్య సంపాదించిన భూముల్ని తక్కువ ధరలకు బలాత్కారంగా అమ్మించేశాడు. చివరికి తాగుడికి బానిసైపోయి, భార్య ఏమి చేసినా అడ్డు చెప్పలేక పోయాడు. తన భార్య మరణించాక కొడుకుని తీసుకొని తన ఊరి పొలిమేరల్లో వదిలి పారిపోయాడు. నేటి సమా జంలో ఎందరో భర్తలు తమ భార్య మాటలు వింటూ కుటుంబానికి, తల్లిదండ్రులకు దూరమయ్యే పరిస్థితిని సీతాదేవిగారు ఈ నవలలో చక్కగా వర్ణించారు.

### రక్త సంబంధం :

రవిని వెంటబెట్టుకొని వెంకటపతి ఊరుదాకా వస్తాడు. తండ్రి సాంబయ్య ఎక్కడ ఉండేది వివరంగా చెప్పి, వెళ్లమంటాడు తనతో రానందుకు రవి వెంకటపతిని తిట్టుకుంటూ కొంతదూరం వెళ్లి, మళ్లీ "నాన్నా! నాన్నా" అని ఏడుస్తూ వెనక్కి తిరిగి వెంకటపతి వెళ్లిన వైపు పరుగుతీస్తాడు.

వెంకటపతి వెళ్లిన తర్వాత సాంబయ్య తాతతో ఉం టున్న రవిని తీసుకెళ్లడానికి రామనాథబాబు వస్తాడు. తిరిగి పబ్లిక్ స్కూల్‌లో చేర్పిస్తాను రమ్మని రవిని అడిగాడు. రామనాథబాబుని చూడగానే ప్రాణాలు లేచివచ్చినట్టు "బాబాయ్" అంటూ పరుగు తీసి, చివరికి తన తాత సాంబయ్య దగ్గరికే పరుగు తీసి ఒడిలో వాలిపోతాడు. ఈ విధంగా నవలలో రక్త స్పర్శను ఎంతో హృదయంగ మంగా అతి స్వాభావికంగా తీర్చిదిద్దారు రచయిత్రి గారు.

### సాంబయ్య పాత్ర విశిష్టత :

నిజానికి "మట్టిమనిషి" నవలలోని కథానాయకుడు సాంబయ్య. ఆది నుంచి అంతం దాకా మట్టిలో పుట్టాడు. మట్టిలో పెరిగాడు. అతనికి ప్రకృతే చదువు నేర్పింది. నేల అతని పలక, నాగలి అతని బలపం, పొలమే అతని బడి. తల్లీ, దైవం గురువూ అతనికి భూమే

భూమినే నమ్ముకున్న సాంబయ్య ఆ భూమి మీద వచ్చినది పొదుపు చేసి తనకు కొడుకు పుట్టేనాటికి

ఏడెకరాల మాగాణి, మూడెకరాల మెట్ట, ఇళ్ల స్థలం సంపాదించి చిన్నకారు రైతుల్లో ఒకడుగా మిగిలి పోయాడు.

అలాగే తన కొడుకు పెళ్లీడు వచ్చే నాటికి ఎనభై ఎకరాల మాగాణి, డాబాయిల్లు, పాతికవేల -కవిలె సంపాదించాడు. ఆస్తి అంతస్తూ పెరిగాక తన తండ్రి ఎవరి ఇంట్లో పాలేరుగా పని చేశాడో ఆ ఇంటి వారితోనే వియ్యమొందాడు.

సాంబయ్య భూదాహం ఎంతటిదంటే పొలం పనుల్లో పడి భార్య ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోలేదు. తనకున్న ధ్యాసంతా ఒక్కటే తన పొలం పక్కన ఎవరిదీ, వాళ్లేమైనా అమ్మే ఆలోచనలో వున్నారా? కొంత భూమిని ఆడ మనిషి మీద రాసి పట్టువలసి వస్తుందని రెండోపెళ్లి కూడా చేసుకోలేదు. అనుకున్నంత పొలం చేతికి రాలేదని తన కొడుకుని సరైన సమయంలో పెళ్లి చేయలేదు. అలాగని పిసినారి కాదు సాంబయ్య తన ఊళ్లనే ఎవరూ చేయని విధంగా కొడుకు పెళ్లి జరిపించాడు.

కష్టార్జితం భ్రష్టమైపోయినా సాంబయ్య ఓటమిని అంగీకరించలేదు. స్వగ్రామంలో దిబ్బమీద ఓంటరిగా బ్రతుకుతూ కూరగాయలు పండిస్తూ బతుకు వెళ్లబుచ్చుకున్నాడు. ఒకనాడు తన మోచేతి కింది నీళ్లు తాగిన కనకయ్య తనకు నాలుగు ఎకరాలు కౌలుకు ఇవ్వ నిరాకరిస్తే నిరాశ చెందకుండా సాంబయ్య మనవడితో పాటు బంజరుదున్ని బంగారం పండించసాగాడు.

సాంబయ్య, మనవడు ఓదెలు కట్టి కుప్పవేస్తుంటే కనకయ్య పట్టాదారుణ్ణీ, పోలీసు బలగాన్నీ వెంటబెట్టుకొని వచ్చి భూమిని దున్నేవాడికి కాకుండా హక్కుదారుడికి అప్పగించాడు. వరికుప్ప మీద ఉన్న సాంబయ్య తూలి కిందపడ్డాడు. మట్టిలో పుట్టినవాడు. మట్టిలో పెరిగినవాడు మట్టిలోనే కలవడానికి ప్రాణాలు విడిచాడు.

**విప్లవ భావాలు :**

కొత్త మట్టి మనిషిగా తయారవుతున్న రవి ఒకప్పుడు ఇంగ్లీష్ చదువుకున్నాడు. కనుక "దిస్‌లాండ్ ఈజ్ మైన్" అంటూ తన హక్కు చాటుకుంటూ ఉద్రేకంతో కర్రవిసిరి పట్టాదారున్ని గాయపరిచాడు. పోలీసులు ఆ కుర్రాన్ని తీసుకెళ్తుంటే దిబ్బమీద తన తాతకు సమాధి కట్టమని కోరాడు. మా పొలాల మధ్య, ఇళ్ల మధ్య సమాధులు కట్టడానికి ఇది ఊరా వల్ల కాడా? అని ప్రెసిడెంట్ కనకయ్య అనగా కుర్రాడు ఆగ్రహం పట్టలేక "నీ ఊరు వల్లకాడు చేస్తాను, నీ ఇల్లు తగలబెడ్తాను, వస్తాను, తిరిగి వస్తా, తెస్తా నీ కోసం తుపాకీ" అని శపథం చేశాడు. భూస్వామ్య వ్యవస్థకు పరిష్కారం దొరకకపోతే ప్రతి మట్టి మనిషి తుపాకీ పట్టడం తప్పదంటూ సీతాదేవిగారు విప్లవ భావాలను పలికించారు ఈ నవలలో.

**ముగింపు :**

మట్టి మనిషి నవలలో సీతాదేవిగారు మారుతున్న మనుషుల మనస్తత్వాలను, మట్టిని నమ్ముకునే రైతుల పరిస్థితిని, పల్లెటూరు వదిలి బస్తీకెళ్లి విలాస జీవితానికి అలవాటు పడి ఆశలు పెంచుకొని, హద్దుమీరి కాలుజారిన ఆడదాని బ్రతుకు నేటి సామాజికుల మధ్య ఎంత దుర్భరంగా ఉంటుందో -చెబుతూ కొంగుచాటు భర్తల పరిస్థితిని, భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు ధోరణిని చక్కగా వర్ణించారు.

**ఆధార గ్రంథాలు :**

1. మట్టి మనిషి నవల-వాసిరెడ్డి సీతాదేవి
2. మరీచిక నవల-వాసిరెడ్డి సీతాదేవి

❀ ❀ ❀

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# సినారె కవిత - మానవత్వ వైశిష్ట్యము

**- ఎల్. పద్మజ,** పరిశోధక విద్యార్థిని, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

'నా పేరు కవి, ఇంటిపేరు చైతన్యం
నావాదం సామ్యవాదం,
కవిత్వం నా మాతృభాష,
ఇతివృత్తం మానవత్వం''

అని కవితాత్మకంగా తన హృదయాన్ని ఆవిష్కరించిన మహాకవి డా॥ సి.నారాయణ రెడ్డి. పై పంక్తులలో కవిత్వ కళకు సినారె ఇచ్చే ప్రాధాన్యం స్పష్టమవుతుంది. భావ కవుల ప్రేరణతో ఊపిరి పోసుకొని, ప్రబంధకవుల ఆసరాను అందుకొని, అభ్యుదయ కవుల ఆదర్శాలను నింపుకొని వీరి భాషాసుందరి మనోజ్ఞ సోయగాలను ప్రదర్శించింది. వీరి కవితాకన్నె ముద్దుముద్దుగా పాఠకున్ని పలకరించి, కవ్వించి, నవ్వించి, హితాన్ని ఉపదేశించి, ఆదేశించి, ఆజ్ఞాపించింది.

తెలుగు సాహిత్యంలో విశిష్టమైన వ్యక్తిత్వంగల విజ్ఞాన ఖని శ్రీ సింగిరెడ్డి నారాయణరెడ్డి. వీరు విభిన్న సాహిత్య ప్రక్రియలలో ఉత్కృష్టమైన రచనలు వెలువరించారు. తాను పట్టిందల్లా బంగారం చేయగల్గిన ధీశాలి, నిత్య సాహిత్య వ్యవసాయి. అంతకుమించి తెలుగు సాహితీ క్షేత్రంలో జాతీయ, అంతర్జాతీయ రంగాలలో వచ్చిన మార్పులకు ప్రత్యక్షసాక్షి. ఆయా సాహితీ ఉద్యమాలకు, ధోరణులకు తనదైన సాహితీమార్గంలో అనుకూలంగానో, ప్రతికూలంగానో ప్రతిస్పందించిన ప్రగతిశీల కవి సినారె.

''రాస్తూ రాస్తూ పోతాను - సి
రా ఇంకేవరకు
పోతూ పోతూ రాస్తాను - వ
పువు వాడేవరకు''

అంటూ నిరంతరం సాహితీ వ్యవసాయం చేసిన ఆచార్య సింగిరెడ్డి నారాయణరెడ్డి జులై 29, 1931 లో కరీంనగర్ జిల్లా, సిరిసిల్ల తాలూకా, హనుమాజీ పేటలో అమృతహృదయులైన సింగిరెడ్డి బుచ్చమ్మ, మల్లారెడ్డి దంపతులకు జన్మించిన వీరు తెలుగు సాహితీ క్షేత్రంలో అరుదైన ప్రయోగాలు చేశారు. స్వీయ ప్రతిభతో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించారు.

ఉస్మానియా యూనివర్సిటిలో తెలుగు ఆచార్యులుగా, అధికారభాషా సంఘం అధ్యక్షులుగా, డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపకులపతిగా, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉప కులపతిగా, రాజ్యసభ సభ్యులుగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సాంస్కృతిక సలహాదారునిగా, ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు నిర్వహించి, తెలుగు కళామతల్లికి సినారె చేసిన సేవ అనన్య సామాన్యం.

పోతన వామనమూర్తి ఇంతింతై బ్రహ్మాండమంతా ఆవరించినట్లుగా, నారాయణరెడ్డిగారు క్రమక్రమంగా ఉన్నత స్థానాలను అధిష్టించుకుంటూ భారతీయ సాహిత్యంలో అత్యున్నత పురస్కారం ''జ్ఞానపీఠ్'' ను 1988 లో అధిష్టించారు. జ్ఞానపీఠ పురస్కారం అందుకున్న రెండవ తెలుగుకవి సినారె. విశ్వంభర కావ్యానికి లభించిన ఈ సన్మానంతో తెలుగు సాహితీకన్యకు నూతన ఆభరణం సమకూరింది.

పదవతరగతి చదువుతున్న రోజుల్లోనే కవిత్వానికి శ్రీకారం చుట్టిన మహాకవి సినారె. వీరు మానవత్వం మూర్తీభవించిన కవి వతంసులు.

''పలికెడిది మానవతయట
పలికించెడివాడు మానవుండట; తా
పలికిన చైతన్యమగునట
పలికెద, వేరొండు గాథ పలుకగనేలా!''

ఇదీ నారాయణరెడ్డి గారి కవిత్వతత్త్వం. వీరి దృష్టిలో కవిత, సమత, మానవత తోబుట్టువులు. ఇవి మానవ విజ్ఞానంలో నుండి జనించాయి. చైతన్యం వాటి బాట.

ఈ మర్మమెరిగిన మహాకవి, మానవతావాది డా॥ సి.నారాయణరెడ్డి.

అభ్యుదయ, దిగంబర కవితా ఉద్యమాల మధ్య కాలంలో సమన్వయ ధోరణిలో సినారె అద్భుతమైన కవిత్వాన్ని అందించారు. ఈ బహుముఖ ప్రజ్ఞాశాలి ఆహార్యంలో, అలవాట్లలో శ్రీనాథుడిగా ఉన్నా, అంతరంగంలో పోతనామాత్యుడే. జీవితంలో, సాహిత్య సాధనలో, పాలనాదక్షతలో పూర్ణపురుషుడు సినారె.

"ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు, ప్రయోగములు" (1967) అనే వీరి పరిశోధనాగ్రంథం తెలుగు సాహిత్యంతో పరిచయం ఉన్న ప్రతిఒక్కరూ తప్పక చదవాల్సిన గ్రంథం. సామాజిక చైతన్య ప్రబోధాన్ని తనకవిత్వ ప్రధానలక్ష్యంగా చేసుకొని, ప్రగతిశీల మానవతా వాదాన్ని ఎన్నుకొని 'నవ్వనిపువ్వు' (1953) నుండి "ఉరికే రోజులు" (2017) వరకు దాదాపు 90 కవితా గ్రంథాలు వారి లేఖిని నుండి వెలువడ్డాయి. "నవ్వని పువ్వు" గేయ నాటికలో

"ఏమోయి తుమ్మెదా
ఏమిటీ నీ రొద?
ఏవన్నె విరికన్నె
పై వేసితివి కన్ను" అంటూ సాగిన కవితను పరిశీలించినట్లయితే "సౌశీల్య పరిరక్షణే" ప్రథమ ప్రయోజనంగా దర్శనమిస్తుంది. నారాయణరెడ్డిగారి కవిత్వం ఒక సుక్షేత్రము వంటిది. విత్తితే చాలు మానవతా ఫలాలను విరియకాస్తుంది. తమ కవితల్లో నారాయణ రెడ్డిగారు ప్రాథమిక, వ్యక్తిగత విలువలైన స్నేహం, సౌజన్యం, సహనం, త్యాగం, నీతి మొదలుగా సమిష్టి విలువలైన సమైక్యత, అహింస, శాంతి, సర్వమానవ సౌభ్రాతృత్వం వంటి ప్రపంచవ్యాప్త విలువల దాకా వ్యక్తం చేశారు.

"మనిషి నశించినా
నశించదు మానవత్వం"
"అదే ఈ లోకానికి మణి సోపానం
అనంతం వైపు దాని ప్రస్థానం"

అంటూ "మరోహరివిల్లు" కవితా సంపుటిలో మానవత్వ వైశిష్ట్యమును చాటినాడు. మహోజ్వలముగా వెలుగు మానవత్వం ముందు అమానుషత్వం వీగిపోక తప్పదని సినారె స్పష్టం చేశాడు.

మానవ నాయకునిగా, విశాల విశ్వంభర రంగస్థలముగా రచించిన "విశ్వంభర" వచన కవితా కావ్యం మానవతా భరితం. ఈ కావ్యంలో ఆదిమ దశ నుండి ఆధునిక దశవరకు తేదీలతో నిమిత్తంలేని మనిషి కథను ఇతివృత్తంగా తీసుకొని మానవతావాదమును ప్రతిపాదించెను.

"విజేతగా వెలగాలంటే
విశ్వాన్నే భస్మం చేయాలా?
ధరాలోభం తీరాలంటే
నర రుధిరమే కావాలా?
వేయి తోటలను నరికిన చేయి
పూయిస్తుందా ఒక్క పువ్వును?"

అంటూ "విశ్వంభర" కావ్యంలో విశ్వశాంతిని కాంక్షిస్తూ మానవీయతను ఆవిష్కరించారు.

సినారె "మానవత"నే ఇతివృత్తముగా గ్రహించి, 18 ఖండాలలో ప్రసరించిన సుదీర్ఘ కవితాత్మక మానవతా కావ్యంగా "భూమిక"ను రాశారు. ఇందులో

'పల్లముంటే పారిపోయే
పాత్రకొలదిగా ఇమిడిపోయే
నీటికే చురకంటితే అది
నిప్పవోలె ఉపద్రవించును" అంటూ ఒక రూపమంటూ లేని నీటికి చురకంటితే

అది నిప్పవలె ఉపద్రవించునని తెలుపుతూ, ఏ గుర్తింపూలేని మనిషికి మానవత అంటితే అతడు అగ్నివలె స్వచ్ఛంగా ప్రకాశిస్తాడని అంతర్లీనంగా సినారె కవిత్వీకరించాడు.

"విశ్వంభర"లో మానవుడే నాయకుడు. "మట్టీ - మనిషీ - ఆకాశం" కావ్యానికి కూడా మనిషే కేంద్ర బిందువు. ఇంకా ప్రపంచ పదులలో, గజల్స్‌లో కూడా "మానవుడు-మనిషితనం" పైనే దృష్టి పెట్టిన కవి సినారె.

మానవుడు మహనీయుడు కావాలనీ, దైవాంశను అలవరచుకోవాలనీ ఆయన తపన.

"ఏకులము వెన్నెలది? తెమ్మెర
లెట్టి జాతికి చెందినట్టిది?
అట్టిదేకద మానవత్వము
అన్నిటికి ఎత్తైన సత్యము"

అనటం కంటే మానవత్వం ఏముంది. అందుకే సినారె 'నా రచనల్లో ప్రగతిని విస్మరించని మానవీయ దృక్పథం ఉందనుకుంటాను" అన్నారు. "సినారె గజళ్లు" (1995) అనే సంపుటిలో - "నీటిని ఎంతగ మథించినా నవనీతం పుడుతుందా/మూతి బిగించిన మనసుంటే సంగీతం పుడుతుందా" అంటూ అత్యంత సుకుమారమైన భావాలను సుతిమెత్తగా వివరించారు.

"భూగోళమంత మనిషి బొమ్మ" కవితా సంపుటిలోని "అమ్మ-బొమ్మ" అనే కవితలో "అమ్మ బొమ్మ దిగవే అంటే / ఆణిముత్యంలా నవ్వేసేది / నువ్వు నా బొమ్మవు కాదా నాన్న అంటూ / నన్ను తన అక్కున చేర్చుకున్నప్పుడు / ఆకాశమే నాలో ఇమిడిపోయినట్లనిపించేది" అని సినారె అమ్మ ప్రేమలో ఉన్న అమృతత్వాన్ని అందంగా చిత్రించారు.

మట్టిని స్థలానికీ, ఆకాశాన్ని కాలానికీ ప్రతీకలుగా స్వీకరించి మానవుడిని ఈ రెంటికీ అనుసంధానకర్తగా రూపొందించి వెలువరించిన కావ్యం మట్టీ - మనిషీ - ఆకాశం. నిత్య చైతన్యవంతుడైన మనిషి కాలాన్ని జయిస్తాడన్న అభిప్రాయాన్ని ఈ కావ్యం ద్వారా కవి వ్యక్తీకరించాడు.

కవి మానవునిలో ఆశలు చిగురింపజేయడానికి అన్ని వేళలా ప్రయత్నిస్తుంటాడు. అలల పెదవుల మీద గాంధర్వ స్వరాలు వినాలంటాడు. నది ఒక గంధర్వకాంత అయితే అలలు ఆమె పెదవులు అని సినారె ప్రకృతిని మానవీకరణ చేసి క్రింది విధంగా చెప్పారు.

"అగాధాల్లోంచి తోడి తెచ్చిన గాంధర్వ స్వరాలు
అలల పెదవుల మీద వినిపించలేదు"

సినారె మానవ సంబంధాలను ప్రకృతిపరంగా అన్వయించి, మానవీయ విలువలను ప్రబోధించాడు.

సినారె "జ్వాలగా జీవించాలని" అనే కవితలో మగతను వీడి సత్తాతో బతకాలని హెచ్చరించారు. ఈ కవితలో జ్వాల చైతన్యానికి ప్రతీక.

"ఆయుస్సు నిడివిని
అంచనావేసే కాలజ్ఞులెవరు
అది ఏ క్షణంలో
దారంలా పుటుక్కున తెగిపోతుందో తెలియదు"

అందుకే ఉన్నన్నినాళ్లు ఉజ్వలంగా ఉండాలి. 'ఉదయ సూర్యబింబాన్ని తురాయిలా తొడుక్కుని' అంటూ మానవ లోకాన్ని చైతన్యపరిచారు.

'పసిడి గిన్నెలో విషంకంటె, మట్టిచిప్పలో మంచి నీళ్లు ఇవ్వటమే మానవత్వం' అంటారు సినారె. మనిషి రెండు నాల్కల ధోరణిని, పయోముఖ విషకుంభగుణాన్ని సినారె నిరసిస్తారు ఇలా

"కళ్ళయెదుట 'నమస్తే' ల
కాన్కల నందించువారు
వీపు వెనుక విచ్చుకత్తి
మోపుతుంటే గమనించాను"

ఇది అమానుషంగదా! సినారె 'ఎక్కడున్నావు మానవతా?' 'మానవగీతం' 'మానవుడు' కవితల్లో పూర్తిగా మానవత్వాన్నే వస్తువుగా స్వీకరించారు. మనిషి నశించినా మానవత్వం నశించదని ఆయన ప్రగాఢ విశ్వాసం. 'అందాల రాముడు' సినిమాలోని ఈ పంక్తులు సినారె మానవతా మూల్యాల మక్కువకు చిహ్నపతాకలు.

"పులిని చూస్తే పులి ఎన్నడూ బెదరదు
మేక వస్తే మేక ఎన్నడూ అదరదు
మాయరోగమదేమొగాని
మనిషి మనిషికి కుదరదు"

జంతువుల కన్న మనిషి ఎంత పతనమవుతున్నాడో వెల్లడించే పంక్తులు. మంచికి మంచి మనసుకి ఒక్క, చిరునవ్వు ఉదాహరణ.

"చిరునవ్వును మించింది లేదు
ఏ పెట్టుబడీ అక్కర్లేదు
ఎంత వాడినా తరిగేది కాదు"

నవ్వుతూ పలకరించటం, నవ్వుతూ సంబంధాలు పంచుకోవటం ఎంత మానవత్వం! అదెంత పరిమళ భరితం! జీవితంలో ఏడుపులతో పాటు సమాజంలోనూ ఏడ్చేవారున్నారు. ఎందుకీ ఏడుపులు? ఈ విధంగా డా॥ సి.నారాయణరెడ్డి అన్ని ఇజాలు మానవతావాదంలోనే నిక్షిప్తమవుతాయన్న భావనతో మానవీయ పతాకను ఎగుర వేశారు. మానవతా ముల్యాల కోసమే కలాన్ని ఆయుధంగా వాడతారు!

నారాయణరెడ్డి గారు ప్రతి సంవత్సరం తప్పనిసరిగా వారి జన్మదిన సందర్భంగా ఒక కవితా సంపుటి వెలువ రించేవారు. వారి వయసుకంటే వారి కవితా సంపుటాల సంఖ్యనే ఎక్కువ. ప్రతి రచనా ప్రక్రియ ఆయన నిశిత ప్రతిభకు మెరుగులు దిద్దింది. తొలుత పద్యరచనలు చేసి, కాలానుగుణంగా గేయ కావ్యాల్లో తమకవితా ప్రౌఢిమ నిరూపించుకొని, వచన కవితా ప్రక్రియల్లో అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్నారు. గజల్లు రచించి రసికుల ఒళ్లు జలదరింపజేసారు. గేయానాటికల్లో కాల్పనిక రామణీయతా లక్షణాన్ని రుజువు చేసుకున్నారు. చలనచిత్ర గీతాలలోని లయాత్మకతతో, మధురోహల రవళితో తెలుగువారి గుండెలనే దోచుకున్నారు. మహాకవికి తనదైన ఒక రచనాశైలి, భావవైలక్షణ్యం, వ్యక్తీకరణశక్తి, ఒక సందేశం ఉంటాయి. నారాయణరెడ్డిగారిలో ఈ లక్షణా లన్నీ సముచిత రీతిలో మేళవించాయి. మానవత్వం మేళవించిన సమహారమూర్తి సినారె అని నేనంటాను.

**ఆధార గ్రంథాలు :**

1. ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు, ప్రయోగములు - డా॥ సి. నారాయణరెడ్డి
2. జ్వాలగా జీవించాలని. - డా॥ సి. నారాయణరెడ్డి
3. మట్టి మనిషి ఆకాశం - డా॥ సి. నారాయణరెడ్డి
4. ఆధునికాంధ్ర కవిత్వంలో మానవతావాదం-విశ్వంభర - విలక్షణత : డా॥ రావికంటి వసునందన్
5. నారాయణరెడ్డి కవిత్వము, సంప్రదాయము, ప్రయోగము - డా॥ జి గోవర్ధన్

❀ ❀ ❀

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# శ్రీ శివభారతం - మానవీయ విలువలు

- కె. లలిత
పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ,
రాయలసీమ విశ్వవిద్యాలయం, కర్నూలు జిల్లా.

- డా. యన్. నరసింహులు
ఆచార్యులు, తెలుగుశాఖ,
రాయలసీమ విశ్వవిద్యాలయం, కర్నూలు జిల్లా.

మానవత్వం కలిగిన విలువలు ''మానవీయ విలువలు''. ''జంతునాం నరజన్మ దుర్లభం'' అన్నారు పెద్దలు. మానవజన్మ ఉత్తమమైనది. తాత్కాలిక సుఖం కోసం శాశ్వత ప్రయోజనాలను భావితరాల సుఖసంతోషాలను, ఆరోగ్యాన్ని, సహజమైన బంధాలను, ఆనందాలను శాశ్వతంగా కోల్పోకుండా మనుషులంతా కలిసి జీవించాలనీ, సాటి జీవులను జీవించనివ్వాలనీ, మహత్ములు సూచించి జీవించిన సహజ జీవన మార్గలే మానవీయ విలువలు. మనిషి పుట్టి ఆచరించదగినవి సహనం, సేవ, స్నేహం, సత్యం, ధర్మం, దైవభక్తి, పాపభీతి, త్యాగం, పరోపకారం, సాహసం, సౌశీల్యం, సమానత్వం, కృతజ్ఞత, దయ మొదలగునవి. ఏవైతే లోక కళ్యాణానికి హేతువు లౌతాయో ఏగుణాలుచేత మానవుడు మహనీయుడుగా కొనియాడబడి ఆదర్శప్రాయంగా నిలుస్తాడో.ఆ గుణాలను రక్తమాంసాలతో ఉన్న ఏదేహం ఆచరించగలుగుతుందో ఆదేహానికి మానవీయతను ఆపాదించవచ్చును.

శ్రీ గడియారం వేంకటశేషశాస్త్రి రచించిన శ్రీ శివ భారతంలో మానవీయ విలువలను వివరిస్తున్నాను.

## వినయం :

ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగుండే లక్షణవే వినయం. శివాజీకి గురువులు, తల్లిదండ్రులు, పెద్దలపట్ల వినయ విధేయతలున్నాయి. బీజాపూర్ రాజ్యానికి షాజీ చేసిన సేవను గమనింపక నవాబు శివాజి తండ్రియైన షాజీని కారాగారంలో నిర్భదించాడు.తండ్రి పంపిన లేఖను శ్యామరాజు చదవటం ప్రారంభంచగా

కం. 'అని చదువుచుండ, ధర్మా
సనమును దిగి శివవిభుండు చయ్యన(జేతుల్
పెన(చి- తలవంచి-నిలిచెన్
బినయంబున: శ్యామరాజు వినిపించె నిటుల్'
(4-16 )

పై విధంగా శివాజీ సింహసనం నుండి దిగి వినయంగా తలవంచి నిలుచున్నాడు.శివాజీ తండ్రి లేఖను కళ్ళకద్దుకున్నాడు.తండ్రి కళ్ళముందర లేకపోయిన తండ్రి లేఖకు అంతగౌరవాన్ని ఇచ్చాడు.

చం.'అని పఠియించి, యుత్తరము లాతని ముంగల
నున్న.....'(4-27)

అందరం. ఇలాంటి వినయ సంస్కారాలు అలవరుచుకుంటూ సమాజంలో గౌరవాన్ని పొందుతారు.

## స్నేహభావం :

షాజీ తన నిండునెలల భర్యను, కొడుకుని తీసుకొని ఊరు వదిలి వెళుతుండగా. శత్రువులు తరుముతున్నారు. ఆ సమయంలో షాజీ తన భర్యయైన జీజియా నిండు చూలాలు ప్రయాణవేగం తట్టుకోలేదని భావించి జున్నపురంలో తన బాల్యస్నేహితుడు దగ్గరకు వెళ్ళగా శ్రీనివానరావు షాజీని ఆదరించాడు. షాజీ భార్యను తోబుట్టువుగా చూసుకొన్నాడు. షాజికి తగిన సమయంలో సలహాలు కూడా ఇచ్చి తన స్నేహాభావాన్ని చూపించాడు.

ఉ. 'ఆ గుణశాలి 'నింబళుకు' రన్వయరత్నము శ్రీనివాసరా
వీగతి వచ్చియున్న హితు నెంతయు (గూరిమి నాదరించి...' (1-88)

ఆ. 'ప్రాణమెత్తుచూచి,పరిచర్య నడిపించి
జిజియా మనంబు చింతలుడిపి....' (1-115)

ప్రాణముకన్న మిన్నగా సకల పరిచర్యలు జరిపిస్తూ ఆప్తులకు దూరముగానున్నా బెంగలేకుండా వాల్మీకి

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


ఆశ్రమమున సీతయున్నట్లు జిజియ శ్రీనివాసరావు సంరక్షణంలో సంతోషంగా ఉండెను.

**సహాయసహకారాలు :**

మొగలాయి సైన్యం దేశన్నంతటినీ ఆక్రమించి ప్రజలను హింసిస్తూ షాజీని శివనేరుకోట దాటిపోయేంత వరకు తరిమింది.షాజీ సైన్యం వెనుకంజ వేసింది. ఆ సమయంలో బిజాపూర్ మంత్రి మూరారిపంతు షాజీకి సహాయంగా సైన్యాన్ని పంపడానికి నవాబును ఒప్పించాడు. షాజీ మురారిపంతు పంపిన సైన్యం సహాయంతో మొగలులను పారద్రోలాడు. అంతలో కొందరు అసూయాపరులు మరారిపంతును హత్యచేశారు. షాజీ రెక్కలు లేని పక్షి అయ్యాడు.

ఉ. 'ఱెక్కలు లేని పక్షివలె ఱిచ్చవడెన్ షహజీ విభుండు:లా
వెక్కుచు మొగలుల్ సమయమెంచి బలమ్ముల బెంచి...' (1-242)

ఈ విధంగా మురారిపంతు స్వరాజ్యకోసం పాటుపడె షాజీకి సహాయసహకారాలు అందించి ప్రాణాలు కోల్పోయాడు.

**త్యాగం :**

ధర్మరక్షణ కోసం పూనుకొన్న శివాజీ తనకు అప్పుడప్పుడు 'ఇది క్రూరకర్మమేమో' అనే సందేహలను గురువైన, సాదువైన రామదాసు కడకు వెళ్ళి సందేహలను తీర్చుకొనేవాడు. రామదాసు లోకహితం కోసం చేసే హింస కూడా అహింసే అవుతుందని ఉపదేశించాడు. శివాజీ సందేహాలన్ని తీరిపోయాయి. రాజ్యాన్నంతటిని గురు దక్షిణగా సమర్పించానన్నాడు. శివాజీ తన వాగ్దానం ప్రకారం 'రామదాసముని రాజ్యం' అని చాటించాడు.

మ. 'తమయాజ్ఞ శిరసావహింపుచు......రాజ్యమునెల్ల
గురుదక్షిణాత్మకముగా నర్పించితిన్ మీకు' (3-247)

మ. '....................................తన వాగ్దానంబు దీర్పంగవే
యనిచెన్ భృతుల 'రామదాసముని రాజ్యం' బంచు జాటింపగన్' (3-258)

ఈ విధంగా శ్రమించి రాజ్యవిస్తరణ చేస్తున్నా శివాజీ రాజ్యమును గురువుకు తన రాజ్యన్నంత ఇచ్చి త్యాగం చేశాడు.

**మధురభాషణ :**

మృదువైన మాట కోపమును చల్లార్చును.కత్తి కంటే కూడా మాటకు పదునెక్కువ అని పెద్దలంటారు.జీజియ తండ్రి లుకజీ సైన్యసమేతుడై తన అల్లుడిని అంటే జీజియ భర్త షాజీనిపై దండెత్తి వచ్చాడు.నిండుచూలాలైన జీజియ కోపంతో మండిపడుతున్న తండ్రి దగ్గరకు వచ్చి వీర, కరుణరస నిర్భరంగా మధురభాషణతో మాట్లాడింది

తే. 'ఇంత ప్రళయంబు గలిగింపనేలనయ్య!
కనికదములేదా........................' (1-103)

ఆ. 'ఉబికి రెండు కనుల నురియాడుచున్నది
కన్నప్రేమ-నన్నుగొన్నప్రేమ..........' (1-105)

మ. 'పసుపుం గుంకుమ పూలు పూజలిడి.....'(1-106)

జీజియా తండ్రి తనను ప్రేమతో చూసిన ఘట్టాలాన్నింటిని గుర్తు చేసింది. పసుపు, కుంకుమ, పూలు మొదలగు మంగళకర వస్తుసంపదచే బ్రాహ్మణుల దీవెనలతో కట్టించిన మంగళసూత్రాన్ని నీ చెతులారా త్రెంపతలంచితివా! పశుపక్ష్యాదులు కూడ తమ పిల్లల క్షేమము కోరుకుంటాయి. ఈ విధంగా జీజియా తండ్రి హృదయం కరిగేటట్లు చక్కని మాటతీరుతో మాట్లాడింది లుకజీ ఆ మాటలకు మెత్తుబడి కుమార్తెను తనలో రమ్మన్నాడు.

**శరణాగతి :**

శివాజీపై దండెత్తడానికి ఒకవైపు మొగలులు, మరోవైపు బీజాపుర్ సుల్తాన్ వస్తున్నారు. శావంతుడు అను రాజు శివాజీని జయించడానికి వారి సైన్యంతో తలపట్టాడు. శావంతుడు యుద్దాలలో అలసిపోయి పోర్చుగీసుల శరణ జొచ్చాడు. వారు ఆశ్రయమివ్వలేదు. చివరకు శావంతుడు శివాజీని శరణకోరాడు.

ఉ. ' వ్రేసిన రాముబాణమున..................................వి
న్యాసముజోపి: రాతడు దయామయుడై శరణంబొసంగుచు..' (5-319)

శివాజీ శరణుకోరిన వారిని వీడిచిపెడతాడు వారి పట్ల అంతకఠినంగా వ్యవహరించడు. శావంతుడికి వారి రాజ్యాలను తిరిగి ఇచ్చివేశాడు.

మొగలుల తరుపున యుద్ధం చేసిన వీర వనిత.ఆ యుద్ధంలో సైనికులు పారిపోగా ఆమె శివాజీని శరణు వేడింది. శివాజీ ఆ హైందవకాంతకు ఆభయమిచ్చి గౌరవించాడు.

తే. 'వారిలో వీరవనిత-'మహూరు' నేలు
నుదయరాముని యిల్లాలు.........' (8-31)

ఉ. 'క్రందుగ బోరుసల్పుచు...........' (8-32)

శివాభారతములో శివాజీ చాలా వరకు శరణు కోరిన వారిని విడిచిపెట్టడమే కాకుండా వారికి అభయమిచ్చి దారి చూపిన సంస్కరణశీలి.

## సహనగుణం :

సహనం సముద్రంకన్నా గొప్పదంటారు పెద్దలు. సహనంతో సమస్తాన్ని జయించవచ్చు. మహారాష్ట్రులు దైవభక్తి, స్వతంత్రత, సంప్రదాయం, దేశాన్ని రక్షించుకొనే ధైర్య సాహసాలు మరాటులకు సహజ లక్షణాలు. వీరి సహకారంతో బహమనీ సుల్తానులు రాజ్యమేలుతున్నారు. సుల్తానులు మరాటులకు అనేక విధాలుగా ఆశలుచూపి కపట ప్రేమను నటిస్తున్నారు.అంతేకాక పంటలు పండకపోయినా పన్ను వసూళ్ళు చేయడం, మతాచారాలను మంటగలపడం ఇలా అనేక రకాల ఇబ్బందుల సహనంతో భరించుకున్నారు. ఆత్మాభిమానం గల వీరు అడవులకి, పర్వతశ్రేణులలో అజ్ఞాతవాసంలో ఉన్న పాండవులవలె జీవిస్తున్నారు.

శా. 'స్వాతంత్రంబున బట్టి చావవలె...... ' (2-33)

తే. 'యతులు, పేదరైతులు భక్తతతులుబసు
కాపరులుపై............................' (2-35)

దక్కనలపై ఢిల్లీ సుల్తానులు అడుగులు పెట్టిన నాటి నుండి మహరాష్ట్రుల బాధలకు అంతులేదు. స్వమతాభిమానులైన మరాటులు ఒక మహపురుషుని అవతారం కోసం సహనంతో వేచిచూస్తున్నారు.

## జీవకారుణ్యము :

జీవులపట్ల దయ చూపించడం.ఒకనాడు శివాజీ వింతలు చూడడానికి విహారానికి వెళ్ళాడు.ఒక అంగడి సమీపంలో కొందరు ఒక ఆవును బంధించడం చూశాడు. ప్రాణభయంతో కంపిస్తున్న ధేనువును, దాని చుట్టూ తిరుగుతూ అరుస్తున్న లేగదూడు చూసి ఒక్క ఉదుటున వారి దగ్గరకు వెళ్ళాడు.

మ. 'ఇదియే ధర్మపథంబు? మానవులుగారే?జాలి లేదయ్యోనే
మది?మికొండొకముల్లు గ్రుచ్చుకొన 'నమ్మా' యంచు వాపోదురే
గద?యో బిడ్డల నెవ్వడైన జెనకంగా..........' (1-158)

ఇదేమన్న ధర్మమా? మీరు మనుష్యులేనా? మీకు ముల్లుగ్రుచ్చుకొన్నంతనే బాధను భరించలేక వాపోవుదురు. మీ బిడ్డల జోలికి ఎవరైన పోయిన వారిపై వాదునకు దిగుదుకు కదా! నోరులేనిదని, దిక్కులేనిదని, జంతువుని కత్తులు దూయూట న్యాయమేనా? అయ్యా! ఇది పాపకార్యమని నేడు మీవల్ల వినుచున్నాము. మమ్ములను క్షమించి వదిలిపెట్టమని వారు శివాజీని దీనముగా వేడుకొనిరి.శివాజీ వారిని మన్నించి తగిన ధనమిచ్చి ధేనువును బంధవిముక్తను చేశాడు. శివాజీ జీవులపట్ల ఎంత కరుణ హృదయుడో అని తెలుస్తుంది. వాళ్ళు శివాజీ మాటలను ఆదరించి గోవధా ప్రయత్నాన్ని వివమించుకున్నారు. దయగల మనసే దేవుని మందిరమని అని శివాజీని చూస్తే తెలియచున్నది.

## పశ్చాత్తాపం :

శివాజీ తోడుంటే దక్షిణ రాజ్యమంతా జయించవచ్చుని పాదుషా జయసింగు ద్వారా ఆగ్రాకు రప్పించి అతనిని కదలనీయక తిరిగి వెళతానన్న అంగీకరించక పాదుషా కట్టుదిట్టం చేస్తాడు. శివాజీ తన సమయస్ఫూర్తితో తప్పించుకోవడం వలన ఆనింద జయసింగు తన కొడుకు రామసింగు మీద పడుతుంది. నిష్పక్షపాతంగా, స్వార్థరహితంగా జీవితాంతం మొగలులను సేవించినందుకు తనకు దక్కిన ఫలితం అవమానం జయసింగు కృంగి

పోయాడు. శివాజీ తనను నమ్మినందుకు ఉపకారం చేయబోయి తనకు తెలియకుండానే అపకారం చేసి నందుకు జయసింగు బాధపడి పశ్చాత్తాపడ్డాడు. అవ మానాన్ని నిందను తట్టుకొలేక మరణించాడు.

చ.'అకుటిలు (డాత్మగౌరవ సమంచితుడాజయసింహు
డట్లు
.........దాను జూపు ప్రభుభక్తి నిరర్థకమౌటగాక నిం
దకు గుఱియౌటకు గడువెతంబడి యిట్లు దలంచె
నాత్మలోన్ ' (7-126)

మ. 'శివరాజా! సెలవిమ్ము!..............................' (7-141)

శివాజీ క్షేమంగా బయట పడినందుకు సంతోషించి అతనిని దీవించి అవమానాన్ని, నిందను తట్టుకొలేక మరణించాడు.

## ధర్మం :

జీవితాన్ని సార్థకం చేసుకునే దిశలో ప్రయాణించే మనిషి సాధించవలసిన మొట్టమొదటి పురుషార్థం 'ధర్మం' సందర్భాన్ని బట్టిధర్మానికి పలు అర్థాలున్నాయి."ధర్మాన్ని ఆచరించవలసిందే కాని ఆశించేదికాదు. ఆజ్ఞాపింపబడేది కాదు" ఒక వ్యక్తి దృష్టిలో ధర్మమైనది మరొక వ్యక్తి దృష్టిలో అధర్మంగా కనిపించవచ్చు.ధర్మం యొక్క స్వరూపయే భగవంతుడంటారు.

శివాజీ తరచు సాదువైన రామదాసును కలవడానికి వెళుతుంటాడు.ఒకసారి శివాజీ ధర్మరక్షణ కోసం పూను కొన్న తనకు ఒక్కొక్కప్పుడు ఇది 'క్రూరకర్మమేమో' అనే సందేహం కలుగుతుంటుందని నేను ముందుకు వెళ్ళితే లోకం వ్యతిరేకత చూపుతుందని ఈ పరిస్థితిలో ఏంచేయాలో చెప్పమని అర్థించాడు. అప్పుడు సమర్థరామ దాసు శివాజీతో ఇలా పలికాడు.

తే. "దాన స్వార్థము(గోరు భూధవులకంటె
మునులుమేలు, వారలకంటె మొగి(బరార్థ
సాధకులు మేలు, వారిలో జ్ఞానధనుని
కంటే రాజర్షి శాంతి రక్షకు(డు మేలు." (3-211)

దుర్మార్గులైన రాజులు లోకాన్ని నాశనం చేస్తున్నప్పుడు వారిని సమర్థుడైన వాడు సహించి ఊరుకోకూడదు. అది లోకహిత యజ్ఞంగా నేను భావిస్తానన్నాడు. స్వార్థం కోసం కాక లోకహితం కోసం చేసే హింస కూడా అహింసే అవు తుందని భవాని మాత ధర్మదండాన్నిచ్చి నిన్ను పంపినదని సంశయాన్ని వీడి ధర్మ విజయమెత్తి దేశాన్ని రక్షించమని ఎన్నో ధర్మవిషయాలను తెలిపాడు.

## పరస్త్రీపట్ల మాతృభావన - క్షమాగుణం - పరమత సహనం :

అబ్బాజి సోన్‌దేవుడు కళ్యాణిని కల్యాణిదుర్గాని జయించి ఆ సర్దారును, రాణివాసాన్ని బంధించి తీసుకు వచ్చామని తెలిపాడు. ఆ మాటవిని శివాజీ రుద్రు డయ్యాడు.

మ. 'శివరాజంతట......పుణ్యదేవతలు,మాతా!
తప్పుసైరింపుమీ' (3-161)

తే. "యవన పుణ్యాంగనామణి వగుదుగాక
హైందవులపూజ తల్లియట్లందరాదె!
నీదురూపము నాయందు లేదయైన(
గనని తల్లివిగా నిన్ను గారవింతు" (3-164)

శివాజీ వెంటనే వారి బంధాలను తొలగింపచేసి మహమ్మదీయ స్త్రీవైన నీవు హిందువులకు తల్లివికావా ఏమి! అని క్షమాపణ వేడుకొనెను.

శా. 'మా సర్దారుడు తొందరపడి యసన్మార్గంబునన్
బోయో.......' (3-165)

మా సర్దారు తొందరపడి బంధించి తీసుకువచ్చాడు.ఆ యవన స్త్రీని తల్లిగా గౌరవిస్తానని పలికి, ఆమెను,ఆమె భర్తను తన సైన్యాన్ని తోడిచ్చి సగౌరవంగా పంపాడు. శివాజీ శీలములోని మూడు విషయాలు తెలియవచ్చినది. అతని క్షమగుణము, పరస్త్రీ గౌరవబుద్ధి, పరమత సహనం కనిపిస్తాయి. తనకన్న గొప్పవాడు,సమానుడైన శత్రువు చేత చిక్కిన వారిని అవమానించియో, శిక్షించియో చేస్తారు.కాని ఔదార్యము చూపి విడుచుటవలన కలుగు తృప్తియే గొప్పదై ఉండును. హిందుమతములో, ఇస్లాము మతము నందున క్షమయే సర్వోత్తమ సుగుణముగ చెప్పబడెను.

**భ్రాతృభక్తి-ప్రభుభక్తి-త్యాగం :**

తానాజీ తమపైన సూర్యాజీలో సోదరభావం, స్వామి భక్తి, త్యాగం అనే మానవీయ విలువలు కనిపిస్తాయి. తానాజీ సింహగఢ్ దుర్గాన్ని జయించడంలో యుద్ధంలో మరణించాడు. సోదరుడిని వేతుకుంటూ వచ్చిన సూర్యజీ అన్న మరణానికి తల్లడిల్లాడు. ప్రస్తుత కర్తవ్యం అన్న ప్రతిజ్ఞ సూర్యాజీకి స్ఫురించెను పారిపోతున్న భటులను చూసి తనదు:ఖాన్ని దిగమ్రింగుకొని వారిని ఉత్సాహ పరిచాడు.

శా.'ధైర్యోత్సాహము లేపుమిఋమగఁడై, తానాజీకిన్
దమ్ముఁడై
సూర్యాజీ ప్రతిపక్షనిర్మథన సాసూయ త్వరాహం
క్రియా..' (7-269)

వీరభద్రుడు వలె విజృంభించి శత్రువులను చీల్చి చెండాడి సింహగఢ్‌పై హైందవ పతాకాన్ని ఎగురు వేయించాడు. తానాజీ శవాన్ని చూసి శివాజీ కన్నీరుమున్నీరయ్యాడు. సూర్యాజీ శివాజీకి అండగా ఉంటామన్నాడు. సూర్యాజీ భ్రాతృభక్తికి, ప్రభుభక్తికి సంతోషించి శివాజీ అతని ప్రస్తుతించాడు.

తానాజీ స్థానమున సూర్యాజీని నియమిస్తున్నట్లు శివాజీ సభాముఖముగా తెలియజేసెను.అప్పుడు సూర్యాజీ

ఉ. 'అన్నవహించు భారమదియంతయు నాపయినిల్పి, వారికొ
మన్ననలెల్లఁదత్ప్రయకుమారునకీ వరమిచ్చినారుగా
మున్నె యనుగ్రహింపుడు ప్రభూ!.............' (8-10)

అన్న స్థానమున తానాజీ కుమారునకు ఆ పదవి గౌరవాన్ని కలిగించమని అర్థించాడు. నన్ను రెండవ అంగరక్షకునిగానే కొనసాగనీయమని అనుమతించండి. ఈ మాటు విన్న శివాజీ.

ఉ. '......................................జలింపని భక్తి రక్తి, య
త్యంత వినీతి నీతి,పటుధైర్యము శౌర్యము సూర్యజీయెడన్
దంతురమౌచు,మాకొక ముదంబును విస్మయ
మున్ ఘటించెడున్' (8-13)

ఉ. 'అతని త్యాగలక్ష్మికి సమర్పన, సింహగడంబు
గెల్చు.......' (8-14)

సూర్యాజీ త్యాగనిరతిని, ఔదర్యమును, పరాక్రమాన్ని మెచ్చుకొనెను. సూర్యాజీ కోరినట్లు శివాజీ ఆ విధంగానే చేసెను. ఈ విధంగా శివభారతంలో మాతృపితృ సేవ, గురుభక్తి, పరోపకారం, సాహసం, నమ్మకం మొదలుగునవి ఇలా అనేక కోణాలలో మానవీయ విలువలు కనిపిస్తాయి.

శో. "కర్తవ్యమేవ కర్తవ్యం ప్రాణై: కంఠగతైరపి!
అకర్తవ్యం నకర్తవ్యం ప్రాణై:కంఠగతైరపి!! "

"గొంతుమీదకొచ్చిన, ప్రాణాలమీదికొచ్చిన చేయదగిన పనినే చేయాలి. చేయకూడని పనులను చేయకూడదు". అని పెద్దలు చెప్పిన నియమాన్ని పాటించాలి. ఇలా మానవులంతా సమాజం మేలుకోసం పాటించాల్సిన ధర్మాలనే మానవీయ విలువలు అంటున్నాం. ప్రతి మానవుడు మానవీయ విలువలను కలిగియుండి లోక క్షేమం కోసం పాటుపడాలి.

**ఆధార గ్రంథాలు :**

1. శ్రీశివభారతము - గడియారము వేంకటశేష శాస్త్రి
2. సాహిత్యతత్వము శివభారత దర్శనము - సర్దేశాయి తిరుమలరావు
3. హిందూ-పద్-పాదషాహి - కళాప్రపూర్ణ శ్రీ మరుపూరి కోదండరామిరెడ్డి

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ
UGC Approved Journal No. 42500

# వైష్ణవభక్తి సాహిత్యము - జీవన విధానం మరియు సంస్కృతి

- జె. పద్మమాలిని, ఆంధ్రోపన్యాసకులు, ఎస్.డి.హెచ్.ఆర్. డిగ్రీ కళాశాల, తిరుపతి.

'అయ్యర్' అనే పదమును మధ్య యుగములో ఒక కూటమిగా ఏర్పడిన తమిళస్మార్త బ్రాహ్మణులకు ఒక హోదాగా ఉపయోగించేవారు. కానీ, 11వ శతాబ్దంలో శ్రీ వైష్ణవదైవాన్ని కొలిచే వేరొక నూతన విభిన్న శాఖ ఏర్ప డింది, ఈ వర్గంలో వారిని "అయ్యంగార్లు," అని పిలిచే వారు.

అయ్యర్ల సాంప్రదాయ వృత్తి దేవాలయాలలో మంత్రాంగం లేదా హిందూ మత ఆచారాలను పాటిం చటం. అయినప్పటికీ, పూర్వ కాలం నుండి, అయ్యర్లు మతాంతర వృత్తులను చేపట్టుటకు ఎటువంటి నిషేధము లేదు. అయ్యర్లు ఎక్కువగా ప్రాచీన తమిళ రాజులకు పరిపాలనాధికారులుగా ఉద్యోగాలు చేసేవారు. మధ్య చోళుల పాలనా సమయంలో, వారి రాజ్యాలకు ప్రధాన సేనాధిపతుల పదవులు కూడా ఇచ్చేవారు.

ప్రసిద్ధ సాంప్రదాయం ప్రకారం, అయ్యర్లు ఉత్తర భారతదేశం నుండి వలస వచ్చిన భారత-ఆర్యన్ల సంతతకి చెందినవారు. సంస్కృతి మరియు సంప్రదాయాలను అనుసరించి అయ్యర్లు విభిన్న శాఖలుగా వర్గీకరించ బడ్డారు. బ్రాహ్మణుల అందరి లాగానే వీరిని కూడా వారి గోత్రాలను, లేదా వారి వంశాలను, మరియు వారు అనుసరించు వేదాన్ని అనుసరించి వర్గీకరించారు.

## జీవన విధానం మరియు సంస్కృతి :

సాంప్రదాయ విలువలు, సాంప్రదాయ వేషధారణ, కళా సంరక్షణ, ఆహారం.

### సాంప్రదాయ విలువలు :

అయ్యర్లు సాధారనంగా పూర్వాచార జీవితాలను గడుపుతుంటారు మరియు వారి నియామాలు మరియు సంప్రదాయాలను నిష్కర్షగా అనుసరిస్తుంటారు. అయినప్పటికీ, ఈ మధ్య కాలములో, వీరు మతాతీత వృత్తుల కోసం వారి సాంప్రదాయ వృత్తి ఆలయాలలో అర్చకులుగా చేయుటను వదులుకుంటున్నారు, దీని వలన సమకాలీన అయ్యర్లు వారి పూర్వీకుల కన్నా కొంత మృదువుగా ఉంటున్నారు. అయ్యర్లు మనుస్మృతినే కాకుండా అపస్తంబ మరియు భౌధయాన యొక్క గృహ్య సూత్రాలను కూడా అనుసరిస్తారు. వీరిది పితృస్వామన్య వ్యవస్థ కాని మిరాసి వ్యవస్థ కాదు. సంగీత విద్వాంసుడు యం.వి. శివన్ యొక్క చిత్రం. చాతి మీద, మోచేతుల మీద మరియు నుదిటి మీద కనిపిస్తున్న మూడు అడ్డ గీతాలు పవిత్ర భూడిద (విభూతి)తో పెట్టుకున్నవి, ఈ విధంగా సాధారంగా పూర్వాచార శైవులు పెట్టుకుంటారు.

అయ్యర్లు సాధారణంగా శాకాహారులు. కొందరు ఉల్లి మరియు వెల్లులి భుజించుట మూలంగా కొన్ని ఇంద్రియాలు ఉత్తేజితం అవుతాయనే కారణంతో వీటిని భుజించకూడదని శపథం చేసుకున్నారు. ఆవుపాలు మరియు పాల ఉత్పత్తులను తీసుకోవచ్చును. వారు మద్యాన్ని మరియు పొగాకుని ముట్టుకూడదు.

అయ్యర్లు సుదీర్ఘమైన స్వచ్ఛమైన ఆచారాలను స్వయంగా మరియు గృహములో పాటిస్తారు. స్త్రీలు ఉదయాన్నే అభ్యంగన స్నానం చేయకుండా వంట చేయుకూడని సమయంలో పురుషులు వారి "పదహారు విధులను" నిర్వహించటం నిషేధము. ఆహారాన్ని భగ వంతునికి నైవేద్యం సమర్పించిన తరువాతనే తీసుకోవాలి.

మడి ఆచారమును నిర్ణయించినపుడు తప్ప స్నానం ఆచరించుటకు చక్కగా పరిశుభ్ర పరచుకోవటంగానే పరిగణిస్తారు. 'మడి' అనే పదమును తమిళ బ్రాహ్మణులు ఒక వ్యక్తి శారీరకంగా పరిశుభ్రంగా ఉన్నాడని సూచించు టకు ఉపయోగిస్తారు. మడి ఆచారమును పాటించే టప్పుడు, బ్రాహ్మణులు అప్పుడే ఉతికి ఆరబెట్టిన వస్త్రములను ధరించాలి, మరియు ఆ వస్త్రాలను మడిలో ఉన్న వ్యక్తులు తప్ప వేరెవరూ తాకరాదు. కేవలం చల్లటి

నీళ్ళతో స్నాం చేసిన తరువాత, మరియు అలాంటి దుస్తులను ధరించిన తరువాతనే వారు మడి స్థితిలో ఉన్నట్లు చెప్తారు. ఈ మడి ఆచారమును ఆధునిక కాలములో కూడా కొన్ని రకాల మతాచార వేడుకల సమయంలో కూడా పాటిస్తున్నారు.

అయ్యర్లు కాఫీని ప్రత్యేకంగా చప్పరిస్తూ తాగుతారు. ప్రస్తుతానికి ముందు శతాబ్దం వరకు కూడా ఒక అయ్యర్ వర్గానికి చెందిన విధవ పునర్వివాహం చేసుకోవటానికి ఎప్పటికీ వీలులేదు. ఆమె భర్త మరణించిన తరువాత, ఒక అయ్యర్ స్త్రీ శిరోముండనం చేయించుకోవాలి. ఆమె నుదిటి మీద కుంకుమం లేదా సింధూరం బొట్టుని తొలగించాలి. మరియు నుదిటి మీద పవిత్ర విభూదిని పెట్టుకోవాలి.ఈ ఆచారాలు అన్ని మార్పు చెందుతున్న ఆచారాలలో గణనీయంగా తగ్గుముఖం పడుతున్నాయి.

**సాంప్రదాయ వేషధారణ :**

అయ్యర్ పురుషులు సాంప్రదాయంగా వేష్టిలు లేదా ధోతిలు కాని ధరిస్తారు. ఇవి నడుము నుండి పాదాల వరకు ఉంటాయి. వీటిని నూలు మరియు అప్పుడప్పుడు పట్టుతో తయారు చేస్తారు. వేష్టిలు విభిన్న రీతులలో ధరిస్తారు. వీటిని ఒక రకమైన బ్రాహ్మణ పద్ధతి పంచకచం (సంస్కృతం పదాలు పంచ మరియు గజం అర్థం "ఐదు గజాలు" నుండి వచ్చింది. పంచకచం యొక్క పొడవు ఐదు గజాలు ఉంటుంది. కాని రోజూ ధరించే వేష్టిల పొడవు నాలుగు లేదా ఎనిమిది మూరలు పొడవు ఉంటుంది). వీరు ఒక్కోసారి ఒక వస్త్రాన్ని భుజం చుట్టూ వేసుకుంటారు దీనిని అంగవస్త్రం అని పిలుస్తారు (శరీర-వస్త్రం). పూర్వం తపస్సు చేసే అయ్యర్లు వారి నడుము చుట్టూ లేదా ఛాతీ చుట్టూ జింక చర్మాన్ని లేదా గడ్డిని కాని కట్టుకునేవారు. సాంప్రదాయ అయ్యర్ స్త్రీ తొమ్మిది గంజాల పొడవు ఉన్న చీరను కట్టుకుంటుంది. దీనిని మదిసార్ అని అంటారు.

**కళా సంరక్షణ :**

అయ్యర్లు కళలను మరియు శాస్త్రాలను కాపాడు కొనుటకు గొప్ప ఆసక్తి చూపుతారు. వీరు భరత నాట్య శాస్త్రం భరతనాట్యం సంబంధమైన శాస్త్రమును కాపాడే బాధ్యత తీసుకున్నారు, ఇది తమిళనాడు యొక్క శాస్త్రీయ నృత్య విధానం. 20వ శతాబ్ధపు మొదటిలో, నాట్యము సాధారణ్‌గా దేవదాసిలకు మాత్రమే సంబంధించిన అగౌరమైన కళ. రుక్మిణి దేవి ఆరండేల్, బ్రాహ్మణులలోని సామాజిక మరియు కుల కట్టుబాట్లను ఛేదించి వారిని నాట్య శాస్త్రములో భాగం పంచుకునే విధంగా చేసినది. డికె పట్టంమల్ (కుడి, సాంప్రదాయ సంగీత గాయకు రాలు, ఆమె సోదరుడు, డికె జయరామన్ తో ఒక పాట కచేరీలో, చిరకా 1940 మొదటిలో అయినప్పటికీ, నాట్యంతో పోల్చుకుంటే అయ్యర్లు సంగీత రంగంలో ఎక్కువగా ఆసక్తి చూపుతారు. కర్నాటక సంగీత త్రయానికి 18వ శతాబ్దపు చివరలో కొన్ని అద్భుతమైన స్వర సమ్మేనములు చేయాల్సిన బాధ్యత పడింది. ఈ రోజు, సాంప్రదాయ సంగీతంలో ప్రసిద్దులు దానితో పాటు భారతదేశ చలనచిత్రాలలో నేపథ్య గాయకులు అయిన నిత్యశ్రీ మహాదేవన్, ఉష ఉతప్, శంకర్ మహాదేవన్, మహాలక్ష్మి అయ్యర్, హంసిక అయ్యర్ మరియు నరేష్ అయ్యర్ వంటివారు ఉన్నారు. అయ్యర్లు ఇంకా గణనీయంగా నాటకం, హరికథ మరియు దేవాలయ నిర్మాణ శాస్త్రం వంటి వాటిలో కూడా పాలుపంచుకుంటున్నారు.

సాహిత్యము మరియు జర్నలిజం (వార్త సేకరణ), వంటి రంగాలలో కూడా అయ్యర్ వర్గం చాలా మంది ప్రముఖులను తయారు చేసింది. అలాంటి వారిలో మచ్చుకకు కొందరు ఆర్.కె. నారాయణ్, ఆర్.కె. లక్ష్మణ్, సుబ్రహ్మణ్య భారతి, కల్కి కృష్ణమూర్తి, ఉల్లూర్ పరమేశ్వర అయ్యర్, మరియు చో రామస్వామి. అయ్యర్లు ఇంకా తమిళ భాషలో మరియు సాహిత్యములో కూడా సమాన ప్రతిభ చూపెడుతున్నారు.

**ఆహారం :**

అయ్యర్ల ముఖ్య ఆహారం శాకాహారం, దక్షిణ భారత దేశములోని లక్షలాది ప్రజలకు ముఖ్య ఆహారమైన అన్నమునే ఎక్కువగా తీసుకుంటారు. శాకాహార పదార్థాలు తరచు అయ్యర్ల గృహములలోనే తయారు చేసు

కుంటారు. ఖచ్చితంగా ఉండాల్సిన వంటలు రసం, సాంబార్ వంటి వాటిలో పాటు ఇంట్లో తయారు చేసిన నెయ్యి ఆహారములో ఉండాల్సిన ముఖ్యమైన పదార్థము మరియు సాంప్రదాయ భోజనము నిండుగా ఉన్న అన్నము మరియు ముద్దపప్పు మీద నెయ్యి పోసిన తరువాతనే మొదలు పెట్టాలి. కమ్మని వంటలను రుచి చూసేటప్పుడు, దక్షిణ భారతదేశంలో సాంప్రదాయంగా కనిపించే అధికారాలు మరియు వేడిని ఈ విధానం అనుసరించదు. అయ్యర్లకు పెరుగు అనే ఎక్కువ ప్రీతి అని చెప్తారు. మిగిలిన దక్షిణ భారతదేశ పదార్థాలు దోశ, ఇడ్లీ వంటి పదార్థాలు కూడా అయ్యర్లకు ఇష్టమైన పదార్థాలు. పానీయాలలో కాఫీ మరియు ఆహార పదార్థాలలో పెరుగు అయ్యర్లకు తప్పని సరిగా ఉండాల్సిన పదార్థాలు. అయ్యర్ల ఆహారం ముఖ్యంగా తమిళ శాకాహార విధానంలో బియ్యమును కలిగి ఉంటుంది. వీరు ఆహారాన్ని అన్నశుద్ధి అనే ఒక ఆహారాన్ని శుద్ధి చేసే ఆచారమును పాటించిన తరువాతనే భుజిస్తారు. ఆ పదానికి అర్థము ''అన్నమును శుద్ధి చేయుట''.

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి కథల్లో - ఫ్యాక్షనిజమ్

- పి.వి. రమణారెడ్డి, ఆంధ్రోపన్యాసకులు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, విశాఖపట్నం.

సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి కథల్లో ఏ కథను తీసుకున్నా దేనికదే అక్షర శిల్పం. మనసుల్ని కదిలించే లోలోపలి భావాల్ని ఎవరికి వారు ప్రశ్నించుకొనే సంవేదన. మనిషి మేథస్సుకు పదును పెడుతూ, ఎన్ని కోణాల్లోనో ప్రతిఫలించే ఈ కథలు చదివి తీరడమే కాక కలకాలం పదిలంగా దాచుకోదగ్గవి. మనసు లోపలిమనసును బిగబట్టించి పాఠకుడి చేత కన్నీళ్లు పెట్టించే కథలు సన్నపురెడ్డి కలం నుండి జాలువారాయి. "వీరనారి", 'కన్నీటి కత్తి' భయంనీడ, 'వీరమరణం' సన్నపురెడ్డి వ్రాసిన ఫ్యాక్షన్ కథలు. ఫ్యాక్షన్ గొడవల వల్ల చిన్నాభిన్నమైన కుటుంబాలు, అనాధలైన పిల్లల జీవితాలు, భయం నీడలో బ్రతికే రాజకీయ నాయకుల ఆర్భాటాలు ఈ కథల్లో ఉంటాయి. రాయలసీమలో బాంబుల సంస్కృతి, ఫ్యాక్షన్ గొడవలు అత్యంత మామూలు విషయాలు. ఇంట్లో మగాడు బయటికెళ్లి సాయంత్రం తిరిగి వచ్చేదాకా భయం నీడలో గడుపుతుంటారు ఆడవాళ్లు. ప్రధానంగా రాజకీయాల్లో వుండే పురుషుల భార్యలు ఎంతో ఆందోళనకు గురి అవుతారు. గ్రామాల్లో యిరువర్గాల్లోనూ ప్రాణాలొడ్డి హత్యలు చేసే కిరాయి రౌడీలు, అనుచరుల భార్యల దృష్టి కోణం నుంచి చెప్పబడిన కథ "వీరనారి".

ఈ కథలో ఈశ్వరమ్మ తన భర్తను ఫ్యాక్షన్ గొడవలు వదలమని ప్రతీ రోజూ పోరు పెట్టేది. ఆమె మాటను పెడచెవిన పెట్టడమే కాకుండా కొట్టేవాడు. కాని ఆమె తన ప్రయత్నం మానలేదు. ఒక రోజు దిబ్బలో పూడ్చిన బాంబును ఆటవస్తువుగా భావించి ఆడుకోపోగా అది పేలి పిల్లాడి రెండు ముంజేతులు తెగిపోతాయి. అప్పుడతనికి తెలిసి వచ్చింది. భార్యభర్తలిద్దరు కొడుకు వైద్యం కోసం టౌనుకు వస్తారు. అప్పటి నుండి ఈశ్వరమ్మ భర్తను బయటికి వెళ్ళనీయలేదు. ఈశ్వరమ్మ భర్త ముఖ్యమైన పని మీద ఒక రోజు బైటికి వెళతాడు. భర్త వీధిలోకి వెళ్ళినప్పట్నించి మనస్సులో అలజడిగానే ఉంటుంది. అతను వెళ్ళిన కొంత సమయానికి పక్క వీధిలో బాంబు పేలుతుంది. అక్కడ ఒక వ్యక్తి హత్య చేయబడ్డాడని, ఆ దారిలో వెళ్ళేవాళ్లు చెప్పగా వింటుంది ఈశ్వరమ్మ. తన భర్తేమోనని ఏడ్చుకుంటూ వెళుతుంది. ఆమెకు సంబంధించిన మనిషేమోనని గుమికూడిన జనం దారి యిస్తారు. కళ్లు తుడుచుకుంటూ శవం వైపు పరిశీలనగా చూస్తుంది. వెంటనే ఏడుపు ఆపి లేచి తన భర్త కాదని వెనుతిరుగుతుంది ఈశ్వరమ్మ.

అదే వీధిలో ఉన్న యింకొక స్త్రీ ఏడ్చుకుంటూ సంఘటన జరిగిన చోటికి వెళుతుంది. ఈశ్వరమ్మ పిలుస్తున్నా ఆగకుండా ఆమె వెళుతుంది. మరికొద్ది సేపట్లో వెనక్కి వచ్చి ఆమె తన పిల్లాడిని తీసుకొని ఆటోలో వెళ్ళిపోతుంది. ఆ తర్వాత ఆమెని వెదుక్కుంటూ మొదట ఆమె మామ, ఆ తర్వాత ఆమె తండ్రి వేరు, వేరుగా వచ్చి ఈశ్వరమ్మను విచారిస్తారు. ఆమె పేరు దుర్గ అని, చనిపోయిన వ్యక్తి ఆమె భర్త అని ఈశ్వరమ్మకు వారి ద్వారా తెలుస్తుంది. తన నుండి విడదీసి, తన కొడుకును బయటికి తీసుకొని రావడం వల్లనే, ఈ రోజు తన కొడుకు బలయినాడని, దాన్ని వదలకూడదని వెళ్ళిపోయిన తన కోడలిపైన ఆమె మామ రంకెలేస్తాడు.

చీకటి పడిన తరువాత భర్త రాగానే భోరున ఏడుస్తుంది ఈశ్వరమ్మ. ఇల్లు విడిచి ఎక్కడికి వెళ్లొద్దని కోరుతుంది. ఉదయం నుండి జరిగిన సంఘటనలన్నింటిని భర్తకు తెలియజేస్తుంది. దుర్గ పారిపోవడానికి కారణమేమిటని భర్తను అడుగగా, కొడుకును చంపుతారనే భయంతో వెళ్ళి ఉంటుందని అతను అంటాడు. అతని సమాధానం ఆమెకు నచ్చదు. చిన్నప్పటి నుండే పగ, ప్రతీకారాల పాటలు పాడిస్తూ, బాంబులు, కత్తులతో ఆడిస్తూ కొడుకును వీరపుత్రునిగా తీర్చిదిద్దే వీరమాతగా

మారుటకు శక్తి లేకనే దుర్గ వెళ్ళిపోయి ఉంటుందని ఈశ్వరమ్మ భావిస్తుంది.

రాయలసీమలోని ఫ్యాక్షనిస్ట్‌ల భార్యల యొక్క అంత రంగాల్ని చక్కగా ఆవిష్కరించాడు రచయిత. "ఊళ్లో బాంబుల మోత, ఒక మనిషి స్పాట్‌డెడ్ అన్న వర్తమానం, నా మొగుడేనన్న ఆరాటంతో సంఘటనా స్థలానికి పరు గెత్తడం, శవాన్ని చూసిన తర్వాత నా మొగుడు కాదు అన్న సాంత్వన, పగవారికి కూడా రాకూడదనిపిస్తుంది.

'కన్నీటి కత్తి'లో ఒక పసి పిల్ల ప్రేమ కిరాయి హంతకుని మార్చేయడం తెలుగు సినిమా లాగా ఉంటుంది. ఇది చదువుతూ ఉంటే "బంగారు పాప, పాప కోసం" లాంటి సినిమాలు గుర్తుకొస్తాయి.

కిరాయి హంతకుడు 'గిద్దలూరికి' అరటి గెలలతో వచ్చే ఒక పల్లె రైతును చంపడానికి ఒప్పందం కుదుర్చు కున్నాడు. గిద్దలూరికి వెళ్ళే బస్‌ను ఆపి అందులో ఎక్కు తాడు. కండక్టరు వెనుక నాలుగో సీట్‌లో కూర్చుంటాడు. మెలిదిరిగిన నల్లని మీసాలతో, ఎర్రని కనుగుడ్లతో, ఆముదమంటిన గుబురు తలతో ఉన్న అతన్ని ఆ సీట్లో కూర్చున్న పాప చూసి కిటికీ వారగా సర్దుకుంటుంది. అతను పాపకు సంబంధించిన వివరాలు తెలుసు కుంటాడు. పాపది 'కొండమోటు పల్లె' అని వినగానే గతం అతని మనసులో మెదులుతుంది. ఆ పరిసరాల్లో రెండు, మూడు రోజులు తిరిగి ఒక రైతును చంపుతాడు. ఇంతలో పాప అతని బొడ్లోని బాకును, సంచిలోని వేట కొడవలిని చూసి పొడవడానికా అని ప్రశ్నిస్తుంది. వాటి గురించి నీకెలా తెలుసు అని అతను అంటాడు. తన తండ్రిని పొడిచి, నరుకుతుంటే చూశానని అంటుంది. ఆ సంఘ టన తర్వాత తల్లికి పిచ్చి పట్టిందని, అన్న తండ్రిని చంపిన వాడ్ని చంపడానికి ఎక్కడెక్కడో తిరుగుతున్నాడని పాప మాటల ద్వారా తెలుస్తుంది. తల్లిని వెదకటానికి 'పోరు మామిళ్ళ'కు వెళుతున్నట్లు చెపుతుంది. ఆ మాటలు విన్న కిరాయి హంతకుడు నిశ్చేష్టుడై కళ్ళు మూసుకుంటాడు. గతం అతని మనసులో మెదులుతుంది.

పాప తండ్రికి, ఆ ఊరి సర్పంచ్‌కి రాజకీయంగా తగువు ఏర్పడుతుంది. అతన్ని అడ్డు తొలగించుటకు ఐదువేల రూపాయలకు తనతో ఒప్పందం కుదుర్చుకుంటాడు. ఐదు వేల రూపాయల వెనుక ఇంత చరిత్ర ఉందని అతనూహించలేదు. ఒక కుటుంబం తన మూలాన చిన్నా భిన్నం అవ్వడం జీర్ణించుకోలేకపోతాడు. దు:ఖానికి లోనవు తాడు. తన మనస్సు మార్చుకొని, గిద్దలూరు రైతును చంపకూడదనే నిర్ణయానికి వస్తాడు కిరాయి హంతకుడు. తన వృత్తిని వదలి పాప కుటుంబానికి అండగా నిలబడా లని భావిస్తాడు.

ఈ కథను ఫ్యాక్షనిస్ట్‌లకు కనువిప్పు కల్గించే విధంగా రచయిత రచించాడు. దీనిలో ఒక చిన్న పిల్ల దయనీయ స్థితి కిరాయి హంతకుడ్ని మార్చేయడం అద్భుతమని పిస్తుంది.

"భయం నీడ" కథలో ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి తన రాజకీయ ప్రత్యర్థి చెన్నారెడ్డి తమ్ముడు సుబ్బారెడ్డిని వెంట బడి, వేటాడి తన మనుషుల చేత చంపిస్తాడు. కడపకు తన మనుషులతో బయలుదేరుతాడు. రోడ్డు కన్పించ కుండా దట్టంగా పెరిగిన కంపచెట్ల మిట్ట మీద వెళ్ళే టప్పుడు ప్రాణభయం కలుగుతుంది ప్రతాపరెడ్డికి. అక్కడికి వచ్చినప్పుడల్లా శరీరమంతా జలదరిస్తుంది. భయం, వెన్నెముక వెంట పాదరసంలా పాకుతుంది. రెండు నెలల నుండే ఈ భయం. తన మనుషులు సుబ్బా రెడ్డిని ఆ మిట్ట మీదనే చంపారు. శత్రువులు దాక్కొని దాడి చేసేందుకు అనుకూలమైన ప్రాంతమది. అక్కడున్న కంప చెట్లను నరికితే, ప్రమాదం చాలా వరకు తప్పి పోతుందని భావించి నరికిస్తాడు. తన యింటికి వెలుపల వున్న పురాతనమైన చింత చెట్టును కూడా ప్రాణభయంతో నరికిస్తాడు. తన ప్రత్యర్థి చెన్నారెడ్డి అతన్ని చంపడానికి వేచి చూస్తున్నాడు. ఏ క్షణంలో ఏ వైపు నుండి దాడి జరుగుతుందో అతనికి తెలియదు. ప్రభుత్వం యిద్దరు గన్‌మెన్‌లను యిచ్చినా, ఆత్మరక్షణ కోసం ఎన్నో జాగ్రత్తలు తీసుకోవలసి వస్తోంది.

ఎదురయ్యే ప్రతి జీపునూ, మోటారు బైకును వేయి కళ్ళతో పరిశీలించవలసి వస్తోంది. ట్రాక్టర్లూ, బస్సులూ ఎదురైతే అతనికి గుండె దడ. కడప గెస్ట్ హౌస్ నుండి

కలెక్టర్ దగ్గరికి మనుషులు లేకుండా వెళ్ళటానికి భయపడతాడు. రాత్రి వేళ తన ఊరికి రావడానికి భయపడి అక్క ఊరికి వెళతాడు. నిద్రలో భయంతో కలకంటాడు. తన భయానికి కారకుడైన ప్రత్యర్థి చెన్నా రెడ్డిని చంపితేగాని తను సుఖంగా నిద్రపోలేనని అనుకుంటాడు ప్రతాపరెడ్డి.

రాయలసీమలోని 'ఫ్యాక్షనిస్ట్'లు పైకి భయోత్పాతాన్ని సృష్టిస్తూ బతుకుతున్నప్పటికి అంతరంగాల్లో వారు చేసిన దారుణాలు వారిని వెంటాడుతూ ఉంటాయని 'భయం నీడ' కథలో రచయిత చక్కగా వ్యక్తం చేశాడు. "మనిషి మనస్తత్వం ఆధారంగా ఆ చావు భయాన్ని ఉత్కంఠ భరితంగా కథనం చేశారు సన్నపురెడ్డి" అని "విహారి" అంటారు.

'వీరమరణం' కథలో 'ఒక ఫ్యాక్షనిస్ట్' తన వర్గాన్ని ప్రత్యర్థి వర్గంపైకి దాడి చేయుటకు పంపిస్తాడు. తన అనుచరుడు 'ఎంకడు' గాయాలతో తప్పించుకొని వచ్చి అక్కడి విషయాలు ఏకరువు పెడతాడు. ప్రత్యర్థుల్ని చంపి చనిపోయిన తన వారిని వీరులు, శూరులని అంటాడు. వారు వీర స్వర్గాన్ని అలంకరించారని, వారి కోసం స్వర్గ లోకం వాకిండ్లు తెరిచికొని ఉంటాయని పొగడుతాడు. తమ వర్గానికి చెందిన ఒక వీరుడు చనిపోయాడని, ఖచ్చితంగా ఆయన వీరస్వర్గానికి వెళ్ళిపోతాడని నాయకునితో ఎంకడు చెపుతాడు. అతని కోసం ఏడ్వకూడదని అంటాడు. ఆ వీరుడు తన కొడుకే అని తెలుసుకుని, తన ఉప్పు తింటూ తన బిడ్డను కాపాడలేకపోయినందుకు చంపుతానని ఎంకని వెంటపడతాడు ఫ్యాక్షనిస్ట్. రాయలసీమ పౌరుషాలు, పంతాలు, ద్వేషాల్ని ఈ కథ ద్వారా కళ్ళకు కట్టించాడు రచయిత.

"ఫ్యాక్షన్ పోరాటాల్లో చనిపోయిన అనుచరులది వీరమరణంగా కీర్తించే యజమాని, తన కొడుకు చనిపోతే మాత్రం అనుచరులపై విరుచుకుపడటాన్ని వ్యంగ్యంగా సంభాషనల పరంగా కథ చెప్పిన విధానం అద్భుతం".

ఈ కథలన్నీ మనకు తెలిసిన వారి కథలే అని అనిపిస్తాయి. రాయలసీమ వ్యావహారికం, జీవనశైలి ప్రతిబింబించే విషయాలు తెలియని వారికి తెలియజేసినట్లున్నాయి.

## ఉపయుక్త గ్రంథాలు:

1. "కొత్త దుప్పటి" కథల సంపుటి, సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి, విశాలాంధ్ర పబ్లికేషన్స్.
2. "బతుకు సేద్యం" కథల సంపుటి, సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి, విశాలాంధ్ర పబ్లికేషన్స్.
3. గొప్ప కథనం 'భయం నీడ', 'వీర మరణం' ఆదివారం ఆంధ్రప్రభ 29 నవంబర్ 2009 'విహారి'.
4. 'ఈ భూమి' సామాజిక రాజకీయ వారపత్రిక 1-7నవంబర్ 2008 'స్వాతి శ్రీపాద'.
5. 'సాహిత్య నేత్రం' త్రైమాసపత్రిక ఏప్రిల్-జూన్ 2008.
6. 'వార్త' ఆదివారం 2 ఆగష్టు 2009 - కె.పి. అశోక్ కుమార్.

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# ప్రజా జీవనంలో – ప్రకృతి వైద్యం

– **సాలి రోజా,** పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం.

## 1.1 ప్రవేశిక :

ప్రపంచం శరవేగంగా పరుగెడుతుంది. ప్రపంచంతో పాటుగా మనుషులు కూడా తమ ఆరోగ్యాన్ని సహితం లెక్క చేయకుండా యాంత్రిక జీవనం సాగిస్తూ, పరుగెడు తున్నాడు. ఈ క్రమంలో అనేక ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నాడు. ఈ సమస్యలకు పేద, ధనిక అనే తారతమ్యాలు లేవు. కానీ ఎక్కువగా మధ్య తరగతి మరియు పేదవారు అనేక రోగాలకు లోనై కార్పొరేట్ వైద్యం చేయించుకోలేక చాలా ఇబ్బందులకు గురవు తున్నారు. ఇలాంటి పేద మరియు మధ్య తరగతి వారికి ఉపయోగకరంగా ఉండీ, వారి చుట్టూ ఉంటే ప్రకృతిని ఉపయోగించుకుని ఏ విధంగా తమ యొక్క వ్యాధులను నివారించుకోవచ్చునో మన పూర్వీకులు చెప్పిన ప్రకృతి వైద్య సిద్ధాంతం ద్వారా వివరించవచ్చు.

## 1.2 ముఖ్యాంశాలు :

మానవుడు తన చుట్టూ ఉన్న ప్రకృతిని పంచ భూతాలను ఆరాధిస్తూ, వాటిని తమకు అనుకూలంగా ఏ విధంగా సద్వినియోగం చేసుకుని స్వల్ప మరియు దీర్ఘకాలిక వ్యాధుల బారి నుండి ఉపశమనం పొందం ఎలాగో వివరించే ప్రనయత్నమే ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

## 1.3 విషయ వివరణ :

మన తెలుగు సాహితీ లోకంలో కవులలో ప్రముఖ కవులు అయినటువంటి కందుకూరి, కొమర్రాజు లక్ష్మణ రావు మొదలైనవంటి కవులు మరియు రచయితలు అనేక మంది తమ రచనల ద్వారా వైద్య శాస్త్రం గురించిన వివరాలను వివరించే ప్రయత్నం చేశారు. సంస్కృతభాషల్లో ముఖ్యంగా చెప్పుకోదగ్గ వైద్య గ్రంధాలో సుస్రుత సంహిత, చరకసంహిత, వైద్య సంహిత, గుప్త వైద్య ప్రకాశిక, రసరత్నాకరం వంటి అనేక గ్రంధాలు ఉన్నాయి. ఆధునిక యుగంలో ఎన్నో క్రొత్త వ్యాధులను మనం చూస్తున్నాం. వాటిని నివారించటానికి ఎన్నో క్రొత్త, క్రొత్త మందులను కనిపెడుతున్నారు. ఈ విధంగా అనేక వ్యాధుల బారిన పడిన మానవుడు అనేక మందులను వాడి తన శరీరాన్నే ఒక ఔషధశాలగా మార్చుకుంటున్నాడు. ఈ క్రమంలో ఒక్కసారి ఆలోచించి మన వేద పురాణాల్లో ఉన్న అనేక వైద్య విధానాల్లో అనేక పద్ధతుల్లో ప్రకృతి వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది అని గ్రహించవచ్చు.

## 1.4. ప్రధాన అంశాలు :

ఈ క్రమంలో ప్రకృతి వైద్యం అనుసరించి తమ శరీరాన్ని మానసిక వికాసాన్ని ఏ విధంగా మెరుగుపరుచు కోవచ్చునో ఒక్కసారి పరిశీలించే ప్రయత్నం జరిగింది.

అవి :

1) ప్రకృతి వైద్య మూల సిద్ధాంతం.
2) ప్రకృతి వైద్య సిద్ధాంతం ముఖ్య సూచనలు
3) ప్రకృతి వైద్య రోగ నిర్ణయం.
4) ఔషధ వైద్యాన్ని ప్రకృతి వైద్యం ఎందుకు వ్యతిరేకిస్తుంది.
5) చికిత్సా విభాగం
6) కాలానుగుణంగా ప్రకృతి వైద్య చికిత్స

ప్రకృతి వైద్యం విధానానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిన వారిలో మన ''జాతిపిత'' మహాత్మాగాంధీ గారిని ప్రముఖంగా చెప్పవచ్చు. ప్రకృతి వైద్యానికి సంబంధించి వైద్యశాలలు 21, డిస్పెన్సరీలు 23, హైదరాబాద్‌లో - నేచుకోపతిక్ కాలేజీ ఒకటి ఉన్నది. ఇవన్నీ ప్రకృతి సిద్ధమైన విధానాలను ప్రజలకు అందించటానికి చక్కటి కృషిని చేస్తున్నాయి. ఈ సంస్థలను, వ్యాధి పీడితులకు ఖర్చు

తక్కువ ఉపయోగాలు ఎక్కువగా అందించే "అశాకిరణాలు"గా అభివర్ణించవచ్చు.

ప్రకృతి వైద్య విధానంతో ముఖ్యంగా అజీర్తిలాంటి గర్భాశయ వ్యాధులు, నరాల బలహీనత, ఊబకాయం, స్త్రీలకు సంక్రమించే అన్ని గర్భాశయ, మర్మావయ వ్యాధులకే కాక మానవులను పీల్చి పిప్పి చేయు అనేక రుగ్మతలను సులభతరంగా తగ్గించవచ్చు.

ప్రకృతి చికిత్సకులు ఆయా వ్యాధులు అనుసరించి వివిధ రకాలుగా వ్యాధులను రూపుమాపుతారు.

ఈ వైద్యంలో

1) వర్ణ - చికిత్స
2) జల - చికిత్స
3) అయస్కాంత చికిత్స
4) మట్టి చికిత్స

వంటి అనేక విభాగాలు ఉంటాయి. మందులతో పని లేకుండా చేయు అన్ని చికిత్సలను ప్రకృతి వైద్య చికిత్సలుగా చెప్పవచ్చు. ప్రకృతి వైద్యాన్ని గురించి ప్రజలకు వివరించుటకు వరంగల్ నుండి "ఆరోగ్య సాధనం", హైదరాబాద్ నుండి "ప్రకృతి" అనే పత్రికలు వెలువడుతున్నాయి. ప్రకృతి వైద్య చికిత్స అభివృద్ధికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సాయపడుతున్నాయి.

## 1.5 ప్రకృతి వైద్యంను గురించిన వివిధ ప్రముఖులు - చెప్పిన నిర్వచనాలు :-

**1) ప్రిస్నిట్జ్ :**

జర్మనీ దేశస్థుడైన ఈయన ప్రకృతి వైద్యాన్ని శాస్త్రీయ విధానంలో నిరూపించుటకు నడుము బిగించిన ప్రారంభకుడు. జర్మనీలో "ఆరోగ్య సదనం" ను స్థాపించి, మందులు లేకుండా వ్యాధులను నివారిస్తూ, ప్రకృతి వైద్య సిద్ధాంతాన్ని దశ దిశలా ప్రచారం కల్పించిన ఘనత డా॥ ప్రిస్నిట్జ్‌కే దక్కింది.

**2) క్వింబేడ్జ్ అను లేడి డాక్టర్ :**

ప్రకృతి వైద్య పద్ధతులల్లో మానసిక చికిత్సలు గావించిన, నిపుణురాలిగా ప్రఖ్యాతి గాంచింది. శాస్త్రీయ దృష్టితో వైద్య శాస్త్రంను చక్కగా అవలంభించిన అనేక మంది అల్లోపతి వైద్యులు కూడా ప్రకృతి సిద్ధమైన ఆహార వైద్యాలను విశేషంగా ప్రచారం గావించారు. నేటికీ కొనసాగిస్తూ ఉన్నారు.

**3) డా॥ లిండ్లర్ ఎం.డి. గారి ప్రకృతి చికిత్సనిర్వచనం :**

డా॥ లిండ్లర్‌గారు శిశువులు - సక్రమమైన ఆహార పోషణ వలన, ప్రకృతి సిద్ధమైన సహజ నియమాల వలన మాత్రమే ఆరోగ్యంగా ఉంటారు కానీ, వ్యాధి నిరోధక ఔషధాల వలన కాదు. ఈ విధంగా ఔషధాలు ఇవ్వడం వలన అవి పిల్లల్లో తరుణో వ్యాధులు అణచిపెట్టి మందు, ముందు, ముందు దీర్ఘ వ్యాధులకు కారణమవుతాయి అని హెచ్చరించాడు.

**4) డా॥ నికోలస్ సేన్ గారి ప్రకృతి వైద్య నిర్వచనం :**

మితిమీరి తినుట, అనుకూలత లేని వస్త్రధారణ, మాంసాహారం మొ॥గు వాటి వల్లే అంతర్గత వ్రణాలు వ్యాధులు అధిక భాగం వృద్ధి చెందుచున్నవి. టీ, కాఫీ, హద్దులేని కామేచ్ఛ, కృత్రిమ ఆహార పదార్థాలు, కలుషిత మయిన నీరు త్రాగుట, వాతావరణం కాలుష్యంతో - విష తుల్యమయిన గాలిని పీల్చుట అనునది. జాతి జాతినే కాక, దేశాన్ని చివరికి ప్రపంచాన్ని నాశనం చేస్తున్నాయి. మానవ జాతిని పరిరక్షించే ప్రయత్నంలో వేసే టీకాలు, ఎక్స్‌రేలు మానవులకు ఉపయోగం కంటే అపకారాన్ని ఎక్కువగా కలిగిస్తున్నాయి. ఎక్కడ మందుల షాపులు అధికంగా ఉన్నాయో అక్కడ వ్యాధులు అధికంగా ఉంటాయి. అంతేగాక - సుఖ వ్యాధులు కూడా వ్యాధుల ఉధృతికి ముఖ్య కారణమే! అని మానవజాతికి ప్రకృతి వైద్యాన్ని గూర్చిన సందేశాన్ని అందచేసారు డా॥ నికోలస్ సేన్ గారు.

## 1.6 ప్రకృతి వైద్యం మూల సిద్ధాంతం :

"అమంత్రమక్షరం నాస్తి । నాస్తి మూల మనౌషధం।
అయోగ్య: పురుషోనాస్తి । యోజిక స్తత్ర దుర్లభ:॥"

"ఔషధము లేని ఆకు లేదిలలోన॥ మంత్రశక్తి లేని మాట లేదు॥" లేడు పనికి రాని వాడే పృధివిలోన। యోజ కుండొకండు ఉండవలెను॥ అంటే -" మంత్రంగా ఉప యోగపడని అక్షరంగానీ, ముందుగా ఉపయోగపడని చెట్టుగానీ, దేనికీ పనికిరాని మనిషిగానీ ఈ సృష్టిలో లేడు. అయితే వీటి అంతర్యాలను తెలుసుకొని ఉపయోగించు కొనువాడు మాత్రం అరుదుగా కనిపిస్తాడు!" ఇది శ్లోకార్ధము.

మందులు లేని ప్రకృతి వైద్య సిద్ధాంతము - ఔషధాలు వినియోగించు వైద్య సిద్ధాంతమునకు పూర్తి వ్యతిరేక మైనది. మందు వల్ల అనేక కష్ట, నష్టాలుండుటయేగాక, రకరకాల వ్యాధులు పుట్టుటకు కారణమగునని ప్రకృతి వైద్య సిద్ధాంతం. కాబట్టి ప్రకృతి ప్రసాదితాలైన మట్టి, నీరు, కాంతి, స్వయం శక్తులతో - వ్యాధులను నివారించు టయే ప్రకృతి వైద్యం.

**అ) ప్రకృతి సిద్ధ వైద్య మూల సిద్ధాంతం ఏమిటంటే :**

వ్యాధి నివారణ, నిరోధక శక్తి మన శరీరంలోనే వున్నదని, ఆ శక్తికి అనుకూల వాతావరణంలో ఏర్పరిచి తత్త్వ చికిత్స చేయుటయే ప్రకృతి సూత్రమని శరీరంలో మాలిన్యములు చేరిపుడు శరీర అణు, కణ చలనములో కలిగే కలతయే వ్యాధి అనీ ఆ మాలిన్యాలను తొలగించి మరల కణ చలనం చైతన్యవంతమై కలత నివారించి, ఆరోగ్యము కల్గును।" అన్నదే ఈ వైద్యానికి ప్రధాన సిద్ధాంతము.

## 1.7 ప్రకృతి వైద్య సిద్ధాంతం - ముఖ్య సూచనలు:

1. శరీరంలోని మాలిన్యాలను తొలగించుట.
2. నిద్రాణమైయున్న ప్రధాన జీవశక్తిని ఉత్తేజపరిచి శరీరానికి సహజ శక్తిని కల్గించుట
3. సూక్ష్మజీవుల (వైరస్, బాక్టీరియా) సిద్ధాంతమును, మందుల వాడుకను వ్యతిరేకించుట.
4. రోగి తత్త్వమును నిర్ణయించి తదనుగుణమైన ఆహారం, విహారం, వ్యాయామాలను విధిగా అమలు జరుపుట.

పై నాలుగు సూత్రములను - రోగులందరూ విధిగా పాటించవలసిందే.

## 1.8 ప్రకృతి వైద్యం - రోగ నిర్ధారణ :

ప్రకృతి సిద్ధాంగా మన దేశంలో కణాలు రెండు విధాలుగా పనిచేస్తాయి.

అవి :-

1) అనుకూలమైన పరిస్థితులలో - వృద్ధి చెంది, చైతన్యముగా వుండుట.
2) ప్రతికూల పరిస్థితులలో వీటిపనిలో లోపము వలన నశించును. ఇట్టు నశించుటయే వ్యాధి.

మన శరీరంలో ఆరోగ్యకరమైన రసాయనిక మార్పు మానసిక ఆరోగ్యం కలిగించును. ఆ రసాయనిక మార్పు అనుకూలముగా లేని ఎడల మానసికంగా, నైతిక విలువలు నశింపచేయు స్థితికి వచ్చుచున్నది. అది క్రమక్రమముగా శారీరక వ్యాధిగా కూడా మారుచున్నది.

అ) అనుకూల స్థితి అంటే:- మానసిక ఉల్లాసము, ఆనందము, ప్రకృతి సిద్ధమైన ఆహారం, నియం త్రణ కలిగిన కామేచ్ఛ అనవచ్చు.

ఆ) ప్రతికూల పరిస్థితి అంటే:- మానసికంగా క్రుంగుట, దు:ఖర, కోపం, విచారం కృత్రిమ ఆహార పదార్థాలు నియంత్రణ లేని కామేచ్ఛ అనవచ్చు.

## 1.9 ఔషద వైద్యాన్ని - ప్రకృతి వైద్యం ఎందుకు వ్యతిరేకిస్తుంది :

ఔషద వైద్యం కేవలం సూక్ష్మ జీవులను చంపుట పైనే ఆధారపడి వుంది. వీటిని ఎంత త్వరగా నిర్మూలించాలంటే అంత బలీయమైన విషపు మందులు తయారు చేయాలి. క్రొత్త వ్యాధులు ప్రభలమయ్యే కొద్ది మరికొన్ని కొత్త విషా లతో ఔషధాలు కనుగొనక తప్పదు. ఈ విధంగా రోగాలు అణిచి పెట్టటానికి క్రొత్త మందులు, మందుల వలన ఉద్భవించిన క్రొత్త రోగాలను అణచిపెట్టటానికి మరికొన్ని మందులు ఇలా క్రమేణా వ్యాధులతో ఔషధాలు, ఔషధాలతో - వ్యాధులు పోటీ పడి పెరిగిపోతున్నారు.

ప్రకృతి వైద్య శాస్త్రం చెప్పేది ఒక్కటే! అది మందులు

వాడి, క్రొత్త రోగాలు వస్తే వాటికి వేరొక క్రొత్తనామం పెట్టి - మళ్ళీ ప్రయోగాలు జరిపి, మరొక క్రొత్త మందును కనిపెడుతున్నారు. మన ధాతువులకు కొన్ని రసాయినిక పదార్ధాలను గ్రహించుట, వ్యతిరేకించుట అనునది సహజగుణంగా వుంటుంది.

ఉదా :- కొందరికి కొన్ని ఆహార పదార్ధాలు పడక పోవుట, కొన్ని వాతావరణ పరిస్థితులు వికటించడం మనకందరికీ తెలిసిందే!

కొదరికి కొన్ని మందులు పడవు! ఈ మందులు వాడి నపుడు సరిపడక వచ్చే దుర్లక్షణాలనే "ఎలర్జీ రీయాక్షన్స్" అంటారు. ఈ ఎలర్జీనీ తగ్గించటానికి మరికొన్ని మందులు వాడతారు. ఈ క్రమంలో తరుణ వ్యాధిగ్రస్థులు మందులు వాడో పథ్య - పానములు సరిలేకో దీర్ఘ వ్యాధిగ్రస్థులుగా మారిపోతున్నారు.

కొందరు అవసరానికి సరిపడే మందులు వాడితే, మరి కొందరు అనవసరంగా మితిమీరిన మందులు వాడతారు. కొందరు కనీస ఔధజ్ఞానంలేని మందులు షాపుల వారి వద్ద, కాంపౌండర్లుగా వుండి వైద్యం చేసే వారి వద్ద మందులు అధికంగా వాడి కూడా దీర్ఘ వ్యాధి గ్రస్తులుగా మారిపోతున్నారని చెప్పవచ్చు. అంతేగాక స్వయంగా వీరికై వీరే ఈ విధంగా అజ్ఞానులు ఇచ్చే మందులు వాడి మృత్యువును ముద్దాడుతున్నారని చెప్పవచ్చును.

## 1.10 ప్రకృతి వైద్యం - వ్యాధి నిర్ణయం :

ప్రకృతి వైద్యంలో వ్యాధితో పనిలేదు. వ్యాధిగ్రస్తుడు అనుభవిస్తున్న వ్యాధి లక్షణాలు ఆయా అవయవ స్థానాలు మాత్రమే - ప్రకృతి వైద్యం చేయటానికి ముఖ్యంగా ఉపయోగపడతాయి.

అయినా ప్రకృతి వైద్యంలో ఈ క్రింది మూడు ప్రక్రియలు ఆచరిస్తూ వుంటారు.

1) వెన్నెముక స్థితిని బట్టి రోగ నిర్ణయం.
2) ముఖం, శరీరాకృతిని బట్టి వ్యాధి నిర్ణయం.
3) నల్ల గుడ్డులోని "కనిక" ను బట్టి ప్రకృతి వైద్యములో వ్యాధులను, వ్యాధి లక్షణాలను నిర్ణయిస్తారు.

## 1.11 చికిత్సా విభాగం - కాలనుగుణంగా ప్రకృతి వైద్యం :

వేసవి కాలం - ప్రకృతి చికిత్సలు (మార్చి, ఏప్రియల్, మే, జూన్)

1) అల్లాన్ని చిన్న చిన్న ముక్కలు తరిగి, మెత్తగా నూరిన ఉప్పులో అద్దుకొని, ప్రతిరోజూ ఉదయం పూట తింటుంటే ఆకలి పెరిగి, తాపము నివారించుము.
2) పిప్పళ్ళు, కరక్కాయ, బెల్లము సమపాళ్ళలో తీసుకొని, కొద్దిగా తింటూ వుంటే, వేసవి భాదలకు విరుగుటిగా పని చేయును.
3) వేసవిలో వచ్చే మామిడి పండ్లను విరివిగా తీసు కుంటే వేసవి బాధలకు విరుగుడుగా పనిచేయును.
4) వడదెబ్బ తాపములాంటి వేసవి బాధల నివారణకు - నిమ్మరసము, ఉప్పు, కలిపిన పానీయములు అధికంగా త్రాగుట శ్రేష్టం.
5) ధనియాల పొడితో కాచిన కషాయము - వడదెబ్బ, అతివేడిలాంటి వేసవి బాధలను నిరోధించవచ్చు.

వానాకాలం - ప్రకృతి చికిత్స (జూలై, ఆగష్టు, సెప్టెం బర్, అక్టోబర్)

వర్షాకాలంలో జలుబు, తుమ్ములు, కఫం వృద్ధి చెంది, జ్వరం, కళ్ళమంట, విరోచనాలు వంటి అనేక వ్యాధులు సంక్రమించును. వీటికి విరుగుడుగా ఈ క్రింది ప్రకృతి నియమాలు పాటించుట మంచిది.

1) జొన్న, మొక్క జొన్న లాంటివి వేయించి, పేలపిండి గొట్టి దీనిలో తగినంత పంచదార కలిపి ప్రతిరోజు కొద్దిగా తింటుంటే పై బాధలకు ఉపశమనం కలుగును.
2) కరక్కాయ చూర్ణములో తగు మాత్రము బెల్లం కలిపి తింటూ ఉంటే వర్షాకాలం వ్యాధులకు నిరోధకంగా పని చేయును.
3) వర్షాకాలంలో కారం, ఉప్పు, పలుపులాంటి రుచు లకు మామూలు కంటే తగ్గించి, తింటూ ఉండుట వలన దేహం ఆరోగ్యం వృద్ధి చెందును.

వర్షాకాలంలో, శ్వాసకోశవ్యాధులు ప్రకోపించుట జరుగును. వీటిని నివారించుటకు, కరక్కాయ, చూర్ణములో కొద్దిగా సైంధవ లవణముతో కలిపి ప్రతిరోజూ ఉదయము, రాత్రి పడుకునే ముందు కొద్దిగా తింటుంటే మంచి మేలు చేయును.

## శీతా కాలం - ప్రకృతి చికిత్స

(నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి)

1) శిశిర కాలములో చలి అధికముగా నుండుట వలన దీనిని నిరోధించుటకు ఉన్ని లాంటి మందపాటి వస్త్రాలు ధరించుట ప్రధబ ప్రకృతి చికిత్స.
2) ఈ కాలంలో రాత్రి భోజనము వీలయినంత వరకూ ప్రొద్దుపోకుండా తినటం మంచిది.
3) పాలసుగంధి, కరక్కాయ చూర్ణాలను సమపాళ్ళలో తీసుకుని దీనిలో తగు మాత్రం పంచదార కలిపి సేవిస్తే చలికాల బాధలకు ఉపశమనం కల్గును.
4) శొంఠి, కరక్కాయ చూర్ణాలను సమపాళ్ళలో తీసుకొని కొద్దిగా నెయ్యి కలిపి తింటే చలి బాధలు తగ్గుతాయి.

## 1.12 ఆరోగ్యం - ప్రకృతి నియమాలు :

1) ఆకుకూరలు, కాయకూరలు, పళ్ళులాంటి శాఖాహార పదార్థాలు భుజించాం.
2) రెండు పూటలే మితంగా భుజించాలి.
3) దాహమైనా, కాకపోయినా నీరు అధికంగా తాగాలి.
4) కాఫీ, టీ, మద్యం లాంటి ఉద్రేక పానియాలు సిగరెటు, బీడీలాంటి పొగాకుతో తయారైనా పదార్థాలను ఉపయోగించరావు.
5) ఉప్పు, కారం, నూనెలాంటి పదార్థాలను తగ్గించాలి.
6) 15 రోజులకొకసారి "రసోపవాసం" చేయాలి.
7) ఆయాకాలంలో వచ్చే (సీజనల్) పండ్లు విపరీతంగా తినాలి.
8) వారానికి ఒకసారి "అభ్యంగన స్నానం" చేయాలి.
9) రాత్రి 10 గంటలలోపే నిద్రపోవడం అభ్యాసం చేయాలి.
10) ప్రాత:కాలంలో సూర్యోదయ పూర్వమే 5 గంటలకు నిద్రలేచి, కాలకృత్యాది కార్యక్రమాలు పూర్తి చేసుకుని "దినచర్య" ప్రారంభించాలి.

పై అంశాలను అన్నింటిని ఒక్కసారిగా అలవరుచుకొనుట ఆధునిక జీవితం గడిపేవారికి కష్టం. అయినా క్రమక్రమంగా అభ్యాసం చేసుకొంటాం వల్ల సాధ్య పడుతుంది.

## 1.13 మానసిక తత్వం - ప్రకృతి చికిత్స :

మానవులకు శారీరక వ్యాధులేకాక, మానసిక వ్యాధులు కూడా అధికంగా వున్నాయి. ఈ మానసిక వ్యాధులకు మూలకారణం, కామ, క్రోధ, లోభ, మోహ, మద మాత్సర్యములు అని ఆధ్యాత్మిక వాదులు నిర్ధారించారు. ఈ "అరిషడ్వర్గాల"ను క్రమ బద్ధీకరించటమే ప్రకృతి వైద్య విశిష్ఠత!

ఉపవాసం, ఉపాసన, ధ్యానం, సత్సంగం, యోగం, ధర్మం, వైరాగ్యం మొదలుగా గల ప్రక్రియలతో జీవించువారు - మానసిక క్రమ బద్ధతతో ఉందురు. అంతేకాక సహజ ప్రకృతిని ఆరాధిస్తూ కృత్రిమ భావాలకు చోటివ్వకుండా మనస్సును ప్రశాంతంగా ఉంచుకుంటే శారీరక ఆరోగ్యం వెల్లివిరయును. అని ప్రకృతితత్వ శాస్త్రవేత్తలు నిర్ధారించారు. ఇది అన్ని వైద్య శాస్త్రాలు అంగీకరించిన పరమసత్యం ఇదే ప్రకృతి సూత్రం కూడా.

## 1.14 ఉపసంహారం :

మానవ సమాజంలో ఎన్నో మార్పులు వచ్చాయి. మానవుడు ప్రధమ దశ నుండి లేక అనాగరిక దశనుండి ఆధునిక దశ వరకు అంచెలచెలుగా ఎదిగి ఆధునికుడు అయ్యాడు. చెట్టూ, చూమా, కొండా, కోనా, గట్టు, పుట్ట చేను, చెలమ వంటి ప్రకృతి ఒడిలో పెరిగి ప్రకృతినే ప్రాణంగా భావించి ప్రకృతినే పూజించి అనుకరణతో, అనుభవంతో ఎన్నో కొత్తకొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాడు. ఈ క్రమంలో సమాజంగా వున్న మానవ జాతి సమిష్ఠిగా ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. దానికి సంబంధించిన ప్రయత్నాలు చేసి ఒకడుగు ముందుకు వేశాడు.

అందులో భాగంగా మానవుడు ప్రకృతి వైద్యాన్ని అనుసరించి అనేక వ్యాధి బాధల నుండి విముక్తి పొందే ప్రయత్నం చేశాడు. మానవుడు పరిసరాలలో వున్న ప్రతి వస్తువును ఉపకరణ వస్తువుగానే తయారు చేసుకొని తన చుట్టూ వున్నటువంటి ప్రకృతిని వైద్యానికి వినియోగించుకో కలిగాడు. ఈ అనుభవంతోనే వచ్చినదే ప్రకృతి వైద్యం మానవజీవన మనుగడకు వ్యాధి నిరోధకానికి, మానసిక ప్రశాంతతకు, దీర్ఘాయిషు పెంపుదలకు, శారీరక పటుత్వానికి ప్రకృతి వైద్యం ఎలా ఉపయోగిస్తుందో, దాని మూల సిద్ధాంతం ఏమిటో అందులో ఉన్న రకాలు వ్యాధులు నివారణ చికిత్సా ఉపచికిత్స వంటి అంశాలను ఈ వ్యాసంలో ప్రధానంగా తెలుసుకోవచ్చు.

❀ ❀ ❀

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ
UGC Approved Journal No. 42500

# జాతీయోద్యమస్ఫూర్తి - తెలుగు కవయిత్రులు

- డా. సుధాకర్ భట్టు పి.డి.ఎఫ్ స్కాలర్, తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

## ఉద్యమం :

'ఉద్యమం' అనే మాటకు నిఘంటువు లిచ్చే అర్థాలు ఎన్ని ఉన్నా ఆధునిక కాలంలో ఈ పదం 'మీూఎజువీజుచీ' అనే ఆంగ్ల పదానికి సమానార్థకంగా వ్యవహారంలో ఉంది. నిర్దిష్టమైన లక్ష్యంతో క్రమబద్ధంగా చేసే కార్య కలాపాల సమాహారాన్నీ, ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని సాధించడం కోసం జరిపే వ్యవస్థీకృత ప్రయత్నాన్ని 'ఉద్యమం' అని వ్యవహరిస్తు న్నారు. సమాజంలో నాటుకొని ఉన్న పాత సంబంధాలు, పాత పద్ధతులు ఇక ఏ మాత్రం కొనసాగ డానికి వీలులేని పరిస్థితులు ఎదురైనప్పుడు వాటి మీద క్రమంగా అసంతృప్తి మొదలై అది రానురానూ పెరిగి పెద్దదై తద్వారా పాత, కొత్త సంబంధాల మధ్య ఏర్పడే సంఘర్షణ అన్నది చివరికి ఉద్యమాలకు దారి తీస్తుంది. అంటే భారతదేశంలో అప్పటి వరకు ఉన్న బ్రిటిష్ పరిపాలనపై భారతీయుల అసంతృప్తి మొదలై అది రానురానూ ఆందోళనగా మారి ఆ ఆందోళన పెరిగి పెద్దదై 'ఉద్యమ' రూపం దాల్చింది. "ఉద్యమాలు వ్యష్టి లేదా సమిష్టి ప్రాతిపదికలపై సాగవచ్చునీ, నిర్మాణ-విధ్వంస దృక్పథాలు రెండూ ఉద్యమాలకి రెండు నేత్రాలనీ, అనేకులు ఏకతను ప్రదర్శించటం ఏకభావం అనేకులపై ప్రసరించటం ఉద్యమ ధర్మం" (శివ ప్రసాద్ 1993:3) అని శివప్రసాద్ పేర్కొన్నారు. ఉద్యమాలు వ్యక్తి ప్రాతి పదికపై నిర్మితం కావు సిద్ధాంత ప్రాతిపదికపై నిర్మిత మౌతాయి. ఈ దృష్టితో పరిశీలిస్తే భారతనేలపై తలెత్తిన ఉద్యమాలల్లో జాతీయోద్యమం ముఖ్యమైనది. ఈ ఉద్యమం తెలుగు సాహిత్యంపైనా తెలుగు ప్రజలపైన తమ ప్రభావాన్ని చూపింది.

## జాతీయోద్యమం :

బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు, వర్తక పారిశ్రామిక రెవిన్యూ విధానాలు రైతులను, శ్రామికులను, మధ్యతరగతి ప్రజలను, విద్యావంతులను దాదాపు భారతీయ సమాజంలోని అన్ని వర్గాల వారి ప్రయోజనాలను దెబ్బతీశాయి. బ్రిటిష్ ప్రభుత్వానికి మద్దతు పలికే జమీందారులు, భూస్వాములు, వడ్డీ వ్యాపారులు మొదలైన ఉన్నత వర్గాల వారు కూడా బ్రిటీష్ వారనుసరించే జాతి వివక్షత పట్ల అసంతృప్తులై ఉన్నారు. ఈ కారణాల చేత భారతీయులలో జాతీయోద్యమం బలపడింది. ఆ సమయంలో బ్రిటిష్ ప్రభుత్వం బెంగాల్‌లో జరుగుతున్న జాతీయోద్యమాలను బలహీన పరచడానికి 1905 అక్టోబరులో బెంగాల్‌ను విభజించారు. ఈ విభజనను ప్రతిఘటిస్తూ వంగదేశీయులు బంకిం చంద్ర ఛటర్జీ రచించిన 'వందేమాతరం' నినాదంతో ఉ ద్యమం నడిపారు. ఆ ఉద్యమ నినాదం ఆంధ్రదేశం లోనూ, మహారాష్ట్రంలోనూ ప్రతి ధ్వనించిందని చెప్ప వచ్చు. ఆ కాలంలో 'వందేమాతరం' ప్రేరణతో ఒక అజ్ఞాత కవి.

"హిందువులారా! ఎన్నాళ్లీ గతి
మందమతులరై మాటికి జెడెదరా
నందనులగు మీరందరు స్రుక్కగ
ఎందుకు నా బ్రతికితరుల కోసమ?
దూడనోరు గొట్టి సద్రోహంబు గొల్లలు
పాడి సమస్తము పరులకమ్ముగతి
కూడులేనినా కొడుకుల గాదని
యేడకో నాధన మెల్లను బోయెడి"...

అంటూ డిసెంబరు 15, 1905 నాటి 'కృష్ణాపత్రిక'లో 'ది క్రై ఆఫ్ మదర్ ఇండియా' అనే శీర్షికతో వెలువడింది. బహుశా దానినే తెలుగు సాహిత్యంలో తొలి జాతీ యోద్యమ గీతంగా చెప్పవచ్చు.

"ఆ రోజులలోనే గొప్ప జాతీయవాది అయిన బాబూ బిపిన్ చంద్రపాల్ బెంగాలు ఉద్యమంలో భాగంగా

'స్వదేశీ' ఉద్యమాన్ని సృష్టించి జోడించారు. బెంగాలులో జాతీయ పాఠశాలను స్థాపించాడు. ఆయన ఆంధ్రదేశ పర్యటనకు రాగానే ఆంధ్రులు ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతమిచ్చారు. ఆనాటి దేశభక్తి ఉద్యమాలకు మచిలీ పట్నం, రాజమహేంద్రవరం కేంద్ర స్థానాలయ్యాయి. ముట్నూరి కృష్ణారావు, గాడిచర్ల హరిసర్వోత్తమరావు మొదలగు వారెందరో బెంగాలు నాయకులకు అండగా నిలిచారు". (నాగేశ్వరరావు 1974:246) బిపిన్ చంద్రపాల్ గారి ఉపన్యాసాలను విని తెలుగుప్రజలు ఉత్తేజితులై జాతీయోద్యమంలో పాల్గొనిరి. "రాజమహేంద్రవరం సభలో చంద్రపాల్‌గారి ఉపన్యాసము విని ఉద్రిక్తులై చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు వ్రాసి చదివిన

"భరతఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై యేడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియబట్టి"

అను పద్యము సభను ఉత్సాహతరంగిత మొనర్చి నది. ఆ పద్య ప్రభావం మంతటితోనే తీరిపోలేదు. ఆంధ్ర దేశములో ఆనాడు వ్యాపించి అన్ని పత్రికలకెక్కింది. హరి కథలలో దూరినది. ఆంధ్రుల జిహ్వాగ్రములపై తాండ వించినది." నారాయణరెడ్డి 1989-356-357) జాతీయ గేయకవి గరిమెళ్ల సత్యనారాయణ రాసిన

"మాకొద్ది తెల్ల దొరతనమూ. దేవ మాకొద్దీ తెల్లదొర తనమూ మా ప్రాణాలపై పొంచి - మానాలను హరియించే "మాకొద్దీ" అనే పాట స్వాతంత్ర్యోద్యమంలో ప్రతినోటా మార్మోగింది. ప్రజల్లో దేశభక్తినీ, బ్రిటిష్ వాళ్ళపై విద్వేషాన్ని కలిగించింది. ఈ గేయం ద్వారా సామ్రాజ్యవాద పాలన అన్యాయాలను, విభజించి పాలించిన బ్రిటిష్‌వారి కుట్రనూ మామూలు భాషలో ప్రజల్ని ఉత్తేజపరుస్తూ వివరించినందుకు - ప్రతిచోటా గానం చేసినందుకు గరిమెళ్ల మూడున్నర సంవత్సరాలు జైలుశిక్ష అనుభవించ వలసి వచ్చింది" (ద్వానా శాస్త్రి 2001:487) ఈ గీతాన్ని పాడిన వారినే ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం జైళ్లకు పంపిం దంటే ఆ గీతం ఎంత సంచలనం సృష్టించిందో అర్థ మౌతుంది.

ఈ విధంగా ఆనాడు జాతీయోద్యమ ప్రభావం దేశవ్యాప్తంగా వ్యాపించింది. ఆ ఉద్యమంలో నాయ కులు, న్యాయవాదులు, మేధావులు, విద్యావంతులు, కవులు, స్త్రీలు పాల్గొన్నారు. ముఖ్యంగా భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నంతమంది స్త్రీలు ప్రపంచంలో ఏ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనలేదని చెప్పవచ్చు. గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమం అహింసా మార్గంలో నడిచింది. అహింసతో కూడుకున్న స్వాతంత్ర్య ఉద్య మానికి స్త్రీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందులో ముఖ్యంగా తెలుగు వీర వనితలు ఉన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని కొందరు తెలుగు కవయిత్రులు రచనలు చేశారు. మరికొందరు ఉద్యమంలో పాల్గొని జైళ్ళకు కూడా వెళ్ళారు. వారిలో ముఖ్యమైన వీర వనితలు: దువ్వూరి సుబ్బమ్మ, దుర్గాభాయి దేశ్‌ముఖ్, సూర్యదేవర లక్ష్మిదేవి, అంజలక్ష్మీ, మాగంటి అన్నపూర్ణదేవి, యామిని పూర్ణ తిలకం, వేదాంతం కమలాదేవి, భారతీ రంగ, రుక్మిణీ లక్ష్మీపతి, ఉన్నవ లక్ష్మీభాయమ్మ, పండరి జగదాంబ, ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ, విమలాబాయి, మేల్కోటే, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి, గుజ్జారామమ్మ, కర్రా బుచ్చమ్మ, సాకలి అయిలమ్మ, మొదలగువారు. వారిలో కొందరిని మాత్రమే పరిచయం చేస్తాను.

## దువ్వూరి సుబ్బమ్మ :

తూర్పుగోదావరి జిల్లాకు చెందిన దువ్వూరి సుబ్బమ్మ భర్త చనిపోవటంతో ఒంటరిగా ఉంటూ సహాయ నిరా కరణోద్యమ కాలంలో ఉద్యమంలో చేరింది. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి 1922లో కారాగార శిక్ష అనుభ వించింది. ఆ తరువాత భారతదేశంలో జరిగిన అన్ని ఉద్యమాలలో పాల్గొని అనేక పర్యాయాలు జైలు శిక్ష అనుభవించింది. ఈమె ధైర్యసాహసాలు అనేకమంది స్త్రీలకు స్ఫూర్తిదాయకమైంది. అందుకు ప్రజలు ఆమెకు "దేశబాంధవి" అను బిరుదునిచ్చారు.

## దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ :

దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ స్వాతంత్ర్యోద్యమకాలంలో

జాతీయ కాంగ్రెస్‌లో చేరింది. 1927లో ఆంధ్రదేశ పర్య టనలో గాంధీగారితో పాటు దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ పాల్గొ నింది. ఆ సభలో గాంధీగారి టోపితో డబ్బు వసూలు చేయడమే కాక తన బంగారు చేతి గాజులను కూడా ఉద్యమం కోసం దానం చేసింది. ఆ సభలో గాంధీగారి ఇంగ్లీష్ ఉపన్యాసాలను తెలుగులో అనువాదం చేసింది. మద్రాసులో జరిగిన ఉప్పు సత్యగ్రహానికి నాయకత్వం వహించి జైలు శిక్షను అనుభవించింది. స్వాతంత్ర్యం వచ్చే వరకు అనేక ఉద్యమాలలో పాల్గొన్న ధీరశాలి. ఈమె ఆంధ్ర మహిళా సంఘాన్ని కూడా నడిపింది.

## సూర్యదేవర లక్ష్మీదేవి :

ఈమె గుంటూరు జిల్లా చేబ్రోలు గ్రామస్థురాలు. ఈమె ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించింది. మెజిస్ట్రేట్ ఆమెకు 3 నెలల కారాగార శిక్ష విధిస్తే ఇంకా పెద్దశిక్ష వేయండి అని ప్రశ్నించినదట. దానికి మెజిస్ట్రేట్ ఆశ్చర్యపడి తన గదిలోకి వెళ్ళిపోయాడట. ఆ విధంగా స్త్రీలు కూడా దేశ స్వాతంత్ర్యంకోసం ధైర్యంగా పాల్గొని జీవితాలను త్యాగం చేయటానికి సిద్ధపడ్డారు.

### అంజలక్ష్మి :

ఈమె పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలంలోని దాసుళ్ళ కుముదవల్లి గ్రామస్థురాలు. 1930లో పాల కొల్లులో జరిగిన ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించింది. ఆ సమయంలో 6 సంవత్సరాల కూతురుని బంధువుల ఇంట్లో వదిలి 3 సంవత్సరాల కుమారుడుతో పాటు జైలు శిక్ష అనుభవించింది. గాంధీ గారు బ్రిటిష్ ప్రభుత్వంతో ఇర్విన్ ఒప్పందం తరువాత కాంగ్రెస్ నాయకులతో పాటు ఆమెను విడుదల చేశారు. 1932లో భీమవరం సబ్‌కోర్టు మీద అంజలక్ష్మి, ఆమె భర్త పసర్ల కృష్ణమూర్తితో పాటు అనుచరులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసింది. అప్పటికి అంజలక్ష్మి ఆరు నెలల గర్భిణి, అయినప్పటికి పోలీసులు ఆమెను అరెస్టు చేసి జైల్లో పెట్టారు. ఆమె జైల్లోనే ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఇలా తన ప్రాణాలను, తన బిడ్డల భవిష్యత్తును ఫణంగా పెట్టి జాతీయోద్యమంలో పాల్గొన్న ధైర్యశాలి అంజలక్ష్మి.

ఈ విధంగా అనేకమంది తెలుగు వీరవనితలు సహాయ నిరాకరణోద్యమంలో గాని, ఉప్పు సత్యాగ్రహంలో గాని, క్విట్ ఇండియా ఉద్యమంలోగాని జాతీమోద్యమ స్ఫూర్తితో పాల్గొన్నారు.

## సంస్కరణోద్యమ కవిత్వం : స్త్రీలు

బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల భారత సమాజంలో కొన్ని నిర్మాణగతమైన మార్పులు వచ్చాయి. విద్య, రవాణా సాధనాలు, ముద్రణ యంత్రాలు, ఆధునిక వార్త మొదలైనవి. వీటికి తోడు పాశ్చాత్య ప్రభావం. భారతదేశ ఆర్థిక, సామాజిక మార్పుల పట్ల కొత్త దృక్పథానికి ప్రేరణ కలిగించాయి. ఈ ప్రేరణ వల్ల భారతీయ మేధావులలో, న్యాయవాదులలో, విద్యావంతులలో ఆలోచనా విధానంలో మార్పు వచ్చింది. ఈ నేపథ్యంలో సంస్కరణ భావాలు వ్యాపించాయి.

ఈ సంస్కరణోద్యమంలో బాల్య వివాహాలు, కన్యాశుల్కం, స్త్రీ విద్యా విహీనత, సతీసహగమనం, వేశ్యవృత్తి నిర్మూలన, వితంతువు పట్ల కొన్ని మూఢచారాలు వంటివి స్త్రీ సమస్యలుగా పరిగణించవచ్చు. వీటి వల్ల వచ్చే సమస్యలు సంస్కరణ కవిత్వంలో ప్రధాన వస్తువయ్యింది.

స్త్రీల సమస్యలను నిరసిస్తూ పత్రికల్లో కావ్యఖండికలు వచ్చాయి. స్త్రీకి కూడా పురుషులతో సమానంగా స్వేచ్ఛ ఉండాలని కవులు భావించారు. స్త్రీకి విద్య ఉన్నట్లయితే ఆమెలోని అజ్ఞానం తొలగి పోతుందని స్త్రీలకోసం పాఠశాలలు స్థాపించారు. "జానకమ్మ విశాఖపట్నంలో (1857 ఏప్రిల్) బాలికల కోసం ఒక పాఠశాలను స్థాపించారు" (రామకృష్ణ 1986:60) మొట్టమొదటిసారిగా స్త్రీ విద్యకోసం ఒక స్త్రీయే పూనుకోవడం జరిగింది. వీరేశలింగం ధవళేశ్వరంలో 1874లో స్త్రీ విద్య కోసం పాఠశాలను స్థాపించారు. కానీ కొక్కొండ వెంకటరత్నం నాయకత్వంలో సంప్రదాయవాదులు స్త్రీ విద్యను తీవ్రంగా నిరసించారు.

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 

వీరేశలింగం పంతులు ప్రహసనాల ద్వారా సాంఘిక దురాచారాలను వ్యంగంగా చిత్రీకరించారు. 'బహు భార్యత్వం', 'బాల భార్య వృద్ధ భర్తృ సంవాదం', 'భ్రాంతి తరంగణి', 'వేశ్యా విషయ సంవాదం' మొదలైన ప్రహసనాల ద్వారా ఆనాటి స్త్రీల సాంఘిక దుస్థితిని వ్యక్తపరిచాడు. 'దేవదాసీ వ్యవస్థనీ', 'వ్యభిచార వృత్తిని' సమూలంగా నిర్మూలించాలని వేశ్యా వృత్తి నిర్మూలనకు వేశ్యలే పూనుకోవాలని నాళం కృష్ణారావు చాలా వ్యాసాలు రాశారు. ఈ వృత్తి నిర్మూలనకు వేశ్యలే ముందుకు రావాలని ఆయన రాసిన వ్యాసానికి చాలా ప్రతిస్పందన వచ్చింది.

"వేశ్య స్త్రీలు కూడా ఈ చర్చల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంలో దర్శి చెంచయ్య ప్రోత్సాహంతో బెంగుళూరు నాగరత్నమ్మ ఒక పత్రికను స్థాపించారు. ఈ కుల వృత్తి నిర్మూలనను ఉద్యమ రూపంలోకి తీసుకొని వచ్చారు. ఈ ఉద్యమం వల్ల కృష్ణా జిల్లాలోని జక్కుల కులంలోనే ఒక ఆడపిల్లను వేశ్యావృత్తికి కేటాయించడం ఆచారంగా ఉండేది. ఆ ఆచారం తొలగించబడింది. అలా కొన్ని కులాలు తమ ఆచారాన్ని వదిలి పెట్టాయి." (హిందూ పత్రిక జూన్-7, 1910) సంస్కరణ ఆలోచనతోపాటు బాధితులే ముందుకు రావాలనే ఆలోచన స్త్రీలలో కలిగిందనడానికి ఇది నిదర్శనం.

స్త్రీలకు ఈ సంస్కరణోద్యమం కొంత తోడ్పడింది. స్త్రీల భావాలలో కొంత మార్పు రావటానికి వారి భావాల్ని వ్యక్తీకరించేందుకు తగిన పునాది ఈ కాలంలోనే ఏర్పడింది. స్త్రీల స్థితిలో కొంత మార్పు వచ్చినందువల్ల తరువాత వచ్చిన జాతీయోద్యమంలో స్త్రీలు కూడా పాల్గొన్నారు.

## జాతీయోద్యమ స్ఫూర్తి: తెలుగు కవయిత్రులు

జాతీయోద్యమ ప్రభావం భారతీయులను సంఘటిత పరిచింది. భారతదేశంలో ఒక కొత్త వాతావరణాన్ని నెలకొల్పింది. అప్పటి వరకు ఇంటికే పరిమితమైన స్త్రీలు, గాంధీజీ ప్రభావంతో జాతీయోద్యమంలో పాల్గొనటం, జైళ్ళకు వెళ్ళడం, భర్తలకు, పిల్లలకు ప్రోత్సాహం ఇవ్వడం చేశారు. కొంత మంది వీరవనితలు ఉద్యమ స్ఫూర్తితో రచనలు చేశారు.

'స్వాతంత్ర్యం' కాంచనపల్లి కనకాంబ; 'శాంతి సందేశం', న్యాయపతి వెంకట విజయలక్ష్మమ్మ; 'ప్రబోధము' 'వీరపనేని సరోజనీదేవి', 'ధర్మచక్రము' సామ వేదుల చిరంజీవమ్మ మొదలైన స్త్రీల రచనలను ఆనాటి గృహలక్ష్మి, భారతి పత్రికల్లో జాతీయోద్యమ ప్రభావంతో వచ్చాయి. "ఈ ఉద్యమ కాలంలో స్త్రీల మనోభావాలలో స్పష్టమైన మార్పు వచ్చినట్లుగా కనిపిస్తున్నది. స్వయం నిర్ణయశక్తి ధైర్యసాహసాల ప్రదర్శన, ఉత్సాహ పూరితంగా సమాజోన్నతికై కృషి చేయడం, ఉద్యమ స్ఫూర్తిని స్త్రీలలో కలిగించడానికి ప్రయత్నించడం మొదలైనవి కనిపిస్తున్నాయి" (లక్ష్మి: 1993:47)

భారతీయులలో బలపడిన జాతీయోద్యమ ప్రభావంతో భారతీయ సంస్కృతి, సాహిత్యాల ప్రాధాన్యం పెరిగింది. సంస్కృతీ సంపదను చరిత్రకారులు గ్రంథ రూపంలో బయటపెట్టారు. సాహిత్యం ద్వారా స్త్రీలను చైతన్యం కలిగించటం కోసం ప్రసిద్ధ మహిళామణులు చరిత్రలను తవ్వి తీశారు. అందులో భాగంగా వీరనారుల చరిత్రని కావ్యాలుగా విశ్వనాథ సత్యనారాయణ, మద్దూరి సుబ్బారెడ్డి వంటివారు రచించారు. ఝాన్సీరాణి జీవితాన్ని కావ్యగతం చేశారు. ఈ రచన స్త్రీలలో జాతీయభావం కలగడానికి ఉద్యమ స్ఫూర్తిని పొందడానికి, ఆత్మ విశ్వాసాన్ని, ధైర్యాన్ని కలిగించడానికి దోహదం చేసింది.

'దుర్గావతి' కావ్యంలో దుర్గావతి పాత్రని గొప్ప ధైర్య సాహసాలు గల స్త్రీ మూర్తిగా మంగిపూడి వెంకటశర్మ చిత్రించారు. కొత్తగా పెళ్ళయిన యువతీయువకులు దేశసౌఖ్యం కోసం తాగ్యం చేసిన విధానాన్ని చర్ల గణపతి శాస్త్రి 'స్వాతంత్ర్య దీక్ష' కావ్యంలో పేర్కొన్నారు. 'సాత్విక నిరోధములో' భోగరాజు నారాయణ మూర్తి స్వదేశీ వస్త్ర ప్రచారం చేస్తున్న స్త్రీలను కీర్తిస్తూ రాశాడు.

ఈ విధంగా జాతీయోద్యమంలో స్త్రీలు పాల్గొనటానికి ఆ కాలంలో వచ్చిన సాహిత్యం ప్రేరణ కలిగించింది.

అంతేకాక జాతీయోద్యమ స్ఫూర్తితో స్త్రీలు రచన చేయటానికి కూడా దోహద పడింది.

## స్వాతంత్ర్యోద్యమం - స్త్రీల త్యాగాలు

దేశ స్వాతంత్ర్యం కోసం స్త్రీలు ఎన్నో త్యాగాలు చేశారు. తమ భర్తలను, బిడ్డలను, ప్రోత్సహించి దేశ విముక్తి కోసం ధైర్యాన్ని ఇచ్చి పంపారు. గాంధీజీ పిలుపు మేరకు ఉప్పు సత్యాగ్రహానికి, క్విట్ ఇండియా ఉద్యమానికి, ఊరేగింపులకు, ప్రదర్శనలకు స్త్రీలు ముందుకు వచ్చారు. విదేశీ వస్తువులను దహనం చేశారు. రాట్నం వడికి నూలు తీశారు. జైళ్లకు వెళ్ళడమే కాక ప్రాణాలను కోల్పోయారు. కొందరు స్త్రీలు జైళ్లలోనే బిడ్డను కన్నవారు ఉన్నారు. ఇలా అనేక మంది స్త్రీలు తమ వంతు కర్తవ్యంగా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని ఎన్నో త్యాగాలు చేశారు.

"మహాత్మాగాంధీ నడిపిన ఉద్యమాలలో పాల్గొన్న ఆంధ్ర స్త్రీలు గణనీయమైన సంఖ్యలో వున్నారు. కొందరు త్యాగాలకు పేరెన్నికగంటే మరికొందరు కార్యదీక్షకు ప్రసిద్ధి పొందారు. కొందరు అసమాన నాయకత్వ లక్షణాలను ప్రదర్శిస్తే ఇంకా కొందరు క్రమశిక్షణకు, మేటి ధైర్యానికి ప్రతీకలుగా వెలుగొందారు". (సుబ్బమ్మ:1992:5)

ఉద్యమంలో పాల్గొంటూ ఆస్థి పాస్తులు, చివరికి వంటిపై నగలను దానం చేయటానికి వెనుకడుగువేయని త్యాగధన స్త్రీ మూర్తులున్నారు. "మాగంటి అన్నపూర్ణమ్మ 1921లో గాంధీజీ బెజవాడ ఉపన్యాసాన్ని విని ఉత్తేజితురాలై తన సువర్ణాభరణాలను అన్నింటిని గాంధీజీకి సమర్పించి, పట్టు వస్త్రాలను విడనాడి ఖద్దరు వస్త్ర ధారణకు పూనుకున్నది. తరువాత ఏలూరు సభలో మిగిలిన తన నగలన్నింటిని గాంధీజీకి ఇచ్చి త్యాగధనురాలయింది." (సుబ్బమ్మ 1992:5) గాంధీజీ పిలుపు మేరకు ఖద్దరు వ్యాప్తికి ఆరు సంవత్సరాలు కృషి చేసి ఆరోగ్యం చెడి చిన్నవయస్సులోనే మృతి చెందింది. ఇలా దేశ స్వాతంత్ర్యం కోసం స్త్రీలు తన బంగారు ఆభరణాలను విడనాడి, ప్రాణాలను సైతం లెక్క చేయక ఉద్యమంలో పాల్గొని వీర మరణం పొందిన వారు ఉన్నారు.

మహాత్మాగాంధీ ఉపన్యాసం విని ప్రేరణ పొందిన యామిని పూర్ణతిలకం స్వాతంత్ర్యోద్యమంలో చేరింది. ఆమె తన వేశ్యావృత్తిని విడనాడి తాను సంపాదించిన ఆస్థిని కాంగ్రెస్ సంస్థకు విరాళంగా యిచ్చి స్వాతంత్ర్యోద్యమం కోసం తన జీవితాన్ని అంకితం చేసింది. అంతేకాక "1927వ సంవత్సరంలో గాంధీగారు రాజమండ్రి వచ్చారు. ఆయన సభకు వచ్చిన ప్రజల మధ్యలోనికి గాంధీగారి టోపిని తీసుకొని వెళ్ళి గాంధీగారికి డబ్బు, నగలు యివ్వండి అని అంటూ సభ అంతా తిరిగి టోపీ నిండా డబ్బు వసూలు చేసినదట. నిండిన టోపిని తీసుకువెళ్ళి గాంధీగారికి యివ్వగా ఆయన ఇంత డబ్బు వసూలు చేసావు గదా! నీ చేతి గాజులు యివ్వవా, అని అన్నారట! వెంటనే ఆమె తన చేతికి వున్న రెండు గాజులు తీసి ఆ టోపీలోనే వేసిందట" (కమలాదేవి 1999:56)

"విద్యావతీదేవి జాతీయోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళిన కుటుంబాలకు అండగా ఉంటూ ఆర్థిక సహాయం చేసేవారట. జైలులో ఉన్న వారి క్షేమ సమాచారాలు విచారించేవారట. 1923లో విద్యావతీదేవి గారు కాంగ్రెస్‌కు లక్షరూపాయలు విరాళంగా యిచ్చినట్లు ఆనాటి విశాఖ జిల్లా గజెట్ తెల్పుచున్నది" (కమలాదేవి 1999:61)

ఈ విధంగా భారతదేశ బంధ విముక్తి కోసం స్త్రీలు సైతం త్యాగాలు చేశారని చెప్పవచ్చు.

## రాజకీయ భావాలు :

స్వాతంత్ర్యోద్యమ కాలంలోనే ప్రజలలో రాజకీయ భావాలు ప్రవేశించాయి. దానితో రాజకీయ భావాలతో కూడిన కవిత్వం వచ్చింది. అది ప్రజలలో తన ప్రభావాన్ని చూపింది. దానితో స్త్రీలు కూడా రాజకీయ భావాలతో కూడిన కవిత్వం రాశారు. క్రియశీలక రాజకీయాలలో పాల్గొన్నారు. ఇందుకు సరోజినినాయుడు గారిని ఉదాహరణంగా పేర్కొనవచ్చు. "మేడమ్ కామా తన తీవ్రవాద రాజకీయాల వల్ల బ్రిటిష్‌వారి పాలనలో దేశ బహిష్కారానికి గురైంది. సోషలిస్ట్ ఉద్యమ నిర్మాణాన్ని గురించి లెనిన్ లాంటి మహానాయకులతో చర్చలు జరిపింది. గుమ్మిడిదల దుర్గాబాయమ్మ, పాణకా కనకమ్మ, కడప

రామ సుబ్బమ్మ మొదలయిన వారు జాతీయ ఉద్యమంలో ముఖ్యపాత్రను నిర్వహించారు. (లక్ష్మి 1993:136) ఇలా స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి నేటి వరకు స్త్రీలు కూడా రాజకీయ భావాలతో కూడిన కవిత్వాన్ని రాస్తూ, క్రియాశీలక రాజకీయాలలో ఉంటూ, సామాజిక అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

## పత్రికా రంగంలో స్త్రీలు :

సంఘ సంస్కరణ కోసం రాజారామ్ మోహనరాయ్ మొదలుకొని వీరేశలింగం పంతులు వరకూ పత్రికలని ఎంతగానో ఉపయోగించు కున్నారు. ఉన్నత, మధ్య, పేద తరగతి వారికి సంస్కరణ భావాలు అందించడంలోను, జాతీయోద్యమాన్ని ముందుకు నడిపించడంలోను స్త్రీలను చైతన్య పరచడంలోను పత్రికలు ప్రధాన పాత్ర వహించాయి. అంతేకాక స్త్రీలలో జాగృతిని కలిగించడం కోసం ప్రత్యేకంగా పత్రికలు తేవడం అవసరం అయ్యింది. ఇవి స్త్రీల కోసమనీ, స్త్రీలు చదవాలనే జిజ్ఞాసను కలుగజేయాలనీ స్త్రీల పత్రికలు వచ్చాయి. ఆ తర్వాత స్త్రీలే ప్రత్యేక పత్రికలను ప్రారంభించారు.

'హిందూ సుందరి' (1902) పత్రిక మొసలికంటి రమాబాయి సంపాదకత్వంలో వెలువడింది. ఆమె 1913 వరకు సంపాదకురాలుగా ఉన్నది. ఆ తరువాత బాలాంత్రపు శేషమ్మ సంపాదకత్వం వహించింది. పులుగుర్త లక్ష్మి నరసమాంబ 'సావిత్రి' (1904) అనే మాస పత్రికను ప్రచురించింది. స్త్రీలకు విద్య అవసరమని ఆమె ప్రచారం చేసింది. రంగవనమ్ అమ్మాళ్ సంపాదకత్వంలో "వివేకవతి" (1909) పత్రిక వెలువడింది. ఈ పత్రిక విధవ వివాహాలను ప్రోత్సహించింది. ఆ కాలంలో 10-15 సంవత్సరాల మధ్య ఉన్న విధవలను బహిర్గతం చేసేది. సుప్రసిద్ధ స్వాతంత్ర్యయోధురాలు సంఘ సంస్కర్త యామినీ పూర్ణ తిలకం "హిందూ యువతి" (1920) పక్ష పత్రికను నడిపింది. 'సౌందర్యవతి పత్రికకు జి. రమాబాయి స్థాపక సంపాదకురాలు. ఈ పత్రిక 1920లో వచ్చింది. కళ్ళేపల్లి వెంకటరమణ సంపాదకత్వాన 'ఆంధ్రలక్ష్మి' (1921) పత్రిక వచ్చింది.

1927లో 'గృహలక్ష్మి' మాస పత్రిక కె. నరహరి కేసరి ఆధ్వర్యంలో వచ్చింది. ఈ పత్రిక స్త్రీలను జాగృతి పరచడంలో ఎనలేని కృషి చేసింది. ఈ పత్రికలో ముఖ్యంగా స్త్రీ రచయితల వ్యాసాలు వచ్చేవి. 1942లో 'ఆంధ్రమహిళ' పత్రికను గుమ్మిడిదల దుర్గాబాయమ్మ స్థాపించారు. ఈ పత్రికను వివిధ కాలాల్లో లక్ష్మీ రఘురాం, చెన్నఘంటమ్మ, మాలతీచందూర్, కె. రామలక్ష్మి మొదలైన వారు సంపాదకులుగా పనిచేశారు. 1948లో 'ఆంధ్ర వనిత' పత్రికను జోస్యభట్ల వెంకట సుబ్బమ్మ స్థాపించారు. ఇలా స్త్రీలు కూడా పత్రికలను స్థాపించి, సంపాదకత్వం వహించి, స్వాతంత్ర్యోద్యమంలో భాగస్వాములైయ్యారు.

## మహిళా సంఘాలు :

మహిళా సంఘాలు స్త్రీలను సంఘటిత పరిచాయి. చైతన్య పరిచాయి. స్త్రీలకు ఒక వేదికనూ సమస్యపై చర్చించే అవకాశాలను కల్పించగలిగాయి. ఈ సంఘాల వల్ల స్త్రీలు చైతన్యవంతులయ్యారు.

"ఉమెన్స్ ఇండియన్ అసోసియేషన్" అనే పేరుతో అనిబిసెంట్ నాయకత్వాన శ్రీమతి మార్గరెట్ కజిన్సు 1917లో మహిళా సమాజాన్ని స్థాపించారు". (సుబ్బమ్మ 1985:42) ఈ సంఘం ద్వారా స్త్రీలకు ఓటుహక్కు కావాలని ప్రయత్నించారు. 1927లో 'ఆలిండియా ఉమెన్స్ కాన్ఫరెన్సు' అనే సంస్థ స్థాపించే వరకు ఈ సంస్థ ముఖ్య పాత్ర నిర్వహించింది. "స్త్రీలకు విద్యావకాశాలు కల్పించాలని 1925లో ముత్తా వెంకటసుబ్బారావు, ఆయన సతీమణి కలిసి సేవాసదనాన్ని ప్రారంభించారు. మదరాసులో డా. ముత్తు లక్ష్మిరెడ్డి స్త్రీలకు శిశువులకు శరణాలయంగా 'అవ్వయిహోం'ను 1930లో స్థాపించారు. దేశభక్త కొండా వెంకటప్పయ్య, ఉన్నవ లక్ష్మీ నారాయణ, ఉన్నవ లక్ష్మీ బాయమ్మ గుంటూరులో 'శారదానికేతానాన్ని' నెలకొల్పారు" (సుబ్బమ్మ 1985:97) 1934లో ఎ.ఎస్. చెట్టి ఆధ్వర్యంలో 'హిందూ విధవాపునర్వివాహ సంఘం' ఏర్పాటయింది. 1938లో 'ఆంధ్ర మహిళా సభ గుమ్మిడిదల దుర్గాబాయమ్మ ఆధ్వర్యంలో మద్రాసులో ఏర్పాట

యింది. 1931లో "స్త్రీ హితైషిణీమండలి" బాపట్లలో కనుపర్తి వరలక్ష్మమ్మ ఆధ్వర్యంలో ఏర్పడింది. 1939లో 'మహిళా సేవా మండలి' మచిలీపట్నంలో దుఱ్ఱా వెంకట రమణమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటయింది. 1949లో 'స్త్రీ సేవా సదనం' మద్రాసులో ఆచంట చెన్నఘంటమ్మ అధ్యక్షతన ఏర్పాటయింది. 1948లో 'శారదా గ్రంథాలయం' తాడేపల్లి గూడెంలో తేతలి సావిత్రమ్మ, దామోజాపురపు లక్ష్మీనరసమ్మల ఆధ్వర్యంలో ఏర్పాటయింది.

ఈవిధంగా స్త్రీలు సంఘాల ద్వారా సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకొని స్త్రీ విద్య, బాల్య వివాహల నిషేదం, వితంతువు వివాహల ప్రోత్సాహం, వ్యభిచార నిషేధం వంటి అనేక సామాజిక సమస్యలపై పోరాడారు.

**ఉపయుక్త గ్రంథ సూచిక :**

1. కమలాదేవి, ముప్పాళ్ళ 1999, శాసనాలలో ఆంధ్ర స్త్రీలు, తుని: రచయిత్రి
2. ద్వానా శాస్త్రి, 2001, తెలుగు సాహిత్య చరిత్ర, హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
3. నాగేశ్వరరావు, శ్రీ పండితారాధ్యుల. 1974, 'ఆంధ్రలో జాతీయోద్యమ వైతాళికులు' ఆంధ్రకేసరి ప్రకాశం శత జయంత్యుత్సవ సంచిక. పశ్చిమగోదావరి: శ్రీ చింతలపాటి బాపిరాజు ధర్మ సంస్థ. (పుటలు 246-249).
4. నారాయణ. సి. 1989. ఆధునికాంధ్ర కవిత్వము-సంప్రదాయములు- ప్రయోగములు. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
5. రామకృష్ణ వి. 1986 ఆంధ్రదేశంలో సంఘ సంస్కరణోద్య మాలు, హైదరాబాదు: హైదరాబాదు బుక్ ట్రస్ట్
6. లక్ష్మి పి. 1993 కవయిత్రుల కవిత్వంలో స్త్రీ మనోభావాలు, హైదరాబాద్: శిలాలోలిత ప్రచురణలు.
7. శివప్రసాద్, ముదిగొండ. 1990. ఉద్యమ దర్శనము. హైదరాబాదు: రస గంగోత్రి.
8. సుబ్బమ్మ, మల్లాది 1985, ఆంధ్రదేశంలో మహిళోద్యమం: మహిళా సంఘాలు (1860-1983), హైదరాబాదు: ప్రజాస్వామ్య ప్రచురణలు ప్రై లిమిటెడ్.
9. సుబ్బమ్మ, మల్లాది. 1992, స్వాతంత్ర్యానంతర స్త్రీల చైతన్యం భవిష్యద్దర్శనం: హైదరాబాదు: స్త్రీ విమోచన శిక్షణా కేంద్రం.

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# ఆధునిక తెలుగు కవిత్వంలో పర్యావరణ స్పృహ

- డా॥ కె.వి.యన్.డి. వరప్రసాద్, సహాయ ఆచార్యులు, తెలుగుశాఖ, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం.

"హితేన సహితం సాహిత్యం" అంటే - సాహిత్యం సమాజ హితంతో కూడి ఉంటుందని అర్థం. సాహిత్యానికి ప్రధాన లక్ష్యం ఇదే. భారతీయ సాహిత్యం ఇదే తీరులో తన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ఆయా కాలాలకు అను గుణంగా వచ్చిన ఆయా ప్రక్రియలు సమకాలీన సమా జంలోని స్థానిక పరిస్థితుల్ని ప్రతిబింబిస్తూ ఉంటాయి. అలాగే సమాజంలో నివసిస్తున్న వ్యక్తుల వ్యక్తిత్వాలలో కోల్పోతున్న సామాజిక స్పృహపై తిరిగి అవగాహన కల్పించి, ఉత్తమ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్ది తద్వారా వ్యక్తిత్వాలలోను, సమాజంలోను మార్పును కోరు కుంటుంటాయి. దీని ద్వారానే సాహిత్య పరమ ప్రయో జనమైన సమాజ హితం అనే లక్ష్యం నెరవేరుతుంది. ఇందులో భాగంగానే ఆయా కాలాలకు అనుగుణంగా ప్రభుసమ్మితాలుగా, మిత్రసమ్మితాలుగా, కాంతా సమ్మితాలుగా సాహిత్యం వెలువడిన విషయం విదితమే. తెలుగు సాహిత్యం కూడా ఇదే దారిలో నడిచి నన్నయ నుంచి నేటి వరకు విభిన్న ప్రక్రియలతో, ధోరణులతో తన ప్రత్యేకతను నిరూపించుకొంటోంది.

ఆధునిక కాలంలో తెలుగు సాహిత్యంలో కుల, లింగ వివక్షలపై వచ్చిన దళితవాద, స్త్రీవాద సాహిత్య ధోరణు లను ప్రధానంగా చెప్పుకొంటున్నాము. ఇవి ఈనాటి సమా జంలోని స్థానిక పరిస్థితుల ప్రభావంతో వచ్చిన ధోరణు లేనని సాహిత్య క్రమ పరిణామ వికాసాన్ని పరిశీలిస్తే అర్థ మౌతుంది. ఇక ఇటీవల కాలంలో ప్రధానంగా మానవుడు ఆధునిక పోకడల పేరుతో వేలంవెర్రిగా వ్యవహరిస్తూ సమాజాన్ని లెక్కచేయకుండా ఏ విధంగా పోతున్నాడనే విషయంపై కొందరు కవులు దృష్టి సారించి దాని ద్వారా కలుగుతున్న దుష్పరిణామాలపై తమ ఆలోచనల్ని కవిత్వీకరించడం కనిపిస్తుంది. అదే 'పర్యావరణ స్పృహ' నేపథ్యంతో వచ్చిన కవిత్వం.

మానవుడు సాంకేతికంగా ఎదిగే క్రమంలో మరింత ఎత్తుకు ఎదగాలనే ప్రయత్నంలో భాగంగా తమ మను గడకే ప్రమాదం తెచ్చుకుంటున్నాడనే ఆవేదన ఈ కవిత్వంలో కనిపిస్తుంది. ప్రకృతి మనిషికి సహజ సిద్ధంగా లభించిన వరం. ప్రకృతి ఆధారంగానే మన జీవితాలు ప్రశాంతంగా పద్ధతి ప్రకారం నడుస్తున్నాయి. కాని ఆధు నికత పేరుతో దాన్ని మానవుడు ఏవిధంగా ధ్వంసం చేస్తున్నాడో ఆవేదనతో వివరిస్తారు ఈ కవులు. దాని ద్వారా కలిగే ఫలితాలను ప్రతీ పాదంలోను విశదీకరించడం కనిపిస్తుంది. ఈ వినాశనాన్ని ఆపి ప్రశాంతమైన జీవనం గడపడానికి అవసరమైన అన్వేషణవైపు ఈ కవిత్వం పరుగులు తీయిస్తుంది.

"ఈసారి ఉగాది ఆనందాన్నికాదు
అస్థికల మూటని మోసుకొచ్చింది ....
ఇక మనిషి గురించి మాట్లాడుకోవడం మానేస్తే మంచిది ....
ఇప్పుడు మనుషులెవ్వరూ లేరు
అంతా హంతకులూ, ఆదిమానవులే!"

అంటూ 'ఉగాది' అనే కవితలో మతాల నేపథ్యంలో ఆధిపత్యం కోసం మనిషిని సాటి మనిషి చంపుతున్న తీరుపై అవేదన వ్యక్తం చేస్తూ

"పర్యావరణ పర్యాటకులారా! / పదండి ఊరేగింపు పాల్గొందాం!
దేశమంతా హరితాలయాలు నిర్మిదాం! / ఎక్కడ దేవుళ్ళుండరో
ఎక్కడ నడిచే చెట్లను చంపే / వర్ష వసంత హంతకు లుండరో
అక్కడ ప్రశాంతంగా జీవిద్దాం / కొత్త వసంతా లాడుకుందాం!

అంటూ ప్రశాంతమైన ప్రకృతి ఒడికి చేరుకోవడానికి పరితపిస్తారు ఆచార్య ఎండ్లూరి సుధాకర్.

మనిషికి స్వార్థం పెరిగిపోయి ఇంకా ఇంకా సంపాదించేయాలనే తపనతో తనను తానే మర్చిపోతున్నాడు. ఇందులో భాగంగా ప్రకృతిని, ప్రకృతి ఇచ్చిన వరాలను కూడా దుర్వినియోగం చేస్తున్నాడు. ఫలితంగా పూర్వం ఎంతో మందికి తాగు, సాగునీటి అవసరాలు తీర్చిన చెరువులు ఇప్పుడు మచ్చుకైనా కానరాకుండా పోతున్నాయి. దీన్ని తన చిన్ననాటి జ్ఞాపకాలుగా నోష్టాలజీలో ...

"చిన్నప్పుడు / చెరువు చెక్కిళ్ళని ముద్దుపెట్టుకున్న
నీటి జ్ఞాపకాలు కానీ / నీటి మైదానంలో దిసమొలతో
పరుగెత్తిన గాఢస్మృతులు కానీ" ఇప్పుడు లేవని
వాపోతూ
"చెరువులేని నాపల్లె రూపం / నన్ను నిలువెల్లా నీరుగా
మార్చేస్తుంది" అనే ఆవేదనను
"అమ్మలేని అనాధలా మావూరికి చెరువులేదు" అనే
మాటలతో పలికిస్తారు ఎండ్లూరి.

అలాగే 'ఆ చెఱువు' కవితలో చెఱువుతో ముడిపడిన తన బాల్యాన్ని ఆచార్య మసన చెన్నప్ప ప్రస్తుతంతో పోలుస్తూ....

"ఆ చెఱువు ఇదేనా? / కట్టమీద నిలబడి చూస్తే
నా శైశవానికది / సముద్రంలా భాసించేది.
ఆకాశంలో చుక్కల్లా / అక్కడక్కడ కొంగలతో
అందంగా కనిపించేది" అని వివరిస్తూ చివరకు
"తలలు మీద జ్యోతులు వెలిగించి / ఒక్కొక్క
బతకమ్మను నీళ్ళలోకి వదులుతుంటే
అవి బంగారు మేరువులై సాగిన తీరు / అద్భుతం,
మహాద్భుతం!
మరి నలభై ఏండ్ల తర్వాత / నేను చూస్తున్న చెఱువు
పరిస్థితి ఏమిటి?
నాగరికత పెరిగి ఊరు మీద పడ్డది / ఊరు విరిగి
చెఱువు మీద పడ్డది!"

అంటూ అంతరించిపోతున్న చెఱువుల ప్రస్తుత పరిస్థితిని మనకు కళ్ళకు కట్టించడం కనిపిస్తుంది.

మనిషి తన స్వార్థంతో, ఆలోచనలతో ఎలా మలినం అయిపోయాడో, మనిషితో ఉండడానికి ప్రకృతి ఎలా నిరాకరిస్తుందో విభిన్నంగా చెప్పడానికి ప్రయత్నించారు ఆచార్య ఎండ్లూరి 'తపన' అనే కవితలో.

"మంచి స్నేహం కోసం / మనసు మండలమంతా
తిరిగాను
కనిపించిన ప్రతి ప్రాణి ముందు / నా కథ
వినిపించాను
పులకించే తేనెటీగనై / పూలవైపు వేళ్లు సాచాను
'నువ్వు మనిషివి' / మమ్మల్ని అంటుకోవద్దన్నాయి
చిరకాలం జీవించేవాళ్లు మీరు / ఒక పరిమళకాలం
బతికేవాళ్లం మేము
మా ప్రేమ రేకుల్ని / కలుషితం చెయ్యవద్దన్నాయి
చెట్టుతో చెయ్యి కలిపాను / చెలిమి చేద్దామని
కత్తులు దూసేవాడితో / కరచాలనం పనికి రాదంది
గర్భవృక్షం మీద రాళ్లు విసిరేవాడిని / నువ్వు చెట్టువై
పుడితే తప్ప
చెట్లపక్కన చోటు లేదని చెప్పేసింది"

అంటూ ప్రకృతికి మనిషి దూరమైపోయాడో వివరించాడు. ప్రకృతిలా స్వచ్ఛంగా ఉంటూ మానవత్వం పరిమళించిన మనుషులుగా అందరూ బాధ్యతతో నడుచుకోవాలని ఉద్బోదిస్తూ దాట్ల దేవదానం రాజు

"నేను కూడా / పరిమళకాంతులతో
మానవత్వాన్ని వెదజల్లే / పూల మొక్కనౌతాను"

అని తన లక్ష్యాన్ని తెలియజేస్తూ ప్రకృతితో మమేకమైతే కలిగే ఆనందాన్ని అక్షరీకరించారు. అలాగే 'తీరంగూడు' అనే కవితలో ప్రకృతిని ధ్వంసం చేస్తూ పర్యావరణానికి హానిచేస్తూ నదుల గమానాలను, అస్థిత్వాలను దెబ్బతీసే ఇసుక తవ్వకాలను ఖండిస్తూ

"మానవ కల్పిత మాయాజాలం / డబ్బు చేసుకునే
నిధుల ఖజానా అయి
నీ చుట్టూ -- / ఎన్నో మాఫియా పడగ నీడలు
నిను కౌగిలించుకుంటూ - / తవ్వే కొలదీ తులాల
ప్రమాణంతో

బంగారం మాదిరి విలువ నీకు''

అంటూ ఇసుకాసురల అగడాలను ఏకరువు పెడుతూ

''దోసిలి నదిలో / గుప్పెడి ఇసుక / దిగంతాల అంచున ఊరిస్తుంది''

అని వాపోవడం మనిషి స్వలాభం కోసం దిగజారుతున్న వైనాన్ని మన కళ్ళముందు ఉంచుతుంది.

భవిష్యత్తులో జరిగే యుద్ధాలు నీటికోసమే అన్న మాటల్లోని తీవ్రతను తెలియజేస్తూ

''కన్నీళ్ళను దాచుకో / కరువొచ్చినప్పుడు తాగొచ్చు''

అంటారు ఆచార్య సుమతీ నరేంద్ర 'నాగరికత' అనే కవితలో. అలాగే

''ఈ మట్టి అంటే నాకిష్టం/ చెమటతో తడిసిన నాదేశం

మట్టివాసన ముందు / గులాబీలు బలాదూరు

మట్టిలోనే పుట్టాను / మట్టిగానే మారిపోతాను

అని ప్రకృతిపై తన ప్రేమను వ్యక్తం చేస్తూ ప్రకృతిని కాలుష్యకారకాలుగా మారుస్తున్న వాటిపట్ల

''వద్దు వద్దు ఈ తారు రోడ్లు

వాటి మీద నడిచే జోరుకార్లు......'' అని నిరసన వ్యక్తం చేస్తూ

''ఈ మట్టిని దూరం చేయకండి

దీన్ని మరిచిపోతే

నాతల్లి, నాఇల్లు, నాదేశం అంటూ ఏమీ గుర్తుండవు''

అంటూ స్వచ్ఛమైన ప్రకృతితో మమేకమై తన్మయత్వం చెందిన తీరు మనల్ని ముగ్ధుల్ని చేస్తూ మన బాధ్యతల్ని గుర్తుచేస్తుంది. పచ్చని ప్రకృతిని మనమే ఎలా వికృతిగా మార్చుకుంటున్నామో మరో కవిత 'వికృతి'లో ఇలా వివరించారు.

''పచ్చదనం పలకరిస్తుంది / ఏవైపు చూసినా

పరిమళం పరుగులు తీస్తుంది / ఏ గాలి వీచినా

తనువెల్లా పారవశ్యంతో పులకరించే చోట ....

రంగులన్నీ ఒక చోట విందు చేసుకుంటున్నాయి

ప్రతి రెమ్మా పల్లవిస్తోంది ...'' అని మానవ జీవనాధారానికి ప్రధాన కారణమైన ప్రకృతిని వివరిస్తూనే మానవుడు తన అభ్యున్నతి పేరుతో ఏం చేశాడో వివరించారు.

''కొమ్మ విరిచి గూడు కట్టాడు / రెమ్మ తుంచి పాడు చేశాడు

పువ్వును నలిపి వాసన చూశాడు / కాయను కోసి ఆరగించాడు '' ... అంటూ ప్రకృతిని తన అవసరాలకోసం ఏలా వాడుకుంటున్నాడో వివరిస్తూనే

''అడవిని నరికి సాగుచేశాడు

అవనితలం కెళ్లగించాడు

కట్టెలు, దుంగలు, దూలాలు

స్తంభాలు, కుర్చీలు, బల్లలు

అబ్బో ఎన్నెన్నో చేశాడు

ఏం చేస్తున్నాడో మరిచాడు''

అంటూ మానవుడు తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ప్రతిఫలంగా ఏం జరుగుతుందో ఏలాంటి విపత్తులు సంభవిస్తున్నాయో వివరించారు. అడవి నరిగి తగలబెట్టడం ద్వారా తనకు తానే కొరివి పెట్టుకున్నాడని ఈ కారణంగా స్వచ్ఛమైన గాలి లేదని, చల్లనిచ్చే నీడలేదని, వానలు లేవని ఫలితంగా కరువు కాటకాలు ఏర్పడి శుభ్రమైన తిండిలేని పరిస్థితిని ఆధునిక మానవుడు ఆలోచన లేకుండా చెట్ల నరికివేతకు పాల్పడడం ద్వారా తన వినాశనాన్ని తానే లిఖించుకుంటున్నాడని వివరించారు.

'అరణ్యకం' అనే కవితలో ఆచార్య చెన్నప్ప అడవులకి మనుషులకి మధ్య తేడాలను వివరిస్తూ మనషుల్లో కనుమరుగౌతున్న మానవత్వం గురించి అడవులతోను, అడవి జంతువులతోను పోల్చడం మనల్ని ఆలోచింపచేస్తుంది. అలాగే అడవుల గురించి ప్రస్తుత వాటి పరిస్థితిని విపులీకరించి తన ఆవేదన వ్యక్తం చేయడం కనిపిస్తుంది.

ఈ విధంగా పర్యావరణ స్పృహతో సమాజంలో మనమూ ఒక భాగమేనని ఈ సమాజాన్ని ఆరోగ్యవంతమైన సమాజంలా మరోతరానికి అందించాలని వీరు పడుతున్న ఆవేదనను సాహిత్య పరంగా అక్షరీకరించి సమాజానికి అందించాలని భావించడం అభినందనీయం.

ఈ విధంగా పర్యావరణ స్పృహతో కవిత్వం రాసేవారి సంఖ్య ఇటీవల పెరుగుతోంది. అయితే ముందే చెప్పు కున్నట్లు కవిత్వం సమాజాన్ని ప్రతిబింబిస్తుంది. కాబట్టి పర్యావరణానికి ముప్పు ఏర్పడిన నేపథ్యంలో ఈ కవిత్వం ప్రారంభమైంది. పర్యావరణానికి ముప్పు ఏర్పడితే మానవ మనుగడకే ప్రమాదం. కాబట్టి పర్యావరణ పరిరక్షణ కోసం వస్తున్న ఆవేదనా పూరితమైన సాహిత్యం క్రమక్రమంగా కనుమరుగుకావాలని ఆశిద్దాం. అలా జరగాలంటే సమాజంలో మార్పు రావాలి. మన ఆలోచనా ధోరణి మారాలి. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలి. తమవంతు వ్యక్తిగతంగా కృషిచేయాలి. అలా చేసినప్పుడే భావితరాలకు మంచి వాతావరణంతో కూడిన ప్రకృతిని అందించగలం. ప్రశాంతమైన ప్రకృతి ఒడిలో మనం జీవించగలం.

**ఆధార గ్రంథాలు :**

1. నల్లద్రాక్ష పందిరి - ఆచార్య ఎండ్లూరి సుధాకర్.
2. ఆ సందుక - ఆచార్య మసన చెన్నప్ప.
3. మొలకెత్తిన అక్షరం - ఆచార్య పి. సుమతీ నరేంద్ర.
4. దోసిలిలో నది - దాట్ల దేవదానం రాజు.

✿ ✿ ✿

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# గురజాడ నాటక విమర్శ

- డా॥ గంగు కిషన్ ప్రసాద్, సహాయ ఆచార్యులు, తెలుగు శాఖ, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్, తెలంగాణ.

తెలుగులో నాటక రచన 1860లో మొదలైంది. కనుక నాటక సాహిత్య విమర్శ అంతకంటే ముందు మొదలు కావటానికి వీలులేదు. అంతేగాక సాహిత్య విమర్శకు పూనుకున్న మొదటి పత్రిక వీరేశలింగం గారి వివేకవర్థిని (1874) కనుక నాటక సాహిత్య విమర్శకూడా 1874 తరువాతనే ప్రారంభమై వుంటుంది. నాటక విమర్శ శాకుంతలం నాటకం మీద వచ్చిన విమర్శతో ప్రారంభ మైందని తెలుస్తున్నప్పటికి లభిస్తున్న మొదటి విమర్శ రచన 1894 ఆగస్టులో వైజయంతి పత్రికలో "పుష్ప మాలిక" అనే నాటకాన్ని గురించి చిలకమర్తి లక్ష్మీనర్సింహం గారు రచించినది. అయితే అది నాటకాన్ని ప్రస్తావించిందే కాని సమగ్రంగా విమర్శించిన వ్యాసం కాదు. సమగ్ర సాహిత్య విమర్శ రచనగా లభిస్తున్న వ్యాసం 1895 నాటిది. కోలాచలం శ్రీనివాస రావు రచించిన దురాశ భంగం లేక సునందినీ పరిణయం అనే నాటకం మీద అముద్రిత గ్రంథ చింతామణిలో "పత్రికాధిపతి" చేసిన విమర్శ ఈవిధంగా నాటి నుండి నేటి వరకు నాటక సాహిత్యంపై విమర్శలు వస్తూనే వున్నాయి.

"గురజాడ నాటక విమర్శ" అనే ఈ వ్యాసాన్ని రూపొం దించడానికి మొదట నేను చేసిన పని గురజాడ రచనలు - వ్యాసాలు, జాబులు, జవాబులు, డైరీలు, కాత్యాయనీ విద్మహేగారు రాసిన కన్యాశుల్కం సామాజిక సంబంధాలు గంగు కిషన్ ప్రసాద్ రాసిన తెలుగు నాటక సాహిత్య విమర్శ పరిణామం మొదలైన పుస్తకాలను చదివాను. ఈ పుస్తకాలను చదివినపుడు గురజాడ నాటకాలను జాగ్రత్తగా చదువుతూ, ప్రదర్శనలను చూస్తు విమర్శనాత్మకంగా వ్యాఖ్యానిస్తూ వచ్చినట్టు తెలిసింది.

లభించిన సమాచారాన్ని బట్టి గురజాడ దాదాపుగా

8 నాటకాలు చదివాడు

2 నాటకాలకు పీఠికలు వ్రాశాడు

14 నాటక ప్రదర్శనలు చూశాడు

4 నాటక ప్రస్తావన గల ఉత్తరాలు ఒంగోలు ముని సుబ్రహ్మణ్యం గారికి వ్రాసినవి కనబడుతాయి.

చదివిన నాటకాలు, రాసిన పీఠికలు, చూసిన నాటక ప్రదర్శనలు నాటక ప్రస్తావనతో కూడుకున్న ఉత్తర ప్రత్యుత్తరాలు అన్ని కలిపితే 28 అవుతున్నాయి.

ఈ దొరికిన నాటక విమర్శనా సమాచారాన్ని వస్తువును బట్టి పౌరాణిక నాటక విమర్శ, చారిత్రక నాటక విమర్శ, సాంఘిక నాటక విమర్శ అని విభజించాను. అంతే గాకుండా తదితరమైన వాటిని నాటక రంగస్థల ప్రయోగ విమర్శ క్రింద చేర్చాను.

గురజాడ విమర్శించిన పౌరాణిక నాటకాలను నాలుగు (4) భాగాలుగా విభజించవచ్చు.

| | | |
|---|---|---|
| 1. భారత నాటక విమర్శలు | - | శాకుంతల నాటకం |
| | | ద్రౌపది వస్త్రాపహరణం |
| | | ఉషాపరిణయం |
| రామాయణ నాటక విమర్శలు | - | శ్రీరామ విజయవ్యాయోగం |
| భాగవత నాటక విమర్శలు | - | ప్రహ్లాద నాటకం |
| పురాణ నాటక విమర్శలు | - | హరిశ్చంద్ర నాటకం |
| | | మొదలైనవి ఈ విభాగం లోకి వస్తాయి |
| 2. చారిత్రక నాటక విమర్శ | - | వేదం వెంకటరాయశాస్త్రి రాసిన ప్రతాపరుద్రీయ నాటకం |

| | | |
|---|---|---|
| 3. సాంఘిక నాటక విమర్శ క్రింద | - | జేబుదొంగ. షేక్స్పియర్, మెర్రీ ఫైప్స్ ఆఫ్ మిడర్స్, హెన్రీదీ ఫోర్టు-అపూర్వ బ్రహ్మచర్య ప్రహసనం డంభాచారి విలాసం మొ॥ |
| 4. రంగస్థ ప్రయోగాల గురించిన విమర్శలు | - | గ్రీకు నాటకరంగ స్థితి - ప్రయోగం మదరాస్ నాటక రంగస్థితి - కలకత్తా బెంగాల్ నాటక రంగస్థితి బెనారస్ జాతీయ నాటకశాల నేషనల్ థియేటర్ మొదలైనవి ఈ విభాగంలోనికి వస్తాయి. |

## భారత నాటక విమర్శ :

1895 ఏప్రిల్ 16న గురజాడ-శాకుంతల నాటకం చదువుతూ నాటకారంభంలో తపస్వీ కణ్యల సంభాషణం అభ్యంతరంగా వుందని, కాళిదాసుకు అనాఘ్రూత పుష్పముల వంటి కన్యల సౌందర్యాన్ని వర్ణించుట ప్రీతియని, కథానాయకుడు చెట్టుమాటున దాగి ఇతరుల మాటలను వినడమనేది సాధారణమైన కల్పన అని పేర్కొన్నాడు.

వనంలో సంచరిస్తున్న శకుంతలను తుమ్మెదలు వెంటాడుతుంటే తపోవనాన్ని రక్షించే రాజు నిన్ను కూడా తుమ్మెదల బారీ నుండి రక్షిస్తాడని చెలికెత్తలయిన అన సూయ ప్రియంవద అనటం రాజు అడిగే ప్రశ్నలకు శకుం తల సమాదానమీయక పోవటం చాలా సహజంగా వున్నా యని, అలసిన శకుంతల వర్ణన కూడా మనోహరంగా వుందని తెలిపాడు. విదూషకుడు మాట్లాడే భాష ప్రాకృత మని, హాస్యమేమంత గొప్పగా చెప్పుకోతగింది కాదని అన్నాడు.

తపోవనాన్ని విడిచి తన సైనికులకు దూరంగా ఉండేటట్లు కట్టుదిట్టం చేయమని దుష్యంతుడు సేనా పతులకు ఆజ్ఞ ఇవ్వడమనేది తపోధనులపై రాజుకు గల గౌరవాన్ని తెలియజేస్తుంది.

ద్వితియాంక ప్రారంభంలో, శకుంతల యెడ రాజుకు కల్గిన ప్రేమా ఆశయం వల్లనే అతనికి వేటయందు విముఖత కల్గిందని పేర్కొన్నాడు. ఈ అంకంలోని చివరి శ్లోకం వల్ల, దుష్యంతుడు భయంతోను, గౌరవంతోనూ శకుంతలను చేపడుతున్నట్లు తెలుస్తుందని అంటాడు (1895 ఏప్రిల్ 19)

దుష్యంతుడు చెట్టు చాటున పొంచుండి శకుంతలను చూడటం, వారి మాటలను దొంగచాటుగా వినడం రాజుకు గౌరవప్రదం కాదని, దుష్యంతుని ఉదాత్తతకు తగినది కాదని అభిప్రాయపడ్డాడు గురజాడ.

శాకుంతల నాటకాన్ని చదవడమే కాకుండా ఈ నాటక ప్రదర్శనలను కూడా చూచాడు. ఈ నాటకాన్ని బాలామణి జట్టు, కళ్యాణ రామయ్యరు జట్టు ప్రదర్శించాయి.

1895 మార్చి 23 నాడు మాస్కాను తోటలో బాలా మని జట్టు ప్రదర్శించిన శాకుంతల నాటకాన్ని చూసి బాలామణి ప్రదర్శించిన శకుంతల పాత్ర తప్ప, మిగిలిన వన్నీ అసహ్యంగానే ఉన్నాయని, స్త్రీలు ధరించిన పురుష పాత్రలు కూడా అసహ్యంగా ఉన్నాయని, ఈ నాటకాన్ని చూశాక మదరాసీల నాటక ప్రదర్శన పైననే, ఏవగింపు కలిగిందని పేర్కొన్నాడు.

శకుంతల పాత్రలో బాలామణి హద్దులు దాటలేదని, నాటక సమాజాలలోనికి వేశ్యల్ని అనుమతించడం ఎంత మాత్రం సమ్మతించరా అభిప్రాయం వ్యక్తపరిచాడు. ఒక తెలివైన నటి అందచందాలతో, సమాజానికి ప్రమాదమని, అమె వ్యభిచారిణి అయినట్టయితే, ఆమె చూడ చక్కగా తెలివిగా ఉన్నట్టయితే, ఆమె శక్తికి పరిమితి లేదని పేర్కొన్నాడు.

1895 ఏప్రిల్ 13 నాడు కళ్యాణ రామయ్యరు ప్రదర్శి స్తున్న శాకుంతల నాటకాన్ని చూశాడు.

నాటక ప్రదర్శన టౌను హాలులో జరిగిందని, ప్రదర్శన ఏమాత్రం బాగా లేదని, ప్రేక్షకులు చాలా తక్కువమంది వున్నారని తెలిపాడు. నాటకంలో పురుషులు స్త్రీ పాత్రలను ధరించారని, నాటకంలో కథానాయిక శకుంతల ఈ

పాత్రను కళ్యాణ రామయ్య గారు ధరించారని, ఈ పాత్రతో పాటు స్త్రీ పాత్రలన్నీ ఎంతో మొరటుగా ఉన్నాయని, కనీసం గొంతులో కూడా మార్దవం లేదని, దానికి తోడు కఠోరమైన సంగీతం, వాయిద్యాలు, ప్రదర్శనలో స్త్రీ పాత్రలతో పాటు పురుష పాత్రలు కూడా అంతా అసహ్యంగా ఉన్నాయనీ, ప్రతీ పాత్ర యొక్క వేషధారణ, సన్నివేశాలన్నీ (అంటే అనసూయ, ప్రియంవద లాంటి వాళ్ళ శరీరాలు) మోటుగా ఉన్నాయనీ దేన్ని కూడా చూడ లేకపోయామని తెలిపాడు. ఒకే ఒక చోట అభినయం బాగుందని అది దుష్యంతుడితో తన చెలికెత్తలు మాట్లాడినపుడు శకుంతల మౌనంగా నిలబడి వుండటమని అభిప్రాయపడ్డాడు.

23.3.1895 కళ్యాణరామయ్య గారు ప్రదర్శించిన "ద్రౌపది వస్త్రాపహరణం" నాటక ప్రదర్శనలో కూడా పాత్రలు వేషదారణ, అభినయం మొదలైనవి రక్తికట్టించ లేదంటాడు. మదరాసు నాటక కంపెనీలలో బాలామణి ఒక్కరే సహజంగా వచనం చెప్పగల నటి అని పేర్కొన్నాడు.

24.5.1909 నాడు ముని సుబ్రహ్మణ్యం పంతులు గారికి రాసిన ఉత్తరంలో వెంకటరాశాస్రి "ఉషా పరిణయం" నాటకం గురించి ప్రస్తావించాడు" శాస్త్రి గారికి "కళ" గురించి తెలియదని గ్రీకు బృందగానాలలాగా, ఇంగ్లీష్ తొలిపలుకుల్లాగా కథను నడిపించాడని, నటన లేదని పాత్రపోషణ లేదని దేవతలందరిని పిరికి పందలుగా, బాణుని పాత్రను పొగరుబోతుగా, అహంకారిగా అల్పబుద్ధివానిగా చిత్రించాడని అంటాడు. "ఉష" పాత్ర కూడా సహజంగా లేదని అంటాడు. ఈ నాటకం పాత పద్ధతిని అసలు వదులుకోలేక పోయిందని నిరసించాడు. కథ చెప్పటం కొరకు విష్కంభాలను ఉపయోగించే పద్ధతిని కూడా గురజాడ ఆమోదించలేక పోయాడు.

మొత్తం మీద ఏ నాటకంలో నైనా పద్యాలు, పాటల ఉండకూడదని స్త్రీ పాత్రలను స్త్రీలే ధరించాలని, పురుష పాత్రలను పురుషులే ధరించాలని, పాత్రలకు తగిన వ్యక్తులుండాలని, వేషధారణ, వారి భాష, అభినయం, అహార్యం, హాస్యం సంగీతానికి సరియైన వాయిద్యాలున్నప్పుడే ఆ నాటక ప్రదర్శన రక్తికడతుందని అభిప్రాయపడ్డాడు.

## రామాయణ నాటక విమర్శ :

శ్రీరామ విజయ వ్యాయోగానికి పీఠిక రాశాడు గురజాడ. (1.1.1901) ఈ నాటకాన్ని భాగవతుల లక్ష్మీ నారాయణ శాస్త్రి రచించాడు.

రావణునిపై రాముని దండయాత్ర సంఘటన నాటకంలోని ఇతివృత్తం. జయప్రదమైన సీతాన్వేషణ నుంచి హనుమంతుడు తిరిగి రావటంతో నాటకం ప్రారంభమైందని అన్నాడు.

వాల్మీకి వ్రాసిన మూలకథను విడిచి ఆధునిక భావాలను, కల్పనలు ప్రవేశపెట్టాడని, పాశ్చాత్య నాగరికత ప్రభావం, రచయితపై కనబడుతుందని, శైలి రమ్యంగా వుందని ఈ నాటక అధ్యయనం వ్యాకరణం పై మంచి పట్టు కలిపిస్తుందని అభిప్రాయ పడ్డాడు.

## భాగవత నాటక విమర్శ :

ట్రిప్లికేన్ థియేటర్లో "ప్రహ్లాదనాటం" చూచి (11.5.1895) వేషదారణకాని, అభినయం కాని బాగాలేదని తెలిపాడు.

## పురాణ నాటక విమర్శ :

జి.సి.వి. శ్రీనివాసాచారి (1847) రాసిన హరిశ్చంద్ర నాటకానికి పీఠిక రాశాడు గురజాడ.

జగన్నాథ విలాసినీ నాటక సమాజం ద్వారా ఈ నాటక ప్రదర్శన జరిగింది. సత్యం పట్ల హరిశ్చంద్రుని విశ్వాసం అచంచలమైనదని పేర్కొన్నాడు. సత్యాన్ని ఆచరించనే కోసం హరిశ్చంద్రుడు తన సర్వస్వాన్ని త్యజించాడని, ఇతడు భారత జాతికి ప్రతీకని, భారతీయులకు సత్యం పట్ల ఉన్న విశ్వాసాన్ని ఇతర దేశాలకు హరిశ్చంద్రుని కథ వ్యక్తపరుస్తుందని తెలిపాడు. పరాయిపాలనలో బానిసత్వం పొందుతున్న భారతజాతిని మేల్కొల్పి, మన జాతి ఔన్నత్యాన్ని తిరిగి నిలబెట్టే ప్రయత్నం చేస్తుందని అభిప్రాయపడ్డాడు

## చారిత్రక నాటక విమర్శ :

గురజాడముని సుబ్రహ్మణ్యంకు రాసిన లేఖలో (7.5.1909) వేదం వెంకటరాయశాస్త్రి రాసిన ''ప్రతాప రుద్రీయ నాటకాన్ని' గురించి వ్యాఖ్యానిస్తూ ఈ రోజుల్లో తెలుగులో వెలువడుతున్న నాటకాలలో సారం లేకుండా పోతుందని, దీనిలో కవితా ప్రౌఢి, కల్పనా చాతుర్యం వున్నాయని అంగీకరిస్తూ కథకు కాని,

పాత్రపోషణ గాని ఉపకరించని భాగాలు అందులో అనేకం వున్నాయని అభిప్రాయపడ్డాడు. ఉత్తమ దేశభక్తి పూరితమైన సారస్వత వాతావరణాన్ని సృష్టించుకొని, రచయిత కల్పనా చాతుర్యంతో మెప్పించగలిగాడు. కాని ఈ నాటకంలో చరిత్ర మాత్రం సత్యం కాదని నిష్కర్షగా చెప్పాడు.

## సాంఘిక నాటక విమర్శ :

గురజాడ ''జేజు దొంగ'' నాటకానికి వెళ్ళినట్లు (30.3.1895) డైరీలో రాసాడు. ఈ నాటకంలో కథ అసక్తి కరంగా లేదని, పాత్రలు రంగు అలంకరణ బాగా లేవనే అసంతృప్తిని వ్యక్తం చేశాడు.

షేక్స్పియర్ రచనలను చదువుతూ సాహిత్య కళా విషయాలలో అంతర్జాతీయ జ్ఞాన సంస్కారాలను అభివృద్ధి చేసుకొన్నాడు గురజాడ.

1) షేక్స్పియర్ రాసిన మెర్రీవైవ్సు అప్ విండర్స్, హెన్రీది ఫోర్తు అనే నాటకాలలో శృంగారం మొదలైన ప్రబంధ లక్షణాలున్నాయని పేర్కొన్నాడు.

2) అపూర్వ బ్రహ్మచర్య ప్రహసనాన్ని'' గ్రామ్య భాషలో శ్రీ రాయబహద్దుర్ వీరేశలింగం పంతులు రాశాడని దీనిలో శృంగారమనేది రెండు రకాలని చెప్పాడు.

   1) రత్యాది వర్ణనలు, స్త్రీల అవయువాలను వర్ణించటం ఇదంత ప్రమాదకరం కాదని పేర్కొన్నాడు.

ఇక రెండవది 'పరకీయశృంగారమన్నాడు'' ఇది చాలా ప్రమాదకరమైందని ఈ ప్రహసనమందు తెలిపాడు.

ఈ నాటకంలో రమాకాంతం పంతులు, స్త్రీ లోలుడు అతని భార్య పుట్టింటికి వెళ్ళే సమయం కోసం ఎదిరి చూచేవాడు. ఆమె పుట్టింటికి వెళ్ళినా భర్తను వదలి ఉండలేక తొందరగానే తిరిగి వచ్చేది. రమాకాంతం పంతులు అనుచరుడు కరటకరెడ్డి-వివాహం చేసుకొని కూడా తన యజమాని ఆగడాలకు భయపడి వివాహం కానట్టుగానే ఉంటాడు.

ఒకనాడు యజమాని పొరుగూరు వెళ్ళుట వలన కరటకరెడ్డి తన భార్యతో కలిసి యజమాని ఇంటికి వస్తాడు. ఇంతలో యజమాని పొరుగూరు వెళ్ళక వెనుకకు రావడంతో అతని భార్య మోహిని యజమాని కంటబడక తప్పలేదు. యజమాని రెడ్డి భార్య, అని తెలియక ఆమెతో సరసమాడుట ప్రారంభిస్తాడు.

ఇంతలో యజమాని భార్య శ్యామలాంబ తిరిగి రావటంతో పంతులు సర్దుకుని మోహినిని లోపలికి పంపిస్తాడు. ఆమెను చూచి తన భార్య అనుమాన పడకుండా ఏదైనా ఉపాయం చెప్పమని రెడ్డిని వేడుకొనగా, కరటకరెడ్డి తన భార్యగా మోహినిని పరిచయం చేసి, యజమానిరాలి దాసీగా పనిచేయటానికి తీసుకొచ్చానని చెబుతాడు.

కరటకరెడ్డి మోహినితో చనువుగా ఉండటం చూచి, యజమానురాలు ముచ్చటపడుతూ వాళ్లు ఎంత అనురాగంగా ఉన్నారో చూడమంటూ అద్దంలో తన భర్తకు చూపిస్తుందని, రమాకాంతం పంతులు అతని భార్య అని తెలియక లోలోపల ఉడుక్కుంటూ, వాడలా చేయడం తప్పని అంటాడు. భార్యాభర్తలు అనురాగంతో ఉంటే తప్పేమిటని శ్యామలాంబ ప్రశ్నిస్తుంది. ఏదో ఒక పని ఉందనే నెపంతో కరటక రెడ్డిని పిలిచి మోహినితో అంత చనువుగా ఉన్నందుకు కేకలు వేస్తాడు. అందుకు కరటక రెడ్డి కేవలం మీ కోసమేనండీ, మీపై అమ్మగారికి కోపం రాకుండా ఉండటానికి ఇలా చేశానంటాడు. అయినా పంతులు నమ్మకపోవటంతో అయ్యా! ఆమె నాపై మోజు పడి నాదగ్గరికొస్తే అదికూడా నా తప్పేనా. ఆడవాళ్ళు వచ్చి ఎదురుగా నిలబడితే మగవాళ్ళ మనసు ఆగదుకదా అని అంటాడు. చివరికి వీరిద్దరు భార్యాభర్తలని తెలుపటంతో కథ ముగుస్తుంది.

ఈ ప్రహసనంలోని కథ ఆధారంగా దుష్టప్రవర్తనకు శిక్ష ఈ నాటకంలో ఎక్కడా మనకు కనబడదు. ఇది పశ్చి బూతు శృంగారాకి నిదర్శనమని ఇలాంటి రచనలు సమాజాన్ని భ్రష్టుపట్టించేవే కాని బాగుపరచేవి ఏ మాత్రం కాదనే అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు.

బాలామణి నటించిన "డంబాచారి విలాస" ప్రదర్శనలో (23.3.1895) బాలామణి ఇంగ్లీస్ బ్యాలెట్ వనిత వలె బనియన్ వేసుకొని రంగం మీదకు రావడం నచ్చ లేదని, వేషధారణ సహజంగా లేదని, అభినయం లోను నడకలోను ప్రశాంతత, ధీమా సొగసు వున్నవని అన్నాడు. పడుపుకత్తె వేషం ధరించి అభినయించి తన జీవితమునే గర్హింపజేసే నీతిని బోధించుట చెప్పుకో తగిందని అభిప్రాయపడ్డాడు.

## రంగస్థల ప్రయోగ విమర్శలు :

బెంగాలీ థియేటర్‌లో ప్రదర్శిస్తున్న ప్రేమ ఘట్టాన్ని చూశాడు. అమ్మాయి చామన చాయ దుస్తులు వేసుకుందని అబ్బాయి మొద్దు మొహంతో ఉన్నాడు కాని పరాక్రమ శాలి అని తెలిపాడు.యువతి మాత్రం చక్కగా నటిస్తూ సంభాసిస్తుందని, చూడటానికి మాత్రం నాజూకుగా లేదని రంగాలన్నీ బాగాలేవని చాలా మంది బాలికలు అందవికారంగా ఉన్నారని వాద్య సమ్మేళనం కూడా ఘోరంగా వుందని తెలిపాడు. నాటకశాల చిన్నదిగా వుందని అన్నాడు.

బెంగాల్‌లో నాటక రచన నీరసావస్థలో వుందని అభిప్రాయపడ్డాడు.(2.12.1912) షేక్ స్పియర్‌నో లేదా మరొక ప్రఖ్యాత ఆంగ్ల నాటక రచయితనో వంగదేశకవులు అనుసరిస్తున్నారని చెప్పలేమని, కొంతమంది రచయితలు మాత్రం పాశ్చాత్య సాహితీ పరులతో సంపర్కం పెట్టుకుంటున్నారని అన్నాడు. కాని వారి రచనా ప్రభావం వీరి నాటకాలకు సోకడం లేదని రంగభూమి శిథిలావస్థలో వుందని ప్రేక్షకులను ఆకర్షించడానికై పాటలను పద్యాలను నాటకాలలో తెచ్చి పెడుతున్నారని మొదట ఈ నాటకాలన్నీ చారిత్రక ఇతివృత్తం కలవని వీటిలో చాలా వరకు రాజపుత్ర కథలతో నిండినవేనని, ఇప్పుడిప్పుడు పౌరాణిక గాథలలోకి దిగజారిపోయాయని పేర్కొన్నాడు. తరువాత నేషనల్ థియేటర్‌లో నాటక ప్రదర్శనకు వెళ్ళాడు. ఈ థియేటరు లోని సహజమైన నాటక ప్రదర్శనలకు బెంగాళి థియేటరులోని కర్ణకఠోరమైన నాటకాలకు ఉన్న బేధం గమనించాడు.

బెనారస్‌లోని జాతీయ నాటకశాలకు వెళ్ళాడు. ప్రేక్షకులతో కిక్కిరిసి వుంది. అరడజను మంది నిల్చోడానికి స్థలముందని ధరించిన వస్త్రాలు సహజంగా వున్నాయని దుస్తులలో ఆడంబరము లేదని, రంగాలంకరణ బాగుందని తెలిపాడు.

మద్రాసు రంగస్థలంపై (2.5.1895) అసంతృప్తిని వ్యక్తపరిచాడు. మద్రాసు రంగస్థలం అవమానకరంగా వుంది. మాతృభాషలు అద్వాన్న పరిస్థితిలో ఉన్నాయని, కథ ఏమీ లేదని నాటకాల ద్వారా ఉన్నతరీతి నైతిక భావాల్ని ప్రాచుర్యానికి తెవాలని అభిప్రాయపడ్డాడు.

బ్యాంక్వెటింగ్ హాలులో షేక్స్పియర్ నాటకాలలోని దృశ్యాలు చూశానని, మిన్టర్, అండ్ మిసిన్ బ్లిక్రాఫ్టిన్ విల్మర్ వాటిని ప్రదర్శించారని తెలిపాడు. ఫాల్‌స్టాప్ ఇది నాటకంలో విదూషక పాత్ర నటన సరిగా లేదని వాచికము "వప్పగింత" వలె వున్నదని అభినయంగా తోచలేదని అన్నాడు.

మర్చంటావ్ వినిస్‌లో నటించిన సూయలు దొరకు పోర్షను నోటికి రాక చదువుతూ అభినయించాడని పోర్సియో పాత్రధారిణి విల్మర్ వేషము అభినయము వాచికం చాలా సహజంగా పాత్రచితంగా వున్నాయని విల్మర్ సతి తప్ప ఈ జట్టులో నటనా సామర్థ్యం ఉన్న వాళ్ళెవరూ లేరని అభిప్రాయపడ్డాడు.

మొత్తం మీద ఈ నాటకాలన్నిటి వలన గురజాడ

1. పౌరాణిక నాటక ప్రారంభంలో మునికన్యల మాటలు అభ్యంతరంగా ఉండకూడదంటాడు.
2. నాటకాలలో వ్యవహారి భాషకే ప్రాధాన్యమియ్యాలని పాటలూ పద్యాలు ఉండకూడదని అభిప్రాయపడ్డాడు.

3. ముని ఋషులు మొదలైన వారిపై రాజుకు గౌరవం ఉండాలని .
4. రాజుకు వేటయాడు విముఖత ఉండకూడదని, ఆసక్తి కలిగి ఉండాలని భావించాడు.
5. రాజులెవరైనా చెట్లచాటున పొంచుండి మాటలను వినడం గౌరవ ప్రదం కాదని భావించాడు.
6. స్త్రీ పాత్రలను పురుషులు ధరించకూడదని, పురుష పాత్రలను స్త్రీలు ధరించ వద్దని అభిప్రాయపడ్డాడు.
7. నాటక సమాజాలలోకి వేశ్యలను అనుమతించకూడదంటాడు.
8. వేశ్యలలో కూడా మానవత్వం ఉంటుందని పరిస్థితుల ప్రభావంతో అలా మారుతారని వారు దగాకోర్లు కాదని అంటాడు. (ఉదా॥ మధురవాణి పాత్రను దృష్టిలో వుంచుకొని కన్యాశుల్కం)
9. మూలకథతో సంబంధం లేకుండా ఆధునిక భావాలను కల్పనలను ప్రవేశ పెట్టవచ్చని అభూత కల్పనలు ఉండకూడదని అంటాడు.
10 నాటకాలలో శృంగారముండవచ్చు. కాని ప్రమాదకరమైన పరకీయ శృంగారముండకూడరని అంటాడు.
11. నాటక ప్రదర్శన శాలలు పెద్దవిగా ఉండాలని శిథిలావస్థలో ఉండకూడదని అభిప్రాయపడ్డాడు.
12. నాటకంలో ఆసక్తికరమైన ఇతివృత్తం దానికి తగినట్లు పాత్రలు పాత్రలకు తగిన నటులు వేష ధారణ, భాష అభినయం, ఆహార్యం, హాస్యం, సంగీతానికి సరియైన వాయిద్యాలున్నపుడు ఆ నాటకం రాణిస్తుందని తెలిపాడు.

గురజాడ కన్యాశుల్క నాటకాన్ని 1892లో రాశాడు. ఈ నాటకం ఆగస్టులో (1892)లో ప్రదర్శింపబడ్డది కూడా, 1897లో ఇది ముద్రించబడ్డది.

1895 నుండి ఒకవైపు నాటకాలను చదువుతూ మరో వైపు నాటక ప్రదర్శనలు చూస్తూ అందులోని లోటు పాట్లను గ్రహిస్తూ అసంతృప్తికి గురియైన గురజాడ ఎలాంటి లోపాలు లేని నాటకాలు రావాలని ఆశించాడు. అందుకే ఆయన వ్రాసిన కన్యాశుల్క నాటకాన్ని గూర్చి 1892 నుండి ఆలోచిస్తూ దానిలోని లోటుపాట్లను గ్రహించి ఆ నాటకంలో ఎన్నో మార్పులూ చేర్పులూ చేస్తూ, ఆ నాటకానికి తుదిమెరుగులు పెట్టి 1909లో కన్యాశుల్కం రెండవ కూర్పు వెలువరించాడు. ఆయన ఆశించిన ప్రయోజనం నెరవేరడానికి 17 సంవత్సరాల కాలం బట్టింది. ఈ 17 సంవత్సరాల కాలంలోనే ఆయన కొడుభటికట్టియం నాటకాన్ని కూడా రాశాడు. గురజాడ ఆలోచించడానికి స్ఫూర్తినిచ్చిన నాటకాలు నాటక ప్రదర్శనలు అన్నీ కూడా 1895 నుండి 1912 కాలం నాటివే.

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# సామెతలు - కంప్యూటర్ విశ్లేషణ

- శ్రీ గణేష్ తొట్టెంపూడి, రీసెర్చ్ సైంటిస్ట్, హైడల్‌బర్గ్ యూనివర్శిటీ, జర్మనీ.

**ఉపోద్ఘాతం :**

ఈ వ్యాసం మే నెలలో ఈ జర్నల్‌లో ప్రచురితమైన "సామెతలు - భాషాశాస్త్ర విశ్లేషణ" అన్న వ్యాసానికి కొనసాగింపు. ముందలి భాగంలో తెలుగు సామెతల నిర్మాణాన్ని భాషాశాస్త్రపరంగా ఎలా విశ్లేషించాలో చూశాం. సహజ భాషా పరిక్రమణం (NLP)లో ఏ పాఠా (Text) నికైనా సూత్రబద్ధత ఏర్పరచగలిగితే దాన్ని కంప్యూటర్ ద్వారా విశ్లేషణ చేయటం చాలా సులభం. అందుకే కంప్యూటర్ భాషా శాస్త్రవేత్తలు చెప్పినట్లు సంస్కృతం కంప్యూటర్ విశ్లేషణకి చాలా అనువైన భాష అయ్యింది.

సాధారణంగా సామెతలు వ్యంగ్యంగా ఉంటాయి. వీటి నిర్మాణాన్ని భాషా శాస్త్రపరంగా విశ్లేషించి, ఆ భాషా శాస్త్ర విశ్లేషణని సూత్రబద్ధం చేసి కంప్యూటర్ విశ్లేషణ చేయించవచ్చు. ఈ విధానాన్ని ఈ వ్యాసంలో పరిశీలిద్దాం.

**సామెతలు - వ్యాకరణ చిహ్నాలు :**

తెలుగు సామెతలలో ఉన్న వ్యాకరణ చిహ్నాలు (Grammatical Markers) ని గుర్తించి వాటి ఆధారంగా తెలుగు సామెతలను విశ్లేషించటం గమనిద్దాం.

**నామ అఖ్యాతం - వ్యాకరణ చిహ్నాలు :**

సాధారణంగా నామ అఖ్యాత పదబంధాలు (Nominal Predicate Clauses) : $NP^1 + NP^2$ నిర్మాణాన్ని కలిగి ఉంటాయి. దీంట్లో $NP^1$సాధారణంగా విషయం లేదా కర్త అయ్యి $NP^2$ కామెంట్ లేదా విషయమై ఉంటుంది.

ఉదా : కోటి విద్యలు కూటి కొరకు

$NP^1$ $NP^2$

తన కోపమే తన శత్రువు

ఒక పదబంధంతో ఉన్న నామ అఖ్యాతం దాని తదుపరి నామ ఆ జాతకం రెండు విధాలైన పదబంధాన్ని కలిగి ఉంటుంది. మొదటి నామ అఖ్యాతం చివర ప్రత్యయాలు కానీ కారకాలు కానీ కలిగి ఉంటుంది. ఇటువంటి నిర్మాణాలలో సాధారణ తెలుగు వాక్య నిర్మాణం కన్నా విభిన్నంగా "విషయం" అన్నది రెండో పదబంధానికి అనుసంధించబడి ఉంటుంది. ఈ నిర్మాణాలలో సాధారణ తెలుగు వాక్యానికన్నా విభిన్న నిర్మాణం "లయాత్మకం"గా ఉంటుంది.

ఉదా : అడిగేవాడికి / చెప్పేవాడు లోకువ

అంత్య నిష్ఠూరం కన్నా / ఆది నిష్ఠూరం మేలు

పై సామెతలు సాధారణ తెలుగులో చెప్పేవాడు (కర్త) అడిగేవాడికి లోకువ (Predicate) అని కోటి విద్యలు కూటి కొరకు ఉండాలి. కానీ ఈ నిర్మాణాలలో వ్యతిరేకంగా ఉంటాయి.

తెలుగులో కొన్ని సామెతలు రెండు పదబంధాలను కలిగి ఉండటం గమనించొచ్చు. ఈ నిర్మాణాలలో ఉన్న రెండు అఖ్యాతాలలో రెండు నామబంధాలు కానీ అసమాపక క్రియాపదబంధం కానీ అయి ఉంటాయి.

1) NP + NP // NP + NP

అంగిట్లో బెల్లం // ఆత్మలో విషం

2) VP + NP // VP + NP [VP = NT + V]

అమ్మబోతు అడివి // కొనబోతే కొరివి

పై ఉదాహరణలో ప్రతి పదబంధం స్వయంప్రతిపత్తి గల పదబంధం. ఈ రెండు భాగాలు వాటి మధ్య ఒక రకమైన సాదృశ్యతను కలిగి ఉంటాయి.

A : B :: C : D

A, B లు C, D లతో సాదృశ్యం గలవిగా, లేదా

A : B x C : D

A, B లు C, D లతో వ్యతిరేక స్వభావం కలవిగా ఉంటాయి.

**క్రియా అఖ్యాతం – వ్యాకరణ చిహ్నాలు :**

తెలుగులో క్రియా అఖ్యాత పదబంధాలు ఒక నామ పదబంధం (NP) విషయంగా ఒక క్రియాపదబంధం (VP) అఖ్యాతంగా కలిగి ఉంటాయి. ఈ విభాగంలో వచ్చే తెలుగు సామెతలు ఒకటి లేదా రెండు పద బంధాలను కలిగి ఉంటాయి.

ఎ) ఒక పదబంధం ఉన్న సామెతలు NP + VP ని కలిగి ఉంటాయి.

నిండుకుండ / తొణకదు

నక్కలు ఎరగలి బొక్కలు / నాగులు ఎరగని పుట్టలు ఉన్నాయా?

పై ఉదాహరణలో క్రియా విశేషణంగా ఉన్న "నక్కలు ఎరగని బొక్కలు" అన్నది "నక్కలు బొక్కలు ఎరుగు (Neg) అన్న సాధారణ తెలుగు వాక్యం నుండి పుట్టింది. రెండు పదబంధాలూ ఇలా ఏర్పడ్డవే రిథమ్‌పరంగా (న-న) లతో ప్రారంభమైనవి.

బి) కొన్ని క్రియా అఖ్యాతలలో రెండు పదబంధాలు ఉంటే వాటితో ఒకటి గౌణవాక్యం (Subordinate) రెండోది ప్రధానవాక్యంగా ఉంటాయి లేదా రెండు ప్రధాన పదబంధాలు ఉంటాయి. ఇలాటి వాటిలో గౌణ వాక్యాలు అసమాపక ప్రత్యయాలు ఐన '-తే', '-ఐన'ను కలిగి ఉంటాయి.

**సామెతలు – అర్ధ చిహ్నాలు :**

**సామెత – ప్రత్యక్ష లేదా రూపకత :**

అర్ధపరంగా చాలా తెలుగు సామెతలు ప్రత్యక్ష సందేశాత్మకంగా ఉంటాయి. చాలా సామెతలు అవి సూచించే ప్రత్యక్ష వాక్యగత అర్థాన్ని కాకుండా అర్ధపరంగా దాంట్లోని గూడార్థం ఉంటుంది. ఈ అర్థాన్ని ఆయా భాషా సమాజాలు వారి వ్యావహరికతా జ్ఞానం, ఆయా సమాజాల సాంస్కృతికత మీద ఆధారపడి ఉంటుంది.

పరిగెత్తి పాలు తాగటం కంటే / నిలబడి నీళ్ళు తాగటం మంచిది. ఇలాంటి నిర్మాణాలలో పాలు, నీళ్ళు అంటే నిజంగా పాలు, నీళ్ళు కాదు. అది కాకుండా గూఢార్థంలో ఉందని గమనించాలి.

**విరుద్ధార్ధకత :**

తెలుగులో సామెతలు రెండు ఆరోపాల మధ్య సాదృశ్యాన్ని, లేదా వైరుధ్యాన్ని నిరూపించటం ద్వారా కూడా ఉంటాయి. ఇవి సాదృశ్యాన్ని నిరూపిస్తూ ఉంటాయి. ఉదాహరణకి A, Bలు ఉంటుంది. C, D లాగా ఉన్నట్లు

ఉదా : మతిలేని మాట // సృతిలేని పాట

**ఉత్ప్రేక్షత :**

ఏ భాషలోఐనా ఉత్ప్రక్ష లేదా ఉపమాలు ఆయా భాషా సమాజికతలను బట్టి వాటిని సహజ సంపదలుగా ఉంటాయి.

ఉదా : కంచె చేను మేసిన - అట్ల

లోకంలో సాధారణంగా ఉండే, జరిగే వాటిని ఉపమానంగా, ఉత్ప్రేక్షగా ఉన్న వాటిని మానవీకరణ చేసి సామెతలుగా వాడుకలో ఉంటాయి.

ఉదా : పేనుకు పెత్తనం ఇస్తే//తలఅంతా కొరికింది

ఈ విధంగా సూత్రీకరించి ఈ వ్యాకరణ సూత్రాలను క్రమబద్ధీకరించి కంప్యూటరు ద్వారా తెలుగు సామెతలను సాధారణ పాఠం నుండీ గుర్తించొచ్చు.

## ఉపయుక్త గ్రంథాలు :

1. గోపాలకృష్ణ, PS, 1988. 'A comparative study of Telugu and Kannada proverbs' - University of Mysore.
2. Miedev, wolfgang, 1981. The wisdom of many essays on the proverbs, New York. Garland Pubiscations.

❀ ❀ ❀

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# భావ, అభ్యుదయ కవిత్వాలలో సి.నా.రె ముద్ర

- డా॥ మృణాళినిరాజ్ (కె.డి.డి. మృణాళిని), హైదరాబాద్, తెలంగాణ.

అమోఘమైన ప్రజ్ఞా పాటవాలు, అపురూపమైన ప్రతిభ, అపారమైన పట్టుదల, అపూర్వమైన ప్రపంచ జ్ఞానం, మధురమైన అభివ్యక్తీకరణ, అనితర సాధ్యమైన అభ్యాసం. అనంతమైన ఆలోచనా పటిమ, అనల్పమైన సంవిధాన చాతుర్యం అమలినమైన భావనాశక్తి,

అతీతమైన తాత్త్వికత అభిరంజనమైన అభినవ దృక్పథం అలంకారికమైన ఆధునికతా స్ఫూర్తి, అద్వితీయ మైన ఆదర్శం, సార్థకం చేసుకున్న ఆధునికాంధ్ర కవి అయిన సి.నా.రె.

తెలుగు సాహిత్యాన్ని అర్థశతాబ్దికి పైగా సుసంపన్నం చేస్తున్న మహాకవి డా॥సి.నారాయణరెడ్డి. గేయరూపకం, గేయకావ్యం, సినీగేయం, నృత్యరూపకం, ఖండకావ్యం, వచనకావ్యం, గజళ్ళు, ప్రపంచ పదులు, ఆధునిక కావ్యం, ఇతిహాసకావ్యం, కావ్యేతిహాసం.. ఇలా నారాయణరెడ్డి కవిత్వ రచనలో చేపట్టిన ప్రక్రియలు, ప్రయోగాలు ఎన్నెన్నో!

కూత లేకుంటే నీ ఉనికి లేదు
ప్రకృతి పుటపై రోజూ నువ్వు
పంచమస్వర లిపిలో చేసే
సంతకం నీ కూత.

ఇందులో ఒకటి ప్రకృతి, రెండవది పుట, మూడవది సంతకం, నాలుగవది కూత. ఇన్ని అంశాలు ఒదిగి కూర్చు న్నాయి. కోయిల కూయడం ప్రకృతి ధర్మం. కవి దాన్ని జీవితానికన్వయం చేయాలి. మనిషికి కొత్త ఉదయాన్ని ఉత్సాహాన్ని, కొత్త వసంతాన్ని ఇవ్వాలి. అందుకే పుట అన్నారు. పంచమ స్వరం అనేది కోయిల సంగీతానికి ప్రతీక. అది లిపికావడం సాహిత్యం. సంతకం చేయడం కవి ముద్ర వేయడం. ఇక్కడ కవి సంగీత సాహిత్యాలకు రెండింటికీ ప్రతినిధిగా తన ముద్రను వేయాలి. కవికి సాహిత్యంతో పాటు సంగీత జ్ఞానం ఉంటే మరింత రస వత్తరంగా ఉంటుందని లోపలి అర్థం.

కొమ్మలు రూపుమార్చుకొని
కోకిలలై గొంతుకలు విప్పాయి
ఆ రాగావరణంలో
సమస్త ప్రకృతి ఒక గీత ప్రబంధంగా
పరిణమించింది.

ఇక్కడ కూడా గీత ప్రబంధం అనే పద ప్రయోగం సాభిప్రాయం. ఒకటి సంగీతం మరొకటి ప్రబంధం అంటే సాహిత్యం. తాత్పర్యార్థం కవి కోకిలవంటి వాడు కావాలి.

ప్రపంచంలో ప్రతి కవికీ ఇంకా చెప్పాలంటే ప్రతి మనిషికీ మొదటి బడి ప్రకృతి ఒడి మాత్రమే. ప్రకృతిలోని అందాలు, చైతన్యాలు, సంచలనాలు, పరిణామాలు ప్రాణికోటి నంతటినీ ప్రభావితం చేస్తాయి. మానవులు ప్రభావితులు కావడమే కాదు స్పందిస్తారు. కవులు, సహృదయులు, కళాకారులు ఆస్వాదిస్తారు.

పక్షుల ఆత్మఘోష అనే కవితలో పక్షులను గురించి మానవులు పరిశీలించడమే కాదు వాటి దేశాల ఉనికిని గురించి ప్రశ్నించడం, వాటి గమనాగమనాలను ఆరా తీయడం, అంతటితో ఆగక వాటిపై నాలుక రుచులు కోరడం వంటి వాటిపట్ల తీవ్రంగా చలించిపోయారు.

పక్షులకు ప్రాంత భేదాలా?
విశ్వనికేతనులకు ప్రవేశ నిషేధాలా?
స్వేచ్ఛగా ప్రసరించే గాలికి కూడా
ఆంక్షలు విధించే
పాడురోజులు రానున్నాయా?...

అని పక్షుల అంతరంగ క్షోభను అర్థం చేసుకున్నారు. అంతేకాదు నేను నా మూలాలకు వెళ్ళిపోయాను అన్నారు. మనిషి మూలం ప్రకృతే కదా! అనే పరమసత్యాన్ని మనకు మరోసారి గుర్తుచేస్తూ మన మూలాలకు మనమే విధ్వంస కులమవుతున్నామని యథార్థాన్ని చూపించారు.

సినారె కవితలకు వస్తువు ఒకటే. కనిపింపజేసే భావ చిత్రాలు, ఆలోచింపచేసే కోణాలు అనేకం. ఇది ఈనాటి

గొప్ప కవితా శిల్పం. నదులను, సముద్రాన్ని, చలన శీలమున్న వాటిని, తరంగగమనం ఉన్న వాటిని వర్ణించడం, ఉపమలుగా ఉపయోగించడం సర్వసాధారణం. కాని కదలకుండా పడివున్న కొండ అస్తిత్వ ప్రయోగాన్ని ఆ కొండ మనసుతోనే చెప్పించడం కొత్త ప్రయోగం. పర్వతాలు ఔన్నత్యానికి, ధైర్యానికి ప్రతీకలుగా, కవి సమయాలుగా వాడుకోవడం పూర్వ సంప్రదాయముంది. కాని అది ఈనాటి మనస్తత్వంతో కలిపి కదలలేకపోవడం ప్రకృతి సహజమే అయినా అందులోని సార్థక్యాన్ని గమనించమని చెప్పడం నూతనత్వం. ఇట్లా ఈ సంపుటిలో ప్రకృతిని సరికొత్తగా దర్శించి కవిత్వీకరించినవెన్నో ఉన్నాయి.

కాలాన్ని ఒక వస్తువుగా తీసుకొని వైవిధ్యంగా చెప్పడం పలు కవితల్లో కనిపిస్తుంది. కాలం అనంతం. కాలమే విశ్వం. కాలమే విష్ణువు. ఈ మానవ జీవన కాలాన్ని, ప్రకృతి కాలంతో పయనింపచేస్తూ జీవితాన్ని సార్థకం చేసుకోవడమే ఉభయ సాఫల్యం అనే సందేశం అందించారు 'మూల సూత్రం' అనే కవితలో-

ప్రతినిత్యం నియతవేళలో జరిగే సూర్యోదయం
నిరంతర కర్మయోగానికి ప్రకృతి నిలిపిన
శాశ్వత సంకేతం
కాలమొక్కటే
నిన్నటినీ నేటినీ రేపటినీ అగోచరంగా కలిపే
మూలసూత్రం ...

అంటారు. గత వర్తమాన భవిష్యత్తులకు నిత్య కర్మలనాచరించడం అంటే జీవన విధిని నిర్వర్తించడమే జీవించడానికి మూలసూత్రంగా వ్యక్తం చేశారు.

నా చూపు
అంతు తెలియని అంతరంగం లోతుల్లోకి
సునాయాసంగా దిగిపోయి
అక్కడే నిశ్చలంగా నిలిచిపోతుంది...
ఆ పైచూపే లోచూపుగా మారి
గగనాన్నీ మనో వలయాన్నీ ఒకే ముడిలో బిగించే
అగోచర దృశ్య సాధన చేస్తున్నదని...

ఈ కవితలో భౌతికమైన చూపు, అంతరమైన చూపు రెండూ సమంగా కలిసిపోవాలనే సాధన కావాలన్నారు. అంటే మనోజగత్తు భౌతిక జగత్తుకు ఏకత్వం లేకపోతే మనుగడ విపరీతమవుతుందని ఒక వైజ్ఞానిక, తాత్త్విక దృక్పథం ఉంది. ఇంత వస్తు వైవిధ్యం ఉండగా కవితా శిల్పంలో కూడా తనదైన చిత్రికతనకుంది.

ప్రకృతిని చూసి పరవశించని కవి ఉండడు. సి.నా.రె. ప్రకృతిని కేవలం ప్రకృతిగా చూడరు. ప్రకృతి సౌందర్యాన్ని చిత్రిస్తూనే దానిలోని సమాజోపయోగి విషయాలను ఉదాహరణలుగా దృష్టాంతాలుగా స్వీకరించి, ఆయన చాలా కవితల్లో వ్యక్తికి, సమాజానికి - చెట్లను, నదులను, సాగరాన్ని, ఆకాశాన్ని, గిరులను ఉదాహరణలుగా ఇస్తూ ఉపదేశాత్మకంగా రచన సాగించారు.

'చూడగలిగితే' అనే కవితలో-
వసంతం పదం మోపగానే అదే
నిలువెల్లా పూలతో సాక్షాత్కరిస్తుంది అంటారు. మోడు చిగురించడం, పుష్పించడం వసంత ప్రభావంతోనే. ఆ వసంతకాలమే ప్రకృతి చైతన్యానికి మూలమని కవి అభిప్రాయం. తత్త్వం తెలుసుకోవాలంటే వివేక నేత్రంతో అన్వేషించాలి. జీవితం యొక్క తత్త్వం తెలియాలంటే ఉపరిశోధన కాకుండా అంతరిక పరిశోధన సాగించాలి.

సంక్లిష్ట జీవితాన్ని పొరలు పొరలుగా ఒలిచి
అరిచేతిలో నిలుపుకుంటుంది
అప్పుడు అంతుపట్టని లోతంటూ వుండదు
అసాధ్యమనే పదానికి అర్థమే వుండదు.

అంటారు సినారె 'లోతులు ముట్టాలంటే' కవితలో. తత్త్వదర్శనం జరగాలంటే చేయాల్సిందేమిటో ఈ కవితలో వివరించి, తాత్త్విక చైతన్యానికి నాంది పలికారు.

నేత్ర యాత్ర
'ఓ నా మార్గదర్శీ
కర్తవ్యాన్ని విస్మరించిన మాకు హితబోధ చేశావు.
ఏదీ సర్వ సమగ్రమైంది కాదు.
అన్నిటికీ ఏవో పర్యాయ శక్తులుంటాయని
అర్థమైందిప్పుడు.
దేని బాధ్యతలు అది నిర్వహించినప్పుడే
కార్యసిద్ధి యథావిధిగా జరుగుతుంది.
ఏదో తొందరపడ్డాం'.

వీరి కవితా వస్తువులో వైవిధ్యముంది. ఈ సంపుటిలో సినారె ప్రకృతిని, మానవ ప్రకృతిని వస్తువులుగా తీసుకున్నాడు. ప్రకృతి సౌందర్యానికి పరవశించి వర్ణించిన చివరకు మనిషియే కేంద్రబిందువు. సమస్యలతో కాలం గడుపుతున్న మనిషిని లక్ష్యంవైపు పయనింప జేయాలనే సంకల్పంతో సాదాసీదా ఉపమానాలతో మొదలెట్టి జీవన సత్యాల్ని ఆవిష్కరించారు.

గతంలోని సారాన్ని గ్రహించి, వర్తమాన సమస్యలతో పొరాడుతూ, ఆశాజనకమైన భవిష్యత్తును గానం చేసేవాడు అభ్యుదయ కవి, ప్రజాసంక్షేమం కోరే ఇతివృత్తాలను స్వీకరించడంలోనూ సి.నా.రె. అభ్యుదయ దృక్పథాన్ని ప్రకటించాడు.

మానవుడు కాలానికి లొంగి పోకుండా దాన్ని తన ఆధీనంలోకి తీసుకుని విజేతగా నిలిచి దానిపై 'స్వారీ చేయగలిగితే' సమగ్ర మానవుడుగా భాసిస్తాడంటారు.

కాల విధేయుడుగా కాదు
కాల విజేతగా నిలిచిన మానవుడే
సమగ్ర మానవుడు
క్షణకాలికమైనా
దినకాలికమైనా
సహనాన్ని కోల్పోని నిరీక్షణ
ఫలస్వరూపిణిగా ఎదుట నిలుస్తుంది

ఇలా వ్యక్తి తన మనసుపై కమ్మే నిరాశ, నిస్పృహాది పొరలను స్వీయ ప్రేరణచే తొలగించుకుంటూ నిత్య చైతన్యమూర్తిగా జీవిస్తూ స్వీయ వికాసానికి, సమాజ ప్రగతికి దోహదపడాలని ఉపదేశాత్మకంగా ఉద్బోధించారు.

వ్యక్తికి సామాజిక బాధ్యత కూడా ఉందని, అందుకే 'అసంఖ్యాక వ్యథిత జీవితాలను' చూడమని, తద్వారా వారి వ్యథలను చేతనైనంత తొలగించి సమాజాభ్యుదయానికి తోడ్పడడమని కవి సూచించారు. మనిషి సమాజంలో ఒకడుగా జీవిస్తూ-

ఉన్నన్ని నాళ్ళు
ఉద్వేగం ఉత్తేజం రెండు చేతులుగా
కాల కల్లోలినికి ఎదురీదుతూ
పరిక్రమించాలి.

అని సామాజికుల చైతన్యాన్ని ప్రోత్సహించారు.

వ్యక్తి, సమాజంలో ఒకడుగా ఉంటూ సమాజ ప్రగతి కోసం అంతిమ గమ్యం చేరడానికి 'దూసుకుపోవాలి' అంటారు.

అభుద్యయ దశలో నారాయణరెడ్డి రాసిన 'మంటలూ - మానవుడు', 'ముఖాముఖి', 'మనిషీ-చిలక', 'ఉదయం నా హృదయం', 'మార్పు నాతీర్పు', 'తేజస్సు నా తపస్సు', 'ఇంటిపేరు చైతన్యం', 'మరోహరివిల్లు', 'మథనం' మొదలైనవి ఈ దృక్పథాన్ని పూర్ణంగా ప్రకాశింపజేసేవి. నారాయణరెడ్డి రచనలలో అన్ని దశలలోను కనబడేది మనిషి మీద విశ్వాసం, మానవ ప్రగతి మీద నమ్మకం. ఉదాహరణకు కొన్నిటిని చూడవచ్చు.

'చైతన్య ప్రగతి' కవితలో భూస్వామ్యాన్ని నిరసించి ఊడలమర్రితో పోల్చి-

"ఈ రోజున
మొత్తం సొత్తును గుత్తాగా దాచుకున్న
ఊడలమర్రికి తావులేదు
సమతావాదం పరశువుగా
పరిక్రమిస్తున్నది
వేలాడే ఊడలే కాదు
వేళ్ళకు వేళ్ళే తెగిపోతాయి
మర్రిచెట్టు కోటకట్టిన చోట
మామిళ్ళు తలవెత్తుతాయి". అంటాడు నారాయణ రెడ్డి.

ఈ సంపుటిలోని 'స్వాతంత్ర్యరావాలి' అనే కవితలో నారాయణరెడ్డి

"జాతి మెదడును కరిచిపట్టుకున్న
భూతదృక్కుల సంకెళ్ళ నుంచి
తెల్లవాళ్ళు వొదిలేసిన ముసుగుల్లో
నల్లబజార్లు నడుపుతున్న
నవనాయక మన్యుల గుపిళ్ళి నుంచి
వాగ్దానాల ఇంద్ర ధనుస్సులతో
సగటు మనిషిని సమ్మోహింపజేస్తున్న
వన్నె వన్నెల వలల కవుగిళ్ళ నుంచి

స్వాతంత్ర్యరావాలి'' అంటూ ప్రబోధిస్తాడు.

''శిశిరం నుంచి వసంతానికి
చీకటి నుంచి ప్రభాతానికి
నిరాశనుంచి ఆశాశిఖరానికి
అశ్రుజలధ నుంచి ఆనందతీరానికి
నడిపించే మార్పు
నేనిచ్చే తీర్పు''.

అని తన తీర్పును విశ్వజనీన న్యాయమూర్తిలా ప్రకటించాడు.

ఈ సంపుటిలో నారాయణరెడ్డి-

''మంచు ముద్దల్లో
మార్తాండ బింబాలు ఉదయిస్తే
గులాబీ తీగల్లో
ప్రళయానల జ్వాలలు ప్రసవిస్తే
పిల్లగాలిలో
కల్లోల ఝుంఝుంలు ప్రసరిస్తే
పిల్లన గ్రోవిలో
విప్లవ శంఖాలు విన్పిస్తే''.

ఈ మార్పును జూచి మనిషి భయపడవద్దని ఆగామి చైతన్యానికి స్వాగతం పల్కాలని ప్రబోధిస్తాడు. సినారె నవ్యకవులలో ప్రసిద్ధులు అనడానికి ఈ ఒక కవిత చాలు- అన్ని చల్లినా అమృతం కురిసినా అందం, ఆనందం దాని పరమావధి' అన్న తిలక్ హృదయానికి ఖచ్చితంగా సరిపోయే మనిషి సినారె. వేదన, బాధ, సంతోషం, సంతాపం అన్నీ అతని గుండె నుండి అందంగానే వ్యక్తమవుతాయి. సినారె కవిత్వాన్ని గమనిస్తే నాటి నుండి నేటి వరకు ఒక అంతర్లహరి అన్నింటిలో అనుస్యూత్రంగా ప్రవకిస్తునట్లు కనబడుతుంది. ఎదలో ఏమూలనో ఇంత భావజాలం ఉంటే తప్ప కాగితం మీద ఇటువంటి కవితాక్షరాలు రాలవు. ఇది చక్కని అభివ్యక్తి ఇన బింబం ప్రజ్వలిస్తే/ మల్లెతోట పల్లవిస్తే/ శ్రావణ మేఘం వర్షిస్తే/ వినీల రాగం వినిపిస్తే/ సామ్యవేదాన్ని ఉద్ఘోషిస్తే/ సౌమ్య జీవనాన్ని ప్రసరిస్తే/ శతదళ గుర్తులు వికసిస్తే / సజీవ సంస్కృతిని పండిస్తే/ ఉన్ముక్త నాగరికతను పలికిస్తే/ పృథివి నిశ్వసిస్తే/ జలం చౌకళిస్తే / పవన వీచికస్పృశిస్తే/ గగన కాహళ ధనిస్తే/ తేజోవలయం చంక్రమిస్తే. ''తేజస్సు నా తపస్సు' అన్న కవిత చదువుతుంటే ''అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ ఆఖరు బొట్టు వరకు కవిత్వాన్నే కారుస్తాను అన్న సినారె మాటలు జ్ఞాపకం వచ్చాయి. అతనులో ఎంత అనుభూతి వాదో అంత అభ్యుదయవాది.

21వ శతాబ్ది కవితా ధోరణులను కూడా ప్రభావితం చేస్తున్న విశ్వచైతన్య కవి, భావకవిత్వం, అభ్యుదయ కవిత్వం సరికొత్త పోకడలతో ఆయన సృజనశక్తిని ప్రదర్శించాయి.

**అధార గ్రంథాలు :**

1. ఆధునిక తెలుగు కవిత్వం స్వరూప స్వభావాలు-డా॥జె.బాపురెడ్డి తెలుగు అకాడమీ, 2012.
2. డా॥ఎన్.గోపి, పంచపదుల్లో ప్రపంచం, (పీఠిక), ప్రపంచపదులు.
3. ద్వానాశాస్త్రి, 1. తెలుగు సాహిత్య చరిత్ర. హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. 2004.
4. నాగయ్య, జి., తెలుగు సాహిత్య సమీక్ష (సంపుటి 1,2). తిరుపతి: నవ్య పరిశోధక ప్రచురణలు.1996
5. ప్రొ॥ వెలమల సిమ్మన్న తెలుగు సాహిత్య చరిత్ర, తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు దళిత సాహిత్యపీఠం, విశాఖపట్నం.
6. వ్యాసగుచ్ఛం రెండవ భాగం, ఆంధ్ర సారస్వత పరిషత్తు, సప్తతి మహోత్సవ ప్రత్యేక ప్రచురణ, తిలక్ రోడ్డు, హైదరాబాద్.
7. సమగ్ర సాహిత్యం. సి.నా.రె. 18 సంపుటాలు.
8. సి.నా.రె. 'విశ్వంభర'లో 'అర్థయుక్తి' మరికొన్ని వ్యాసాలు, పెన్నా శివరామకృష్ణ, స్పృహ సాహితీ సంస్థ, హైదరాబాద్-2008.

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# జానపద కథ - సంస్కృతి - ఆత్మారాధన

- బి. నారాయణ, పరిశోధక విద్యార్థి, ద్రావిడ తులనాత్మక సాహిత్యం & తత్త్వశాఖ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

జానపద సాహిత్యం ప్రక్రియల్లో జానపద కథ ఉన్నత స్థానంలో నిలుస్తుందని పండితుల అభిప్రాయం. కథలు అతిప్రాచీన కాలం నాటివి. అందువల్ల ఇవి ఆదిమ మానవుని సంస్కృతికి సంబంధించిన అనేక సంగతుల్ని స్పష్టంగా తెలియజేస్తాయి. కథలు గద్యరూపంలో ఉండడంవల్ల, అనేక దశల్లో పరిణామం చెంది ఉండడంవల్ల, ఆ వివిధ దశల్లోని సంస్కృతి పరిణామాన్ని, అందుకు సంబంధించిన కారణాల్ని వివరిస్తాయి. ప్రాచీన కాలం నాటి సంస్కృతిని పునర్రచించడానికి జానపద సాహిత్యాన్ని ఆదిమ మానవ సంస్కృతిని కలిపి అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ఇలా చేసినప్పుడు జానపద కథల్లో ఎక్కువ భాగం ఆత్మ, మాట-మంత్రం, అతీత శక్తులపై నమ్మకం, రూపపరివర్తన, పునర్జన్మ, పరకాయప్రవేశం, విచిత్రంగా గర్భధారణ జరగడం లాంటి విషయాలు పునరావృత్త మవుతుంటాయి. మనిషి ఇలాంటి వాటిపై నమ్మకం కలిగి ఉండడాన్ని మనం ప్రస్తుతం సమాజంలో కూడా గమనించవచ్చు. జానపద కథల్లో ఇలా కనిపించే నమ్మకాల్లో ఆత్మకు సంబంధించిన నమ్మకాలు ప్రపంచంలో ఉనికిలో ఉన్న అనేక జానపద కథల్లో కనిపిస్తాయి. అంతేగాక ఆత్మ - ఆత్మారాధనకు సంబంధించిన సాంఘిక జానపదాచారాలు అంటే ఆత్మారాధాన పద్ధతులు ప్రపంచమంతటా నేటికీ సజీవంగా ఉన్నాయి.

## జానపద సంస్కృతి - ఆత్మారాధన :

జానపదకథల్లో సంస్కృతికి సంబంధించిన వివిధ విషయాలు కనిపిస్తున్నప్పటికి ఆత్మకు సంబంధించిన విషయాలకే ఎక్కువ ప్రాముఖ్యం ఉండి ఆసక్తిని కలిగిస్తాయి. అందువల్లనే నేటికీ ఆత్మారాధన, ఆత్మారాధన పద్ధతులు వివిధ సమాజాల్లో అధిక ప్రాచుర్యాన్ని కలిగి ఉన్నాయి.

ఒక వ్యక్తి భౌతికంగా, మానసికంగా చేసే పనులకు, మనిషి మనుగడకు మూలభూతమైంది ఆత్మ అని చెప్పవచ్చు. పురామానవునిలో ఆత్మవాదం బయలు దేరడాన్ని గురించి పలువురు పాశ్చాత్యులు పలురకాలైన అభిప్రాయాలు వెలిబుచ్చారు. మానవునికి రెండు ప్రాణాలుంటాయి. ఒకటి మానవుడు పగటిపూట ఆలోచించేందుకు, సంచరించేందుకు తోడ్పడుతుంది. ఇది లేకుంటే మనిషి నిర్జీవి అవుతాడు. ఇది మొదటి ప్రాణం.

మనిషికి భూతం అనేది రెండవ ప్రాణం. ఇది రాత్రి పూట కలలు కలుగజేస్తూ ఎక్కడెక్కడో సంచరిస్తుంది. మనిషి మనుగడకు ప్రాణం, భూతం అనేవి అతి ముఖ్యమైనవి. ఇవి రెండూ శరీరం నుండి వేరయితే మనిషి మరణిస్తాడని ఆత్మసిద్ధాంతం ఏర్పడడానికి ముందుగా పురామానవుడు ఆలోచించాడు. అయితే ఇవి రెండూ ఒకే శరీరానికి చెందినవయినప్పుడు రెండు ఎందుకు ఒకటి కాకూడదు? అని ఆలోచించాడు. ప్రాణమే భూతమని, భూతమే ప్రాణమని, ప్రాణం భూతంలా కలయిక మనిషికి ఉన్న ఆత్మ, ప్రేతాత్మ అని చివరగా పురామానవుడు నిర్ణయించినట్లు ఇ.బి. టైలర్ పేర్కొన్నాడు. టైలర్ అభిప్రాయాన్ని ఎమైల్ డర్క్ హైమ్స్ ఈ విధంగా తెలియజేశాడు. "According to the theory, the idea of soul was first suggested to man by the badly understood spectacle of the double life ordinarily lead, on the one hand when awake, on the other when asleep".

పురామానవునిలో ఆత్మ సిద్ధాంతం ఏర్పడ్డానికి దోహదం చేసిన మరో అంశాన్ని టైలర్ ఈ విధంగా చెప్పాడు. మనిషి పడుకొన్న చోటే ఉన్నప్పటికి కలలో ఎన్నో కొత్త, పాత ప్రదేశాలను సందర్శించినట్లూ, బ్రతికిన వారిని, మరణించినవారిని చూచినట్లూ, ఎంతో దూరంలో ఉన్న ప్రదేశాలను సందర్శించినట్లూ, కాలం దూరంతో

ప్రమేయం లేకుండా ఈ అనుభవాలను అనుభవించ గలడు. కలలో ఆవేశం, దుఃఖం, సంతోషం అన్నీ పొంద గలడు. ఇందులో కొన్ని నిజ జీవితంలో జరగవచ్చు. కొన్ని జరక్కపోవచ్చు. ఇలా జరగడానికి ఆత్మ ఒకటి ఉం టుందనీ, అది కలలో తనకు ఇలాంటి అనుభవాలను అందజేస్తుందనీ పురామానవుడు ఊహించి ఉండవచ్చు. పురామానవుని ఈ ఆత్మ సిద్ధాంతం ఆత్మారాధనకు మూలమని టైలర్ అభిప్రాయపడ్డాడు. మనిషిని ఆత్మ నీడలా వెన్నంటి ఉంటుంది. మనిషి నిద్రించే సమ యంలో ఆత్మ ఎక్కడెక్కడో సంచరిస్తుంది. అలసట ఆత్మకేకాని శరీరానికి కాదు.

ఎప్పుడైతే ఆత్మ ఒక మనిషి కాయాన్ని శాశ్వతంగా విడిపోతుందో అప్పుడు ఆ మనిషి మరణించినట్లు ఆదిమ మానవుడు భావించాడని టైలర్ పేర్కొన్నాడు. ఆత్మకు ఒక దేహం వదలి మరో దేహం ప్రవేశించే శక్తి ఉంది. ఆత్మ ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి పయనిస్తుంది. అంతేగాక మానవుని దేహాన్ని విడనాడి మళ్ళీ భూతంగా కనిపించే శక్తి కూడా ఆత్మకు ఉందని పురామానవుడు విశ్వసించాడు.

రక్తం అధికంగా స్రవించడం కారణంగా మనిషి మరణించడాన్ని ఆదిమ మానవుడు చూస్తూ ఉండేవాడు. కాబట్టి రక్తంలో ఆత్మ ఉందని పురామానవుని విశ్వాసం. రక్తం స్రవిస్తే ఆత్మ బయటికి వెళ్ళిపోతుందని అతని నమ్మకం. అందుకే బలవంతుడైన తండ్రి రక్తాన్ని కొడుకుకు తాగించేవారు. వీరులు యుద్ధానికి వెళ్ళే ముందు తమకంటే వీరులుగా ఉన్నవారి రక్తం తాగేవారు. సాహస గుణాన్ని పొందడానికి సింహం రక్తం తాగేవారు. రక్తంలో ఆత్మ ఉంటుందనే నమ్మకంతోనే జానపదులు అనేక ధార్మిక మత పద్ధతుల్లో, బలులనివ్వడంలో రక్తం ప్రాముఖ్యం ఎక్కువగా కన్పిస్తుంది. మనిషికి ఒకటి కంటే ఎక్కువ ఆత్మలు ఉంటాయని ఉత్తర అమెరికాలోని ఇండియన్లు నమ్ముతారు. ఆత్మ దేహానికి జీవం, ఆకారా నికి వెలుగు, సత్యానికి ఆశయమని శతపథ బ్రాహ్మణం పేర్కొంది.

ప్రకృతి కూడా పురామానవునిలో ఆత్మ సిద్ధాంతాన్ని రేకెత్తించి ఉండవచ్చు. సూర్య చంద్రులు అస్తమించి తిరిగి పుడతారు. ఇదేవిధంగా మనిషి మరణించిన తరువాత తిరిగి జన్మిస్తాడనీ, ఇందుకు ఆత్మ అనేది ఒకటి ఉం టుందనీ పురామానవుడు ఊహించి ఉండవచ్చు.

తెలుగు జానపద కథల్లో ఆత్మకు సంబంధించిన అనేక అంశాలు కనిపిస్తాయి. ఒక ప్రతిభావంతుడి ఆత్మశక్తి చాలా గొప్పది. అతని ప్రాణం అందరి ప్రాణం వలె కాక ఒక చెట్టు, పుట్ట, చిలుక వంటి చేతనాచేతన వస్తువుల్లో ఉం డవచ్చు. అటువంటి నివేశన వస్తువులకు హాని కలిగి నప్పుడే ఆ వీరుడు మరణించడం జరుగుతుంది. వీరుని ఆత్మ తన శరీరాన్ని వదలి మరో శరీరంలో తన ఇష్టమైనన్ని రోజులు ఉంటుంది. వీరుడు తనకు బదులు తన ప్రతి నిధిగా ఒక జంతువు యొక్క లేదా మరో వ్యక్తిని బలిగా అర్పిస్తాడు. అట్లా బలి ఇచ్చినప్పుడు ఆ వ్యక్తి లేదా జంతువు యొక్క శిరస్సు, గుండె, మెదడు, కాలేయం వంటి అంగాల్లో ఆత్మ శక్తి నిక్షిప్తమై ఉంటుందని వాటినే నైవేద్యంగా సమర్పిస్తాడు.

ఆత్మ అనేది పురామానవునిలో పై విధంగా చోటుచేసు కొంది. మనిషి మరణించిన తరువాత ఆత్మ చెట్టునో, పుట్టనో, సముద్రాన్నో ఆశ్రయిస్తుంది. బంధువులకు మేలు, శత్రువులకు హాని చేస్తుందని పురామానవుడు నమ్మేవాడు. గాయం తగిలినా, సంతోషం కలిగినా ఆత్మ స్పందిస్తుందని పురామానవుని నమ్మకం.

క్రీ.స్తు పూర్వం ఒక లక్ష సంవత్సరాలకు - ఇరవై ఐదువేల సంవత్సరాలకు మధ్య నివసించిన నియన్‌డర్తల్ (Neandarthal) మానవుడు ఆత్మను గురించి తెలుసు కొన్నట్లు ఆధారాలు కన్పిస్తాయి. ఈ యుగంలో నివసించిన మానవుడు ఎలుగుబంటుని వేటాడిన తరువాత, దాని పుర్రెలో గల మెదడును భద్రంగా ఉంచేవాడు. తరువాత మరణించిన ఎలుగుబంటి ప్రేతాత్మను గౌరవించే వాడని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అంతేగాక రాతి యుగంలోని నియన్‌డర్తల్ మానవుడు మనిషి కపాలాలను సేకరించి ఉండడం గమనిస్తే, మనిషి మెదడులో ఆత్మ ఉం

టుందని అతడు ఊహించి ఉండవచ్చు. అందుకే అతడు మరణించిన వారి కపాలాలను సేకరించి, అందులోని మెదళ్ళను ఒక ప్రత్యేకమైన పద్ధతి ద్వారా తినటం వల్ల కపాలాలలోని ఆత్మలను తాను పొందుతానని నమ్మి ఉండవచ్చు. దీనిని బట్టి చూస్తే క్రీస్తు పూర్వం ఇరవై ఐదువేల సంవత్సరాల నాటికే ఆత్మవాదం బయలుదేరి ఉంటుందని చెప్పవచ్చు. క్రీస్తు పూర్వం ఇరవై ఐదు వేల సంవత్సరాలు - పదివేల సంవత్సరాల మధ్య నివసించిన యూరపులోని క్రో-మగ్నాన్ మానవులు తోటి మనుషులు మరణిస్తే భయపడే వారట, అంతేగాక మరణించినవారి ఆత్మ ప్రేతాత్మగా మారుతుందని వారు గ్రహించినట్లు శాస్త్రజ్ఞుల అభిప్రాయం. ఆత్మను ఆంధ్రప్రదేశ్ చిత్తూరు జిల్లా ప్రాంతంలో సందర్భాన్ని బట్టి, ప్రాణం, ఊపిరి, జీవం, జీవుడు అని వ్యవహరిస్తారు.

మనిషి మరణించిన తరువాత ఆత్మ ప్రేతాత్మగా మారుతుందని నమ్మిన పురామానవుడు ఆత్మలను రెండు విధాలుగా విభజించాడు. మొదటిది తన పూర్వీకుల ఆత్మలు తనకు మేలు చేసేవి. ఇలాంటి ఆత్మల నుండి సహాయాన్ని పొందడానికి పితృదేవతారాధన ప్రారంభించాడు. సామాన్యంగా తండ్రి మరణిస్తే, తన సంతతి కష్టాలను ప్రేతాత్మ రూపంలో తీరుస్తూ, వారికి వీలైనంత వరకు మేలు చేస్తుంటాడని పురామానవుడు విశ్వసించాడు. ఈ విధమైన సహాయాన్ని పొందడానికి ఆ తండ్రి బ్రతికిన రోజుల్లో ఏది కోరేవాడో, వాటిని మరణించి తన తండ్రి ప్రేతాత్మకు సమర్పించిన సహాయాన్ని పొందడానికి ప్రయత్నించాడు. క్రమంగా ఈ విధమైన ఆరాధన పితృదేవతారాధనగా మారింది. రెండవది తమకు సంబంధం లేని ఆత్మలను కొలవడం. ఈ ఆత్మలు తమకు హాని చేస్తాయనే భయంతో పురామానవుడు వీటిని పూజించాడు. క్రమేణ ఈ ఆరాధన భూతారాధనగా మారింది. పితృదేవతారాధన పట్ల 'జానపద గేయాలు - సాంఘిక చరిత్ర'లో ఈ విధంగా చెప్పబడింది. 'ఆత్మలు రెండు రకాల విభజనలకు లోను కావడం తటస్థించింది. అందులో ఒకటి చనిపోయిన పూర్వికులదై బాంధవ్యాన్ని కలిగినప్పుడు, దాని ఆరాధన పితృదేవతారాధనగా మారింది. రెండవది పూర్వికులతో సంబంధం లేనిదై కేవలం అతిమానుషమనే భావాన్ని మాత్రమే కలిగినప్పుడు అది పిశాచారాధనగా మారింది. మొదటి దానిలో భక్తి గౌరవాలకు స్థానం లభించగా రెండో దాని యందు భయ విభ్రమాలకు చోటు దొరికింది'.

పితృదేవతారాధన మతానికి ముఖ్యమైన అర్థాన్ని ఇస్తుంది. దీని ముఖ్యోద్దేశం చనిపోయిన వారితో బ్రతికి ఉన్నవారు పెట్టుకొనే మతపరమైన సంబంధమని కొందరు తెలియజేశారు. మరణించిన వారి ఆత్మతో స్నేహంగా ఉండడానికి శత్రువుగా ఉండి మరణించిన వారిని ప్రసన్నం చేసుకోవడానికి పితృదేవతారాధన ఏర్పడిందని కొందరు పాశ్చాత్యుల అభిప్రాయం.

పితృదేవతారాధన క్రీస్తు పూర్వం ఇరవై ఐదువేల సంవత్సరాల నాటికే ఉన్నట్లుగా ఆధారాలు ఉన్నాయి. ఈ కాలంలో నివసించిన నియన్ డర్తల్ మానవులు మరణించిన వారితోపాటు ఆహారాన్ని, రాతి గొడ్డళ్ళను ఉంచేవారని తెలుస్తుంది. (ఈజిప్టులోని మమ్మీలను పరిశీలించినట్లయితే ఆత్మ వాదానికి పుష్టినిచ్చే మరికొన్ని ఆధారాలు కనిపిస్తాయి. మనిషి మరణించిన తరువాత శవాన్ని కొన్ని ద్రవాలలో అనేకసార్లు శుభ్రపరచి మమ్మీగా మార్చేవారు. మనిషి మరణించిన తరువాత ఆత్మ అతనిలో ఉంటుందని ఆనాటి ప్రజలు భావించడంవల్ల మమ్మీలను తయారు చేసేవారు. అతనికి చెందిన సమస్త వస్తువుల్ని మమ్మీతో ఉంచేవారు. మమ్మీలకు, రాక్షసి గుళ్ళకు సంబంధం ఉంది. మమ్మీలు నాలుగు వేల సంవత్సరాల నాటివని భావిస్తున్నారు.) ఈ విధంగా ఆహారాన్ని ఉంచడం వల్ల ఆత్మకు కూడా ఆకలి దప్పులు ఉంటాయనీ, తాను బ్రతికి ఉన్నప్పుడు ఇష్టపడిన వస్తువులను మరణించిన తరువాత కూడా ఆత్మ ఇష్టపడుతుందనీ పురామానవుడు ఊహించి ఉండవచ్చు. ఇలాంటి పద్ధతులు ఆంధ్రప్రదేశ్‌లో విరివిగా ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి. క్రీస్తు పూర్వం నాలుగువందల సంవత్సరాల నాటికే మరణించిన వ్యక్తుల్ని సమాధి

చేయడం ఆచారంగా ఉండేది. శవాన్ని పాతిపెట్టి పెద్దరాతి పలకలను పెట్టెవలె నాలుగు వైపులా అమర్చి, తూర్పువైపు రాతిభాగంలో గుండ్రని రంధ్రాన్ని చేసేవారు. ఈ రంధ్రం ద్వారా ఆత్మ బయటకు వచ్చి స్వేచ్ఛగా విహరించి, తిరిగి తన స్థానాన్ని చేరుకొంటుందని నాటి ప్రజలు భావించేవారు. ఈ సమాధిలో మరణించిన వ్యక్తికి ప్రీతిపాత్రమైన, అతనికి చెందిన అన్ని వస్తువుల్ని ఉంచేవారు. చాలా సమాధుల్లో తలవైపు ప్రాంతంలో ఆహారపు పాత్రలు, నీళ్లు నింపిన పాత్రలు లభించడంవల్ల మనిషికి ఏ విధంగా ఆకలిదప్పులు కలుగుతాయో, అదే విధంగా ఆత్మకు కూడా ఆకలిదప్పులు ఉంటాయని ఆనాటి ప్రజలు భావించినట్లుగా తెలుస్తున్నది. మరణించిన వ్యక్తుల ఉన్నతినిబట్టి సమాధులు అత్యంత వైభవంగా ఉండేవి. ఇతర దేశాల్లో కూడా ఈ ఆచారం ఉండేదని చరిత్ర కారుల అభిప్రాయం.

మరణించిన వ్యక్తి ఉన్నత వంశానికి చెందిన వాడైతే అతనితో బాటు భార్యల్ని, దాసీ జనాన్ని, ఆభరణాల్ని సమాధిచేసేవారు. మరణం తరువాత ఆత్మ జీవించి ఉంటుందని, ఆత్మకు జరామరణాలు లేవని నాటి ప్రజలు భావించడం వల్లనే అతనికి చెందిన అన్ని వస్తువుల్ని అతనితోపాటు ఉంచేవారు. ఈ విధంగా చనిపోయిన మనిషి కోసం నిర్మించిన సమాధులను 'రాక్షసి గుళ్ళు' అని ప్రజలు వ్యవహరించేవారు. భారతకథకు జరిగిన విపరీత ప్రచారంవల్ల చిత్తూరు, కడపజిల్లాల్లో గల రాక్షసిగుళ్ళ వద్ద అగ్గితిరునాళ్ళు, భారత కథలు జరిగేవి. ఆ సందర్భంలో ప్రజలు ఈ రాక్షసి గుళ్ళను పూచించేవారు. అందువల్ల వీటికి 'పాండవుల గుళ్ళు' అని పేరు వచ్చింది. చిత్తూరు, కడపజిల్లాలోని రాక్షసి గుళ్ళు ఇనుప యుగానికి సంబంధించినవిగా శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. శాస్త్రజ్ఞులు వీటిని 'మెగాలిత్స్' అంటారు. చిత్రమేమిటంటే రాయల సీమలోని ప్రజలకు రాక్షసిగుళ్లు శవసమాధులన్న సంగతి ఇప్పటికీ తెలియదు. పాండవుల గుళ్ళు అని వ్యవహరింపబడే రాక్షసిగుళ్ళు పలమనేరు తాలూకాకు చెందిన విరూపాక్షపురం గ్రామంవద్ద కుప్పంలోని అనేక గ్రామాల్లో నేటికి కన్పిస్తాయి.

ఆత్మ పితృదేవతారాధనలను గురించి తరువాతి కాలంలో అనేక నమ్మకాలు ఏర్పడ్డాయి. చనిపోయిన వారి ఆత్మలు తిరిగి తమ పిల్లల రూపంలో పుడతాయని ఈనాటి ప్రజల్లో కూడా నమ్మకం ఉంది. కష్టాల్లో ఉన్న బంధువులు మరణించిన వారిని తలిస్తే, మరణించిన వారు భూమిలో నుండి నీడ రూపంలో పైకి లేచి తమ బంధువులకు కష్టనివారణోపాయాలను చెబుతారని గ్రీకు దేశస్థులు నమ్ముతారు. పూర్వీకుల్ని ప్రతి సంవత్సరం కొలవకపోతే వ్యాధులు సంక్రమిస్తాయని, దురదృష్టం చోటు చేసుకొంటుందని జానపదులు నమ్ముతారు. అందుకే జానపదులు సంవత్సరానికి కొకసారి మరణించిన పెద్దలకు బట్టలు పెట్టి, వారి సమాధుల వద్ద పిండి వంటలను నైవేద్యంగా సమర్పిస్తారు.

పితృదేవతలు ఆత్మలరూపంలో కాక జంతువుల, పక్షుల రూపంలో పూజింపబడే విధానం పితృదేవతా రాధనలో చోటుచేసుకొంది. ఈ దశను 'టోటమికదశ' (Totemism) అంటారు. 'పితృదేవతల ఆత్మలు, జంతువుల రూపంలో కనిపిస్తాయనే అభిప్రాయం ప్రాజ్మానవునిలో ఏర్పడింది. ఈ అభిప్రాయం ప్రపంచంలోని వివిధ జాతుల్లో కలదు. మలయా ద్వీప కల్పానికి చెందిన సెమాంగులు మనుష్యుని ఆత్మ పక్షిరూపంలో ఎగిరి పోతుందని నమ్ముతారు. అంతేగాక తన జాతికి చెందిన స్త్రీ గర్భంలో ప్రవేశించి మళ్ళీ జన్మిస్తుందని సెమాంగుల విశ్వాసం. సెమాంగ్ స్త్రీ గర్భం ధరించినప్పుడు తన గోత్రానికి సంబంధించిన చెట్టును చక్కగా అలంకరిస్తుంది. ఆ చెట్టుపై వ్రాలిన ఏ పక్షినైనా తన పూర్వీకుల ఆత్మ నెలకొన్న పక్షిగా భావించి దానిని పట్టుకొని భుజిస్తుంది. అలా తినడం వల్ల తన గర్భంలో ఆత్మ రహితమై నిర్జీవంగా పెరుగుతున్న పిండానికి ఆత్మ లభిస్తుందని సెమాంగ్ స్త్రీ విశ్వసిస్తుంది. నీట మునిగి మరణించిన వారి ఆత్మలు మనుష్యులను వేటాడే తిమింగలాలుగా రూపొందుతాయని, యుద్ధంలో మృతి పొందిన వారి ఆత్మలు వసంతకాలంలో పాటలు పాడే పక్షులుగా మారుతాయని బ్రిటిష్ కొలంబియాకు చెందిన హైడాలు నమ్ముతారు.

చనిపోయినవారి ఆత్మలు సమాధి నుండి వెలికి వచ్చి నక్కలుగా రూపొందుతాయని హాటెన్‌టాటులు విశ్వసిస్తారు. ఈ విధంగా వెలసిన 'టోటమ్' ఒక్కొక్క కులానికి పూజార్హమై, వారి పితృదేవతల అంశను కలిగి ఉన్న చిహ్నమై, ఆయా జాతులలో వంశకర్తగా స్పష్టం చేయబడింది.

ఈ విధంగా ఏర్పడిన టోటం పట్ల ఆయా జాతుల వారు అనేకమైన ఆంక్షలు పాటిస్తూ వచ్చారు. ఒక గుంపుకు చెందిన టోటమ్‌కు ఆ గుంపులోని ప్రతి వ్యక్తికీ మధ్య ఉన్న సంబంధం మిక్కిలి విశిష్టమైంది. గుంపులోని ప్రతి వ్యక్తి అత్యధిక భయసంభ్రమాన్ని, అంతులేని గౌరవాన్ని తన టోటం పట్ల ప్రదర్శిస్తాడు. తన టోటం తన గుంపు కంతటికి సఖి, రక్షకుడు, సహాయకుడు, దైవం. తన టోటమ్‌కు ప్రదర్శిస్తాడు. తన టోటం చెందిన జంతువుకు అతడు హానిచేయడు. చంపడు. ఇతరుల హాని చేస్తే సహించడు. టోటం యొక్క రంగులను తన నుదుటా, శరీరంపైనా చిత్రించుకొంటాడు. టోటం మాంసం తనకు అఖాద్య వస్తువు. ఈ విధిని ఉల్లంఘించి టోటం మాంసాన్ని తిన్నట్లయితే అతడు నిస్సంతువు కావడమో లేక రోగి కావడమో సంభవిస్తుందట. తన టోటం పేరును బహిరంగంగా ఉచ్చరింపడు. దానికి బదులుగా సంబంధించిన గుణాలను బట్టి విశిష్టమైన పేర్లను కల్పించి ప్రయోగిస్తాడు. టోటం జంతువు చనిపోతే దాని మరణం పట్ల ఆ గుంపువారంతా తమ బంధువులు చనిపోయినట్లే భావించి దానిని సర్వ లాంఛనాలతోను, వివాహ కర్మకాలాపాలతోను పూడ్చిపెట్టి దుఃఖ ప్రకటన చేస్తారు.

టోటం పట్ల ఇన్ని ఆంక్షలను విధిగా పాటించేవారు కొన్ని ఏండ్లకు ఒక్కసారి ఉత్సవాలు జరుపుతారు. ఈ ఉత్సవాల్లో తమ టోటం జంతువును చంపి విధిగా అందరూ తింటారు. ఆ విధంగా తినడం వల్ల ఆ గుంపుకు చెందిన వ్యక్తుల రక్తంలో వారి పితృదేవతలకు సంబంధించిన శక్తి వివాహితమై ఉండి జాతిని కాపాడుతుందని వారు నమ్ముతారు. అట్టి ప్రత్యేక సమాయాల్లో తప్ప మరెప్పుడూ టోటమ్‌కు హాని చేయరు. హిందూ దేశంలోని అనార్య జాతుల్లో టోటంను పూజించే విధానం మోహంజదారో, హరప్పా, సంస్కృతి కాలం నాటికే ఉన్నట్లుగా ఫాదర్ హిరాస్ నిర్ణయించాడు.

మరణించిన తరువాత మనిషి ఆత్మ తనకు మేలు చేస్తుందని తెలుసుకొన్న పురామానవుడు తనకు బంధువులు కాని వారి ఆత్మలూ, అకాలంలో మరణించిన వారి ఆత్మలూ దయ్యాలుగా, పిశాచాలుగా తనకు హాని చేస్తాయని భావించాడు. ఈ విధమైన భూతాలు తమకు లొంగిన వారికి మేలు, మిగిలిన వారికి కీడు చేస్తాయని నమ్మాడు. అందుకే వాటిని ప్రసన్నం చేసుకోవడానికి భూతారాధన మొదలు పెట్టాడు. దయ్యం, మోహిని, కామిని, శాకిని, ఢాకిని, రక్తపిశాచి లాంటి రకరకాలైన ప్రేతాలు ఉంటాయని ఈ దశలో పురామానవుడు విశ్వసించాడు. ఈ విధమైన భూతారాధన ప్రేతాలపై నమ్మకం ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ ఉంది. భారతీయుల నమ్మకం ప్రకారం నీటిలో, అగ్నిలో మరణించిన వారి ఆత్మలూ విషం త్రాగి ఉరి పోసుకొని మరణించిన వారి ఆత్మలూ, హత్య చేయబడి మరణించిన వారి ఆత్మలూ దయ్యాలుగా మారుతాయట. దొంగలు, కాముకులు, క్రూరులు, పిసినారులు, స్త్రీని, బ్రాహ్మణులను హత్యచేసిన వారూ, ద్రోహులూ మరణిస్తే దయ్యాలు అవుతారట. జానపదులు ప్రకారం దయ్యాలు వివిధ రకాలు. ప్రసవ సమయంలో లేక మూడు సంవత్సరాల ప్రాయంలో మరణించిన వారి ఆత్మ 'పీడ' అనే ప్రేతం అవుతుంది. హత్యగావింపబడిన వారు కాత అనే దయ్యం అవుతారు. అగ్నిలో మృతి చెందినవారు భూతం అవుతారు. నీటిలో మరణిస్తే ప్రేతం అవుతారు. డబ్బు దురాశ కలవారు మరణిస్తే 'రణ' అనే దయ్యం అవుతారు. పోరాటంలో మరణిస్తే 'జఠియా' అవుతారు. గర్భిణి స్త్రీ మరణిస్తే 'గాలి' అవుతుంది. ఉరిపోసుకొని మరణిస్తే 'గరావు' అనే దయ్యం అవుతారు. బాలెంత చనిపోతే 'బస్తి' అవుతుంది. అకాలంలో చనిపోయిన ప్రాయం పిల్ల 'మోహిని' అనే దయ్యం అవుతుంది. చేతిలో అగ్నిని పెట్టుకొని వెళ్ళే దయ్యాలను 'కొరివి దయ్యాలు' అంటారు. జానపదుల

నమ్మకం ప్రకారం బ్రాహ్మణులు అకాల మృత్యువు పాలయితే 'పిశాచి' భేతాళ రూపాలుగా జన్మిస్తారని వీరి నమ్మకం. ఈ దయ్యాలన్నింటికి 'మునీశ్వరుడు' అధిపతి అని జానపదులు విశ్వసిస్తారు అని కన్నడ జానపద విశ్వకోశలో తెలుపబడింది.

దయ్యాలకు శరీరం లేదని చెప్పడం వల్ల అవి నీడ రూపంలో వివిధ ప్రాణుల రూపంలో గాలిలో తేలాడుతూ ఉంటాయి. ఇవి పొయ్యిలో కాళ్ళు పెట్టి వంటలు చేస్తాయి. అమంగళ వస్తువులను దయ్యాలు ఎక్కువగా ఇష్టపడతాయి. మంగళ వస్తువులను చూస్తే వీటికి భయం. కాంతి వీటికి విరోధి. అయితే మిట్ట మధ్యాహ్నంలో వీటికి విశేషమైన శక్తి వస్తుందట. దయ్యాలు రాత్రి వేళల్లో ఎక్కువగా సంచరిస్తాయి. దయ్యాలు పగలు నిద్రించి రాత్రి సమయాల్లో తమ కార్యక్రలాపాలు సాగిస్తాయని జానపదులు నమ్ముతారు. అమావాస్య రాత్రి వీటి విజృంభణ ఎక్కువగా ఉంటుందట. అయితే 'మోహిని' అనే దయ్యానికి పున్నమి నాటి రాత్రి అంటే ఇష్టం. దయ్యాలు దయ్యం కళ్ళున్న వారికి మాత్రమే కన్పిస్తాయట.

ఇలా జానపద విజ్ఞానాధ్యయనంలో అతి ముఖ్య ప్రక్రియ అయిన జానపద కథను ఇతర శాస్త్రాల ఆధారంతో, సహాయంతో క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు మానవ పరిణామంలోని సంస్కృతి భిన్న దశల్ని, సంస్కృతి వైవిధ్యాన్ని తెలుసుకోవడానికి వీలవుతుంది. ఏది ఏమైనప్పటికి సంస్కృతి నిరంతరం పారే సెలయేరు లాంటిది. సెలయేరు పారడానికి భూమి ఆధారం. అలాగే సంస్కృతి పరిరక్షణకు జానపద విజ్ఞానమే ఆధారం. అందువల్లనే ప్రపంచం మొత్తం మీద ఉనికిలో ఉన్న భిన్న సంస్కృతుల అధ్యయనం, తులనాత్మక సంస్కృతుల అధ్యయనం జానపద విజ్ఞానాధ్యయనం వల్లనే జరుగుతోందనడంలో అతిశయోక్తి లేదనుకొంటాను.

**ఆధారగ్రంథాలు :**

1. డా॥ బిరుదురాజు రామరాజు, డా॥ నాయని కృష్ణకుమారి - జానపద గేయాలు - సాంఘిక చరిత్ర.
2. కన్నడ జానపద విశ్వకోశ.
3. డా॥ నాయని కృష్ణకుమారి - తెలుగు జానపద గేయగాతలు.
4. పాయసం సుబ్రమణ్యం - ఆంధ్రప్రభ దినపత్రిక 26.01.1986.
5. Encyclopaedia of Religion and Ethics.
6. Emile Durk Heims. The Elementary forms of the Religious Life.
7. E Adamson Hoebel. Anthropology - The Study of Man.
8. డా॥ టి. నారాయణ. చిత్తూరుజిల్లా గ్రామదేవతలు.

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


# మహిళ వివక్షకు మూలం పితృస్వామ్యం

**- ఆచార్య కిన్నెర శ్రీదేవి & - వి.అనిత,** పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

స్త్రీపురుషుల మధ్య అసమాతనలు పెరగడానికి కారణం సామాజిక పరిణామక్రమంలో ఏర్పడిన లైంగిక, పునరుత్పత్తి సంబంధాలే. స్త్రీపురుషుల అసమానతలు మొత్తం సామాజిక వ్యవస్థలోగల అసమానతలలో భాగం. ఉత్పత్తి విధానాన్ని బట్టి ఉత్పత్తి సంబంధాలు, ఆ ఉత్పత్తి సంబంధాలను బట్టి సామాజిక నిర్మాణాలు మారుతూ వుంటాయి. 'పితృస్వామ్యం దానికి మూలమైన 'స్వంత ఆస్తి' పరిరక్షణకోసం ఏర్పడిన సంబంధాలు నేడు తీవ్రంగా ప్రశ్నించబడుతున్నాయి.

ఆధునిక కాలంలో స్త్రీపురుష సంబంధాలలోని అసమానతల పట్ల అవగాహనలు, అన్వేషణలు పెరుగుతున్నాయి. తత్ఫలితంగా జండర్ సమతౌల్యత ప్రాతిపదికగా ఆధీన అధికార సంబంధాలు ప్రజాస్వామిక సంబంధాలుగా మారాలన్న ఆకాంక్ష బలపడింది. పితృస్వామ్యం దాని చారిత్రక మూలల వరకు వెళ్ళినట్లయితే, ఈనాడు స్త్రీపురుష సంబంధాలలో కొనసాగుతున్న అసమ, అప్రజాస్వామిక సంబంధాలు అమానవీయ స్వభావాన్ని వదిలించుకోగలవన్న ఆశ కలుగుతుంది. అనేక చారిత్రిక దశలలో కొనసాగిన అనియత సంబంధ వ్యవస్థను ఆ తరువాత ఏర్పడిన రక్త సంబంధీకుల వ్యవస్థను, గుంపు సంబంధాల దశను, జంట సంబంధాల దశను దాటి దంపతీ వివాహ వ్యవస్థగా పరిణామం చెందాయి. ఆ పరిణామ క్రమాన్ని నిశితంగా అర్థం చేసుకున్నప్పుడు, స్త్రీపురుష సంబంధాలోని, అసమ, అప్రజాస్వామిక, అమానవీయ స్వభావాన్ని వదిలించుకొని, అణచివేతకు అవకాశంలేని సమ సంబంధాలుగా స్త్రీపురుష సంబంధాలు పరివర్తన చెందుతాయన్న ఎరుక మనకు కలుగుతుంది. ఆ పరిణామ క్రమాన్ని చారిత్రక దృక్పథంతో అధ్యయనం చేసినపుడు ఈ క్రమం అర్థమవుతుంది.

మానవ జీవయాత్ర అట్టడుగు నుండి ప్రారంభమై అనుభవ జ్ఞానంతో ఆదిమ, ఆటవిక దశ నుండి నాగరిక దశకు చేరుకుంది. మానవజాతి అస్తిత్వ చరిత్ర ఆహారాన్వేషణతో ప్రారంభమైంది. మానవ సమాజంలో ఆహార సేకరణ, వేట మొదటి ఉత్పత్తి విధానానికి ప్రాథమిక రూపం. ఉత్పత్తి విధానంలో భాగస్వాములయ్యే స్త్రీ పురుషుల మధ్య గల సంబంధాలు ఉత్పత్తి సంబంధాలే అవుతాయి. అయితే, అవి ప్రధానంగా శ్రమ సంబంధాలు. ఆహార సేకరణ జరగుఉతున్నప్పుడైనా, సంచార జీవితంలోనైనా స్త్రీపురుషులిద్దరూ కలిసే తిరిగారు. ఈ దశలో స్త్రీపురుషుల మధ్య శ్రమ విభజన లేదు. కానీ వేట, ఆహార సేకరణ దశలోకి వచ్చేసరికి శ్రమ విభజనకు తొలిబీజాలు పడ్డాయి. ఆహారసేకరణ, వేటలతో కూడకున్న ఉత్పత్తి విధానంలో, ఆహారం దొరకకపోవటం, ఒక్కోసారి వ్యర్థమైపోవటం ప్రకృతి, పశుసంపదలు నశించిపోవటం మొదలైన సమస్యలున్నాయి. వీటిని పరిష్కరించుకొనే దశలో జరిగిన ప్రయత్నాలలో వ్యవసాయం, పశుపోషణలతో కూడుకున్న కొత్త ఉత్పత్తి విధానం ఆవిష్కరించబడినది. పశువులను మచ్చిక చేసుకొని, పశుపోషణకు కావలసిన పచ్చిక మైదానాలను వెతుక్కుంటూ పురుషులు వెళ్ళారు. స్త్రీలకు ప్రకృతితో గల నిత్య సంబంధాలు చెట్ల నుండి రాలిన విత్తనాలు మొక్కలుగా, చెట్లుగా విత్తనాలవుతున్న నిరంతర క్రమాన్ని తెలుసుకున్నారు. గర్భధారణ ద్వారా పునరుత్పత్తి చూసిన స్త్రీలు చాలా సహజంగా భూమికి గల ఉత్పత్తి శక్తిని గ్రహించారు. నేలలో విత్తనాలు చల్లి గడ్డి పెంచడంతో వ్యవసాయానికి తొలి బీజాలు స్త్రీలు వేశారు. ఈ దశలోనే పశుపోషణ పురుషులది, తృణధాన్యాల ఉత్పత్తి స్త్రీలదిగా స్థిరపడింది. పశుసంపద పెరిగే కొద్దీ వాటిని మేపుకొస్తున్న పురుషుడికి ఆధిపత్యం స్థిరపడటం పశువులు 'స్వంత ఆస్తి' గుర్తింపు పొందటం ప్రారంభమైంది. పశువుల పోషణకు అవసరమైన పచ్చిక బయళ్ళకోసం తొలియుద్ధాలు ప్రారంభ

మయ్యాయి. ఆ తరువాత పశువుల కోసం యుద్ధాలు జరిగాయి. గెలిచిన గుంపు పశువులను తమ మందలో కలుపుకొని, విస్తరించారు. ఆ విస్తరణ క్రమంగా పశువులతో మొదలై ఓడిన గుంపులోని స్త్రీల వరకు వెళ్ళింది. సామాజిక పరిణామ చరిత్రలో దీనినే 'ఆదిమ సమాజం' అంటారు. 'మాతృస్వామ్యం' దీని లక్షణం.

సహజ పర్యావరణంలో లభించే భిన్నభిన్న వనరులను ఉత్పత్తి సాధనాలుగా మలుచుకొంటూ పురోగమిస్తున్న క్రమంలో లోహం వాడుకలోకి రావటం ఒక గుణాత్మక పరిణామానికి దారితీసింది. పశుపోషణ కోసం సంచార జీవితంలోని అస్థిరత, నిరంతర యుద్ధాలలోని అభద్రతకు సమాధానంగా లేదా ప్రత్యామ్నయంగా వ్యవసాయం కనబడింది. అంతవరకు చిన్నచిన్న మళ్ళలో కర్రలను, పదునైన రాళ్ళను పనిముట్లుగా ఉపయోగించి, పండిస్తున్న స్త్రీలను వ్యవసాయం నుండి పక్కకు తప్పించి, పునరుత్పత్తి కోసం చేసిన ఆలోచనలు స్థిరవాస క్రమంలో గృహ నిర్వహణ విధులకు పరిమితం చేసింది. భూమి మీద పురుషుల యాజమాన్యం స్థిరపడేక్రమంలో స్త్రీలపై కూడా యాజమాన్యం ఒక హక్కుగా అమలయింది. స్త్రీపురుష వ్యత్యాసాలను భూస్వామ్య సామాజిక దశ పెంచి పోషించింది. అప్పటి అవసరాల రీత్యా స్త్రీపురుష బేధం ప్రాతిపదికగా ప్రారంభమైన శ్రమవిభజనకు భూస్వామ్య వ్యవస్థ పునాది వేసింది.

ఆదిమ సమాజ అభివృద్ధిలోని చారిత్రిక దశ ''మాతృస్వామ్యం''. సహజ సిద్ధమైన మానవ సంబంధాల ప్రాతిపదిక మీద రూపొందిన వ్యవస్థ. ప్రకృతి శక్తులతో సంఘర్షిస్తూ, ఆ బీభత్సాలకు నశించే గుంపును నిలబెట్టుకొనే దశలో స్త్రీపురుషులకు సహజాతాలు మాత్రమే తెలుసు. ఆకలి, దాహం తీర్చుకోవటానికి ఆహారం కోసం అన్వేషించినంత సహజంగా గుంపులో తమకు లభించింది స్వీకరించినంత సహజంగా స్త్రీపురుషులు తమ లైంగిక వాంఛలను తీర్చుకున్న దశ. ఆ దశలో ఎలాంటి విధి నిషేధాలు లేవు. అవి స్వేచ్ఛాయుత సంబంధాలు. సంతానానికి తల్లి ఎవరో తెలుసు. తండ్రి ఎవరో తెలియదు. అందుకే సంతానం తల్లి ద్వారా మాత్రమే గుర్తించబడతారు. కనుక గుంపులు గుంపులుగా తిరిగిన ఆదిమ మానవ సమూహాలన్నీ తల్లి గుంపులే. మాతృస్వామ్యం అంటే సంతానాన్ని తల్లి ద్వారా గుర్తించే స్థితిమాత్రమే కాదు. ఆ సంతానం ఆహార, రక్షణ అవసరాలను తీర్చే బాధ్యతను స్త్రీలు సహజ ధర్మంగా నిర్వర్తించే క్రమంలో ఆదిమ సమాజాల ఆర్థిక వ్యవస్థ - ప్రాథమికమైనదే. కానీ అది స్త్రీల చేతులలో కేంద్రీకృతం అయింది. తద్వారా గుంపు మీద పాలనాధికారం తల్లికే దాఖలు పడింది. పశుపోషణ పురుషులదయిన సమయంలో కూడా పశుపోషణకు అవసరమయిన గడ్డిని ప్రయత్నపూర్వకంగా పండించటం ద్వారా స్త్రీలు ఆర్థిక రంగాన్ని ప్రభావితం చేశారు. అంటే ఆహార సేకరణ, వేట దశల నుండి పశుపోషణ, ఆహారోత్పత్తి దశకు పరివర్తన చెందుతున్న కాలమంతా ''మాతృస్వామ్య'' వ్యవస్థ విస్తరించింది.

గుంపు యజమానులైన స్త్రీలు మాతృస్వామ్య వ్యవస్థలో గుంపు పోషణ, రక్షణ భారాలను స్వీకరించటం, గుంపుకోసం ఆహారాన్ని అన్వేషించి సేకరించటానికి కావలసిన నాయకత్వాన్ని అందించారు. ఆహారాన్ని రేపటి అవసరాల కోసం నిలువ చేయటానికి చలి నుండి రక్షణగా శరీరాన్ని కప్పుకోవడానికి వస్తువుల సమీకరణ బాధ్యత స్త్రీలదే. ఆకులను పాత్రలుగా వాడిన అనుభవం మట్టి పాత్రల తయారీ వరకు ఈ దశలోనే స్త్రీలు పురోగమించారు. అవసరమే అన్ని అవిష్కరణలకు మూలం. ఈ అవసరాల ఒత్తిడి నుండే స్త్రీలు కుండల తయారీ, వ్యవసాయం మొదలగు వాటిని ఆవిష్కరించగలిగారని మాతృస్వామ్య వ్యవస్థ చరిత్రను బట్టి తెలుస్తుంది.

మాతృస్వామిక యుగంలో ఒక గుంపులోవున్న స్త్రీపురుషుల మధ్య ఒకేరక్తం పంచుకొని పుట్టిన పిల్లలకు మధ్య వయసులో కూడా సంబంధంలేని స్త్రీపురుష సంబంధాల దశ స్వేచ్ఛాపురితమైనది. గుంపుకు నాయకత్వం వహించేది స్త్రీ గనుక నాయకత్వంవల్ల లభించే గౌరవ ప్రత్యేకతలు, పెత్తనం కారణంగా గుంపులోని పురుషులలో తమకు కావలసిన పురుషుణ్ణి ఎంపిక చేసు

కొనే విషయంలో ప్రాధాన్యత ఆమెకే వుంటుంది. సహజంగా స్త్రీలు యవ్వనులు, బలిష్ఠులు అయిన పురుషులనే కోరుకోవటం - తద్వారా గుంపులోని యువతులు వయసు పైబడిన పురుషులతోనే లైంగిక వాంఛలు తీర్చుకోవటం అనివార్యం. ఈ స్థితి యవ్వనంలో వున్న స్త్రీ, పురుషులిద్దరికీ అసంతృప్తిని మిగల్చటమేకాక పునరుత్పత్తిలో సత్ఫలితాలనివ్వదు. జాతి వునికి, విస్తరణకు స్వేచ్ఛాయుత లైంగిక సంపర్కాలు ఆటకంగా మారాయి. తల్లి గుంపు విస్తరించే కొద్దీ గుంపులోని సమాన సామర్థ్యం కలిగిన తల్లుల మధ్య అధికారం కోసం పెనుగులాట ప్రారంభమై తల్లులు తమ, తమ సంతానంతో విడివిడి గుంపులుగా జీవించటం మొదలైంది. వేట క్షేత్రాల మీద ఆధిపత్యం కోసం తల్లుల గుంపుల మధ్య యుద్ధాలు కూడా అనివార్యమయ్యాయి.

ఈ పరిస్థితులలో గుంపు అభివృద్ధికి స్వేచ్ఛాయుత స్త్రీపురుష సంబంధాలు ముఖ్యంగా తరానికి, తరానికీ మధ్య సంబంధాలు అవరోధం అవుతాయి. గుంపు ప్రయోజనాల దృష్ట్యా సమస్యను పరిష్కరించుకునే క్రమంలో తల్లి గుంపులు ఒక తరానికి మరో తరానికీ మధ్య సంబంధాల నిషేధం స్వచ్ఛందంగా అమలు చేశాయి. ఒకే వయో సమూహం మధ్య సంబంధాలు ఫలవంతమై సంతానోత్పాదకశక్తి గుంపు అభివృద్ధికి దోహదం అయింది. ఇక ఇక్కడ నుండి లైంగిక సంబంధాలు గుంపులోని సోదరీ సోదరుల మధ్య పరిమితమయ్యాయి. అయినా ఒకే తల్లి పిల్లల సంతానాన్ని కనటం ఎక్కువకాలం కొనసాగదని జీవశాస్త్రవేత్తలు అంటారు. దగ్గరి రక్త సంబంధీకుల మధ్య ప్రతితరంలోను లైంగిక సంబంధాలు ఏర్పడుతుంటే, వాళ్ళకు కలిగే సంతానంలో జీవసంబంధమైన అవలక్షణాలు ఏర్పడతాయని ఈనాటి విజ్ఞానశాస్త్ర పరిశోధనలు నిరూపిస్తూనే వున్నాయి. గుంపు జీవితంలో మనుషులు అనుభవం నుండి ఈ విషయాన్ని గ్రహించి వుంటారు. తత్ఫలితంగా సోదరీ సోదరుల మధ్య కూడా సంబంధాన్ని నిషేధించుకొని కొత్త లైంగిక సంబంధ వ్యవస్థను ఆవిష్కరించుకొన్నారు. అవే 'గుంపు పెళ్ళిళ్ళు'.

రక్త సంబంధీకులు కాని స్త్రీపురుషుల మధ్య లైంగిక సంబంధాలకు ప్రారంభం. ఋగ్వేదంలోని యమ-యమి సంవాదం సోదరీ సోదరుల మధ్య సంబంధాన్ని పాపమని చెప్పి నిషేధించడం, గుంపు పెళ్ళికి ప్రోత్సహించాడు యమ. యమీ తన అన్న అయిన యముడిని ప్రేమించి, కామించి అతనితో సంబంధాన్ని కోరుతుంది. నీవు నా సోదరివి. ఇది తగదు అని చెప్పి తనకంటే భిన్నమైన మరొకనితో ఆనందించమని ఆమెకు బోధిస్తాడు. తన కంటే భిన్నమైన మరొకవ్యక్తి అంటే తన గుంపుకు చెందిన మరో వ్యక్తి అని అర్థం. ఎందుకంటే, ఏకకాలంలో అనేక గుంపులుండి, ఆ గుంపుల మధ్య ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు నడుస్తూంటే తప్ప అన్యులతో సంబంధం గురించిన ఆలోచనకు తావులేదు. గుంపులో నాయకత్వం తల్లి సంతానంలో యవ్వన బలం వున్న స్త్రీదే అవుతుంది. నాయకత్వం కోసం తద్వారా గుంపులోని యువకులతో సాంగత్యం కోసం ఆ తల్లి సంతానంలోని స్త్రీల మధ్య పోటీ కూడా వుంటుంది. ఆ పోటీ కారణంగానే స్త్రీ తన పిల్లలతో గుంపు నుండి విడిపోవటం, కొత్త గుంపుకు నాయకురాలవటం జరిగేది. ఇలా గుంపులు విస్తరించాయి.

సంచార జీవితంలో గుంపులు పరస్పరం తటస్థపడటం, ప్రయోజనాల కోసం సంఘర్షించటం జరుగుతున్నా, కాలక్రమంలో వాళ్ళకు సహకారం అవసరం కూడా తెలిసింది. ఒక గుంపు సేకరించిన ఆహారం ఎక్కువైనప్పుడు వ్యర్థం కావడం కన్నా ఇతర గుంపు అవసరాలకు ఉపయోగించడం వలన గుంపుల మధ్య స్నేహ సంబంధం వ్యవహారానుభవాలకు దారితీసింది. గుంపుల మధ్య లైంగిక సంబంధ ఆకర్షణలు, వినిమయం కూడా వేర్వేరు గుంపుల మధ్య అభిలషణీయ ఫలితాలను చవి చూసి వుండవచ్చు. అందువల్లే యముడు యమికి తన కంటే భిన్నుడైన మరొక వ్యక్తితో సంబంధం ఏర్పరచుకోమని చెప్పగలిగాడు.

గుంపు పెళ్ళి అంటే, ఒక గుంపులోని స్త్రీలందరికీ మరొక గుంపులోని పురుషులు ఉమ్మడి భర్తలుగా

వుండటం. అలాగే ఆ గుంపులోని పురుషులకు వేరొక గుంపులోని స్త్రీలు ఉమ్మడిగా గుంపుగా భర్తలను కలిగి వుండటం. ఇక్కడ సోదరులన్నా, అక్కా చెల్లెళ్ళన్నా ఒకే తల్లి పిల్లలకు మాత్రమే వర్తించే మాటలు కావు. దూరపు బంధుత్వం కూడా దీని పరిధిలోకే వస్తుంది. దీనినే మోర్గాన్ 'పునలాన్ కుటుంబం' అన్నాడు. (పునలాన్ అంటే మైత్రి).

రానురాను ఈ గుంపు సంబంధాలు స్త్రీలకు బాధా కరంగా పరిణమించాయి. గుంపులు కలుసుకున్నచోట అందుబాటులో వున్న ఇతర గుంపులోని స్త్రీలతో పురుష లకు, పురుషులతో స్త్రీలకు ఏర్పడే ఈ లైంగిక సంబం ధాలు వస్తుమారకం లాంటివి. తాత్కాలికమైనవి. సంచార జీవితంలో ఒక గుంపు మరో గుంపుకు ఎక్కువసార్లు తారాసపడటం సాధ్యం కాదు. అందువల్ల ఎప్పుడైనా గుంపు సంబంధాలు అపరిచిత స్త్రీ పురుషుల మధ్య సంబంధాలుగానే వుంటాయి. ఒకే స్త్రీని అనేక మంది పురుషులు, ఒకే పురుషుడిని అనేక మంది స్త్రీలు ఒకేసారి కోరుకునే అవకాశం కూడా ఇందులో వుంది. ఈ సమస్యకు పరిష్కారంగా 'జంట పెళ్ళిళ్ళు' ఉనికిలోకి వచ్చాయి.

మాతృస్వామిక యుగంలో పశుపోషణ దశకు సంబం ధించిన స్త్రీపురుష సంబంధ వ్యవస్థ జంట పెళ్ళిళ్ళు. పచ్చిక మైదానాల వెంబడి పురుషులు సంచార జీవనం చేస్తున్న ప్పుడు, చిన్న చిన్న మళ్ళలో వ్యవసాయంతో స్థిరజీవనం చేస్తూ తారాసపడిన స్త్రీలతో సంబంధాలు ఏర్పరచుకోవడం జరుగుతుంది. అయితే ఈ సంబంధాలు ఒక స్త్రీకి ఒక పురుషునికి మాత్రమే ఏర్పడేది. ఈ దశలో స్త్రీ పురుషులు తమకు ఇష్టమున్నంత కాలం జంటగా కలిసి వుంటారు. అంతమాత్రన ఇవి ప్రేమానురాగ బంధం వల్ల ఏర్పడినవి కావు. పెద్దల నిర్ణయమే ప్రధాన పాత్ర వహించేది. ఇష్టం లేనప్పుడు విడిపోయే హక్కు ఇతరులతో సంబంధం పెట్టుకొనే స్వేచ్ఛ ఇద్దరికీ వుంది. తాత్కాలికంగా మాత్రమే వారు ఒకరికి ఒకరు కట్టుబడి వుంటారు. జంటలుగా ఏర్పడ్డ స్త్రీ పురుషులు సహచరు లుగా జీవించడానికి అవకాశం ఏర్పడింది. పురుషుడు తన పశుసంపదతో వ్యవసాయోత్పత్తి పనిముట్లతో కలిసి జీవిస్తారు. ఈ సంబంధాలతో సంతానికి తండ్రి ఎవరో తెలిసే అవకాశం ఏర్పడింది. స్త్రీ పురుషులిద్దరిలో ఎవరికి ఆ సంబంధం ఇష్టం లేకపోయినా వాళ్ళు ఆ సంబంధాన్ని అంతటితో తెగతెంపులు చేసికొని తమ తమ తల్లి గుంపులకు చేరు కుంటారు. పురుషుడు తాను తెచ్చిన పశుసంపద తల్లి గుంపుకు చేరితే స్త్రీ తన వ్యవసాయ పనిముట్లుతో, తాను ఆ సంబంధ కాలంలో కన్న సంతానంతోపాటు తన తల్లి గుంపును చేరుకుంటుంది. పురుషుడు పెంచే భౌతిక సంపద అతని తల్లి గణానికి, స్త్రీ ఉత్పత్తి చేసే మానవ సంపద ఆమె తల్లి గణానికి చెందుతాయి. స్థూలంగా ఇవి మాతృస్వామ్య యుగానికి చెందిన స్త్రీ పురుష సంబంధాలే అయినా సూక్ష్మంగా చూసినప్పుడు మాతృ స్వామ్యం మాతృ వంశక్రమ లక్షణాన్ని సంతరించుకోవటం కనబడుతుంది.

ఈ దశలో తల్లి హక్కు కొనసాగుతుందే కానీ పాలనాధికారం స్త్రీ నుండి పురుషునికి బదలాయించ బడింది. ఈ మాతృవంశ క్రమం కూడా పితృవంశ క్రమంగా మారటానికి కావలసిన తండ్రి హక్కుకు బీజం వేసింది జంట పెళ్ళి దశ. దాంతో ఇది వరకున్న పితృత్వ అనిశ్చిత తొలగిపోయింది. సంతానికి తండ్రి ఎవరో తండ్రికి తన సంతానం ఎవరో ఖచ్చితంగా తెలిసిన సందర్భం. కానీ జంట విడిపోయినప్పుడు సంతానం ఆమెతోపాటు తీసు కెళ్ళడంతో తాను పెంచి పోషించిన సంపద తన సంతా నానికే చెందాలనే వారసత్వ కోరిక వృద్ధి చెందింది. తన సంతానాన్ని తన గణంలోకి మార్చుకుంటే తప్ప తండ్రి కోరిక నెరవేరదు. దానితో స్త్రీ పారంపర్యం స్థానంలో పురుష పారంపర్యం తీసుకురావటానికి అంతర్గత ప్రయత్నం జరిగింది. తండ్రి గణంలోకి సంతానం బద లాయించే క్రమంలోనే దంపతీ వివాహాలు ఉనికిలోకి వచ్చాయి.

దంపతి వివాహానికి మూలం ఆస్తి. మానవుని మనసులో పుట్టి పెరిగిన ఆస్తి భావనకు దానిని వార సత్వంగా అందించటం తద్వారా స్త్రీ సంతానం మీద పురుషగణ వారసత్వం స్థిరీకరించబడింది. స్త్రీకి సంతానం

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253



మీద వున్న సమస్త హక్కులు రద్దయ్యాయి. ఇలా తల్లి హక్కును కోల్పోవటం స్త్రీ జీవితంలో పెద్ద పరాజయం. ఇక్కడి నుండి స్త్రీల జీవితం పరాధీనమైంది. స్త్రీ అంత వరకు అనుభవిస్తున్న లైంగిక స్వేచ్ఛ నిషేదింపబడింది. అరికట్టబడింది. కానీ పురుషుడు యధేచ్ఛగానే పూర్వపు స్వేచ్ఛను కొనసాగించాడు. స్త్రీలా పురుషుడు కట్టుబడి వుండకపోవటం వలన బహుభార్యత్వ వ్యవస్థ, వేశ్యా వ్యవస్థలు ఏర్పడ్డాయి. ఈ దశలోనే దంపతీ వివాహాలు స్త్రీకి ఒక నీతి, పురుషుడికి ఒక నీతి అన్న ద్వంద్వ విలువల పునాది మీద నిర్మింపబడ్డాయి. తత్ఫలితంగా స్త్రీపురుష సంబంధాలు ముందెన్నడూ లేనంతగా రాజకీయం అయ్యాయి.

మాతృస్వామిక గణాల స్థానంలో వచ్చిన పురుష కేంద్రక కుటుంబాలు ఆవిర్భవించాయి. స్త్రీలు, పిల్లలు, చిన్న వాళ్ళైన మగవాళ్ళు, వృద్ధులు, బానిసలు అందరూ కుటుంబ పెద్ద అయిన ఒక పురుషుని ఆధిపత్యంలోకి రావటం జరిగింది. యజమాని అదుపాజ్ఞలలో వుంటూ, అతని ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొని అతని సంపద పెంచే బానిసలకు, పునరుత్పత్తి ప్రక్రియలో పాలుపంచుకుంటూ అతని వంశాన్ని అభివృద్ధి చేసి అతని సంపదకు వారసులను అందించే భార్యకు మధ్య బేధం లేదు. దంపతీ వివాహ కుటుంబం పురుషునికి సంబంధించిన మానవ మానవేతర సమస్త సంపదతో కలిసిన పితృస్వామిక కుటుంబంగా తొలి అవతారం దాల్చింది.

ప్రత్యేకించి స్త్రీలపై పురుషుల పెత్తనానికి అవకాశం కల్పించే అధికార సంబంధాల అల్లిక, స్త్రీలను తక్కువ స్థాయిలో వుంచే వ్యవస్థల నిర్మాణం, భావజాల నిర్మాణం పితృస్వామిక యుగ లక్షణాలు.

### మగపిల్లలకు ప్రాధాన్యత పెరగడం :

తండ్రి ఆస్తికి వారసత్వం పురుష సంతానికే సంక్ర మింపజేయాలన్న సంకల్పం నుండి ఏర్పడిన పితృ సమాజం. ఆ సంతానం మగపిల్లవాడే కావాలన్న వాంఛతో బలపడింది. ఆ ప్రయోజనాలను కోరికను బలపరిచే మతం కూడా ఆధ్యాత్మిక, పారలౌకిక అవసరాలు తీర్చే బాధ్యత పురుషుడికే ఇచ్చింది. ఋగ్వేదంలో పుత్ర సంతానం కోసం ప్రార్థనలు జరిపిన సన్నివేశాలు, పుత్ర కామేష్ఠి వ్రతాలు, వీరపుత్రులను కన్న తల్లులను గౌర వించిన సందర్భాలున్నాయి. అధర్వణ వేదంలో మగ పిల్లాడి కోసం జరిపే ఉత్సవాలు, గర్భస్థ పిండం మగ పిల్లాడే కావాలని జరిగే పూజలు, ప్రార్థనలు, పితృస్వామిక యుగంలోని తొలిదశలోనే మగపిల్లల పట్ల పెరిగిన ప్రాధాన్యతా క్రమం తెలుస్తుంది.

### పిల్లల తల్లిగానే భార్యకు గుర్తింపు, గౌరవం :

భార్య సంతానవతి కాకపోతే ఎనిమిదేళ్ళకు బిడ్డలు పుడుతున్నా, చచ్చిపోతుంటే పదేళ్ళకూ, చావక పోయినా ఆడపిల్లలే పుడితే పదకొండేళ్ళకూ పురుషుడు మరో వివాహం చేసుకోవచ్చని మనస్మృతి చెబుతుంది. అంటే పితృస్వామ్య వ్యవస్థలో స్త్రీకి మగ పిల్లల తల్లిగా తప్ప మరో ఉనికి లేదు. అందువల్లే స్త్రీ పునరుత్పత్తి సాధనంగా మాత్రమే ఈనాటికీ మిగిలిపోయింది.

### స్త్రీ గృహానికి పరిమితం చేయటం :

స్త్రీలు కుటుంబానికి బాధ్యత వహించవలసిన స్థితికి నెట్టబడింది. పిల్లల్ని కనటం, పెంచటం ఇంటి పనులను నిర్వహించటమే స్త్రీ జీవనంగా నిర్దేశింపబడింది. ఉత్పత్తి రంగంలో గానీ, మేథో, సృజన రంగాలలో స్త్రీలు సమాజపు చివరి అంచుకు నెట్టివేయబడటం దీని అంతిమ పరి ణామం. గార్గి, మైత్రేయి వేదాంత చర్చల్లో పాల్గొన్న వారున్న కాలంలో కూడా స్త్రీ ప్రజ్ఞాపాటవాలు గృహ నిర్వహణకు సంబంధించిందేనని బృహదారణ్యోపనిషత్ నిర్ధారించింది. మనస్మృతి మరో అడుగేసి గృహనిర్వహణనే ఒక విద్యగా చూపించి స్త్రీల స్థితిని గృహానికే స్థిరీకరించింది.

### స్త్రీలపై పురుషుల పెత్తనం :

పితృస్వామిక యుగంలో స్త్రీ జీవితమంతా పరాధీనమే. తండ్రి, భర్త, కొడుకు ఎవరైనా సరే ఆమె జీవితగమనాన్ని ప్రవర్తనా సరళిని నిర్దేశించే వాళ్ళే. స్త్రీలపై స్త్రీలే పురుషుల ప్రయోజనాలకనుగుణంగా పెత్తనం చేయగలిగిన వాళ్ళుగా ప్రత్యర్థి పాత్ర నిర్వహించే విధంగా అత్త,

ఆడబిడ్డ, తోడికేడలు, వదినలుగా స్త్రీలు తయారు చేయబడతారు. స్త్రీలపై స్త్రీలు పెత్తనం చేస్తున్నట్లుగా కనబడే రూపంలోని సారం పురుషుల పెత్తనమే, దాన్ని స్త్రీల ద్వారా అమలు చేయబడటం పితృస్వామ్య వ్యవస్థ ప్రధాన లక్షణం.

స్త్రీ పై పురుషుల పెత్తనం స్త్రీల శ్రమను నియంత్రించటంగా వుంటుంది. స్త్రీల శ్రమ కుటుంబ సేవలకే అని నిర్ధారించటమైనా, స్త్రీలు తమ శ్రమశక్తిని సమాజంలో వినియోగించకుండా అడ్డుపెట్టడమైనా, స్త్రీలు ఏ రంగంలో, ఎలా ఉపయోగించాలో నిర్దేశించడం, స్త్రీల శ్రమ ఫలితాలను స్వంతం చేసుకోవటమైనా, శ్రమ నియంత్రణలో భాగం ఈనాటికీ ఏ ఉద్యోగం చేయాలో, ఏది చేయకూడదో నిర్దేశించేది పురుషుడే. ఇలా స్త్రీల తమ శ్రమశక్తి పై స్వయం నిర్ణయాధికారం లేకపోవటం పితృస్వామిక సమాజ లక్షణం.

స్త్రీలపై పురుష పెత్తనం స్త్రీల లైంగికత్వాన్ని నియంత్రించేదిగా వుంటుంది. పురుషుల అవసరాలకు, కోరికలకు అనుగుణంగా స్త్రీలు లైంగిక సేవలు అందించాల్సిందే కానీ స్వతంత్రంగా వాళ్ళకు వాంఛలు వుండడానికి, వాటిని వ్యక్తీకరించడానికి వీలుండదు. స్త్రీల లైంగికత మీద నిరంతర నిఘా కొనసాగుతుంటుంది. పురుషుడితోపాటు కుటుంబం, సమాజం, ధార్మిక, న్యాయ వ్యవస్థలు కూడా ఈ నియంత్రణను ఆమోదించి అమలు చేస్తాయి. కుటుంబం బయట స్త్రీల లైంగికత పురుషుడికి భోగవస్తువైంది. స్త్రీల లైంగికత పురుష ప్రయోజనాలను తీర్చగల మార్కెట్ వస్తువుగా కూడా చేయబడుతుంది. పురుషుల అధికార ప్రదర్శనకు స్త్రీ శరీరం రంగభూమి అయిందంటే, స్త్రీల లైంగికత మీద పితృస్వామ్య సమాజం ఎంతటి నియంత్రణ కలిగి వుందో అర్థమవుతుంది.

## స్త్రీల స్వేచ్ఛాహరణం :

ఆచారంగా కానీ, చట్టపరంగా కానీ స్త్రీలకు హక్కులు లేకపోవటం, తనకు ఇష్టంలేని సంబంధాల నుండి తప్పుకొనటానికి గానీ, దౌర్జన్యం నుండి శరీరాన్ని, అభిమానాన్ని రక్షించుకొనటానికి గానీ అవకాశం లేకపోవటం పితృస్వామిక యుగలక్షణం. పితృస్వామ్యం దానంతట అది సర్వస్వతంత్రంగా వునికిలో వుండే వ్యవస్థ కాదు. స్త్రీపురుష సంబంధ వ్యవస్థను, నిర్మాణాన్ని, భావజాలాన్ని నిర్దేశించి, నియంత్రించేదిగా జీవితాన్ని ఆవరించి, విస్తరించిన బలమైన ఈ సామాజిక వ్యవస్థ. అది కుటుంబం, మతం, రాజ్యం, ఉత్పత్తిరంగం, న్యాయ వ్యవస్థ, విద్యాసంస్థలు మొదలైన వాటన్నిటినీ ఆశ్రయించి తనను తాను ఆవిష్కరించుకుంటుంది. ఆ క్రమంలోనే కుటుంబం పురుషుడికి అధికారాన్ని స్త్రీకి ఆధీనతను అలవాటు చేసింది. మతం పురుషుడి అధికారమైనా, స్త్రీ ఆధీనత అయినా దైవసంకల్పం, దైవనిర్మితం అన్న భావాన్ని ప్రచారం చేస్తుంది. ఆ రకంగా కుటుంబంలోని వివక్షను మతం స్థిరీకరిస్తుంది. రాజ్యం దానికి భంగం కలుగకుండా చూస్తుంది. అలా కుటుంబంలోని వివక్షను మతం స్థిరీకరిస్తుంది. కుటుంబంలో పురుషుడు స్త్రీల ప్రవర్తనపై తీర్పరి అయినట్లుగానే బయట స్త్రీలపట్ల పురుష సంబంధమైన నీతుల విషయంలో న్యాయస్థానం స్త్రీ ప్రవర్తనపై తీర్పులిస్తుంది. పురుష ప్రయోజనాలకే అక్కడ ప్రాధాన్యత. కుటుంబ పెద్దగా పురుషుడిని గుర్తించటం భర్తగా భార్యపై పురుషుడి అధికారాన్ని, ఆధిపత్యాన్ని ఆమోదించడం న్యాయ వ్యవస్థ చేసే పనులు. కుటుంబంలో అధికారం అనే మాటే తెలియకుండా ఆధీనతతో ఆర్థిక స్వావలంబన గురించి స్పృహ లేకుండా స్త్రీకి ఆర్థిక రాజకీయ రంగాలలో అధికార స్థానం లభిస్తుందనుకోవడం పెద్ద భ్రమ. స్త్రీల ప్రయోజనాల కనుకూలమైన చట్టాలు చేయాలన్న ఆలోచనే లేకుండా చేసింది. చట్టసభల్లో స్త్రీల అల్ప భాగస్వామ్యం, విద్యాసంస్థలు ఈ లింగ వ్యవస్థనే విద్యార్థుల మెదళ్ళకు ఎక్కించి కుటుంబంలో ఇచ్చే శిక్షణను సమగ్రం చేస్తుంది.

స్త్రీ పురుష అసమానతకు ఎన్నేళ్ళు గడచినా, ఎన్ని వ్యవస్థలు మారినా సాధ్యంకాని స్త్రీల అభివృద్ధికి మూలం పితృస్వామ్యంలో వుందని గుర్తించటం, పితృస్వామ్యం

విస్తరణ లక్షణాన్ని, విశ్వరూపాన్ని తెలుసుకోవటం 1975 సం॥ అంతర్జాతీయ మహిళా సంవత్సరం నాటికి సాధ్య మైంది. పితృస్వామ్యం గురించి తెలిసాక స్త్రీవిద్య, బాల్య వివాహాల నిషేధం వంటివి స్త్రీ జీవితాన్ని సగౌరవంగా నిలబెట్టలేవన్న స్పృహ కలిగింది. స్త్రీ పరిస్థితి మెరుగు పడాలంటే రాజ్యం తండ్రి పాత్ర నిర్వహిస్తే సరిపోదని కూడా అర్థమైంది.

స్త్రీ పురుషుల మధ్య వుండవలసింది సమానత్వం కూడా కాదు. సమతౌల్యత. సమతౌల్యతను, కోరటమంటే సాంఘిక విప్లవాన్ని ఆహ్వానించటమే. ఆధునిక స్త్రీ అందుకు సిద్ధమవుతున్నది. పితృస్వామ్యం మీద యుద్ధ ప్రకటన చేసింది. అయితే ఈ యుద్ధం బహుముఖాలుగా సాగనున్నది. ఇంట్లో ఆధీనత నుండి విముక్తికి..... పితృ స్వామ్య అధికారంపై ధిక్కారానికి ఉద్యమం కొనసాగు తుంది. ఆర్థిక రాజకీయ రంగాలను కైవసం చేసుకొని స్వావలంబన సాధికారతల దిశగా ప్రయాణం సాగుతుంది. స్త్రీల అనుభవం నుండి నూతన జ్ఞానాన్ని చైతన్యవంతంగా ప్రధాన స్రవంతి జ్ఞానానికి పూరకంగా రూపొందించి నిలబెట్టడం జరుగుతుంది. ఇవి చేస్తూనే పితృస్వామ్యం స్వంత ఆస్తి భావనతో ముడిపడి వుందన్న విషయాన్ని విస్మరించకుండా, ఆ భావనల్ని కూడా సరిచేయాల్సి వుంటుంది.

**ఆధారగ్రంథాలు :**

1. చరిత్రలో ఏం జరిగింది? - గోల్డన్ చైల్డ్, హైదరాబాద్ బుక్‌ట్రస్ట్.
2. చరిత్ర వ్యాసాలు, వ్యాసప్రపంచం - 2వ సంపుటం. కొడవటిగంటి కుటుంబరావు - 1999
3. పురాతన సమాజం - లూయీహెన్రీ మోర్గన్, విజ్ఞాన వికాస సమితి - 1987.
4. పితృస్వామ్యం - ఒక పరిచయం - కమలాబసీన్ - స్త్రీవాద ప్రచురణలు - 1996.

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# "మహీధర రామమోహనరావు నవలా సాహిత్యం - సామాజిక స్పృహ"

– కచ్చళ్ళ బలరామ్, పరిశోధక విద్యార్థి, తెలుగు & ప్రాచ్యభాషా విభాగం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

తెలుగు సాహిత్య చరిత్రలో చరిత్ర పుటలకు ఎక్కిన వారు, ఎక్కని వారు ఎందరో ఉన్నారు. అనేక విధాలుగా తమ సాహిత్య సృజన ద్వారా ప్రజా చైతన్యం కలిగించిన వారెందరో, సంఘ సంస్కరణాభిలాషతో కొంతమంది, చారిత్రకాంశాలతో మరికొంతమంది తమతమ అభిరుచులకు తగిన విధంఘా రచనలు చేశారు.

సమాజ హితాన్ని కాంక్షించే సంఘ సంస్కరణ శ్రేయస్సు దృష్ట్యా ప్రజా చైతన్యం కలిగించాలనే తపనతో రచనలు చేసిన వారిలో ఒక గొప్ప రచయిత శ్రీమహీధర రామమోహనరావు గారు. వీరి జీవితం సాహిత్యం పరిశీలిస్తే సామాజిక దృక్కోణం స్పష్టమవుతుంది.

బడుగు బలహీన వర్గాలకు తమ మేథాశక్తితో వారిలో చైతన్యం తీసుకురావాలని, వారి చివరి శ్వాస వరకు ప్రయత్నించిన అలుపెరగని సంస్కర్త మహీధర సమాజంలో మార్పు సాహిత్యంలో కూడా తీసుకురావచ్చు అని గట్టిగా నమ్మారు కాబట్టే సాహితీ కృషీ వనంలో విలువ కట్టలేని ఎన్నో అద్భుత గ్రంథాలను, పూయించి దిగువ స్థాయి వారికి కూడ రాజకీయ చమక్కులను అర్ధమయ్యే రీతిలో తీర్చిదిద్దారు.

స్వరాజ్యలక్ష్మి, సూర్యనారాయణ దంపతులకు 1909 నవంబరు 6వ తేదీన తూర్పుగోదావరి జిల్లా ముంగంట అగ్రహారంలో జన్మించి, ఆ ప్రాంతానికి మణిహారమై నిలిచారు.

ముంగంట అగ్రహారంలో బ్రాహ్మణులందరూ యజ్ఞయాగాదులు చేసినవారే. ఆచార సంప్రదాయలను నిక్కచ్చిగా పాటించిన వారే. శుద్ధ వైదికాచార గ్రామంలో మహీధర రామమోహనరావు గారు సంఘ సంస్కరణ, జాతీయాభిమానం, దేశభక్తి బీజాలు తొలిసారిగా నాటారు.

స్వాతంత్ర్యోదమ కాలంలో సమరానికి ముగ్గురు కుటుంబ సభ్యులను జైలుకు పంపించిన దేశభక్తుల కుటుంబం వీరిది. దేశంకోసం అనుక్షణం కలత పడిన కుటుంబంగా మహీధర వారి కుటుంబం గురించి చెప్పుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

### రాజకీయం - సాహిత్యం రెండు కళ్ళు :

రామమోహనరావుగారి అర్ధశతాబ్దకాల రాజకీయ జీవితం.. సాహిత్య జీవితం జాతీయోద్యమంతోను, కమ్యూ నిస్టు ఉద్యమంతోనూ, అభ్యుదయ ఉద్యమాలతోనూ పెనవేసుకున్నాయి. తన సోదరి, కుమార్తెలకు కులాంతర వివాహాలు జరిపించి, చెప్పడానికే కాదు. ఆచరణ మాతోనే మొదలు అని నిరూపించారు.

మహీధర తండ్రిగారైన సూర్యనారాయణ గారి ప్రభావం తనయుడిపై బలంగా ప్రసరించింది. సూర్యనారాయణ గారు కందుకూరి వీరేశలింగం గారి సంఘ సంస్కరణోద్యమ అభిమానులు వీరేశలింగం గారు సంఘ సంస్కరణోద్యమ అభిమానులు వీరేశలింగం గారు వారి భార్య ముంగంట మీదుగా వారి బంధువుల గ్రామం పోతారం వెళ్ళివస్తూ మహీధర ఇంట ఆగేవారు. ఆ సాహితీ శ్రేష్ఠకు అభిమానిగా మారిన మహీధరకు సాహితీ సృజన అవడింది.

ఈ ఇద్దరి ప్రభావాలతో బాల్య జీవితంపై సాంఘిక - సంస్కరణోద్యమం, జాతీయోద్యమ ప్రభావాలు పడ్డాయి. విప్లవ భావాలు అవడ్డాయి.

### ఉద్యమమే ఊపిరిగా జీవితం :

మహీధర వారు తన 11వ సంవత్సరమునే గాంధీజీ

సహాయ నిరాకరణ ఉద్యమ పిలుపుతో ఆంగ్ల విద్యకు స్వస్తి చెప్పారు. 1930-32 ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ సత్యాగ్రహులు ముంగండ వచ్చినప్పుడు వారికి మంగళహారతులు ఇచ్చి వర్ణ వివక్ష పాటించకుండా, వారికి భోజనాలు పెట్టించి తాము కూడా వారితో కలిసి కాకినాడలో ఉప్పు సత్యాగ్రహం చేయడానికి రామ మోహనరావు గారు బయలుదేరారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎలానూ ఉంది.

గ్రామంలో అస్పృశ్యత నివారణకు బృహత్తర కార్యక్రమాలు చేపట్టారు. యువజన సంఘాలను ఏర్పాటు చేశారు. యువకులకు కర్రసాము వంటి జానపద విద్యలలో శిక్షణను ఇప్పించేవారు. సూర్యనారాయణ గారు కందుకూరి వీరేశలింగం గారి సంఘసంస్కరణోద్యమ అభిమానులు వీరేశలింగం గారు సంఘ సంస్కరణోద్యమ అభిమానులు. వీరేశలింగం గారు వారి భార్య ముంగంట మీదుగా వారి బంధువుల గ్రామం పోతారం వెళ్ళివస్తూ మహీధర ఇంట ఆగేవారు. ఆ సాహితీ శ్రేష్ఠకు అభిమానిగా మారిన మహీధరకు సాహితీ సృజన అవడింది.

ఈ ఇద్దరి ప్రభావాలతో బాల్యజీవితంపై సాంఘిక - సంస్కరణోద్యమం, జాతీయోద్యమ ప్రభావాలు పడ్డాయి. విప్లవ భావాలు అవడ్డాయి.

## ఉద్యమమే ఊపిరిగా జీవనం :

మహీధర వారు తన 11వ సంవత్సరమునే గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమ పిలుపుతో ఆంగ్లవిద్యకు స్వస్తి చెప్పారు. 1930-32 ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ సత్యాగ్రహులు ముంగండ వచ్చినప్పుడు వారికి మంగళహారతులు ఇచ్చి వర్ణ వివక్ష పాటించకుండా, వారికి భోజనాలు పెట్టించి తాము కూడా వారితో కలిసి కాకినాడలో ఉప్పు సత్యాగ్రహం చేయడానికి రామ మోహనరావు గారు బయలుదేరారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎలానూ ఉంది.

గ్రామంలో అస్పృశ్యత నివారణకు బృహత్తర కార్యక్రమాలు చేపట్టారు. యువజన సంఘాలను ఏర్పాటు చేశారు. యువకులకు కర్రసాము వంటి జానపద విద్యలలో శిక్షణను ఇప్పించేవారు.

గ్రంథాలయ ఉద్యమాలలో భాగంగా మరుగున పడిపోతున్న ముంగండ గ్రంథాలయాన్ని తిరిగి ప్రజలకు ఉపయోగపడే స్థాయికి తీసుకువచ్చారు. అనేక గ్రంథాలయాలను పునరుద్ధరించారు. మహీధర జ్ఞానచక్షువు విద్య ద్వారానే తెరుచుకుంటుంది అని బలంగా నమ్మేవారు ఆయన.

## సోషలిస్ట్ సమాజ స్థాపన :

ఆంధ్రాలో సోషలిస్ట్ సాహిత్య ప్రచురణకు ఆద్యుడైన వారిలో మహీధర ముఖ్యులు. సోషలిస్ట్ సిద్ధాంతాలను విస్తృత ప్రచారంలోకి తీసుకువచ్చారు. 1935లో రామ మోహనరావు గారు కమ్యూనిస్టు ఉద్యమంలో చేరారు. తన సోదరులు జగన్మోహన్, కృష్ణమోహన్‌లతో కలిసి విశ్వసాహిత్యమాలను స్థాపించి అనతి కాలంలోనే బహుళ ప్రాచుర్యంలోకి తీసుకొచ్చారు.

మార్క్స్, ఏంగెల్స్, లెనిన్ రచనలను తెలుగులోకి అనువదించి ప్రచురించడానికి అవంతి ప్రెస్ నెలకొల్పారు. తన సోదరులను కమ్యూనిస్టులుగా తీర్చిదిద్దటమే కాకుండా తమింటి మహిళలను ప్రోత్సహించి మహిళా ఉద్యమ స్రవంతిని ఏర్పాటు చేసి మహిళలను చైతన్య వంతులుగా తీర్చిదిద్దారు.

సోషలిస్ట్ సాహిత్య ప్రచురణతో పాటు మిషనరీల వలె గ్రామ గ్రామన సోషలిస్ట్ భావాలను వ్యాప్తి చేయడానికి వీరు కృషి చేశారు. సామాజిక చైతన్యం కోసం సంఘ సంస్కర్తలు, అభ్యుదయ దేశభక్తి అంశాలతో సభలు ఏర్పాటు చేసి సామాన్యులను సైతం చైతన్యపరిచేవారు.

## అవంతి ప్రచురణలు - అసలు కథ :

మహీధర వారు 1935లో సోషలిస్ట్ సాహిత్య ప్రచురణకు 'ముంగండ' నుండి 'విశ్వ సాహిత్య మాల' అనే ప్రచురణ సంస్థను ప్రారంభించారు. మార్క్సిస్టు సిద్ధాంత గ్రంథాలను, అనుబంధంగా కథలను, కల్పితాలను ప్రచురించేందుకు అవంతి ప్రచురణలను స్థాపించారు. అవంతి కంటే మహీధర్ కలంపేరు.

వారి నవలల్లో అధిక భాగం అవంతి ప్రచురణలోనే వచ్చాయి. ప్రజాశక్తి ప్రచురాణాలయం వచ్చిన తర్వాత విశ్వ సాహిత్యమాల తాత్త్విక గ్రంథాలు, శాస్త్ర గ్రంథాల మీద దృష్టి పెట్టింది.

సోషలిజాన్ని ప్రజానీకానికి అందించడం కోసం విశ్వ సాహిత్యమాల చేసిన కృషి ఈ నాటికీ మరిచిపోలేనిది. విశ్వసాహిత్యమాల ఆర్థిక అవసరాలను తీర్చడానికి కళా వెంకట్రావు గారు సహాయ పడేవారు. ఆ రోజుల్లో జాతీయాభిమానులు, దేశ భక్తుల మధ్య రాజకీయ సిద్ధాంత విభేదాలు ఉన్నప్పటికీ పరస్పర ఆదరాభి మానాలు కొనసాగుతుండేవి.

## కలకాలం నిలిచే రచయిత :

మహీధర విస్తృతంగా రచనా వ్యాసాంగం చేశారు. ఆయన రచనా వ్యాసంగం 10 నుంచి 15 ఏళ్ళప్పుడు ప్రారంభమైంది. 1929లో ఆయన 190 ఏట తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ సంఘం నిర్వహించిన కవితల పోటీలో చిలకమర్తి లక్ష్మీనరసింహం గారి చేతుల మీదుగా బహుమానం పొందారు. ఆంధ్రపత్రిక, భారతి వాహిని, ప్రజాశక్తి, నగారా, విశాలాంధ్ర, సందేశం, అభ్యుదయ, ఆంధ్రజ్యోతి మొదలైన పత్రికలలో సాహిత్య, సామాజిక, రాజకీయ సమస్యలపై అసంఖ్యాకంగా వ్యాసాలు, పుస్తక సమీక్షలు రాశారు.

ఆయన స్వతంత్ర రచనలు, అనువాదాలు పుస్తక రూపంలో సుమారు పదివేల పుటలవరకు వచ్చాయి. 1960లో విశాలాంధ్ర ప్రకటించిన నవలల పోటీలో ఆయన రాసిన 'కత్తుల వంతెన' ప్రథమ బహుమతి పొందింది. 1968లో 'కొల్లాయి గట్టితేనేమి' ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి పొందింది. తెలంగాణా విప్లవ ఉద్యమాల గురించి ధారావాహికంగా నవలలు రాశారు.

రచయితగా కేవలం ఏదో ఒక ప్రక్రియ పరిమితం కాకుండా అన్ని ప్రక్రియల్లో అద్భుతమైన రచనలు సాధించారు. శ్రీ మహీధర రామమోహనరావు గారు.

రథచక్రాలు, ఓనమాలు, దవాలసంధారా వాహిక, మృత్యువు నీడల్లో, ఎవరికోసం, కత్తుల వంతెన, కొల్లాయి గట్టితేనేమి, స్వయం వరణం, ఈదారి ఎక్కడికి, అగ్నిగుండం, దేశంకోసం, జ్వాలా తోరణం, శుభలేఖ, బీళ్ళు దున్నేరు, దక్షిణ పవనం, పాము పడగ, దినదిన గండం, ప్రేమలేఖ, రేపు ఏమిటి, నవలలతో పాటు నాటికలు, కథలు, జీవిత చరిత్రలు, బాల సాహిత్యం, వ్యాసాలు, అనువాదాలు, అనుసరణలు, సంక్షిప్తాను వాదాలు అన్నీ కూడా బహుళ ప్రాచుర్యం పొందినవే.

## స్థిరమైన సిద్ధాంత వేత్త :

ఏ రాజకీయ పరిణామాలు ఆయన నిబద్ధతను దెబ్బ తీయలేకపోయాయి. అలాగే ఆయన సృష్టించిన సృజ నాత్మక సాహిత్యమంతా రాజకీయాలనే కేంద్ర బిందువుగా తీసుకున్నా వాటిలోని జీవన విలువలు ఎక్కడా చెదిరి పోలేదు. వాటిలోని సహజమైన సామాజిక వాతావరణ చిత్రిక ఎక్కడా పట్టు తప్పలేదు. అలాగని రాజకీయ ఎత్తుగడల కోసం ఆయన తనదైన అభిప్రాయాలను ఎక్కడా దాచిపెట్టలేదు. రచయితగాను, సిద్ధాంతవేత్తగాను రాజకీయ యోధునిగా మాట నిలబెట్టుకున్న రచయిత శ్రీ మహీధర రామమోహనరావు గారు.

## ముగింపు :

ఎన్నింటినో మహీధర అందుకున్నారు. నగదు రూపంలో వచ్చిన మొత్తాలను ఏనాడూ తన కోసం ఉప యోగించుకోలేదు. ప్రతి కార్యక్రమాలకు ప్రభుత్వానికి విరాళం ఇచ్చేవారు. ఇంతటి ఘనమైన సాహితీమూర్తి ది.5.10.2000న స్వర్గస్తులైనారు. మహీధర జీవితం ఎంతో మందికి ఆదర్శప్రాయం.

## ఆధార గ్రంథాలు :

మహీధర రామమోహనరావు గారి నవలలు

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# హోసూరు తెలుగు కథల్లోని జన జీవన పరిణామం - మాండలిక పద ప్రయోగ విధానం - విశ్లేషణ

- **మహేంద్ర,** పరిశోధక విద్యార్థి, తెలుగు & అనువాద అధ్యయన శాఖ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

తెలుగు కథా చరిత్రలోనే ఎర్ర్నాగుపూలు అన్న కథా సంకలనానికొక ప్రత్యేక స్థానముంది. పరాయిభాషా రాష్ట్రంలో, తమ ప్రాంతం కలుపబడినా, తమ మాతృభాష తెలుగును గుండె నిండుగా శ్వాసిస్తున్నవారు, ఇంతవరకు ఏ రచనా వ్యాసంగం చేయనివారు, ఒకవేళ కవితలు, వ్యాసాలు రాసినా కథలు రాయని వారు అయిన వారితో కథలు వ్రాయించి, అచ్చువేసిన పుస్తకం, 'ఎర్ర్నాగుపూలు' కథాసంకలనం. పదకొండుమంది కథకులు, పందొమ్మిది కథలతో, కృష్ణగిరిజిల్లా తెలుగు రచయితల సంఘం తమ రెండవ కథాసంకలనంగా, 2010లో వెలువరించిన పుస్తకంలో, ఏడుగురు రచయితలు వ్రాసిన తొలికథలు చోటు చేసుకోవడం కథలకు ఉన్న ప్రాధాన్యం తెలుస్తుంది. ఈ తరం వారు మరిచిపోతున్న తమ సంస్కృతిని, తమ భాషను అందులోని గొప్ప అంశాలను నేపథ్యంగా కలిగిన హోసూరు కథలన్నీ సాగటం గమనార్హం. ఈ కథలన్నీ మన మనస్సులను నింపే కథలు మనసును తడిచేసే కథలు మనం మర్చిపోతున్నరైతుల జీవితాలను వివరిస్తూ పండుగలు, జాతరలను కలిసి చేసుకొనే గ్రామీణ ప్రాంతాల నుండీ నగరానికి వెళ్ళి చదువుకొనే విద్యార్థుల ఇక్కట్లలను స్పృశిస్తూ, కొంచెం హాస్యం, కొంచెం ఆనందం, ఎంతో దు:ఖాన్ని కలగలిపి పంచే కథలు, వెరశి, గ్రామీణ సంస్కృతికి అచ్చమైన ప్రతీకలు హోసూరు తెలుగు కథలు.

ఈ కథల్లోని బాల్యజ్ఞాపకాలను తోడితీసే కథలు, పిల్లల మనస్తత్వానికి అద్దం పట్టే కథలు మనలను మురిపిస్తాయి. ఆలోచింపజేస్తాయి కూడా! హోసూరు తెలుగు కథా రచయితలందరిలో కనిపించే ప్రధానమైన, సమానమైన లక్షణం గుండె నిండిన మాతృభాషాభిమానం. తమ సంస్కృతిపట్ల అంతులేని మమకారం ఒకప్పుడు తెలుగు తప్ప మరో భాష వినబడని ప్రాంతం, తెలుగు బడులు తప్ప మరో భాషకు బడులు ఉండవలసిన అవసరంలేని ప్రాంతం అయిన తమ హెూసూరు ప్రాంతంలో తమ మూడవతరం వారికి మాతృభాష అయిన తెలుగులో చదవటం, వ్రాయటం రాకపోవటం, వీరిని క్రుంగదీసిన అంశం. తెలుగు వారిలో పాతిక శాతం మంది కూడా మాట్లాడని భాష, తమ భద్రజీవనాన్ని, శాంతినీ కల్లోల పరుస్తున్న స్థితిని ఈ హోసూరు కథలు తెలియజేస్తాయి.

అందమైన పల్లెసీమలు, ప్రాకృతిక సౌందర్యానికి ఆటపట్టులయిన తమ వ్యవసాయ క్షేత్రాలు, బీడు భూములుగా ప్రభుత్వ రికార్డులకెక్కి, తమను కూలీలుగా, కాందిశీకులుగా మార్చిన విధానానికి కన్నీరు పెట్టిస్తాయి. ఎన్నో తరాల నుండి ఉంటున్న మాతృభూమిని విడిచి SEZ (Special Economic Zone) అనే ప్రళయానికి తమను బలిచేసుకున్న విధానాన్ని వివరిస్తాయి. పంట భూములను సేకరించి ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలలో ఇంటి కొక ఉద్యోగం అన్న నినాదం మిథ్యగా మిగిలిపోగా, వచ్చిన ఉద్యోగాలైనా, శ్రామికవర్గంలోనే ముఖ్యంగా వాచ్‌మెన్‌లుగానో, ఫ్యాక్టరీ కూలీలుగానో మాత్రమే సరిపెట్టబడుతున్న తమ జీవన విధ్వంసాలకు కుమిలి పోతాయి. మనచేత కన్నీటిని రప్పిస్తాయి.

హెూసూరు కథల్లో 'మా ఊరు ఎత్తేస్తారా!' 'కడసీకోరిక', 'గూడు చెదిరిన గువ్వలు' అన్న కథలు, యాదవకులంలో ముసలం పుట్టినట్లు రైతుల జీవితాల్లో (హాజు) సెజ్ తెచ్చిన విధ్వంసాలను వివరిస్తాయి. పంటచేలను ప్రభుత్వానికి యిచ్చేయడానికి సిద్ధపడిన వారు, అలా చేయటం ఇష్టం లేనివారు, అన్న రెండు వర్గాలుగా ఏర్పడటం, ఆడ పిల్లలకు ఆస్తిహక్కు ఉందని, ఆ వచ్చిన డబ్బులో తమకూ భాగం ఉందని పోరాడటం, సొంతనేలలు లేకపోయినా,

బ్రోకర్లుగా మారి, రైతులపై ఒత్తిడి తెచ్చే కొత్త వ్యాపార తెగపుట్టుకు రావటం ఇలా ప్రశాంత జీవనంలో, బాంధ వ్యాలలో ఏర్పడిన ఛిద్రతలను చూచినపుడు మనసు తడుస్తుంది. కథలు, కథానికలు - లక్షణాలు అని మనం ఏర్పరుచుకున్న చట్రాలను దాటి, యీ కథలు పరి మళిస్తాయి. తమ మాతృభాషను (తెలుగు) తమ సంస్కృతిని స్మరించుకోవడం, ప్రధాన అంశాలుగా సాగే యీ కథలు, ఎన్నో విలువైన సాంస్కృతికాంశాలను అంది స్తాయి.

పాటలుపెట్టి, ఆ అడివంచపల్లె, అత్తవాన పొంగలి మొదలైన కథలు సంస్కృతికి మంచి ఉదాహరణలు :

హరికథలు, బుర్రకథలు చెప్పుకుంటూ తిరిగే సంచార జాతి, దొంబిదాసర్లు కులానికి చెందిన శిన్నమ్మ, కాలంతో బాటు వచ్చిన మార్పులవలన, కథలు చెప్పడానికి బదులు, గ్రామఫోను రికార్డులద్వారా ఘంటసాల పాట లను ఇంటింటికీ తిరిగి వినిపిస్తూ, పొట్టపోసుకోవడాన్ని ఆర్ద్రంగా వినిపించే 'పాటలపెట్టి' కథ, పదిహేడు కులాల సంచార జాతులను పేర్కొనడం సంస్కృతిపట్ల వారికున్న ప్రేమకు నిదర్శనం అని తెలుస్తుంది.

హోసూరు ప్రాంతపు మారుమూల పల్లెల్లో తెలుగు భాషను నేర్పే అంశంతో సాగిన, 'ఆ అడివంచుపల్లె' అందించే పదహారు పొద్దుల వివరాలు, మనలను వివరిస్తాయి. గడియారాన్ని చూచి కాలాన్ని లెక్కిస్తూ, యాంత్రికంగా మారిపోయిన మన జీవితాల కన్నా ప్రకృతిలో మమేకమైన, జీవితాన్ని పరిమళింపజేసుకునే విధంగా, గ్రామీణులు పిలిచే సుక్క పుట్టేపొద్దుతో ఆరంభమై, కన్నుకొరికే పొద్దుదాకా సాగిన కాలం లెక్కింపులు మనం నష్టపోతున్న ప్రకృతి సౌందర్యాన్ని గుర్తు చేస్తుంది. ఆహారం జీర్ణం కానప్పుడు గ్రామీణులు కరక్కాయచెట్టు నీడను కూడా వైద్యానికి ఉపయోగించు కుంటున్న తీరు పాటలు పాడకుంటూ, రాగులు మొద లైన ధాన్యాన్ని విసురుకునే రాగరాయి (విసుర్రాయి) దగ్గర గుభాళించే స్త్రీల పాటల వంటి జానపద కథాసౌరభాలు, పాటలు పాడుకుంటూ ధాన్యాన్ని విసిరేరాయి కాబట్టి రాగలరాయిగా పిలబడుతూ క్రమంగా వ్యవహారంలో రాగలరాయిగా మారిందనే అందమైన పరిశోధనాంశం ఇవన్నీ మనం మరిచిపోతున్న సాంస్కృతిక ఆనవాళ్ళు అంవాలను వివరిస్తుంటే, కావేరీనదికి ఉపనది అయిన సనత్కుమారనదిలో కలిసే తల్లివంక, తండ్రివంక, అన్నదమ్ములవంక అక్కసెల్లెలి వంక వంటి తెలుగు పేర్లు, హొసూరు ప్రాంతంలో ఇంకా మిగిలివున్న తెలుగుభాషా సౌందర్యాన్ని తెలియజేస్తాయి.

సంవత్సరమంతా వర్షం కురవక, హస్తెకార్తెలో కురిసిన వానకు చెరువు నిండిందని ఊరంతా కలసి పొంగళ్ళు పెట్టుకుని తమ పంటలకు ఎరుపురోగం అంటకుండా వుండాలని, బలి అన్నాన్ని తమ తమ చేల్లో చల్లుకోవడం ఆ ప్రాంతంలోని, రైతులు జీవితాల్లో పెనవేసుకున్న సాంస్కృతికాంశం కాగా, జంతుబలిని నిషేధించిన ప్రభుత్వ చట్టాన్ని చూచి ఊరంతా భయపడినా, యువత ధైర్యంతో, గంగమ్మతల్లి జాతరను, జంతుబలినివ్వకుండా నిర్వహించడం, సాంస్కృతికాంశాలలో వస్తున్న మార్పులకు నిదర్శనం అని చెప్పవచ్చును.

ఒకప్పటి గ్రామీణ సంస్కృతి అయిన తోలుబొమ్మ లాటను గ్రంథస్థం చేసిన 'కూరేసి కాశిరెడ్డి' అన్న కథ, అప్పట్లో ఈ తమిళనాడు, కర్ణాటకలు లేవు. కుంపిణీ యిలాకా, రాజా యిలాకా అనేవారు. ఏ యిలాకా అయినా, యానాడైనా, అబుడూ ఇబుడూ ఈ ప్రాంత మంతా తెలుగోళ్లే ఉండేది అన్న చారిత్రక సత్యాన్ని నిర్ధారించడాన్ని మరిచిపోలేదు. మనిషి విలువ పెర గాలంటే, మనిషి కొన్ని నియమాలకు కట్టుబడి తీరాలి. దానివల్ల మనిషి విలువ, అన్ని సమయాల్లోనూ, గెలు పొందకపోవచ్చునేమో కానీ, దానికి మించిన ఆత్మ సంతృప్తి తప్పకుండా కలుగుతుందని చెప్పే "నేనే గెలిచాను నాన్నా" అన్న మానవత్వానికి అద్దం పట్టేకథ, ఆత్మసంతృప్తినీ, భద్రతనూ కల్పించలేని పట్టణ జీవితా లను, నిర్జలమేఘంతో పోల్చి చెప్పిన కథ... ఇవి నేటి సమాజం పదే పదే మననం చేసుకోవలసిన ఉటంకింపుల వంటివి.

కష్టసుఖాలలా, చీకటి వెలుతురులు కలిసే ఉంటాయి. ఉపాయంతో చీకట్లు వంటి కష్టాలను ఛేదించి, జీవితాలను సుఖాలతో ఆనందమయం చేసుకోవచ్చని చెప్పే "శిన్నతిమ్ముడు", 'పెద్దతిమ్ముడు కథ' గ్రామీణుల్లో చెదరుముదురుగా కన్పించే మోసకారితనాన్ని, ఛేదించే విధానాన్ని సూచిస్తుంది. ఊరి వారందరూ కలిసి జరుపుకునే జాతరలో మనుషులతోబాటు పశువులు, పక్షులు, గంగిరెద్దులు, చిలుక జోస్యం వగైరాల రూపంలో పాలు పంచుకోవడాన్ని గురించి చెప్పే 'పరసపొద్ద కథ' మనం నష్టపోతున్న విలువైన సాంస్కృతికాంశాలను మనముందు ఉంచుతుంది. ఆకుకూరల రకాలను పేరుపేరునా చెప్పే 'కూరాకవ్వకథ', కొడుకు, కోడలి నిర్లక్ష్యానికి గురి అయినా, చివరకు జీవితాన్ని ఆనందంగా పరిమళింప చేసుకొనే ఒక వృద్ధురాలి విజయగాథగా మాత్రమే గాక, నేటి సమాజానికీ ఒక కనువిప్పుగా నిలుస్తుంది. చివరి ప్రయాణం అనే అర్థంలో వచ్చే కడసీ పయనం అనే కథ, మనిషి మరణం బ్రతికున్న వారిలో కలిగించే ఆవేదనాత్మకమైన ఆలోచనలతో కూడిన శ్మశానవైరాగ్యానికి అద్దంపడుతూనే, చిట్టచివరి సాంగ్యాలను వివరిస్తూ శుభాశుభకార్యల్లో వేమన పద్యాలను వాడుకనే హెూసూరు సంస్కృతిని ప్రతిబింబిస్తుంది.

ఇన్ని వెతల మధ్య కూడ, మనలో జీవనోత్సాహాన్ని కలిగించే అంశం, హెూసూరు భాషలోని మాండలిక భాషా సౌందర్యం, 'వెర్రినూగులుగా' పిలువబడే 'ఎర్నూగుపూలు' సౌందర్యాన్ని తలపింపజేసే యీ భాషా సౌందర్యం, గాసటను పోగొట్టి సేద తీర్చే చల్లగాలిలా, కథలనంతా కమ్ముకొని ఆనందాన్ని కలిగిస్తుంది. అందమైన పలుకుబడులు, తమభాషకు కీడు కలిగించనంతవరకు, అన్య భాషాపదాల స్వీకరణ ఆంధ్రదేశంలో కన్న తమ భాషలో మిగిలి వున్న తెలుగు భాషా ప్రాచీన రూపాలు భాషాభిమానులకొక ప్రత్యేక పరిశోధనాంశంగా ప్రకాశిస్తుంది.

ఇంటి అరుగులు నుండి మొదలుపెట్టి, జగిలి, పడసాల, నట్టిల్లు, మూలిల్లు, నీళ్లిళ్లు, బిచ్చలిల్లు అంటూ సాగే ఇంటి గదులు మనకు ఇంకా మిగిలి ఉన్న అచ్చమైన తెలుగు రూపాలును వివరిస్తాయి. ఎరిసెలు, గుడుగులు, సిడి, మించు, కామునిలిల్లు అంటే వాన జల్లులు, ఉరుములు, పిడుగులు, మెరుపులు, ఇంద్ర ధనస్సు అని అర్థమైనప్పుడు కలిగే ఆనందాన్ని వర్ణించ లేము. తూర్పు పడమరలు మాత్రమే తెలుగు మాటలు, ఉత్తర దక్షిణ దిక్కులకు తెలుగు మాటలు లేవు అని బాధపడే మనం ఉత్తరపు గాలిని వడగాలి అనీ, దక్షిణ ప్రాంతంలో లభించే కాయలను పరకాయలు అని అనడం ఇక్కడి కథల్లోని భాషా పదాల ప్రయోగాలు మనకు తెలుస్తుంది.

## హోసూరు తెలుగు కథల్లో మాండలిక పద ప్రయోగ విశేషాలు :

హోసూరు తెలుగు ప్రజలు, తెలుగుభాష ఉన్న తమిళ ప్రాంతం అయినప్పటికీ ఈ హోసూరు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో అంతా తెలుగు మాట్లాడేవారే తెలుగు చదివే వారే ఎక్కువగా ఉన్నారు. హోసూరు ఇప్పటి తమిళనాడు రాష్ట్రంలో ఉంది. కానీ ఈ ప్రాంతం కన్నడ రాష్ట్రానికి ఆనుకుని ఉన్నందున ఇక్కడి వారందరిపైనా కన్నడభాషా ప్రభావం ఉర్దూభాషా ప్రభావం, ఉన్నదని చెప్పవచ్చు. ముఖ్యంగా ఇక్కడ తమిళభాషా ప్రభావం ఎక్కువగా లేదనే మనకు తెలుస్తుంది. హోసూరులో తెలుగు మాట్లాడే ప్రజలు వారు చెప్పేకథలు ప్రత్యేకంగా ఉంటాయి. హోసూరు ప్రాంతంలో తెలుగు చైతన్యం ఎక్కువ. తమిళ ప్రభుత్వాలు అధికార్లు పనిగట్టుకుని ఇక్కడి తెలుగుని తొక్కుతున్నా తెలుగు వికాసం ఆగలేదు. ఈ ప్రాంతంలోని సుమారు వెయ్యి పల్లెలుకు కలిపి నాలుగువందలకు పై చిలుకు తెలుగు బడులు ఇప్పటికీ నిలిచి ఉన్నాయి. వాటిల్లో చదువుకుని అంతో ఇంతో రచనలు చేయగలిగిన వారు చాలా మంది రచయితలు ఉన్నారు. ఇక్కడ అలాంటి వాళ్ళు రాసిండే కథలే హోసూరు కథలు. ఇది ఇప్పటి తమిళనాడులోని హోసూరు ప్రాంతపు కథలు. హోసూరు ప్రాంతమంటే కృష్ణగిరిజిల్లాలోని హోసూరు డెంకణికోట తాలుకాలు, వేపనపల్లి సమితి అని చెప్ప వచ్చును.

ఈ ప్రాంతానికి మిగిలిన తమిళనాడుతో వేరుపరుస్తూ అడ్డుగోడలాగా నీలగిరులు నిలిచి ఉంటాయి. పేరుకు తమిళనాడులో ఉన్నా హోసూరు పూర్తిగా తెలుగు ప్రాంతం 70వ దశాబ్దంలో ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక వాడగా ప్రకటించి, ఉద్యోగాలు పేరుతో తమిళులను హోసూరుకు దిగుమతి చేసేంతవరకూ ఈ ప్రాంతంలో అందరి తమిళుల లెక్క కేవలం నాలుగు లేదా ఐదు శాతం మాత్రమే ఉంటుంది. కానీ తెలుగువారు, కన్నడిగులు ఈ ప్రాంతపు మట్టిబిడ్డలు. హోసూరు తెలుగుపైన చాలామంది అనుకున్న విధంగా తమిళ ప్రభావం లేదు. ఈ తెలుగుపైన కన్నడ ప్రభావం ఎక్కువగా ఉంది. టిప్పుసుల్తాన్ పాలనలో ఉండడం వలన కావచ్చు. ఇక్కడి తెలుగులో ఉర్దూ మాటలు ఎన్నో అలవోకగా దొర్లుతుంటాయి. ఇతర భాషా ప్రభావాలు పక్కన బెడితే తెలుగులోని ప్రాచీన లక్షణాలను, సొబగును వదలక ఇంకా పట్టి కొనసాగుతున్నట్లు ఉంటుందిక్కడి తెలుగు భాషా ప్రయోగం.

హోసూరు కథల్లో జీవనోత్సాహాన్ని కలిగించే ఎన్నో అంశాలు మనకు కనపడతాయి, వినపడతాయి కూడా. హొసూరు కథల్లో అత్యంత ముఖ్యమైనది వీరి తెలుగు భాషలోని మాండలిక భాషా సౌందర్యం. ఈ కథల్లో అనేక పదాలను తెలుగు మూలరూపాలను సజీవంగా వీరు ప్రయోగించారు. ఇక్కడ తప్ప మరెక్కడా కనిపించని ప్రాచీన తెలుగు భాషారూపాలు (భాషాభిమానులకు) వీరు రాసిన కథల్లో చాలా సందర్భాల్లో ప్రయోగించారు. అలాంటి పదాలు వాటి ప్రయోగ విశేషాలు ఏ విధంగా ఉన్నాయి అనేది నా పరిశీలన ద్వారా కొన్ని పదాలను తెలపడం, సేకరించి ఆ పదాలు ఏ సందర్భాల్లో ప్రయోగించారు అనే విషయాన్ని నేను నా పరిశోధన ద్వారా తెలియజేయడం జరిగింది.

ఈ కథల్లో మన తెలుగు పూర్వపు సంస్కృతి సాంప్రదాయాలు వారు ప్రయోగించినా భాషా వ్యవహారాలు చక్కగా తెలుస్తుంది.

**ఓణిసేను** : ఈ పదాన్ని ''వెండిమొయిళ్లు బండ బతుకులు'' - అనే కథాసంకలనంలో 'ఓణిసేను' అనే కథను రచయిత చెప్పినాడు. ఇందులో మాండలిక భాషా పదాలను ఉపయోగించడంవల్ల తెలుగులో ఉన్న మూల రూపాలను మనం తెలుసుకోవచ్చును. ఈ ''ఓణిసేను'' అనే పద ప్రయోగం పరిశీలిస్తే ఇది వ్యవసాయానికి సంబంధించిన పదం. ఓణిమి అనే పదమే ఇందుకు మూలం. ఈ ఓణిమి అనేది ఒక దారిచుట్టు ముళ్ళపొదలు తంగేడు చెట్లు. కళ్ళిమాన్లు మొదలైనవి వరుసగా ఉండి ఏపుగా పెరిగి దారికి ఇరువైపులా గోడలాగా ఉండేదారిని ఓణిమి అంటారు. ఈ ఓణిమికి ఆనుకున్న పొలాలను ఓణిసేన్లు అనేవారు 'ఓణిసేను' దారిపక్కన ఉండటంచేత ఈ ఓణిమికి ఒకవైపు నీరు పారే కాలువలు ఉండటం వలన పంటలు బాగా పండేవి. ఈ పొలాల్ని అప్పటి నుండి ఇప్పటి వరకు రైతులు చక్కగా పంటలు పండించేవారని తెలుస్తుంది. అందుకని ఆ పొలాల్ని ''ఓణిసేను'' అనేవారని ఈ పదం ద్వారా తెలుస్తుంది.

''ఓణిసేనుని మించి పంట పండిండావని కష్టపడే వాళ్ళకి

కావలయితే ఏమి, బీడునేలయితే ఏమి''

అని అభినందించటంవల్ల ఓణిసేను అప్పట్లో మంచి దిగుబడి ఇచ్చే పొలమని చెప్పవచ్చు.

''మాకు మావూరునింకా పక్కూరిదంకా సేద్యము సేనులు ఉన్నా, మా ఓణిసేను పండితే మా కణజము నిండేది. ఊరెలుపు ఉండే సేనది. సేనుకోతలప్పుడు, పొద్దుపుట్టినప్పుడు సేనుకోసేకి సొల్లా కూకుంటే సాలు ఎక్కేతలికి మాపుసారి అవుతుంది. అట్లా సేను మా ఓణిసేను'' అన్న.

ఈ విషయాన్ని మనం పరిశీలిస్తే పొలాన్ని పంటకోతలు చేసేటప్పుడు ఉదయం నుండి సాయంత్రం వరకు ఒకవైపు కోయడానికి సమయం పడుతుందంటే ఆ పొలంలో ఎంతగా పంట పండిందో మనకు తెలుస్తుంది. అందువల్లే ఇలాంటి పొలాల్ని 'ఓణిసేను' అని 'వెండి మొయిల్లు' బండబతుకులు అనే కథలో కూరేశికాశిరెడ్డి చేత చెప్పించడం ఇదొక గొప్ప విషయం.

"అమ్మాట్లా ఓణిసేనుని అమ్మిందే మనకి లత్త మూసుకొనె"

అని 'ఓణిసేను' అనే పొలాన్ని అమ్మతో పోల్చడం వల్ల అది ఎంత మంచి భూమి అయివుంటుందో ఈ పదం ద్వారా తెలుస్తుంది.

**కణజము** : ఈ పదము కూడా వ్యవసాయమునకు సంబంధించినది. కణజము అనేది పంట పండిన తరువాత ధాన్యాలను భద్రపరుచుకోవడానికి ఉపయోగించే "గాదె" లాంటిది. దాన్నే కణజము అని అంటారు. 'ఓణీసేను' కథలో రచయిత

"మాకు మావురినింకా పక్కూరిదంకా సేద్యము సేనులు ఉన్నా, మా ఓణీసేను పండితేనే మా కణజము నిండేది" ఇక్కడ కణజము అనే పదానికి అర్థం ధాన్యాన్ని నింపుకునే 'గాదె' అనే అర్థంలో ప్రయోగించబడింది.

**కావలి** : ఈ పదం భూమికి సంబంధించినది. పంట నేలసారాన్ని తెలిపే పదమే "కావలి". ఓణిసేను అనే కథలో ఈ కావలి అనే పదం కనపడుతుంది. ముళ్ళపొదలు, కళ్లిచెట్లు, రాళ్ళు ఎక్కువగా ఉండే భూమిని, వ్యవసాయానికి పనికిరాని బంజరు భూమిని 'కావలి' అని అన్నారు. కావలి భూమిచ్చిన దాన్ని బాగుచేయాలంటే చాలా కష్టమని తెలుస్తుంది.

**బూర్నీసు** : ఈ పదం వస్త్రానికి సంబంధించిన పదం దీన్ని "ఎర్న్రాగుపూలు" అనే సంకలనంలో "పాటలపెట్టి" అనే కథలో రచయిత ఉపయోగించారు. హోసూరు కథల్లో "ఎర్న్రాగుపూలు" కథల సంకలనం 11 మంది రచయితలు తెల్పిన 19 కథలున్నాయి. ఇందులో కథల్లో రచయితలు తెలుగు మూల రూపాలను పదాలను చాలా చక్కగా ప్రయోగించారు. ఈ పద ప్రయోగాల వల్ల ఆనాటి తెలుగు మాండలిక స్థితిగతులను మనం పరిశీలించవచ్చును.

"బూర్నీసు" అనే పదం వస్త్రానికి సంబంధించినది. కథకుడు ఈ పదాన్ని తన (చిన్ననాటి) బాల్యంలో ఉపయోగించినది. తన తల్లి (లచ్చుమమ్మ) లక్ష్మమమ్మ. (రచయిత నా.వెం. అశ్వత్థరెడ్డి కుమారుడు) చిన్నప్పుడు పాటల శిన్నమ్మ అనే స్త్రీ ఉండేది. ఆమె తన కులవృత్తిగా పాటలు పాడుకుంటూ జీవనం చేస్తుండేది. ఈమె హోసూరు చుట్టుప్రక్కల గల గ్రామాల్లో సంచరిస్తూ పాటలు పెట్టెను మోసుకుంటూ తిరుగుతూ పాటలను పాడుతూ గ్రామాల్లోని ఒక్కొక్కరింటి ముందూ వెళ్ళి పాటలను పెట్టి గ్రామ ప్రజలకు వినిపించేది. వారు సంతోషంగా తనకు ఇచ్చిన డబ్బులు లేదా ధాన్యము లాంటి వాటిని స్వీకరించేది" ఈమెను గురించి రచయిత ప్రత్యేకంగా తన కథలో చెప్పుకొచ్చాడు. ప్రతిరోజు వేకువ జామున (ఉదయమే) నిద్రలేవడం పల్లెల్లో పెద్దవాళ్ళకు ఎంత ఇష్టమో పిల్లలకు నిద్రలేవడం అంత కష్టము. కానీ పిల్లలకు ఇష్టమైనది ఏదైన ఉంటే వెంటనే వారు నిద్ర లేవడం చాలా సులభం.

"ఆదివారం కావడంచేత నిద్రలేవడం కథలోని పిల్లవాడికి చాలా కష్టము ఎందుకంటే రోజూ ఉదయాన్నే నిద్రలేవడం కష్టంగా లేచేవారు ఇక అందులోనూ ఆదివారం కావడంచేత ఇంకా పడుకొనే ఉన్నాడు. వాళ్ళ అమ్మ (లక్ష్మమమ్మ) లచ్చుమమ్మ ఎంతలేపినా లేవలేదు. కానీ నట్టింట్లో "నమో వెంకటేశా నమో తిరుమలేశా" అని గంట సాలగారి పాటలు వినపడింది. తనకు తానే లేచి తాను కప్పుకున్న బూర్నీసు (గొంగలి) కాళ్ళకు చుట్టుకున్నా కూడా దాన్ని విడిపించుకోకుండా వెంటనే శిన్నమ్మ ముందుకు పరుగెత్తాడు. అంటే అంత ఇష్టంగా తను పాటల కోసం గొంగళి ఎక్కడ కాళ్ళకు తగులుకుని పడిపోతామో అని కూడా ఆలోచించకుండా (బూర్నీసు) "నేను కబుక్కున లేసి, కాళ్ళకు సుట్టుకొనుండే బూర్నీసుని కూడా యిడిపించుకోకుండా శిన్నమ్మ పాడించే పాటలపెట్టె తావుకి పారిపోతిని" అని చెప్పిన విషయాన్ని మనం పరిశీలిస్తే బూర్నీసు అంటే గొంగళి లేదా దుప్పటి అని తెలుస్తుంది. వాడుక భాషలో దీన్ని ఉపయోగించారని చెప్పవచ్చు.

**దవసం** : ఈ పదం జీవనాధారానికి సంబంధించినది దైనందిక కార్యకలాపాల్లో మనం మాట్లాడుకునేటప్పుడు భిక్షాటనకు సంబంధించిన విషయాలును తెలియజేసే పదం "దవసం" దవసం అనే పదంనకు అర్థం (సరుకులు

లేదా ఆహారధాన్యాలు) (రాగులు, అనుములు, కందులు, సజ్జలు, బైరొడ్లుబియ్యం, చింతపండు, మిరపకాయలు) లాంటి ఆహారపు ముడిసరుకులను "దవసం" అని అంటారు. ఎర్నూగుపూలు కథా సంకలనంలో (హొసూరు కథలు) పాటలపెట్టి కథలో శిన్నమ్మ పలికిన మాటల్లో చూస్తే

"ఇట్లా ఇల్లిల్లూ తిరిగి, ఇల్లాళ్ళి ఇచ్చిన రొండు రకాల దవసాన్ని రొండు పొరువుల జోళగలా నింపుకొని, మూడు రకాల కాసుదుడ్డుతో సంగటి పొద్దుకు మా ఇంటి జగిలి మిందకి ఒచ్చితలబరువు దింపింది శిన్నమ్మ" అని రచయిత ఇక్కడ చెప్పడం చేత ఈ దవసం అనే పదం అప్పట్లో భిక్షం అని మనకు తెలుస్తుంది. రకరకాల ధాన్యాలను ఆ రోజుల్లో భిక్షగాళ్ళకు వేసేవాళ్ళు ఆ రోజుల్లో వర్షాలు పడటంచేత పల్లె ప్రజల దానం చెయ్యడంలో వెనుకంజ వేసేవారు కాదు. పాటలపెట్టె కథలో శిన్నమ్మ హోసూరు చుట్టు ప్రక్కల గ్రామాలు తిరిగి తిరిగి పాటల పెట్టెను (గ్రామఫోనురికార్డు)ను ఒక పెట్టెలో భద్రంగా దాచుకొని నెత్తిపై పెట్టుకొని వెళ్ళేది. శిన్నమ్మ జీవనాధారానికి సంబంధించిన పాటలపెట్టె దీని ద్వారా గ్రామ ప్రజలకు ద్వారా పాటలను ఇంటింటి ముందూ పెట్టడం చేత వాళ్ళు కాస్త భిక్షను వేసేవారు. ఈ భిక్షనే శిన్నమ్మ "దవసం" అని అన్నదని ఆమె పాత్ర ద్వారా కథకుడు తెలియజేశారు. అంటే ఆ రోజుల్లో ప్రయోగించే తెలుగు గ్రామీణ మూలరూపాలు నేడు మనం ఎక్కడా నిత్య జీవనంలో చూడటంగానీ వినడంగానీ లేదు. ఇలాంటి పదాలు మనం తెలుసుకోవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ దవసం అనే పదం ఇప్పటికి వారికి కొత్తగా అనిపించినా హొసూరు చుట్టప్రక్కల గ్రామాల తెలుగు ప్రజలకు ఇప్పటికీ వారు వాడుక భాషలో ప్రయోగిస్తున్నారు. ఈ పదం ఎన్నో ఎళ్లగా వస్తున్న సాంప్రదాయ జీవనాధారంకు సంబంధించి పుట్టిన మూలపదం. సాధారణంగా మనం భిక్షాటన చేసినావారికి వచ్చేది 'భిక్ష' అని అంటాం కానీ ఇందుకు భిన్నంగా "దవసం" అనే పదాన్ని ప్రయోగించడం చేత అప్పటి తెలుగువారి పూర్వ భాషా పరిణామాలను వాళ్ళు అలాగే కాపాడుకుంటూ పదాలను ప్రయోగిస్తూ భాషాపాటవాన్ని పెంపొందిస్తున్నారని ఈ కథల్లో పదాల ద్వారా తెలుస్తుంది.

**ఐదాబొట్టు** : ఇది 'తాళిబొట్టు (మాంగళ్యం)కు సంబంధించినది. ఈ పదం యొక్క అర్థం (సాంప్రదాయానికి) సంస్కృతికి సంబంధించిన పదము అని తెలుసుకోవచ్చును. 'ఐదాబొట్టు' ఐదోతనాన్ని తెల్పుతుంది. కాబట్టి తాళిబొట్టుని ఐదాబొట్టు అని అంటారు. ఇక్కడ రచయిత "పాటలపెట్టె" కథలో శిన్నమ్మ పాత్రను తెలియజేసస్తూ ఆమె ఆహార్యాన్ని గూర్చి తెలుపుతూ నున్నగా తలదువ్వుకొని, కొప్పులా శెండుమల్లి పూలును మడుచుకొని, మోహం నిండా పసుపు పూసుకుని, కళ్ళకు కాటిక, నెత్తిన నామాలు పెట్టుకొని నామం కింద కొంచెం కుంకుమబొట్టు పెట్టుకొని, పచ్చలు పోసిండే పసుపుకొమ్ము (వన్నె రంగు) చేతులకు నిండు (చేతుల్నిండా) గుత్తంగా నల్లసానీలు తొడుక్కొని, నల్లపూసలను రెండు పక్కలా చేర్చే మంచి పగడాలను కూర్చి గట్టి పసుపుదారాన్ని 'ఐదాబొట్టుగా' మెడలో వేసుకుని చెంగావి కలగలిసిన పససుపు పట్టు అంచు చీరను కట్టుకొని, పాటల పెట్టెను నెత్తిన పెట్టుకొని శిన్నమ్మ ఇంపైన తెలుగు పాటలను వినిపించడానికి వచ్చిందని తెలియజేయడంవల్ల శిన్నమ్మ వేసుకున్నది 'ఐదాబొట్టు' అని ఈమెది శిన్నమ్మది దొంబిదాసరికులమని తెలియజేశారు.

సాధారణంగా స్త్రీ హిందూ సాంప్రదాయం ప్రకారం తన తాళిబొట్టు ఉన్నంతవరకు ఐదోతనంగా భావించి ముత్తైదువులను ఐదోతనం కల్గిన స్త్రీ అని చెప్పడం పరిపాటిగా ఉంటే హోసూరు ప్రజల మాండలికాల్లో 'ఐదాబొట్టు' అని తాళిబొట్టుని పిలవడం ఇది పూర్వ సాంప్రదాయానికి సంబంధించినదని చెప్పవచ్చు. ఇక్కడి ప్రజలు భర్త కల్గి ఉన్న స్త్రీ తాళిబొట్టును కల్గి ఉండటం చేతదాన్ని "ఐదాబొట్టు" అని సంభాషించడం ఇది తెలుగు మూలరూపాలను తెలుసుకోవడానికి ఇలాంటివి మనకు ఎంతగానో సహాయపడుతుందని ఇలాంటి పదాలను ప్రయోగించడం తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబంగా ఉంటుందని తెలుసుకోవచ్చును.

"శిన్నమ్మ సాసువుపూలు వన్నె (రంగు)పై శింతపూల అచ్చద్దిన అందమైన అంచురైకను తొడిగి, శేతియేళ్లకు రొండు యెండి ఉంగరాలూ, కాళ్లకు గొలుసులూ అందెలూ పెట్టుకోని, చెంగావి కలగిలిసిన పసుపు పట్టంచు పూనా శీరగట్టి, సన్నని నల్లపూసలూ రొండు పక్కలా మంచి పగడాలుశేర్చి కూర్చిన గట్టి పసుపుదారాన్ని "ఐదాబొట్టు"గా మెడలో వేసుకుని, రొండుబుజాలకు రెండు జోళిగల్ని వేలాడేసుకొని, ఒక జోళిగళాతనబిడ్డను పెట్టుకొని పాటలపెట్టెను తలపై పెట్టుకొని వచ్చిందని శిన్నమ్మ పాటలినిపించడానికి" అని అశ్వత్థరెడ్డి చెప్పవల్ల మనకు తెలుస్తుంది.

ఈ విధంగా 'ఐదాబొట్టు' ను శిన్నమ్మ మాంగళ్య ధారణను కల్గి ఉండటం వల్ల ఆనాటి ప్రజలు తాళి బొట్టును ఐదాబొట్టు అని అంటుండడం చేత ఆనాటి సాంప్రదాయం చాలా గొప్పదని ఈనాడు ఇలాంటి పదాలను వాడేవారు చాలా అరుదుగా ఉంటుందని చెప్పవచ్చు. తాళిబొట్టు అనడం కన్నా ఇలా "ఐదాబొట్టు" అనడం చాలా మేలనిపిసస్తుంది. ఈ పదాన్ని మనం తెలుగు మూలాపదంగా చెప్పవచ్చును.

**పాటలతట్లు** : పాటలతట్లు అనే పదంకు గ్రామఫోను రికార్డులు వెయ్యడానికి అవసమైయ్యే టేపును ఆ రోజుల్లో పల్లె ప్రజలు తమ అచ్చు తెలుగు భాషలో పాటల తట్లు అని తెలిపారు. ఎర్నూగుపూలు కథాసంపుటిలో పాటలపెట్టె కథలో కనపడుతుంది. అప్పట్లో గ్రామప్రజలు పాటలను వినడానికి గ్రామఫోను రికార్డులును పెట్టుకునేవారు. ఇది కేవలం సంపన్నమైన వ్యక్తులు బాగా తెలిసిన కుటుంబాలు మాత్రమే పెట్టుకునేవారు. ఎందుకంటే గ్రామఫోను రికార్డులు ఒక చెక్కపెట్టెను తలపించే విధంగా చిన్న చెక్కపెట్టిపై గుండ్రంగా ఉండి వెడల్పాటి చక్రం టేపుతో కూడిన చక్రాన్ని పాటల తట్లు అని అన్నారని తెలుస్తుంది. ఎందుకంటే తట్ట అంటే మనం తినేప్లేటు కావచ్చు లేదా గుండ్రని వెడల్పాటి ప్లేటు కావచ్చు ఇలా ఈ ఆకారంలో ఉండటంచేత (టేపుచక్రాలను) గ్రామఫోనును 'పాటల తట్లు' అనేవారని తెలుస్తుంది.

శిన్నమ్మ పాటలపెట్టెని మోసుకుని వెళ్ళి గ్రామ గ్రామాల్లో అందరికీ వినిపించేది. కానీ అన్ని గ్రామాల్లో తిరిగే శిన్నమ్మకు ఒక్కోగ్రామంలో ఒక్కో కుటుంబంవారు ఆ వూర్లో అందరికన్నా ఎక్కువ ప్రేమ ఆప్యాయత అనురాగం చూపించే (ఇల్లాండు) ఇల్లాల్లు ఉండేవారు. వారి దగ్గర వారి ఇంట్లో ఈ పాటలపెట్టె పాటలు వినిపించేది. అలాంటి ఇల్లే "పాటలపెట్టె" కథలోని అశ్వత్థరెడ్డి గారి తల్లియైన "గౌడసానమ్మ" అను ఇల్లాలు పాటల పెట్టెని తెచ్చే శిన్నమ్మను చాలా ఇష్టపడేది ఆమెపై ఎంతో అభిమానాన్ని చూపించేది అటువంటి ఆ ఇంట్లోకి వచ్చినప్పుడు శిన్నమ్మ, గౌడసానమ్మ లిద్దరూ ముచ్చట్లు చెప్పుకుంటుంటే వాళ్లింట్లోని చిన్న పిల్లవాడు వాళ్ళ మాటలను అర్థం చేసుకోకుండా "శిన్నమ్మా నువ్వు పాట్లేశేదానికా, మాయమ్మ కూడా మాట్లాడుకోని కూర్చోనుండేదానికా వచ్చిండేది. ముందు పాటేయి పాటేయి" అని అంటాడు. అంటే పాటేశేదానికి పాటలపెట్టె దగ్గరకు వెళతాడు. "ఆరే వుండు సిన్నా నేనే వేస్తాను కదా అని గదిరి శిన్నమ్మ పాటలపెట్టెకి 'కీ' ఇచ్చి కొత్తముల్లు వేసి పాటలేసేది. అప్పుడు కొన్ని పాటలు వేశాక ఆ పాటల తట్టల్ని ఆ ఊరి పిల్లలు చూస్తే వాళ్ళకు ఎంతో ఆనందం సంబరం, వాళ్ళ చూపుల తగిలే అనుకుంటాను ఆ పాటల తట్టలో అక్కడక్కడా ముక్కలు ఏర్పడ్డాయని ఇక్కడ చెప్పడంచేత పాటలపెట్టెకు పాటలతట్లు అనిపిలిచే వారని తెలుస్తుంది.

ఈ విధంగా గ్రామఫోను రికార్డులకు వాడే టేపు చక్రాలను పాటలతట్లు అనే తెలుగు పేర్లను పెట్టుకోవడం ఆ పేర్లతోనే వాటని పిలవడం అలవాటుగా చేసుకుని వాడుక భాషలోకి విలీనం చేసుకోవడం అక్కడి తెలుగు వాళ్ళ మాతృభాషా మమకారాన్ని మనం గమనించ వచ్చును. ఈ కథలో శిన్నమ్మ వేసేపాటలను ముక్కలు పోయిన తట్టలు నిలిచిపోతే చేత్తోదాటించి పాడించేది లేదా వచ్చినపాటే మళ్ళీ మళ్ళీ వస్తే ముల్లును జరిపించేది "ఏల శిన్నమ్మా, కొత్తతట్లు కొనుక్కోకూడదా అని ఎవురన్నా అడిగితే కొత్తవెక్కడ కొనేది సామీ! ఎక్కువ దుడ్డైతుంది. పాతవైతే తక్కువకే దొరుకుతుంది" అని సమాధాన

మిచ్చిన విషయాన్ని చూస్తే ఆ పాటల తట్లు పాతవని తెలుస్తుంది. కథలోని గౌడుసానమ్మ కొండకు అశ్వత్థరెడ్డి పాటలపెట్టె దగ్గరకు వెళ్ళి దీన్ని ఏమంటారు శిన్నమ్మా అంటే దీనికెన్నో పేర్లుండాయి శిన్నా శానాజనము "పాటల పెట్టె" అంటారు. ఇంకొందరు "పదాలపెట్టె" అనీ కొందరు "రాగమాలపెట్టె" అని అంటారని" చెప్పడంవల్ల అప్పటి ప్రజలు తెలుగును ఎంత గొప్పగా చక్కగా వాడేవారో తెలుస్తుంది. పాటలను పదాలని, రాగములు అని తెలుగులో నిత్య ప్రయోగంగా వాడుకభాషలో పలకడం చేత పదాలపెట్టె, పాటలపెట్టి, రాగమాలపెట్టె అని పిల వడం నూతన ఒరవడికి ఈ పదాల ప్రయోగాలను అను సరించి చెప్పవచ్చును.

**తిరిసి తినడం** : ఈ పదం నిత్య జీవితంలో వాడే జీవన సంబంధిత పదము తిరిసి తినడం అంటే 'అడు క్కొని తినడం' అని అర్థం. 'తిరిసి' అనే పదం తెలుగులో ప్రయోగించినది మనం చూసి ఉండము కానీ ఇక్కడ ఈ పదాన్ని "పరసపొద్దు" అనే కథలో డా॥ ఎన్. వసంత్ అనే రచయిత ఈ పదాన్ని ప్రయోగించాడు. "పరసపొద్దు" కథలో మారప్ప అనే గౌడు ఉండేవాడు అతనుకు ఒక కూతురుండేది ఆమెను బాగా చదువుకున్న ఉద్యోగస్తున్ని (జీతగాన్ని) చూసి పెళ్ళిచేస్తాడు. కానీ వారు ఉండేది బెంగుళూర్లో కావడంచేత మరమనుషుల్లా బ్రతికేవారని కొత్తగా పెళ్ళైన జంటగాలేరని బాధపడేవాడు. అందువల్ల వాళ్ళని "పరస"కు సొంతూరికి రమ్మని చెప్పి అల్లుడ్ని కూతుర్ని పిలిపించి ఎలాగైనా వీళ్ళకు ప్రేమానురాగాలను రుచిచూపించాలనుకొన్నాడు మారప్ప. వెంటనే అల్లుడు కూతురు ఇంటికి వచ్చిన తర్వాత (పండుగ) జాతరకు పిలుచుకుని వెళ్తాడు. అదరూ కుటుంబం అంతా వెళ్ళి అక్కడ పల్లె ప్రజలు (ఆలూ, మగళ్ళు), భార్యాభర్తల ప్రేమానురాగాల్ని వీళ్ళకు తెలియజేసే సందర్భంలో ఒక మహిళ జిరుబుర్రున వాయిస్తా ఉంటే మగవాడు మారెమ్మను మోసుకొని కుణుసులాడుకుంటూ మారప్ప కుటుంబం ఉన్న చోటికి వచ్చినప్పుడు ఈ విధంగా అంటాడు.

"ఇట్లా వీళ్ళని సూడి అల్లుడా. వీళ్ళు ఉరుమారెమ్మ లోళ్లు వీరు "తిరిసి" అనే బతుకులా కూడా ఆలూ, మొగుడు ఒకర్ని ఒకరు ఇడిసి ఉండేలే" అని మారప్ప చెప్పినప్పుడు అతనికి భార్యాభర్తలు కుండే ప్రేమా విలువను తెలియ వస్తుంది. అంటే ఇక్కడ తెలుగులో తిరిసి అని అనడం ఇక్కడ పూర్వము సంచారజాతుల్లో వారి జీవనానికి సంబంధించిన పద ప్రయోగం అడిగి తినేది అని అర్థం. తిరిసి తినడం తిరిసి అంటే తిరిగి - తిరిగి, అడిగి అడిగి తినడం అడుక్కు తినడం, భిక్ష మెత్తడం అని అర్థమౌతుంది.

**గుడుగులు** : (సిడి) గుడుగులు అనగా "ఉరుములు - పిడుగులు అని అర్థం. ఈ పదం ఎర్నాగుపూలు అను కథా సంపుటిలోని "కడసీకోరిక" అనే కథలో రచయిత ప్రయోగించాడు.

"గుడుగులు లేకుండానే సిడి బడినట్లు" అన్న సామెత లను ప్రయోగించడం వల్ల గుడుగులు అంటే మెరుపులు (మామూలుగా) సాధారణంగా మెరుపులు వచ్చినంకే పిడుగులు పడుతుంటాయి. పిడుగు అనే దానికి అదో భయంకరమైన నిప్పు ఆపద అని చెప్పవచ్చు. హఠాత్తుగా సంభవించే మరణాలను చెప్పడానికి రచయిత ఈ పదాల్ని వాడాడు. ఎందుకంటే కడసీ కోరిక అనే కథలో మిలటరీలో తన చిన్ననాటి స్నేహితుడు అక్కడున్న దేశయుద్ధ పరిస్థితు లని ఉత్తరం ద్వారా తెలియజేస్తాడు. (ఇతనూ) ఇక్కడ తన చెల్లెలు, తల్లీ ఎలా ఉండారనే విషయాల్ని తన స్నేహితునికి తెలియజేసేవాడు. యుద్ధం జరుగుతున్న పరిస్థితుల్లో హఠాత్తుగా తన స్నేహితుని ఇంటికి టెలీగ్రాము వస్తుంది. దీన్ని ఉద్దేశించి "గుడుగులు లేకుం డానే సిడి బడినట్లు" మెరుపులు లేకుండానే పిడుగు పడినట్లు పిడుగు వార్త వచ్చె తన స్నేహితుడు మరణిం చాడని అందుకు కథకుడు తన ఊరి ప్రజల చెప్పుకునే మూల తెలుగు సామెతలు బాగా వాడుకలో ఉండటం చేత తెలుగు పదాల్ని ఎక్కువగా ఉపయోగించడం జరి గింది కాబట్టే ఆ పదాల్ని ప్రయోగించాడని తెలుస్తుంది. సిడి - పిడుగు, గుడుగులు - మెరుపులు ఇవి చాలా

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

అరుదైన పదాలుగా మనం గుర్తించవచ్చును. ఈ పదాల్ని ఇప్పటి వారు తెలుగులో పలికినా ఉరుములు మెరుపులు పిడుగులు అని మాత్రమే సంభాషిస్తారు. కానీ గుడుగులు - సిడి లాంటి పదాల్ని వాడారంటే అప్పటి తెలుగు ప్రజల భాషాభిమానం ఎంత గొప్పదో మనం చక్కగా తెలుసు కోవచ్చును.

**కసుబు :** ఈ పదం "ఎర్ర్నాగుపూలు" అను కథా సంపుటిలోని పాటలపెట్టె అనే కథలో ప్రయోగించిన పదము కసుబు. ఇక్కడ రచయిత ఇలాంటి మాండలిక పదం ఉపయోగించడాన్ని పరిశీలిస్తే ఇది "వృత్తి"కి సంబంధించిన పదము అని తెలుస్తుంది.

ఈ "కసుబు" అనే పదం "పాటలపెట్టె" కథలో శిన్నమ్మ భర్త గురించి తెలియజేసినప్పుడు వస్తుంది. శిన్నమ్మ భర్త పేరు తిరుమలప్ప ఇతను కథలు చెప్పుకుంటూ, శిన్నమ్మ పాటలు పాడుకుంటూ జీవనం సాగించేవారు. తిరుమలప్ప శిన్నమ్మది దొంబిదాసరి కులం. వీరు పల్లెల్లోని ఇంటింటికీ వెళ్ళి కథలు చెప్పుకుని, పాటలు పాడుకుని జీవించే వారు. ఈ వృత్తి వాళ్ళ కులం నుండీ వచ్చింది. కాబట్టి తిరుమలప్ప "మా కుల 'కసుబును' వదల్లాక ఏ పనులకు వెళ్ళకుండా కాలం గడుపుదామంటే బ్రతకడానికి కష్టంగా ఉంది" అని తిరుమలప్ప వాళ్ళ కులకసుబును మర్చిపోయి బ్యాటరీలు, బీగాలూ, గొడుగులు (రిపేరు) అరువుశేస్తే శిన్నమ్మ పాటలుపెట్టెని తలపై పెట్టుకుని ఊర్లన్నీ తిరిగీ తిరిగీ భిక్షం ఎత్తుకుని జీవించేదని తెలియజేయడంవల్ల 'కసుబు' అనే పదం గూర్చి ఇందులో తెలుస్తుంది.

శిన్నమ్మకు ఒక కూతురుంటుంది. ఆమె పేరు (ఎంగటలక్షి) వెంకటలక్ష్మి. ఈమె చాలా చక్కగా పాటలు పాడుతుంది. ఎందుకంటే చిన్నప్పటి నుండీ పాటలుపెట్టె నెత్తిన సంకలో (ఈమె) చిన్నప్పుడు తిరగడంచేత వెంకటలక్ష్మికి పాటలు పాడటం తన కులకసుబు మళ్ళీ అలవాటుకాడం మొదలైంది. అప్పుడు గౌడు సానమ్మ శిన్నమ్మను నీ కూతుర్ని ఎవరికిచ్చి పెళ్ళి చేస్తావు అని అడిగినప్పుడు

"ఉండారు గౌడుసానమ్మ మా పెద్దన్న కొడుకు ఎంగటేశుడని ఒగడుండాడు బొలెనా కొడుకు పాటలు గంటసాలప్పుడు పాడినట్లు పాడతాడమ్మణ్ణి వానికి శేనూ శెట్టూ యావదీ లేదు ఆరుమని పెట్టే వాని సొత్తు. మైసూరు రాజ్యంలా "మా కసుబే" శేస్తా ఉండాడు" అని శిన్నమ్మ బదులు సమాధానమిస్తుంది.

దీన్నిబట్టి పరిశీలిస్తే కసుబు అంటే "వృత్తి" అని తెలుస్తుంది. ఇలాంటి తెలుగు మూలరూపాన్ని అప్పటి సంచారజాతుల్లో దొంబిదాసర్లు, నామదాసర్లు అంటే వైష్ణవ మత ప్రచారకులు హరికథలు, బుర్రకథలు చెప్పుకొని ఊరూరా తిరిగే సంచారులు వీళ్లు. వీరు ఎక్కువగా ఇలాంటి (కులవృత్తులు) "కులకసుబు" లను చేస్తున్నారని రచయిత తెలియపరిచారు.

**ఆధారగ్రంథాలు :**

1. 'ఎర్ర్నాగుపూలు' కథా సంకలనం - కృష్ణగిరి జిల్లా తెలుగు రచయితల సంఘం, సెప్టెంబర్, 2010.
2. 'చిటుక్కు పటుక్కు చెనిక్కాయలు' - అమరనారా బసవరాజు, జనవరి 2012.
3. 'తెల్లకొక్కరతెప్పం', కథాసంకలనం - డా॥ అగరం వసంత్.
4. ఆటాడుకుందాం...రా! - కథాసంకలనం - డా॥ అగరం వసంత్.
5. "వెండి మొయిళ్లు - బండ బతుకులు" - డా॥ అగరం వసంత్.
6. "మోతుకుపూలవాన" (హోసూరు కథలు) - 'కృష్ణగిరిజిల్లా తెలుగు రచయితల సంఘం', మే 2014.
7. "జతగాళ్లు కథగాళ్ళు" - కెంచప్పగారి మనిరాజు, గౌనోళ్ళ సురేష్‌రెడ్డి.
8. "పొయ్యిగడ్డ కతలు" - రామక్కగారి సుమ.
9. "ఇరులదొడ్డి బతకులు" - నంద్యాల నారాయణరెడ్డి.

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ
UGC Approved Journal No. 42500

# తెలుగులో సంస్కరణోద్యమం - నాటకం

– డా॥. ఎస్. యజ్ఞశేఖర్, శాఖాధిపతి, తెలుగు విభాగం, మద్రాసు క్రిష్టియన్ కళాశాల, చెన్నై, తమిళనాడు.

అన్ని సాహిత్య స్వరూపాలకన్నా నాటకం సమాజాన్ని గాఢంగా బంధిస్తుంది. అనుభవాలను ప్రతిబింబిస్తుంది. అందులోనూ సాంఘిక నాటకం సమకాలీన సమాజంలోని ప్రతి సమస్యకూ ప్రతిస్పందిస్తుంది. సమకాలీన జీవనం లోని ప్రతి ఘటననూ ప్రతిఫలింపజేస్తుంది సాంఘిక నాటకం. అందుకే, "కాలసంవాదితా నాటకేన భవతా సజ్జతి" అంటాడు సాంఘిక నాటకం గూర్చి వ్యాసుడు. సాంఘిక స్థితిగతులను సమగ్రంగా ప్రతిఫలింపజేయటమే సాంఘిక నాటక పరమ ప్రయోజనం అంటాడు భాసుడు.

తెలుగు సాంఘిక నాటకం రూపం దిద్దుకొని వంద సంవత్సరాలు దాటింది. ఈ కాలంలో నాటక వస్తువు రూప రేఖలు పరిణామం చెందుతూ వచ్చినా, కాలానుగుణంగా, ప్రజాజీవనంతో పెనవేసుకుపోతూనే సాంఘిక నాటకం, తెలుగునాట తనయాత్ర నిరంతరంగా కొనసాగించింది. దురాచారాలను ఖండిస్తూ, సంప్రదాయ రుగ్మతల భ్రష్టత్వాన్ని వెక్కిరిస్తూ, వ్యసనాల హేయతను గుర్తుచేస్తూ, ఆర్థిక సామాజిక అంతరాలను వెల్లడిస్తూ, నాటకం తెలుగు నాట తనవంతు కర్తవ్యాన్ని ఒక తపస్సులా కొనసాగించింది. ఈ విధంగా తెలుగునాట జనజీవనాన్ని వెన్నాడి వస్తున్న సాంఘిక నాటకం ఆయా కాలాల్లో ప్రజాబాహుళ్యంలో చెలరేగిన ఉద్యమాల్ని, పోరాటాల్ని గూడ చిత్రీకరించు కొంటూనే వచ్చింది. 'The Theatre changes all time because it really represents our lives and our lives have changed a lot' అంటాడు, ఫ్రాంకోస్ రోసే; ఇందుకనుగుణంగానే ఒకే సమస్యను, ఒకే సంఘటననే గాక, తన చుట్టూరా అల్లుకొంటూ వచ్చిన అనేకానేక జీవన సమస్యల ఆవిష్కారం నాటకాలలో చిత్రించటం నాటక రచయితలకు తప్పనిసరి. తెలుగు నాటక రచయితలూ ఈ అవగాహనకు దూరంగా జరగక ఆయా కాలాల సంఘర్షణల్ని తమ నాటకాలలో ప్రస్తావిస్తూ విచ్చారు. అసలు, మానవుని అంతస్సంఘర్ణణకన్నా, బహిస్సంఘర్షణకు ప్రాధన్యమిచ్చే ప్రవృత్తే సాంఘిక నాటకం యొక్క ఆంతర్యంగా మనం గమనిస్తూనే ఉన్నాం. జాతిలో ఏ సమస్య ఉధృత రూపం దాల్చినా, ఏ ఆశయం తీవ్రతరమై ప్రజా హృదయాలలో చొచ్చుకు పోయినా అది ప్రజా ఉద్యమరూపం ధరిస్తుంది. ప్రజలందరూ సంఘటితమై, తమ ఆశయసాఫల్యానికి సాగించే సమిష్టి పోరాటమే ఉద్యమం; తెలుగునాట స్వాతంత్ర్య పోరాట ఉద్యమం ముమ్మరమై సాగుతున్న రోజులు. తెలుగు నాటక రచయితలు కూడా ఉద్యమాల్ని, సత్యాగ్రహాల్ని ఇతివృత్తాలుగా స్వీకరించి పెక్కు నాటకాలు వ్రాశారు.

దామరాజు వుండరీకాక్షుడు "గాంధీ మహోదయము" (నవయుగారంభము) అన్న ప్రబోధాత్మక నాటకం వ్రాశారు.

"ఈ నాటకంలో ప్రస్తుత మహోద్యమము యొక్క మూల సూత్రమగు అహింసాత్మక దాస్య విముక్తిని గూర్చి బాగుగా వర్ణింపబడినది" అని అయ్యదేవర కాళేశ్వరరావు గారు ప్రశంసిస్తారు.

దేవుడు, కృష్ణుడు, రాముడు, బుద్ధుడు, నారసింహుడు, మహమ్మదు, క్రీస్తు మొదలగు అవతార పురుషులూ....

"కలియుగంబున స్వాతంత్ర్యాభిలాష అధికంగా వుంటుందని, భూలోకంలో ప్రాణికోటులు స్వాతంత్ర్య ప్రియులై స్వేచ్ఛావృత్తి నాశించుచుందురు" అని "దేవుడు" ప్రకటిస్తాడు.

తరుష్క రాజ్యాలను పాశ్చాత్యులు వశపరచుకుంటున్నారని మహమ్మద్ పేర్కొంటాడు. తాను భారతదేశమున తికల్‌నై పుడతానని దేవుడు అభయమిస్తాడు. తనయులు వందల యేళ్లు దాస్య వృత్తిలో మ్రగ్గిపోతున్నందుకు భరత మాత కుమిలిపోతుంది. భారతదేశంలో బానిసత్వానికి

కారణమేమిటని "కృష్ణుడు" దేవుని ప్రశ్నిస్తాడు. తిలక్ మరణం, స్వర్గారోహణం, గాంధీజీ దైవసభలో ప్రవేశించటం, గాంధీజీని చూస్తే తిలక్‌ను చూసినట్లే ఉందని భరతమాత చెప్పటం ఇత్యాది విషయాలలో ఈ నాటకం రూపొందించబడింది. భారతదేశ పారతంత్ర్యాన్ని పారద్రోలుతానన్న గాంధీ ప్రకటనతో నాటకం ముగుస్తుంది. స్వాతంత్ర్యసమరం నేపథ్యంలో పౌరాణిక రూపం తొడుక్కున్న నాటకమిది.

దామరాజు రామానుజరావు వ్రాసిన "స్వరాజ్యరథం" నాటక నిర్మాణం గూడ స్వాతంత్ర్యసిద్ధివాంఛతో ఆ ఉద్యమ సందర్భంగా జరిగిందే.

దేవేంద్రుని వద్దకు తిలక్ రాయబారంతో ప్రథమాంకము ప్రారంభమై "నవనాగరికత భూతముండరాదని, పరదేశపాలనముండరాదనీ, హిందూ ముసల్మానులు ఐక్యతతో వర్ధిల్లగలరని" గాంధీజీ భూమాత చెప్పే బోధనతో నాటకం ముగుస్తుంది.

కలిపురుషుడు, దేవేంద్రుడు, షైకతాలీ, విక్టోరియా రాణి మొదలగువారు ఇందు పాత్రలు. ప్రథమాంకములో భారతదేశ బానిసత్వాన్ని తలచుకొని విక్టోరియారాణి గూడా విలపించటం ఈ నాటక రచనలోని ప్రత్యేకత.

జాస్తి వెంకట నరసయ్య, ధూళిపాళ వెంకట సుబ్రహ్మణ్యం ఇరువురూ కలిసి వ్రాసిన దేశభక్తి ప్రబోధనాటకం "కాంగ్రెసు విజయం" (1946).

"ఈ నాటకపు నడక, మాటలు, పద్యాలు అన్నియు ఈనాటి విప్లవ యుగపు వడిని, వేడిని, ఉత్సాహమును ప్రకటించుచున్నవి." అంటూ ఆచార్య రంగా ఈ నాటకాన్ని గూర్చి ప్రస్తుతిస్తారు.

అరవై సంవత్సరాల కాంగ్రెసు చరిత్ర సంగ్రహ స్వరూపమే ఈ రచన. ట్రూమన్, లాస్కి, స్టాలిన్, గాంధీ, నెహ్రూ, ట్రాట్స్కీ, కల్లూరి సుబ్బారావు, రత్నమాంబ మొదలగువారిందు పాత్రలు. ఆలహాబాద్ ఆనందభవనం నుండి రాయలసీమలోని గ్రామము వరకూ ఈ నాటక రంగం విస్తరించింది. ప్రజా విప్లవం, రైతు నాయకుడు రంగాను గూర్చిన ప్రశంస. "గాంధీ మహాత్ముని అహింసా విధానమే శాంతిని నెలకొల్పి, విశ్వమానవ కళ్యాణమును చేకూర్చినది" అని గాంధీజీని రెండవ రంగంలో "లాస్కి" ప్రస్తుతించటం ఇందలి విశేషాలు.

మొత్తం దేశాన్ని, దేశంలోని పలు ప్రాంతాల్లో జరిగిన సంఘటనల్ని కేంద్రీకరించి నాటకంగా మలచటం అపూర్వం.

స్వాతంత్ర్య ఉద్యమస్ఫూర్తితోనే శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు "గాంధీ విజయ ధ్వజనాటకము" అనే దేశభక్తి ప్రబోధ నాటకాన్ని వ్రాశారు. గాంధీ నాయకుడు, మాలవ్యా, జిన్నా, దేశమాత కస్తూరిబాయి, చిత్తరంజన్ దాస్, తిలక్ మొదలగు పెక్కు పాత్రలీనాటకంలో ఉన్నాయి.

మహాత్ముడు దక్షిణాఫ్రికాలో చేసిన చేతలనుండి, నాగపూర్ కాంగ్రెస్, సహాయ నిరాకరణోద్యమం ప్రజలు గాంధీని పూజించడం మొదలగు విషయాల వరకూ ఈ నాటకంలో ప్రస్తావించబడినై. గాంధీ అరెస్ట్, తిలక్ నిర్యాణం, సహాయ నిరాకరణోద్యమం, దేశమాత గాంధీకి దర్శనమిచ్చి దుఃఖించటం మొదలగు సంఘటనలతో నిండి దేశభక్తిని ప్రబోధించిన నాటకం "గాంధీ విజయ ధ్వజం". "....బిడ్డలారా! భద్రంబగుగాక! మీరు కోరిన కోరికలన్ని యుదీరి ఫలంబగుగాక" అన్న దేశమాత దీవెనతోనాటకం ముగుస్తుంది. నాందీ ప్రస్తావనలున్నాయి.

శ్రీ శాస్త్రి గారు వ్రాసిన మరొక నాటకం "తిలక్ మహారాజ నాటకం" (1921).

ఇందులో తిలక్ నాయకుడు, అరవింద ఘోషుడు, సురేంద్రనాథ్ బెనర్జీ, గోర్కీ, షౌకతాలీ, మాక్సమరు, విలియం హంటర్ మొదలగువారు పాత్రలు; నాందీ ప్రస్తావలున్నాయి.

వేదాంతకవి వ్రాసిన "విశ్వస్వరాజ్యం" దేశ దుస్థితిని తెలియజేసే ధ్వని ప్రధాన నాటకం. కొన్ని పాత్రలు ప్రతీకలు (SYMBOLS) గా స్వీకరించబడినై.

భరతమాత, జనకుడు (భారతీయులను కాపాడే తండ్రి), విద్యానిధి, ధర్మరాజు, బలుడు శూరుడు, రత్నం,

భేతాళుడు, భైరవుడు, రాజ్యలక్ష్మి (భరతమాత కోడలు), దరిద్ర దేవత (లంకనుండి వచ్చిన తల్లి). ఈపాత్రే మోహినిగా వ్యవహరిస్తుంది. తన వలపు హోయల సైగల ద్వారా అన్నదమ్ముల్ని చిన్నాభిన్నంచేసి, అంతఃకలహాలు రేకెత్తించి, అందర్నీ నిర్బంధించి దేశాన్ని ఆక్రమిస్తుంది. ఆంగ్లేయులకు ప్రతీకలుగా మోహిని, భేతాళుడు, భైరవుడు చిత్రించబడ్డారు. భారతీయుల అనైకమత్యాన్ని అన్యాపదేశంగా ప్రస్తావించి దేశభక్తిని ప్రబోధించే నాటకం ఇది.

ఆర్.ఎ. చలం "డెబ్భై ఏళ్ల జీవితఫలం" అన్న నాటకం వ్రాశాడు. గాంధీగారి అహింసా సమరం ఇందలి వస్తువు. "నియంత పతనం" (1947) అన్న మహానాటకం గూడా చలం వ్రాశాడు. క్విట్ ఇండియా ఉద్యమ ప్రభావంతో వ్రాయబడ్డ నాటకమిది.

అబ్బరాజు రంగరావు గారి "స్వాతంత్ర్య సమరం" (1940) కూడా దేశ బానిస స్థితిగతులనే వివరిస్తూ, జాతిలో చైతన్యాన్ని ప్రబోధిస్తూ వ్రాయబడ్డ నాటకం. ఆంగ్లేయులతో కాంగ్రెసువారి రాజీ సంప్రదింపులు ఫలోన్ముఖం కాకపోవటం, స్వాతంత్ర్య దీక్షబూనటం ఇందు ప్రస్తావించబడ్డాయి.

"సర్దార్ భగత్సింగ్" నాటకాన్ని వల్లభనేని కాశీవిశ్వనాథం వ్రాశారు. స్వాతంత్ర్యోద్యమము, భగత్‌సింగ్ ఆ ఉద్యమానికి ఆహుతైపోవటం ఈ నాటకంలో ప్రస్తావించబడ్డాయి. ఈ విధంగానే ఆంధ్రరాష్ట్రం సాధింపబడేందుకై సాగు తున్న ఉద్యమ ప్రేరణతో కొన్ని నాటకాలు రచింపబడినై. 'ఆంధ్రజ్యోతి' అనే నాటకాన్ని గుళ్ళపల్లి నారాయణమూర్తి గారు వ్రాశారు. ఆంధ్ర రాష్ట్రం కోసం సాగుతున్న ఉద్యమ ఉత్సాహాన్ని, చైతన్యాన్ని ఉద్దీపింపజేసే ఆశయంతోనే ఈ నాటక రచన సాగింది. వేదాంతకవి వ్రాసిన 'తెలుగుతల్లి' నాటకం గూడా రాష్ట్రోవ తరణ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ వ్రాయబడిందే.

"తెలుగురాజ్యం కావాలన్నా, తెలుగుభాష తెలుగుగడ్డ పేరు నిలపాలన్నా.... ప్రతి తెలుగు సోదరుడు తెలుగుతల్లి నాటకాన్ని తప్పక చూడాలి" అని రచయిత వ్రాసుకొన్నారు.

భూస్వాముల, జాగిర్దారులకు వ్యతిరేకంగా సాగిన రైతు, కూలీ సంఘటిత ప్రజా ఉద్యమాన్ని సహజంగా వివరిస్తూ వ్రాయబడ్డ నాటకాలు నుంచి వాసిరెడ్డి గార్ల "మాభూమి", "ముందడుగు" ఈ నాటకాలు ఎంతో విశిష్టమైనవి. తెలుగు నాటక రంగంలో ఈ నాటకాలు మణిదీపాలు.

"నల్లగొండ జిల్లాలో జరిగిన ప్రజా నాటకాన్ని గూర్చి ఈ నాటకం వ్రాయబడింది..... ఈ మహోజ్వల పోరాటమే మమ్మల్ని ఈ నాటకం వ్రాయటానికి ప్రోత్సహించింది" అంటూ "మనవి"లో తెలియజేస్తారు రచయితలు. ఇటువంటి పోరాట, ఉద్యమ స్ఫూర్తిగల నాటకాలపై రష్యన్ నాటకరంగం ప్రభావం ఎంతో ఉంది. 1930 నాటికే రష్యన్ సాహిత్యం భారతదేశంలోకి ఇబ్బడి ముబ్బడిగా వచ్చిచేరింది. అన్ని ప్రాంతాల వారితోపాటు తెలుగు నాటక రచయితలూ ఆ సాహిత్యంపట్ల ఆకర్షితుల య్యారు. ఈ పరిణామం వల్లనే తెలుగు నాటకం జన జీవనంలో భాగమైంది. పీడితుల ఆత్మ ఘోషకు అక్షరరూపంగా నాటకం ఉజ్వలమైనపాత్ర నిర్వహించింది.

"Society is not made for the artist, but the artist is for the society. Art must promote the development of human Conscious and the improvement of the social order" అన్న ప్రసిద్ధ అలంకారికుడు "ప్లెకినోవ్" సందేశానికి సజీవ చైతన్య స్వరూపాలుగా నిల్చాయి. ఉద్యమస్ఫూర్తితో ప్రాదుర్భవించిన తెలుగు నాటకాలు, అభ్యుదయ యుగానికి హారతులు పట్టాయి ఈ నాటకాలు.

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# ఆరుద్ర జీవితం - సినీగేయ ప్రస్థానం

- డా॥ విస్తాలి శంకరరావు, అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ, మద్రాసు విశ్వవిద్యాలయం, చెన్నై, తమిళనాడు.

## పరిచయం :

తెలుగు సాహిత్యంలోను, సినీగేయ సాహిత్యంలోను విశేషమైన ప్రతిభ కనబరచి పలువురి చేత ప్రశంసింపబడిన విశిష్ట సినీగేయకవి ఆరుద్ర. ఆరుద్ర అసలు పేరు భాగవతుల సదాశివశంకరశాస్త్రి. వీరు బహుముఖ ప్రజ్ఞాశాలి. కవిగా, కథకునిగా, నాటక కర్తగా, నవలా రచయితగా, డిటెక్టివ్‌నవలారచయితగా, నిత్య పరిశోధ కుడుగా, విమర్శకుడిగా, సినిమా పాటల రచయితగా, సంగీత, సాహిత్య నాట్యశాస్త్రాలలో ప్రావిణ్యుడుగా, పండితామూర్తిగా, సాహితీస్రష్టగా, కవులలో ఋషిగా విమర్శకుల చేత ప్రశంసింపబడిన సాహితీమూర్తి ఆరుద్ర. అన్నింటికి మించి అభ్యుదయ భావాలు కలిగిన సుప్రసిద్ధ రచయిత. వీరు ఏ రంగంలో ప్రవేసించిన తన ప్రతిభతో రాణించేవారు. అందుకోసమే "కవిత కోసం నేను పుట్టాను - క్రాంతి కోసం కలం పట్టాను"అని ఎలుగెత్తి చాటిన గొప్ప సాహిత్య నిర్మాత ఆరుద్ర. వీరు దాదాపు సృజనాత్మక రంగాలలో తనదైన ప్రతిభ కనబరిచినట్లే సినీసాహిత్యంలో తనదైన ప్రత్యేక ముద్రను ప్రదర్శించారు. వారి సినీగేయ ప్రస్థానాన్ని పరిశీలించబోయే ముందుగా వారి జీవిత విశేషాలను సంక్షిప్తంగా చూద్దాం.

## ఆరుద్ర జీవిత విశేషాలు :

ఆధునిక తెలుగు, సినీసాహిత్య చరిత్రలలో అగ్ర గణ్యులుగా పేర్కోంటున్న ప్రముఖ కవులలో ఒకరు ఆరుద్ర. వీరు భాగవతుల నరసింహరావు, వెంకటజోగమ్మ దంపతులకు 1925 ఆగస్టు 31న విశాఖపట్నంలో జన్మించారు. వీరు పేరు భాగవతుల సదాశివ శంకరశాస్త్రి అయిన తాను ఆరుద్ర నక్షత్రంలో జన్మించినందువలన అదే పేరును తన కలం పేరుగా మలుచుకుని సాహితీ వ్యవసాయాన్ని కొనసాగించి ఎంతో ప్రసిద్ధి చెందారు. వీరి విద్యాభ్యాసం విశాఖపట్నం, విజయవాడ ప్రాంతాలలో జరిగింది. ఆరుద్ర గారు చిన్నప్పటి నుండి సామాజిక సృహా కలిగిన వ్యక్తిగా పెరిగారు. ఇక వీరు 1943-1947 మధ్యకాలంలో రాయల్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో క్లర్కుగా పనిచేశారు. ఆ కాలంలోనే సంగీతంపై దృష్టిని మళ్లించారు.

ఆ తర్వాత మద్రాసులో ఆనందవాణి పత్రికలో చేరారు. అంతేకాక ఢంకా అనే పత్రికకు ప్రూఫ్ రీడర్‌గా కూడా పనిచేశారు. అప్పటికే స్వతంత్ర పత్రికలో ఉప సంపాదకులుగా పనిచేస్తున్న ప్రముఖ రచయిత్రి రామ లక్ష్మిని 1955లో పూలదండలు మార్చుకుని రిజిస్టర్ వివాహం చేసుకుని ఆదర్శంగా నిలిచారు. వీరికి ముగ్గురు కుమార్తెలు కవిత, లలిత, త్రివేణి, వీరిలో లలిత తల్లి దండ్రుల సాహితీ వారసురాలుగా ముందుకు సాగారు.

## ఆరుద్ర రచనలు - పరిచయం :

తెలుగు సాహితీ లోకంలో అనేక రచనలు చేసి బహు గ్రంథకర్తలుగా గుర్తించబడిన వారిలో ప్రముఖులు ఆరుద్ర. వీరు త్వమేవాహమ్. సినీవాలి, ఇంటింటి పజ్యాలు, కూనలమ్మ పదాలు అనే స్వతంత్ర కావ్యాలు. వెన్నెలవేసవి, దక్షణవేదం, జైలుగీతాలు అనే అను వాదాలు. సమగ్ర ఆంధ్రసాహిత్యం అనే పరిశోధన గ్రంథం, వేమన వేదం పేరుతోను ఇంకా మొ॥ సాహితీ విమర్శలు చేశారు. తన విశేషమైన సాహితీ ప్రస్థానంలో ఇటు ఆంద్ర సాహితీ స్వరూపం, అటు సినీగేయ ప్రస్థానం రెండు విశిష్టమైన మజిలిలే. ఎందుకంటే వీరు రాసిన సినీగేయాలు సాధారణ ప్రజలను సైతం అలరించి వారి జీవితాలకు అన్వయించుకునేలా చేశాయంటే ఆ పాటల విశిష్టత ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పినవసరం లేదు. ఉదా॥ కొన్ని పాటలు ద్వారా ఆరుద్ర సినీగేయ ప్రస్థానాన్ని పరిశీలిద్దాం.

## ఆరుద్ర - సినీగేయ ప్రస్థానం :

అభ్యుదయవాదిగా, సామాజికవేత్తగా, మార్క్సిస్టు దృక్పథం కలిగిన వ్యక్తిగా విశేషమైన గుర్తింపు పొందిన ఆరుద్ర. సినీగేయ సాహిత్యంలో తనదైన శైలిలో ముందుకుసాగి అపూరూపమైన సినీ సాహిత్యాన్ని సృష్టించారు. ఆరుద్ర వ్యక్తిత్వాన్ని పరిశీలిస్తే మానవ సంబంధాలు, సంస్కృతి మొదలయిన అంశాల పట్ల స్పష్టమైన అభిప్రాయం కలిగినవారుగా పేర్కోనవచ్చు. కనుకనే వారి సినీ గేయ ప్రస్థానంలో కుటుంబ బంధాలు, సామాజికాంశాలు చిత్రించాల్సిన సందర్భాలలో వచ్చిన తనగల సామాజిక దృక్పథాన్ని ప్రతిబింబింపజేసి ప్రజలను ఎంతగానో చైతన్యపరచడానికి ప్రయత్నం చేసినట్లుగా కనిపిస్తుంది.

ఆరుద్ర ఇటు పత్రికారంగంలో పనిచేయడం, ఆటు సాహితీ రంగంలో మంచి ప్రతిభా ప్రావిణ్యాలు కలిగి ఉండడంతో తన జీవన ప్రయాణం, ప్రజానురంజకమైన సినీరంగం వైపు పయనించింది. అంటే 1948లో సినీ రంగంలో ప్రవేశించారు. 1950లో విడుదల అయిన "బీదలపాట్లు" అనే సినిమాతో వీరి సినీగేయ ప్రస్థానం మొదలయింది. వీరి మొదటి పాట

"వినరండీ కనరండీ విషాదమయమౌ పేదలబాధలు"

అనే ఈ పాటతో మొదలయిన వీరి సినీ ప్రయాణం సుమారు 150 పైగా తెలుగు చిత్రాలకు సంభాషణలు కూడా రాశారు. అలాగే దాదాపు 500 చిత్రాలకు పైగా పాటలు రాశారని ఆరుద్ర సినిమా పాటలు - సమగ్ర పరిశీలన అనే పరిశోధన గ్రంథంలో నల్లపరెడ్డి గోపినాథ్ గారు తెలిపారు. ఇక వీరు రాసిన పాటల మొత్తం 5 సంపుటాలుగా వివిధ పేర్లలతో వెలువడ్డాయి. అవి.

1. వలపుల కథకిది తొలి పలుకు (1930-1959)
2. తళాతళా మిలమిలా పగటి వెన్నెలా (1960-1964)
3. నవ్వుల నదిలో పువ్వులపడవ (1965-1970)
4. సెలయేటి గలగలా చిరుగాలి కిలకిలా (1971 - 1976)
5. కురిసే చిరు జల్లులో ( 1977 -1998)

ఇలా 1950 నుండి 1998 వరకు రాసిన పాటలు సంపుటాలుగా వెలువడ్డాయి.

ఇక ఆరుద్ర రాసిన కొన్ని గేయాల ఆధారంగా వారి సినీగేయ ప్రస్థానాన్ని చూద్దాం. ఆరుద్ర సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను తన పాటలో కళ్ళకు కట్టినట్లుగా వివరించారు. ప్రతి పాటలోను సమస్యల వివరణ, దానికి అనుగుణంగా చైతన్యంతో ముందుకు సాగవలసిన విధానాన్ని సూచిస్తారు. ఉదా॥ పేదల కష్టాలను ప్రస్తావిస్తూ 1953లో విడుదల అయిన "పరోపకారం" అనే సినిమాలోని ఈ పాటను గమనిస్తే వారి సామాజిక దృక్పథం ఎలాంటిదో తెలుస్తుంది.

**పల్లవి** : "నిరుపేదలలోకము ఇంతేనోయ్
వెనుకాడకు మోయి ముందుకు పోవోయి"

**చరణం** : ధనహీనులలోకం - ఎటుచూసినశోకము
తలరాత విధిచేత - అనుకొనే పనిలేదు కద....
అని అంటారు.

ఈ గేయంలో సమాజ స్వరూపాన్ని చిత్రించారు. ఇది నిరుపేదలలోకం మోసాలకు నిలయమైంది. అడుగడుగునా శోకం ఎదురౌతుంది. పేదలు నిరుత్సాహపడకుండా ముందుకు అడుగులు వేయలే తప్ప వెనుకడుకు వేయకూడదు. ఇది తలరాత అనుకోవలసిన పనిలేదు. దీనిని మనమే మార్చుకోవచ్చు. అంచెలచెలుగా ముందుకు సాగితే తప్పనిసరిగా మంచిరోజులు వస్తాయని ఆరుద్ర సూచిస్తాడు. శోఖాలు, కష్టాలు వచ్చాయని వెనకడుగు వేయవద్దని హెచ్చరిస్తాడు.

ఈ గేయంలో పేదల కష్టాలను వివరిస్తూ అంచెలంచెలుగా ముందుకు సాగితే అంతా సుఖమేనోయ్ అని పూర్తిచేస్తారు.

అలాగే గొప్పవాళ్ళుగా చలామణి అయ్యేవాళ్ళు పేదలను ఎలా మోసం చేస్తున్నారు అనే అంశాన్ని 1971 లో విడుదల అయిన 'పవిత్రబంధం' అనే సినిమాలోని ఈ గేయం ద్వారా వివరిస్తారు.

**పల్లవి** : గాంధి పుట్టిన దేశమా ఇది - నెహ్రు కోరిన సంఘమా ఇది
సామ్యవాదం రామరాజ్యం - సంభవించే కాలము

**చరణం :** వ్యాపారాలకు పర్మిట్-వ్యవహారాలకు లైసెన్స్
అర్హత లేని ఉద్యోగులు-లంచం యిస్తే ఓయస్
సిఫార్స్ లేనిదే శ్మశానమందున-దొరకదు రవ్వంత చోటు
పేరుకు ప్రజలది రాజ్యం-పెత్తందార్లకి భోజ్యం

- అని ఎలుగెత్తి చాటుతాడు.

ఈ గేయంలో సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించే ధోరణి మనకు స్పష్టంగా కనిపిస్తుంది. దీనిలో నేటి కాలంలోని ఆర్థిక, సామాజికాంశాలు పట్ల సమగ్రమైన అవగాహనను ప్రజలకు కల్పించి వాస్తవిక దృక్పథాన్ని అర్థం చేసుకునేట్లు తీర్చిదిద్దారు. ఎందుకంటే భారతదేశం సిరిసంపదలతో, పచ్చని పైరులతో కళకళాలాడే దేశం. ఎందరో నాయకులు ఈ దేశం స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం అహర్నిశలు శ్రమించారు. అటువంటి ఈ దేశంలో ఏ పని కావాలన్నా లంచమే ప్రధాన భూమికను పోషిస్తుంది. అంతేందుకు అధికారం అన్నదమ్ముల మధ్య కూడా చిచ్చుపెడుతుంది. చివరకు చనిపోయినా శ్మశానంలో కాస్తా చోటుకోసం కూడా సిఫార్సు అవసరమయ్యే పరిస్థితి ఏర్పడింది అని మన దేశ స్థితిగతులను విశ్లేషిస్తాడు.

ఇంకాఈ గేయంలో శ్రమదోపిడి, గుండాగిరి, లంచగొండితనం, అధికారం మొ॥ న వాటిని సూటిగా ప్రశ్నిస్తాడు. అలాగే 1980లో విడుదల అయిన మన ఊరి పాండవులు సినిమాలోని పాటలో ధనవంతులు మోసాలను వివరిస్తాడు.

"సిత్రాలు సేయరో శివుడో -
శివమెత్తి పాడరో నరుడో నరుడా"
నీవు సందేసి ఆడరో నరుడోనరుడా....

ఈ గేయంలో

ఏపకాయకన్న విసం - ఎర్రి పుచ్చకాయిరా
పాడు బుద్ధి దొరగారు - పాము కన్నా ఇసమురా
నమ్మించే దగాకోరు - నాభికన్న ఇసముకా...................

అని అంటారు.

ఈ గేయంలో దనవంతుల మోసాలను ఎండగడతాడు, సృష్టి అంతా శివమయం అయినప్పటికి పాపం మనుషులకు ఈ కష్టాలు తప్పడం లేదంటూ వాపోతాడు. " వేపకాయ కన్న విషం - ఎర్రి పుచ్చకాయిరా" అనే నానుడిని తీసుకుని చెడ్డబుద్ధిగలవాన్ని స్వభావాన్ని చిత్రిస్తాడు. కానిపనులు చేసేవారు ఈ భూమిని ఎలుతున్నారు. మరి మంచి బుద్ధి ఉన్న వాళ్ళు మట్టిలో కలుస్తున్నారు. మరి ఇలాంటోళ్ళలను చీమమైన కుట్టదేమి శివుడా అని సంభోధిస్తూ చమత్కరిస్తారు. ఇలాంటి గీతాలు ఆయా చిత్రాలకు ఆయువు పట్టువుగా నిలిచి విశేషమైన ప్రజాధారణను కలిగేలా చేశాయి.

ఇలా ఒక వైపు దొపిడిదారి విధానాన్ని ఎండగడుతూనే కష్టాలలో కూడా చైతన్యం కలిగి ఉండాలని శ్రామికులకు ఈ గీతం ద్వారా చక్కని సందేశాన్ని ఇచ్చారు. ఇక

"ఎవరేమన్న తోడు రాకున్న ఒంటరిగానే
పోరా బాబు .....పో.... నీ దారి నీదే
సాగిపోరా నీ గమ్యం చేరుకోరా" అంటారు
(దొంగలకు దొంగ - 1977)

ఈ గేయంలో అనాధలైన పసిపిల్లల జీవనాన్ని ఆవిష్కరించారు. మరి ఇటువంటి అనాథల జీవితాలు అలాగే ఉండాలా? అన్ని ప్రశ్నిస్తూ నీ కంటూ ఒక గమ్యం ఎంచుకొని దాన్ని చేరుకోవాలి. గుండె ధైర్యం చేసుకుని ధర్మం కోసం పోరా బాబు..పో.. అని భోదించడం విశేషం. అంటే ఒంటరిగానే జీవితాన్ని గెలవాల్సిందే. ఈ పోరాటంలో ఇతరులు నిన్ను చూచి నవ్వుతారు, రాళ్ళు రువ్వుతారు అయినా నీ ప్రయత్నాన్ని కొనసాగించాల్సిందే అని ఉద్భోదిస్తాడు.

సామాజిక అంశాల పట్ల ఎంతో నిశిత దృక్పథం ఉన్న ఆరుద్ర పిల్లల విషయంలోను అంతే అప్యాయంగా అనురాగంగా లాలిస్తారు. పిల్లల మనస్తత్వాన్ని తెలిపే పాట 'లేతమనసులు' చిత్రంలోనిది. దీనిలో

"పిల్లలు దేవుడు చల్లనివారే
కల్లకపట మెరుగని కరుణామయులే
తప్పులు మన్నించుటే దేవుని సుగుణం ఇది

గొప్పవాళ్ళ చెప్పినట్టే - చక్కని జ్ఞానం" అని

పిల్లలను దేవుడితో పోల్చి చెప్పడం విశేషంగా చెప్ప వచ్చు. వారికి కల్లాకపటాలు, మోసాలు తెలియవని స్పష్టం చేస్తారు. అలాగే ఆదరణ లేని చిన్నపిల్లల జీవితాలు ఇలా ఉంటాయో కూడా ఈ గీతంలో తెలిపారు.

కొడి ఒక కోనలో - పుంజు ఒక కొనలో

పిల్లలేమో తల్లడిల్లె - ప్రేమలేని కానలో అని ఆవేదన చెందుతాడు.

ఈ గేయంలో ఆరుద్ర తల్లిదండ్రులను కొడి, పుంజు లతో పోల్చుతాడు. అలాగే కొడిపిల్లలను, చిన్న పిల్లలతో పోల్చుతారు. ఈ సమాజంలో తల్లిదండ్రుల ఆదరణకు నొచుకొని పిల్లల స్థితి ఎలా ఉంటుందో ఈ గీతంలో అక్షరరూపం దాల్చరు. లేగదూడలు పాలు కోసం ఆవును వెతికినట్లు పిల్లలు తల్లిదండ్రుల ప్రేమకోసం పడిగాపులు పడతారు. ఇలాంటి దయనీయమైన దృశ్యాలు ఆరుద్ర సినిమా పాటలలో ఎన్నో దృశ్యమానమౌతాయి.

ఇలా చెప్పుకుంటూ పోతే ఆరుద్ర సినిమా పాటలు అన్ని ప్రజాక్షేత్రంలో విశేషమైన ఆదరణ పొందినవే ఉదా హరణకు కొన్ని

- అమ్మకడుపు చల్లగా అత్త కడుపు చల్లగా బతుకరా బతకరా పచ్చగా - **సాక్షి**
- నా జన్మభూమి ఎంత అందమైన దేశము నా ఇల్లు అందులోని కమ్మని ప్రదేశం - **సిపాయి చిన్నయ**
- నన్ను ఎవరు తాకిరి - కన్ను ఎవరో కలిపిరి చూపు లోనే ఆపలేని - మత్తు మందు జల్లిరి - **సత్యకాలపు సత్తెయ**
- ధనమేరా అన్నిటికి మూలం - ఆ ధనము విలువ తెలుసుకొనుట మానవ ధర్మం - **లక్ష్మీ నివాసం**
- వినునామాట - విన్నావంటే జీవితమంతా పువ్వులబాట - **మంచి మనుషులు**
- ఎవరికి తెలియదులే యింతుల సంగతి ఇంతుల సంగతీ పూ బంతుల సంగతి - **దొరికతే దొంగలు**
- అదిగో నవలోకం - వెలిసే మన కోసం - **వీరాభిమన్య**
- ఏమండోయ్ శ్రీవారు ఒక చిన్నమాట - **మంచి మనుషులు**
- ఊహలు గుసగుసలాడే - **బందిపోటు**
- జగమే మారినదీ మధురముగా ఈ వేళ - **దేశద్రోహులు**
- కొండగాలి తిరిగింది - గుండె ఊసులాడింది - **ఉయ్యాలజంపాల**
- మనసే అందాల బృందావనం - **మంచి కుటుంబం**
- పచ్చని చెట్టు ఒకటి - వెచ్చని చిలుకలు రెండు - **రాము**
- రాయినైన కాక పాతినె రామ పాదము సోకగా - **గోరంతదీపం**
- చుట్టూ చెంగావి చీర కట్టాలే చిలకమ్మ - **తూర్పు వేళ్లే రైలు**
- ఆకాశం దించాలా - నెలవంకను తుంచాలా - **భక్త** కన్నప్ప

ఇలా ఎన్నో గీతాలను రాశారు. అందులో నవరసాలకు ఆయువు పట్టువుగా ఉన్న అనేక గేయాలు చూడవచ్చు. సందర్భోచితంగా చక్కని శైలి భావుకత, అలంకారాలు, వర్ణనలు, ప్రాసలు, పదబంధాలు అనేక వైవిధ్యంతో కూడా సినీగేయాల రచనతో ఆరుద్ర సినీప్రస్థానం దిగ్వి జయంగా కొనసాగింది.

ఇలా ఆరుద్ర కేవలం సామాజిక స్పృహతో కూడిన సినీగేయాలే కాక, మానవ జీవితాన్ని అనేక కోణాలలో ఆవిష్కరించారు. ఇంతటి ప్రజ్ఞాపాటవాలు కలిగి ఆరుద్ర ప్రతిభకు గుర్తుగా అనేక అవార్డులు, గౌరవపురస్కారాలు వీరిని వరించాయి. ఇలా చివరకు ఎన్ని అనారోగ్య సమ స్యల ఎదురైనా తన రచన ప్రస్థానాన్ని కొనసాగించారు. ఆఖరికి కంటి చూపు మందగించడంతో చదవడానికి ఇబ్బందిగా ఉన్నా భూతద్దం సహాయంతో గ్రంథ పఠనం చేసేవారు. తాను రాయి లేని స్థితి వచ్చినప్పుడు కొందరు పరిశోధక విద్యార్థులను పిలిపించుకుని తాను చెబుతూ ఉంటే వారు రాసేవారు ఇలా నిరంతరం సాహితీయజ్ఞం

కొనసాగించిన అక్షరఋషి ఆరుద్ర. చివరిగా 1998 జూన్ 4వ తేదిన మద్రాసులో తన 73వ యేట తన జీవన యానాన్ని పూర్తిచేసుకుని కాశంలో ఆరుద్ర నక్షత్రంలో రూపంలో నేటికి ఆకాశంలో, మనకు దర్శనం ఇస్తూనే ఉన్నారు. ఆరుద్ర సాహితీ యజ్ఞంలో వారి తెలుగు సాహిత్యం పండితలోకానికి, పరిశోధనా లోకానికి చేరువు చేస్తే, వారి సినీగేయ ప్రస్థానం ఆబాలగోపాలాన్ని అలరించి వారిని చిరంజీవిగా నిలిపాయి.

❀ ❀ ❀

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# ఉద్భటారాధ్యచరిత్రలోని 'వాస్తవికత'

- వలిగొండ సునంద, పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

అష్టదిగ్గజకవులలో ఒకడుగా భావింపబడే తెనాలి రామలింగ/ కృష్ణకవి 'కుమారభారతి' బిరుదాంకితుడు. ఆ కవి రచించిన తొలి కృతి 'ఉద్భటారాధ్యచరిత్ర'. ఈ గ్రంథాన్ని పరిశీలించిన కొందరు విమర్శకులు ఆ గ్రంథంలోని 'ఆరాధ్యసంప్రదాయాలకు' ముగ్ధులయ్యారు. మరి కొందరు శ్రీనాథమహాకవి తరువాత కాశీక్షేత్ర వైభవాన్ని కళ్ళకు కట్టించినవాడు తెనాలి రామలింగకవి అని జేజేలు పలికారు. సాహిత్యచరిత్రకారులలో కొందరు 'తెనాలి' కవితారీతులలోని అనేకాంశాలను బేరీజు చేశారు. అయితే ఆరుద్రగారు తమ సమగ్రాంధ్ర సాహిత్య చరిత్రలో తెనాలి రామలింగకవి ఉద్భటారాధ్యచరిత్రలోని 'వాస్తవికత'ను మెచ్చుకొన్నారు. కాని ఆ వాస్తవికతను చదువరులకే వదలి పెట్టారు. ఈ వాస్తవికతలోని కొన్ని అంశాలను సోదాహరణంగా వివరించే ప్రయత్నమే ఈ వ్యాసరచన ముఖ్యోద్దేశ్యం.

ఉద్భటారాధ్యచరిత్రలోని వాస్తవికతను ఆచార సంప్రదాయ పాలనాచిత్రణలో వాస్తవికత, పరిసర ప్రభావ చిత్రణలో వాస్తవికత, సామాజికస్థితిగత ప్రభావ వాస్తవికత అని మూడురకాలుగా వింగడించవచ్చు.

**ఆచార సంప్రదాయ పాలనాచిత్రణలో వాస్తవికత:**

తప్పక ఆచరించాలని శాస్త్రాలు ఆజ్ఞాపించేవి, తరతరాలుగా పాటింపబడేవి, ఐహిక జీవనయానంలో విడదీయరాని అంశాలుగా నిలిచిపోయినవి ఆచారాలు, సంప్రదాయాలు. ఈ రెండింటి పాలనాచిత్రణను తెనాలి రామలింగకవి పలుచోట్ల రమ్యంగా తీర్చిదిద్దాడు.

నైమిశారణ్యంలో మునులు ద్వాదశ వార్షిక క్రతువును మొదలుపెట్టారు. ఆ సందర్భంలో సూతుడు వచ్చాడు. మునులు సూతునికి అతిథి మర్యాదలు చేశారు. ఆపై సూతుని కడచేరి 'శైవధర్మసదాచారసరణి' (1-62)ని తెలుసుకోవడానికి ఇష్టపడినట్లు వ్యక్తం చేశారు.

ఈ సందర్భంలో తెనాలి రామలింగకవి 'మౌనుల సంపాదిత పుణ్యఫలంగా' (1-60)సూతుడు వచ్చాడని వర్ణించాడు. మహాత్ముల దర్శనం దుర్లభం. కోరకుండగా మహాత్ములు రావడం అరుదు. అది 'పూర్వజన్మపుణ్యఫలం' అని హైందవుల విశ్వాసం. అంతేకాదు 'ఊరకరారు మహాత్ములు' అని నోరారా కీర్తించడం సంప్రదాయ లక్షణం. తమ దగ్గరికి వచ్చిన అతిథికి 'గౌరవమర్యాదలు' చేయడం ఒక ఆచారం. ఆలాగే మునులు సూతునికి మర్యాదలు చేశారు. అంతేకాదు పరస్పర కుశల ప్రశ్నానంతరం జ్ఞానతృష్ణతో సూతుని అడగాలనుకొన్న కాంక్షను వెనక్కి నెట్టి 'ఉచితభాషణముల' (1-62) కాలయాపనచేసి ఆపై 'శైవధర్మసదాచారసరణి' ప్రశ్నించడంలో ఆచార పాలన సువ్యక్తం.

మరో సన్నివేశం. ప్రమథేశ్వరుడు తమ కుల పురోహితుడయిన కౌండిన్యాశ్రమం వైపు కదిలాడు. రాజుగా ప్రమథేశ్వరుడు తన ఆధికత్యను ప్రకటించలేదు. చరమ సంధ్యవేళ జనపతి రథావరోహణం చేశాడు. సంధ్యార్ఘ్య కృత్యాలు కొలనులో తీర్చాడు. ఆశ్రమం చేరాడు. 'తన దురాకం దగువారిచే మౌనిలోక మౌళిరత్నానికి ఎరిగించాడట' (2-36) ముని వారిని ఆహ్వానించడం కాకుండా ఆతిథ్యం సమకూరుస్తూ దర్భపాటిత తలంబగు కర కమలంబున వినయైకసారంబగు తచ్ఛరీరంబు (2-38)ని మురుచు కుశలప్రశ్న చేశాడు. అంతేకాదు మరుసటిరోజు 'రాజునకంటె మున్ను మునిరాజ శిఖామణి మేలుకాంచి 'ధరరాజసుతావిభుని' కొలిచినాడు. తాను కులపురోహితుడయినా, వయసా పెద్దవాడయినా రాజురాజే. రాజును గౌరవించడం పౌరవిధి అని భావించినవాడు కౌండిన్యుడు. ఆపై ప్రమథేశ్వరుని కాంక్షఫలసిద్ధికి ఉపాయం

చెప్పాడు. ఈ సన్నివేశాలన్నీ రఘువంశంలో దిలీపుడు వశిష్ఠుని అర్చించిన వైనాన్ని గుర్తుకు తెస్తుంది.

మరొక సన్నివేశం. సకల భూమండలానికి రాజు అధిపతి అయినా ప్రజామోదం లేనిదే ఏ పని చేయరాదు. వారి సమ్మోదం ఆవశ్యకం. ఇందుకు ఉదాహరణ ముంజ భోజుని వృత్తాంతం.

ముంజభోజుడు 'శివదీక్ష' స్వీకరించాలనుకొన్నాడు. ఇతడు నిరంకుశుడు కాడు. ప్రజామోదం అవసరమనుకొన్నాడు. కారణం 'ఇది మతానికి' సంబంధించింది. ఆ హేతువుతో రాజు తాను కలలో దర్శించిన వృత్తాంతాన్ని 'ఆర్యులకుఁజేపన్' చెప్పినాడట. అంతేకాదు రాజ్యమంతా చాటింపు చేశాడట. మహారాజు నిర్ణయం తమకు సమ్మతం కావడంవల్ల ప్రజలు పట్టణాన్ని అలంకరించారు. రాజ్యంలోని దేవాలయాలన్నీ ధగద్ధగాయమానంగా ప్రకాశించేలా చేశారు. ఇది రాచరికమర్యాదకు సంబంధించింది.

మరొక సన్నివేశం - ముంజభోజరాజు ఉద్భటుని గురువుగా స్వీకరించాడు. బోధకుడు మహర్షి. సమున్నతుడు. ఔపదేశికుడు. శిష్యుడు రాజు. విధ్యుక్తధర్మ పాలనలో నిదురపోనివాడు. అప్రమత్తతలేనివాడు. అయినా గురువు

'నీవంటి శిష్యుకతమున
నావంటి గురుండు నిత్యనవ్యయశశ్శ్రీ
శ్రీవంటి యఘపయోనిధి
నావంటినకరణిఁగడుచు నరనాథమణీ! (3-232)
శిష్యుఁడు పాపము చేసిన
దూష్యస్థితి గురునిఁజెందుఁదోరపువీఁన్
శిష్యుడు పుణ్యము సేయ న
దూష్యస్థితి గురునిఁజెందుఁదోరపువీఁకన్(3-233)

కావున శిష్యుని పుణ్యపాపంబులు గురుని తలయవియ కాన యుత్తమశిష్యుండు గలుగుట గురుని భాగ్యంబ శిష్యుఁడనుత్తముండగుట గురుని దౌర్భాగ్యంబ యని వేదవిదులు చెప్పుదు రీవు సచ్ఛిష్యుండ వగుటం జేసి మా కదృష్టంబయ్యె' (3-234) అనడంలో సదాచార సంప్రదాయ విధులు మనోహరంగా తీర్చబడ్డాయి.

## పరిసర ప్రభావచిత్రణలో వాస్తవికత :

తెనాలి రామలింగకవి 'పరిసరప్రభావ చిత్రణ'ను అద్భుతావహంగా తీర్చాడు. మున్యాశ్రమం ఆధ్యాత్మిక విద్యాశోభితం. అంతేకాదు తపోవనం. ఆ కారణాన పరిసరమంతా ఆధ్యాత్మిక సువాసనారంజితం. జింకలు శర్వునికి అర్పించి కాని 'పులు' మేయవు. తుమ్మెదలు తుహినశేఖరుని కొలిచి కాని తేనె తాగవు. కోయిలలు అంథకధ్వంసికి అర్పించిగాని ఇగురాకులు కొరకవని వర్ణించాడు. ఆలాగే పరస్పర జాతి సహజవిరోధభావం గల జింకలు - పులులు; సింహాలు - ఏనుగులు; నెమళ్ళు - పాములు; పిల్లులు - ఎలుకలున్నాయనడం. ఈ వైపరీత్యానికి కారణం ఆధ్యాత్మికపరిసరమే.

తెనాలి రామలింగకవి పరిసర ప్రభావచిత్రణలో వసంతోత్సవ విజృంభణ మొకటి. 'ఋతూనాం కుసుమాకరః' వసంతం మోహప్రదీపకం. సమస్తప్రపంచాన్ని మోహపరవశుల్ని చేసేది. కైలాసంలో 'వసంతం' అడుగిడగానే పార్వతీపరమేశ్వరులు 'పూపొదలకు' చేరారట. పరమేశ్వరుడే పార్వతికి ప్రకృతి సహజమయిన 'శృంగారం' చేయించి భార్యాదాసుడయ్యాడు. ఈ సందర్భంలో తెనాలి రామలింగకవి

తరుణ శశాంకశేఖరమరాళమునకు
సారగంభీర కాసారమగుచు
కైలాసగిరినాథకలకంఠభర్తకుఁ
గొమరారు లేమావికొమ్మయగుచు
సురలోకవాహినీధరషట్పదమునకుఁ
బ్రాతరుద్బుద్ధ కంజాతమగుచు
రాజరాజప్రియరాజకీరమునకు
మానితపంజర స్థానమగుచు
నురగవల్లభహారమయూరమునకుఁ
జెన్నుమీఱిన భూధరశిఖరమగుచు
లలితసౌభాగ్యలక్షణలక్షితాంగి
యద్రినందన వొల్చె విహారవేళ (1-94)

అనే పద్యంలోని వర్ణన నిరుపమానం. శివుడు మరాళ మయితే పార్వతి కాసారమయింది. శివుడు కలకంఠ అయితే తాను కొమ్మ అయిందట. శివుడు తుమ్మెద అయితే తాను సరోజమయింది. శివుడు కీరమయితే తాను పంజరమయింది. శివుడు మయూరమయితే తాను విహారస్థలమయింది. ఇవన్నీ వసంతఋతువు ప్రభావమే. ఆలాగే అక్కడికి వచ్చిన కిన్నెరులు, గంధర్వులు ఋతు ప్రభావంతో తాము విహరిస్తున్న ప్రదేశం విబుధమనిత మని, మదనారి వాసమని విస్మరించారు. కాంచీకలాపంబు కటిమండలముమీఁద విహరించారు. ఈ ధైర్యం ఋతు ప్రభావంవల్లనే వచ్చిందనడం సబబు.

సామాజికస్థితిగత ప్రభావ చిత్రణ వాస్తవికత :

ఉద్భటారాధ్యచరిత్రలో నలుగురి రాజచరిత్ర లున్నాయి. మొదటిది రామలింగని ఆదరించిన కొండ వీటి వారు. ఇది కథావస్తువులో భాగం కాదు. రెండవవాడు ప్రమథేశ్వరుడు. మూడవవాడు ముంజభోజుడు. వీరి రువురు వల్లకీపుర సామ్రాజ్యాధినేతలు. వీరిరువురిది రామ రాజ్యం కావడంవల్ల సర్వసుభిక్షసంభరితం. భౌతికంగా, మానసికంగా వీరి రాజ్యంలోని వారందరూ సాత్త్వికులే. కానీ రత్నగర్భపురి, కన్యాకుబ్జ రాజ్యాల పరిస్థితి వేరు. మదాలసుని చరిత్ర ఈ రెండు నగరాలతో ముడిపడి ఉంది.

తెనాలి రామలింగకవి వల్లకీపుర రాజులను, రాజుల పరిపాలన గురించి వర్ణించాడు. కానీ రత్నగర్భపురి రాజు గురించి పెద్దగా వర్ణించలేదు. కాకపోతే అతని పాలనలో మంచి చెడు రెండు కలసి ఉన్నట్టు సుస్పష్ట మౌతుంది. అతడు గంభీరనిశ్చలతేజోనిధి. చంద్రవంశజుడు. అరి వీక్షాధూమకేతువు. ఎప్పుడూ యుద్ధాలలో పాల్గొనేవాడు. కనుక పాలనపై రాజుకున్న పట్టు అంతంతమాత్రమే. పట్టించుకోని ఈ విధానం రాజసేవకులకు కూడా అబ్బింది. ఈ ఉపేక్షాప్రవృత్తి ప్రత్యేకించి రాజ పురోహితుని మీద కూడా లేకపోలేదు. ధీనిధి నిస్సహాయతను తెనాలి రామలింగకవి -

"కానకకన్న సంతానంబు గావున
నొఁగాదనఁగ నోడు నంబ తనయు
వలదని వారింపఁ జలమెక్కు నను శంకఁ
దా నెఱుంగనియట్ల తండ్రియుండు" అని

వర్ణించాడు.

పేరుకు ధీనిధి అయిన కొడుకును పట్టించుకోని తండ్రి అయ్యాడు. పురోహితుని కొడుకు కావడంవల్ల దండ నాదులు, రాజు సేవకులు, ప్రజలుకూడా నిర్బంధపరప ఏమి కారణమని నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండి పోయారు. ఈ కారణం వల్లనే రాజ్యంలో జూదం, చౌర్యం, స్త్రీ వ్యసనం లాంటివి పెచ్చుపెరిగాయి. చుట్టూ ఉన్న మంటల మధ్య కర్పూరం కూడా వెలగక తప్పదు. ఈ ప్రభావమే పరు వము, కలిమి, దొరతనం అన్నీ ఉన్న మదాలసునిపై పడింది. తల్లితండ్రుల ఉపేక్ష రాజదండనం లేకపోవడం, సామాన్య ప్రజలుకూడా తప్పుతప్పని ఎలుగెత్తి చెప్పు కుంటూ తమలోనే బాధపడిపోవడం తప్ప ఏమీ చేయలేకపోవడం అనే అంశాన్ని -

తగవు గాదని చెప్పెఁదల్లి సద్బుద్ధులు
హేతుదృష్టాంతంబు లేర్పరించి
ధర్మశాస్త్రముల యంతర్మర్మములు దెల్పి
వలదని వారించెఁ బెలుచఁదండ్రి
కులమును వాసియుఁగలవాఁడ వేలన్న
యని చేరి బోధించి రనుఁగు సఖులు
సరివారు నవ్వఁద్రిమ్మరి వేటి కయ్యెదు
చాలింపు మనిరి సజ్జనులు పెద్ద
లిట్లు తగువారు సన్మార్గ మెద్దియైన
వివరముగఁ దేటపఱిచిన వినఁడతండు
హెచ్చి మూఁడవ పురుషార్థమే యిహంబుఁ
బరము నీఁజాలునదిగాఁగఁ బదిలపఱిచి (2-132)

అనే పద్యంలో తెలియజేశాడు. ఈ కారణంవల్ల మదా లసుడు సప్తవ్యసనలోలుడయ్యాడు. భ్రష్టాచారజీవనం గడిపాడు. వీటన్నిటికి సామాజికస్థితి కారణం.

ఉద్భటారాధ్యచరిత్రలోని మరొక పట్టణం కన్యాకుబ్జం.

ఈ పట్టణాధీశుల గురించి కవి చెప్పలేదు కాని దిక్కు దివాణంలేని పట్టణమని కవి ఊహకు వదిలేశాడు. ఈ కారణంవల్ల ప్రజలకు మనుజాధీశులంటే గౌరవం లేకపోగా మత్తకాశినులపట్ల మమతానురాగం కలవారయ్యారు. ఆ పట్టణంలో వేశ్యామాతలది పై చేయి అనవచ్చు. పిన్న వయసులోనే వేదవిద్యలు అవలంబించిన మదాలసుడు యుక్తవయస్సు వచ్చాక పూజాదికాలు మరచాడు. యజ్ఞ యోగాదులు విడిచాడు. వ్యసనాలకు అలవాటుపడ్డాడు. వావివరుసలు మరచి స్త్రీలోలుడయ్యాడు. ఒకరోజు గుడిలో సానికూతుర్ని చూచి ముగ్ధుడయ్యాడు. ఆమె పేరు కనకలత. అందగత్తె కావడంతో ఆమే సర్వస్వం అనుకున్నాడు. పరభావవేది అనే అతనితో స్నేహం చేసి, కనకలతతో పరిచయం పెంచుకున్నాడు. చివరకు ధనం అంతా దారబోసుకొని వేశ్యమాతచేత గెంటించబడతాడు. కనకలతపై వ్యామోహం పెంచుకొన్న మదాలసుడు దొంగతనం చేసయిన మరలా కనకలతను చేబట్టాలను కుంటాడు. ఆ నెపంతోనే వింధ్యాచల పరిసర ప్రాంతంలో సంచరిస్తూ ఒకచోట వడదెబ్బ తగిలి సొమ్మసిల్లి పడి పోతాడు. అదే సమయంలో ఆ దారినవెళ్ళే విద్యా పాలుడనే పండిత పురోహితుడు మదాలసుని చూచి, నీళ్ళుచల్లి సేదతీరమని ఒక చెట్టు క్రిందకు తీసుకెళ్లాడు. విద్యాపాలుని గురించి పూర్తిగా తెలుసుకొన్న మదాల సుడు - తాను పండితుడనని, విద్యావివాదంలో ఓడి పోయానని విద్యాపాలునితో నమ్మబలికాడు. సాటి కులజుని మాటల్లోని కౌటిల్యం అర్థం చేసుకోలేక విద్యా పాలుడు నమ్మాడు. అంతలోనే వారి నమ్మకాలను వమ్ము చేస్తూ తమ దగ్గరగల నగలను, ధనాన్ని అపహరించి ఉడాయించాడు. ఇవన్నీ ఆనాటి మంచి - చెడు, భయము - భక్తి, విశ్వాస - కృతజ్ఞతలు నామమాత్రం కావడమే కారణం.

మరొక సన్నివేశం - ప్రభువంటే పాలించేవాడని అర్థం. రాజంటే రంజించే వాడని భావం. ప్రజారంకుడైనపుడే రాజనామం సార్థకం. తన పాలనలో ఎవరికి ఎలాంటి బాధలెదురైనా వారి బాధలను తన బాధలుగా భావించి తీర్చేవాడే భూనాథుడవుతాడు. అలాంటి స్వభావం కల వాడు ముంజభోజుడు. ముంజభోజునికి సంబంధించిన ఒక చిన్న సన్నివేశం ఉద్భటారాధ్యచరిత్రలో ఉంది.

కైలాసంలో గంధర్వులు స్వేచ్ఛావిహారానికి సంసిద్ధులయ్యారు. నంది వారించినా పార్వతీపరమేశ్వరులు విహ రించే ప్రదేశానికి వెళ్ళారు. పరమశివుడు కోపించి వారిని "పిశాచులు కండి" అని శపించాడు. గంధర్వరాజైన చిత్రరథుడు ప్రార్థించగా శాప అవధికూడా చెప్పాడు.

గంధర్వులు పిశాచులయ్యారు. దుర్భరజీవితం గడి పారు. చివరకు ఉద్భటుని చితాభస్మధూమంతో చిత్ర రథుడు తప్ప అందరూ శాపవిముక్తులయ్యారు. ఆ చితా భస్మం కాలుతున్న వేళ చిత్రరథుడు స్మశానంలో లేడు. చివరకు తన చేతకు పశ్చాత్తాపం ప్రకటించాడు. తన దైన్యస్థితిని సువ్యక్తం చేసేలా గగ్గోలు పెట్టాడు. ఈ గగ్గోలు ముంజభోజుడు విన్నాడు. చిత్రరథుని ఆవేదనను అర్థం చేసుకొన్నాడు. ప్రజాప్రతినిధిగా పరమశివుని ప్రార్థించాడు. పరమేశ్వరుడు పిశాచరూపంలో ఒక్కడే మిగిలిపోయిన చిత్రరథుని కరుణించాడు. చిత్రరథుడు గంధర్వుడై రాజుకు నమస్కరించి వెళ్ళిపోయాడు. ప్రజాసంక్షేమం తన సామాజికధర్మంగా భావించడంవల్ల చిత్రరథుడు గంధ ర్వుడు కాగలిగినాడు.

**ముగింపు :**

కావ్యాలలో వాస్తవికత ప్రతిబింబించడానికి వీలుగా కవులు సన్నివేశాలు, పాత్రల సంభాషణాదులలో ఆయా భాషల సామెతలు, జాతీయాలు, పలుకుబడులు, సూక్తులు వాడుతుంటారు. ఇవి బంగారంమధ్య మణు లుగా ప్రకాశిస్తాయి. ఒక సరోవరంలోని పద్మాలుగా సుంద రంగా ఉంటాయి. ఇలాంటివి రామలింగకవి ఉద్భటా రాధ్యచరిత్రలో అసంఖ్యాకం.

**ఆధారగ్రంథాలు :**

1. ఉద్భటారాధ్యచరిత్ర - శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి పరిష్కరణ
2. ఉద్భటారాధ్యచరిత్ర - శ్రీ నిడదవోలు వెంకట్రావు పరిష్కరణ
3. తెనాలి రామలింగకవి శాస్త్రీయ పరిశీలన - ముత్తేవి రవీంద్రనాథ్
4. సమగ్రాంధ్ర సాహిత్యం 8వ సం. - ఆరుద్ర

❀ ❀ ❀

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# విశ్వనాథ నవలల్లో యోగ రహస్యాలు

- ఆతుకూరి వేంకటేశ్వర్లు (యోగి), ఆంధ్రోపన్యాసకులు, వి.టి.జె.యం. & ఐ.వి.టి.ఆర్. డిగ్రీ కళాశాల, మంగళగిరి, గుంటూరు.

నవలా రచనలో విశిష్టతను సాధించిన రచయిత విశ్వనాథ సత్యనారాయణ. సాహిత్య ప్రక్రియలన్నిటిలోను ఆయన రచనలు చేశారు. ఆధునిక ప్రక్రియ ఐన నవలలోను ఆయన ప్రాచీన శాస్త్రాలను, సంప్రదాయాలను చక్కగా పొందుపరిచారు. అందువలన ఆయన నవలలు ఇతిహాసాలుగాను, సమకాలీన చరిత్రకు నిదర్శనాలుగాను నిలుస్తున్నాయి.

## విశ్వనాథ నవలలు - విభాగాలు :

విషయాన్నిబట్టి చూస్తే విశ్వనాథ నవలలు మనకు నాలుగు విభాగాలుగా కనిపిస్తాయి. అవి :

1. విశిష్ట నవలలు
2. నేపాల రాజవంశ నవలలు
3. కాశ్మీర రాజవంశ నవలలు
4. పురాణ వైర గ్రంథమాల నవలలు

ఇందులోని రెండు, మూడు, నాలుగు పేర్లు విశ్వనాథ వారు పెట్టినవే. ఇక మొదటి విభాగానికి విశిష్ట నవలలు అని పేరు పెట్టాం. దానికి కారణం ఆయా నవలల్లో ఆయన ఏదో ఒక విషయాన్ని విశిష్టంగా పేర్కొనటం.

ఈ నవలలన్నిటిలోను ఆయన అభిరుచులు, విశ్వాసాలు, ఆశయాలు, ఆలోచనలు కనిపిస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన వ్యక్తిత్వం కనిపిస్తుంది. ఆయనే ఒకచోట "నా గ్రంథాలన్నీ చదివిన వాడికి నా జీవితమంతా తెలుస్తుంది... నేను అనేవాణ్ణి ఈ శరీరం కాదు కదా! ఆ 'నేను' అనే వాణ్ణి నా పుస్తకాల నిండా నింపాను" అన్నారు. (పుట. 94, విశ్వనాథ ఒక కల్పవృక్షం - పురాణం సుబ్రహ్మణ్యశర్మ).

విశ్వనాథ వారికి బాల్యం నుండే "యోగం" మీద ఆసక్తి ఉంది. ఆయన స్వయంగా యోగాభ్యాసి. ఆత్మ కథలో ఆయనే ఈ విషయాన్ని పేర్కొన్నారు. అందుచేత ఆయన నవలల్లోను యోగశాస్త్ర విషయాలు కనిపిస్తాయి.

## యోగశాస్త్రం - విభాగాలు :

ప్రాచీన కాలం నుండి భారతదేశంలో యోగ విధానం ఉందనటానికి నిదర్శనాలు ఎన్నో ఉన్నాయి. సింధు లోయ నాగరికతలోనే యోగ ముద్రలున్నట్లు చరిత్ర కారులు చెపుతున్నారు. ప్రధానంగా యోగశాస్త్రం నాలుగు విధాలుగా కనిపిస్తుంది. అవి:

1. కర్మ యోగం
2. భక్తి యోగం
3. జ్ఞాన యోగం
4. రాజ యోగం

ఈ నాలుగు యోగ మండపానికి స్తంభాల వంటివి. భగవద్గీతలోని పద్దెనిమిది అధ్యాయాలకు యోగమనే పేరు. వేదాంతులు భగవద్గీతను కర్మ, భక్తి, జ్ఞాన షట్కాలని మూడు విభాగాలుగా చెపుతారు. నాలుగు రకాల యోగాలలో నాలుగవది రాజ యోగం. ఇది విశిష్టమైనది.

కొందరు పండితులు యోగాన్ని హఠ యోగం, రాజ యోగం అని రెండు విభాగాలుగా చెపుతారు. హఠం అంటే పట్టు. పట్టుదలతో చేసే శారీరక ప్రక్రియలు ఇందులో ఉంటాయి. ఆసన, ప్రాణాయామాలు, ముద్రలు, షట్కర్మలు ఇందులోనివి. ఇక రాజ యోగం మనసుకు చెందినది. ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధులు ఈ కోవకు చెందినవి. ఆత్మజ్ఞానం దీనికి ముఖ్యం.

విశ్వనాథ నవలల్లో ఈ యోగాంశాలన్నీ కనిపిస్తాయి. కథలోని ఆయా సందర్భాలలో రచయిత కథలోకి ప్రవేశించి యోగ రహస్యాలను విస్తృతంగా విశ్లేషిస్తూ పోతారు. కొన్ని సందర్భాలల్లో పాత్రలను యోగ పురుషులుగా చూపుతారు. మొత్తం మీద విశ్వనాథ వారికి యోగమంటే ఇష్టం. ఆయనకు రచనే ఒక యోగం. "భ్రష్టయోగి" అనే ఖండికలో ఈ విషయం తేటతెల్లం. "భ్రష్టయోగిని కవిజన్మ బడసినాడ" అంటూ యోగం పట్ల ఆయనకున్న అభిరుచిని వ్యక్తం చేస్తారు.

విశ్వనాథ నవలల్లోని కొన్ని పాత్రలు ఎంతో ఉదాత్తంగా ఉంటాయి. సామాన్యులే ఐన, మహాత్ములుగా మహాయోగులుగా కనిపిస్తారు. విశ్వనాథకు యోగం మీద ఉన్న ఆసక్తి వారిని ఈ పాత్రలను సృష్టించేట్లుగా చేసింది. తెఱచిరాజులో సారథి, వేయిపడగలులో హరప్ప నాయుడు, చందవోలు రాణిలో రాణి పాత్రలు ఈ తరహా సృష్టికి నిదర్శనాలు.

**తెఱచిరాజు నవల - సారథి పాత్ర - యోగం :**

ఈ నవలలో సారథి ఒక నటుడు. ప్రౌఢుడు. అవివాహితుడు. కుల స్త్రీలను అతడు గౌరవిస్తాడు. మిత్రుల ఇండ్లలోని స్త్రీలను చెల్లెళ్ళలాగ, కూతుళ్ళలాగా ప్రేమతో పలకరిస్తాడు.

సారథి మిత్రుడు శిరీష్‌కుమార్. అతని కూతురు వాసంతి. ఆమె వయసు పదిహేను సంవత్సరాలు. తల్లి చనిపోయింది. వాసంతికి సంగీతంలో ప్రావీణ్యత ఉంది. సారథికి వాసంతి పై కామభావం కలుగుతుంది. ఆయన వెంటనే దాన్ని గ్రహించి, ఆ కోరికను జయించటానికి "కామ దహనం" అనే నాటకాన్ని ప్రదర్శిస్తాడు. ఆ నాటకంలో శివుడు మన్మథుని దహించినట్లు తనలోని వాంఛను జయించే ప్రయత్నం చేస్తాడు.

ఇది పూర్తిగా యోగి లక్షణం. "విహాయ కామాన్ యః సర్వాన్" అని భగవద్గీత చెప్పినట్లు యోగి అయినవాడు అన్ని కోరికలను వదిలిపెట్టి అహంకార, మమకారాలకు అతీతుడుగా ఉంటాడు. ఈ యోగి లక్షణమే సారథిలో కనిపిస్తుంది.

సారథి కొన్ని రోజులు ఆహారం తినకుండా ఉంటాడు. కొన్ని రోజులు పదిమంది తినేటంత తింటాడు. ఇది అవధూతల లక్షణం. అవధూతలు యోగులలో ఒక రకం.

సారథి శక్తి పాత విద్య తెలిసినవాడు. తనలోని శక్తులన్నిటిని తన శిష్యుడు కిరీటిలోకి స్పర్శ ద్వారా ప్రవేశపెడతాడు. ఈ నవలలో "స్పర్శ విశ్లేషణ"కు ప్రాధాన్యత నిచ్చారు విశ్వనాథ. "ఉత్తర రామచరితం" అనే నాటకంలో భవభూతి స్పర్శ విశ్లేషణ చేశారు. "తవ స్పర్శే స్పర్శే మమహి" అంటూ ఆయన ఉపయోగించిన స్పర్శపదం ఒక సిద్ధాంతంగా తెఱచి రాజు నవలలో రూపొందింది.

ఆధ్యాత్మిక ప్రపంచంలో యోగులు తమ స్పర్శ ద్వారా మహత్కార్యాలు జరిపినట్లు తెలుస్తుంది. యేసుక్రీస్తు మగ్దలేసు మరియ తన వస్త్రాన్ని తాకినప్పుడు చూడకుండానే గ్రహించాడు. ఆయన వస్త్ర స్పర్శతో ఆమెకున్న రక్తస్రావ వ్యాధి నయమౌతుంది.

ప్రపంచ ప్రసిద్ధ వేదాంతి స్వామి వివేకానంద నుదిటి పై ఆయన గురువు రామకృష్ణ పరమహంస పాద స్పర్శ చేశారు. దానితో ఆయనలో మహా తేజస్సు ప్రవహించింది. యోగులు తమలోని దివ్యశక్తుల్ని పరకాయంలోకి ప్రవేశపెట్టి ఆ ఉపాధి ద్వారా కార్యాన్ని నిర్వర్తిస్తారు. ఇదే విషయం తెఱచిరాజు నవలలో కనిపిస్తుంది. అదే సారథి తనశక్తిని కిరీటిలోకి స్పర్శ ద్వారా ప్రవేశపెట్టటం.

ఈ తెఱచిరాజు నవల స్పర్శ యోగ సిద్ధాంతానికి నిదర్శనంగా నిలుస్తుంది.

**వేయి పడగలు నవల - హరప్ప నాయుడు - యోగం :**

విశ్వనాథ వారి అపురూప సృష్టి వేయి పడగలు. సమకాలీన సమాజానికి ఇది దర్పణం. అంతరించిపోతున్న భారతీయ సంస్కృతిపట్ల అభిమానాన్ని, అవగాహనని పెంచే ప్రయత్నం ఈ నవల. ఇందులోని హరప్ప నాయుని పాత్ర యోగానికి పూర్ణ స్వరూపం. సనాతన సంస్కృతికి మూలాధారం వేదం. వేద విజ్ఞానానికి సామాజిక రూపం దేవాలయం. జమిందారీ వంశంలో పుట్టిన హరప్ప నాయుడు తన తండ్రి రంగారావు పాశ్చాత్య సంస్కృతీ వ్యామోహితుడై గ్రామంలో జరగాల్సిన ఆలయ ఉత్సవాలను అశ్రద్ధ చేస్తాడు. ధర్మారావు అనే పండితుని ద్వారా సంస్కృతి సంప్రదాయాల విశిష్టతను గ్రహించిన హరప్ప నాయుడు గ్రామంలోని వేణుగోపాలస్వామి ఉత్సవాలను పునరుద్ధరించి, సంస్కృతి సంప్రదాయాలకు వైభవాన్ని తెచ్చి, తన కార్యం నెరవేరగానే యోగ సమాధిలో జీవితాన్ని ముగిస్తాడు.

హరప్ప నాయునిలో కారణ జన్మని లక్షణాలు కనిపిస్తాయి. ఒక కారణం నిమిత్తం జన్మించి, ఆ కార్యం నెరవేరగానే జన్మను చాలించటం. ధర్మ సంరక్షణార్థం సజ్జనులు జన్మిస్తారు అనటానికి తార్కాణంగా విశ్వనాథ ఈ పాత్రను సృష్టించారు. ఉపవాసం ఉండి, పద్మాసనం వేసుకొని, ప్రాణ నిరోధం కావించి, సమాధి స్థితిలో కపాలం నుండి ప్రాణాన్ని వదలటం "కపాల మోక్షం" అనే యోగ ప్రక్రియ.

విశ్వనాథ హరప్ప నాయుడు పాత్ర ద్వార కార్యకారణ సిద్ధాంతాన్ని నిరూపించి యోగ సమాధిని పరిచయం చేశారు.

## చందవోలు రాణి నవల - రాణి - యోగం :

విశ్వనాథ వారి చందవోలు రాణి ఒక చారిత్రక నవల. అయినా అందులోను యోగాన్ని ప్రవేశపెట్టారు. రాణి భోగం వారి కుటుంబంలో పుడుతుంది. స్వర్ణాభరణాలు, సుఖ భోగాలను కోరుకునే ఇల్లు అది. ఐనా, ఆమెకు వాటి మీద మోహం లేదు. ఆమె పై కామభావం బలీయంగా ఉన్న అధికారం, ధనం ఉన్న పురుషులు ఉన్నారు. ఆమె మాత్రం వాటికి చలించలేదు. దేవాలయానికి వెళ్ళి స్వామి సేవలోనే ఆనందించేది. దేహం శాశ్వతం కాదని, దేహభావాన్ని విడనాడితేనే దైవ భావం స్థిరపడుతుందని రాణి తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తుంది.

చివరకు రాజును వివాహం చేసుకున్న రాణి, రాజు మరణించే సమయంలో యోగ సాధనలో ప్రవేశించి నిశ్చల సమాధిలోకి వెళుతుంది. కామాది వికారాలు మనిషిని పతనం చేస్తాయని, జీవితపరమార్థం పరంధాముని చేరుకోవటమేనని తెలిపే ఈ పాత్ర సృష్టి మహా వివేకానికి చిహ్నం. విశ్వనాథ తాత్త్విక దృష్టికిది నిదర్శనం.

## విశ్వనాథ నవలలు - యోగం - పరమార్థం :

సనాతన సంస్కృతి ప్రకారం "ధర్మార్థకామ మోక్షాలు" అనే చతుర్విధ ఫలపురుషార్థాలను ప్రతి మానవుడు సాధించాలి. మానవ జీవితం అనేది ఒక ప్రవాహం. ధర్మం ఒక తీరం. మోక్షం మరొక తీరం. మోక్షాన్ని చేరుకోవటమే జీవిత లక్ష్యం. మధ్యలోని అర్థకామాలను సాధించాలే తప్ప వాటిలో మునిగిపోకూడదు. అలా మునక వేయకుండా మనిషిని ధర్మబద్ధుణ్ణి చేసి, లక్ష్యమైన మోక్ష తీరానికి చేర్చేదే "యోగం".

ఈ పరమార్థాన్ని సాధించటానికే విశ్వనాథ వారు తమ నవలల్లో అపురూపమైన పాత్రలను సృష్టించి, సామాన్యులలో యోగులను చూపించి, ఆధునిక కాలానికి అవసరమైన సనాతన సంస్కృతిలోని ఆదర్శాన్ని మన ముందుంచారు. ఇది విశ్వనాథ వారి విశిష్ట కృషి.

## ఆధార గ్రంథాలు :

1. తెఱచి రాజు (నవల) - విశ్వనాథ సత్యనారాయణ
2. వేయుపడగలు (నవల) - విశ్వనాథ సత్యనారాయణ
3. చందవోలు రాణి (నవల) - విశ్వనాథ సత్యనారాయణ
4. ఆత్మకథ - విశ్వనాథ సత్యనారాయణ
5. భగవద్గీత - గీతా ప్రెస్
6. యోగ దర్శనం - శ్రీరామకృష్ణ మఠం
7. విశ్వనాథ సాహిత్య సమాలోచన - ఆచార్య యల్లాప్రగడ శ్రీమన్నారాయణ మూర్తి

# ప్రిన్సెస్ యశోధర నాటకం - పరిశీలన

- డా॥ బూసి వెంకటస్వామి, శాఖాధిపతి, తెలుగు విభాగం, పెదనందిపాడు ఆర్ట్స్ & సైన్స్ కాలేజి, పెదనందిపాడు, గుంటూరు జిల్లా.

తెలుగు సాహిత్యం అనంత సాగరం. సాగరాన్ని చేరేందుకు అనేక మార్గాలున్నట్లుగానే సాహిత్యానికి కూడా అనేక ప్రక్రియలు సాధనాలుగా ప్రజల్ని చేరువ చేస్తు న్నాయి. అందులో ప్రముఖమైన ప్రక్రియే నాటకం. అందుకే "విశ్వశ్రేయః కావ్యమ్", "కావ్యేషు నాటకం రమ్యమ్", "నాటకాంతహిం సాహిత్యమ్" అని మన పెద్దలు ఎప్పుడో నిర్ణయించి చెప్పారు. ఆ వాక్యాలు అక్షరసత్యం.

ప్రస్తుత నాటకమైన ప్రిన్సెస్ యశోధర నాటకకర్త శ్రీనివాసరావు గారు చరిత్రలో స్నాతకోత్తర పట్టభద్రులు. పూర్వం చరిత్ర అధ్యాపకులు. ప్రస్తుతం ప్రిన్సిపాల్‌గా కూడా చేస్తున్నారు. చరిత్రను శోధించడం అంటే అభి మానం. అంతకుమించి తెలుగు సాహిత్యం అంటే మమ కారం. వృత్తిరీత్యా చరిత్రోపన్యాసకులు అయినప్పటికీ ప్రవృత్తి మాత్రం రచనా వ్యాసంగమే. వారు తెలుగులోనే కాకుండా ఆంగ్ల భాషలో కూడా వివిధ ప్రక్రియల్లో పలు రకాలైన రచనలు చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి. ఈ 'యశో ధర నాటక రచన ద్వారా అటు చరిత్రను, ఇటు సాహి త్యాన్ని మన కళ్ళకు కట్టే ప్రయత్నం చేసి, అపూర్వ విజ యాన్ని సాధించి, మరోమారు తన ప్రతిభా పాటవాల్ని చాటుకున్నాడు మన నాటకకర్త శ్రీనివాసరాజు గారు.

ఇదివరకే గౌతమ బుద్ధుని ఇతివృత్తంతో అనేక జీవిత చరిత్రలు, కథలు, నవలలు, నాటకాలు వచ్చినవి. కాని సిద్ధార్థుని పత్ని అయిన 'యశోధర, జీవిత ఇతివృత్తంగా వచ్చిన రచనలు చాలా స్వల్పం. రచయిత ఈ కోణంలో ఇతివృత్తాన్ని స్వీకరించుటలోనే నూతన ఒరవడి సృష్టిం చారు.

పురాణ, ఇతిహాస పాత్రలైనటువంటి సీత, దమ యంతి, ఊర్మిళ, చంద్రమతి వంటి పాత్రల సరసన పేర్కొనదగ్గ పాత్రే యశోధర పాత్ర. పైన పేర్కొన్న పాత్రల వలె యశోధర కూడా మొదటి నుంచి చివరి వరకూ కూడా పతియే ప్రత్యక్ష దైవంగా తలంచి, పతి ఇష్టాఇష్టాలే తన ఇష్టాలుగా, పతి ఆలోచనలకు, అభిప్రాయాలకు ఏనాడు అడ్డుతగలకుండా ఆయన్ని అనుసరించి, చివరికి ఆయన అనుమతితోనే తనువు చాలించిన పతివ్రతా శిరోమణి యశోధర.

శ్రీనివాసరాజు గారు యశోధర పాత్రను కేంద్రంగా చేసుకొని నాటక రచన చేయడం, ఎక్కడా కూడా ఇతర పాత్రలకు అపఖ్యాతి కలుగకుండా రచించడం అనేది అద్భుత నాటక లక్షణాలకు అనుగుణంగా మొత్తం నాటకాన్ని రచించారు. నాంది, ప్రస్తావనలతో నాటక రచన ప్రారంభించి, చక్కటి సంభాషణా నైపుణ్యంతో పదకొండు రంగాలలో నాటకాన్ని నడిపిన తీరు అమోఘం.

యశోధర కోలీయ ప్రభువంశమ్మున పుట్టిన రాకుమారి. సద్గుణవతి అయిన యశోధర 16వ యేట ఏరికోరి మేన మామ కొడుకైన కపిలవస్తు రాజ్య యువరాజు సిద్ధార్థుడిని పెండ్లాడింది. 13 సంవత్సరాల సంసారం తర్వాత తన 29వ ఏట పుత్ర జననం కలిగింది. కానీ ఆ ఆనందం క్షణకాలం కూడా నిలువలేదు. కారణం భర్త సిద్ధార్థుడు వైరాగ్యంతో గృహాన్ని విడిచి, సన్యాసాన్ని పుచ్చుకోవడం. ఒకేసారి ఆనంద విషాదాలు కలిగినా ఆమె చలించకుండా భర్త నిర్ణయానికి ఏనాడూ అడ్డు చెప్పలేదు.

తన కుమార్తెకు కలిగిన అన్యాయాన్ని ప్రశ్నించి, తనతోపాటు వచ్చేయమని చెప్పిన తండ్రితో తన భర్త ఇల్లే తన ఇల్లని, తను ఇంక ఎక్కడికి రానని తెగేసి చెప్పి, పుత్రుని పెంపకంలో మెట్టినింటినే ఉండిపోయింది. భర్త సన్యాసం పుచ్చుకోవడంతో తాను కూడా రాణివాస విలా సాల్ని విడిచిపెట్టి, భోగభాగ్యాలను కాదని ఇంట్లోనే సాధ్విగా మారిన గొప్ప తపస్విని.

జ్ఞానోదయం పొందిన ఎనిమిది ఏడ్ల తర్వాత గౌత ముడు బుద్ధుడిగా బౌద్ధ ధర్మ ప్రచారం చేస్తూ కపిలవస్తు పురానికి రాగా, ఆమె ఎంతో భక్తితో నమస్కరించి పాదా

BHAVAVEENA
Vol. 16, Issue. 7(2), July - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


లకు నమస్కరించి, కుమారుడైన రాహులునికి వారసత్వం ఇమ్మని అడిగించగా, బుద్ధుడు కుమారుని కూడా తనతో పాటుగా తీసుకెళ్తాడని ఊహించలేదు. ఆ ఊహించని పరిణామాన్ని కూడా ఏమాత్రం చలించక స్తబ్దతగా నిలిచి, భర్త మాటకు, కుమారుని ప్రవర్తనకు అడ్డుబడలేదు.

మామ శుద్ధోదనుని మరణం తర్వాత అత్త గౌతమే ప్రజాపతితోపాటు బుద్ధుని ఆశ్రమానికి వెళ్లి, అభ్యర్థనతో బౌద్ధ సన్యాసం పొంది, భిక్షుణిగా కూడా మారింది. 39 ఏండ్ల వయస్సులో భౌద్ధ భిక్షునిగా మారిన యశోధర దాదాపు 40 ఏండ్లు తపస్సులో ఉంటూ బౌద్ధ భిక్షుణీ జీవితాన్ని నియమబద్ధంగా గడిపింది. చివరికి తన శరీరం తన ఆధీనంలో లేకపోవడం (వృద్ధాప్యం కారణంగా)తో తన 78వ ఏట ఒకనాడు బుద్ధునితో ఇక తాను నిర్యాణం పొందకోరుచున్నానని చెప్పి, అదేరోజు రాత్రి నిర్యాణం పొందింది.

బౌద్ధ భిక్షుణిగా మారినప్పుడు ఆమె సుఖదుఃఖాలకు అతీతంగా జీవితాన్ని నియమనిష్టలతో, బౌద్ధ సూత్రాలతో గడిపింది. ఏనాడు భర్తగానీ, కుమారుని సహచర్యం గాని పొందలేదు. 40 ఏళ్ల భిక్షుణిగా గడిపి ఇక శరీరం సహకారం కోల్పోవడంతో తన తనువు చాలించింది.

బుద్ధుడు పుట్టినరోజే యశోధర జన్మించిది. ఆయన కోసమే పుట్టినట్లుగా అదేరోజున పుట్టి జన్మించిన యశోధర 16వ యేట కోరి వివాహ చేసుకోవడం, వివాహమైన 13 సంవత్సరాలకు పుత్రుని జననం కలుగగా అదేరోజు భర్త సన్యాసం తీసుకోవడం, తర్వాత కుమారుడు కూడా తండ్రిని అనుసరించడంతో తన జీవితంలో ఇక సుఖాలకు స్థానం లేదని తాను కూడా భిక్షుణిగా మారి, భర్త అడుగు జాడల్లో నడిచింది. భర్త ఇష్టమే తన ఇష్టంగా, భర్త కోసమే చివరి శ్వాస వరకు జీవించిన మహా పతివ్రత యశోధర.

బుద్ధుని జీవితం అనగానే నగరంలో వృద్ధుని, శవాన్ని చూచుట... వంటి వాటి వల్ల గౌతముడు సన్యాసం తీసుకోవడం తర్వాత బౌద్ధ ధర్మ ప్రచారాలు వంటివే చాలా వరకు ఇతివృత్తాలుగా స్వీకరించి రచనలు చేయడం చూశాం. చాలా కొద్దిమంది మాత్రమే యశోధర కోణంలో బుద్ధుని పూర్వ జీవితం, వివాహం, వారిరువురి మధ్య గత అలౌకానుబంధం వంటివి చూపగలిగారు. ఆ కొద్ది మందిలో ముందు వరుసలో నిలబడదగ్గ రచయితే శ్రీనివాసరాజు. ఈ నాటకం చదివాక ప్రతి ఒక్కరూ ఒక అలౌకానుభూతికి లోనుకాక మానరు. ఇందుకు రచయిత పడిన శ్రమే కారణం. అనేక బౌద్ధ రచనల్ని సేకరించి, చదివి, ఒక క్రమంలో 11 రంగాలలో ఆధునిక చారిత్రక నాటకంగా, పఠన ప్రదర్శనయోగ్యంగా అక్కడక్కడా చక్కని గేయాలతో రచించిన తీరు అమోఘం. అద్భుతం. తెలుగు నాటకరంగంలో ఒక నూతన ఒరవడిని సృష్టించి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పదిలపర్చుకున్న నాటక కర్త శ్రీనివాసరాజు.

BHAVAVEENA
VOL. 16, ISSUE. 7(2), JULY - 2019.
ISSN NO. : 2456-4702 - RNI NO. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# ధార్మిక కేంద్రంగా కొలనుపాక ఐతిహ్యము, ప్రాశస్త్యము

**డా॥మరపతి మొంతయ్య,** అసిస్టెంట్ ప్రొఫెసర్ (తెలుగు)
డాక్టర్ బి.ఆర్.ఆర్. ప్రభుత్వ కళాశాల, జడ్చర్ల.

**ఉపోద్ఘాతం:** శ్రీమదఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన పరమేశ్వరుని సృష్టిలో పరమ పవిత్రమైన ధార్మిక ప్రదేశము భారతదేశము. ఈ భారత భూమి ఎందరెందరో మహనీయులకు, వీరులకు, తపోనిష్ఠాగరిష్ఠులకు, జన్మనిచ్చిన పుణ్యభూమి. ఈ పుణ్యభూమిలో దేవతలు మానవులుగా అవతరించారు. ధర్మసంస్థాపన చేశారు.

వీరశైవ ధర్మం విశ్వమానవ కళ్యాణమును అభిలషించే ఉత్కృష్టమైన ధర్మము. ఈ ధర్మమును స్థాపించిన పంచజగద్గురువులు భారతదేశంలోని పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రాలలోని శివలింగముల నుండి ప్రాదుర్భవించారు.

భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ మిక్కిలి ప్రసిద్ధిగాంచిన రాష్ట్రం. ఆంధ్రప్రదేశ్ సువిశాలమైనది. సుసంపన్నమైనది. సిరిసంపదలకు ఆలవాలమైనది. ఆంధ్రదేశానికి ఉజ్జ్వలమైన సంస్కృతీ చరిత్ర ఉన్నది.

ఎత్తైన పర్వత ప్రదేశములు, లోయలు, కొండకోనలు, సాంద్రారణ్యములు, ఖనిజములు, బృహత్తటాకములు, పంట కాలువలు, వరి మొదలగు పంటలు పండే సస్యశ్యామలమైన భూములు, కృష్ణా, గోదావరి, తుంగభద్ర, మంజీర, పినాకిని మొదలగు ప్రసిద్ధిగాంచిన నదులు ఉపనదులతో కలిసి, ప్రవహిస్తూ ఆంధ్రదేశాన్ని పునీతం చేస్తున్నాయి.

ప్రాచీన మానవ ఆవాసాలు, చరిత్ర పూర్వయుగం నాటి శాసనాలు, ప్రాచీనాంధ్ర నగరాలు, తీరమైదానాలు, శైవ, వీరశైవ మతాలకు సంబంధించిన మఠాలు, జైన, బౌద్ధ, వైష్ణవ మతాలకు సంబంధించిన జినాలయాలు, ఆరామవిహారములు, చైత్యములు, స్తూపములు, శిల్పకళాశోభితమైన వందల కొలది చరిత్రకెక్కిన దేవాలయములు, తెలుగువారిని ఒక జాతిగా, అసహాయశూరులుగా, భారతదేశ చరిత్రలో సమున్నత స్థానం పొందునట్లు చేశాయి.

**ఆధ్యాత్మిక ప్రదేశం:**

ఆంధ్రదేశం అక్షరక్రమంలో కాకుండా ఆధ్యాత్మిక సంపదలో కూడా మిక్కిలి ప్రసిదిధ గాంచినది. ఆంధ్రదేశంలో ఎందరెందరో కవిరేణ్యులు, దార్శనికులు, మహర్షులు, వీరవనితలు, ధీరపురుషులు జన్మించారు. అణిమాది అష్టసిద్ధులు సాధించిన సిద్ధపురుషులు, షట్కాలలింగ పూజానిష్ఠాగరిష్ఠులైన వీరశైవాచార సంపన్నులకిది ఆలవాలమైన ప్రదేశం. వీరశైవ ధర్మానికి మూలస్తంభాలైన పంచాచార్య పంచజగద్గురువులలో ముగ్గురు జగద్గురువులే కాకుండా, జగదాది జగద్గురులైన రేణుకాచార్యులు ప్రాదుర్భవించిన పుణ్యప్రదేశం ఆంధ్రదేశం.

**వజ్రదేశం:**

ఆంధ్రదేశమును వజ్ర దేశమని తెలిపే గ్రంథాలు బౌద్ధ జాతక కథలు. ధరణికోటకు ఉత్తరభాగంలో, పరిటాలవద్ద ప్రాచీనకాలంలో వజ్రాలు లభించేవి. "వజ్రాదిన్నె" అని ధాన్యకటక ప్రాంతాన్ని పిలుస్తారని చరిత్రకారులు పేర్కొన్నారు. కృష్ణా, గోదావరి నదుల మధ్య గల ప్రాంతాన్ని "వజ్రభూమి"గా పరిగణించుట వలన ఆంధ్రదేశానికి పూర్వం వజ్రదేశమనే పేరు ఉన్నదని స్పష్టమవుతుంది.

**నాగభూమి:**

ఆంధ్రదేశాన్ని బౌద్ధ గ్రంథాలలో "నాగభూమి"గా వర్ణించారు. గంగానది ముఖద్వారానికి, సింహళ ద్వీపానికి మధ్య గల ప్రదేశం నాగరాజులచే పరిపాలించబడినందు వలన "నాగభూమి"గా ఆంధ్రదేశం వర్ణింపబడింది.

**త్రిలింగదేశం**

ఆంధ్రదేశానికి అతి ప్రాచీనకాలం నుండి త్రిలింగదేశమనే పేరు వాడుకలో నున్నది. ఆంధ్రదేశం శ్రీశైలం, కాళేశ్వరం, ద్రాక్షారామాల్లోని శివలింగాల మధ్య గల ప్రదేశం కనుక "త్రిలింగదేశం" అని ప్రసిద్ధికెక్కింది.

ఇష్టలింగధారులైన వీరశైవులు త్రిలింగోపాసకులు. వీరశైవులు ఇష్ట, ప్రాణ, భావలింగములను ఆరాధిస్తారు. ప్రాచీన కాలం నుండి త్రిలింగోపాసన చేసే ఇష్టలింగధారులున్నారని సి.పి.బ్రౌన్ తెలిపారు. వీరశైవులకు గురువులైన జగదాది జగద్గురువులు ముగ్గురు ఆంధ్రదేశములోని మూడు లింగముల నుండి ఉద్భవించిన కారణం చేత "త్రిలింగదేశీయులు" అనే అర్థం వచ్చే విధంగా త్రిలింగులు అని పేర్కొనడం జరిగింది.

కొలనుపాక ఐతిహ్యమూ ప్రాశస్త్యము

వీరశైవ ధార్మిక కేంద్రంగా ప్రసిద్ధిగాంచిన "కొలనుపాక" ఆంధ్రప్రదేశ్‌లోని నల్లగొండ జిల్లాలో ఉన్నది. ఈ నల్లగొండ జిల్లా తెలంగాణ ప్రాంతములోనున్నది. వీరశైవ ధర్మంలో "గణ" అనే పదానికి విశిష్టమైన అర్థమున్నది. "ప్రమథ గణములు" అని "గణాచారి" అని తరచుగా వీరశైవ ధర్మములో వినిపించే పదాలు. వీరశైవంలో అష్టావరణాలు, పంచాచారములు, షట్‌స్థలాలు అత్యంత ప్రాధాన్యమైనవి. అట్టి వానిలో పంచాచారములనగా 1.సదాచారము 2.లింగాచారము 3.శివాచారము 4.గణాచారము 5.భృత్యాచారము అనగా "గణాచారము" పంచాచారాలలో ఒకటిగా భాసిస్తుంది. "తెలంగాణ" ప్రాంతంలో ఓరుగల్లును కేంద్రంగా చేసుకొని, పరిపాలన కొనసాగించిన కాకతీయులు, వీరశైవ ధర్మానుయాయులై, వీరశైవ ధర్మ ప్రచారం చేశారు.

యుగయుగాలుగా కొలనుపాక ప్రాశస్త్యము

యుగయుగాలనుండి "కొలనుపాక" ప్రాశస్త్యాన్ని చాటుకుంటున్నది. ప్రాశస్త్యానికి ప్రధాన కారణం పరమశివుడు స్వయంభువుగా సోమేశ్వర లింగ రూపంలో ఆవిర్భవించడమే. స్వయంభువైన "సోమేశ్వరుడు" చంద్రుని చేత ఆరాధింపబడినాడు. ఆ కారణం చేత సోమేశ్వరుడని ప్రఖ్యాతి వహించాడు.

పురాణాలలో సోమేశ్వర లింగ ప్రస్తావన ఉన్నది. చంద్రుడు బృహస్పతికి శిష్యుడు. బృహస్పతి భార్య "తార" అపురూప లావణ్యవతి. గురువు భార్య అని తెలిసి కూడ మోహంతో చంద్రుడు "తార" ను చేరదీశాడు. బృహస్పతి క్రోధితుడై "కళాహీనుడవు కమ్మ"ని శపించాడు.

శాపవిమోచనం కొరకు చంద్రుడు భూలోకంలోని అనేక లింగాలను పూజించాడు. సౌరాష్ట్రంలో సోమనాథ లింగాన్ని పూజించాడు. ఎన్నో లింగాలను ప్రతిష్ఠించాడు. కాని ఫలితం లభించలేదు.

కొలనుపాకలోని స్వయంభులింగమును పూజించగానే చంద్రుడు షోడశ కళాప్రపూర్ణుడయినాడు. కొలనుపాకలోని చంద్రునికి పరమశివుడు ప్రత్యక్షమై, శాపవిమోచనం కలిగించాడు. ఆ కారణం చేత "సోమేశ్వరలింగం" గా ప్రసిద్ధి గాంచింది.

యుగయుగాలుగా దేవతలు, యక్షులు, కిన్నరులు, కింపురుషులు, చక్రవర్తులు, రాజులు, ప్రజలు సోమేశ్వర లింగాన్ని పూజించి తరించారు. నేటికీ వివిధ ప్రాంతాలనుండి కొలనుపాకకు వెళ్ళి సోమేశ్వరుని దర్శించే భక్తజనుల సంఖ్య గణనీయంగా ఉన్నది.

త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు కొలనుపాకలోని సోమేశ్వరలింగానికి అభిషేకం చేశాడు. అగస్త్యాది మహర్షులు మహర్షులు సోమేశ్వర లింగాన్ని అత్యంత భక్తి ప్రపత్తులతో పూజించారు. దేవతలు, ఋషులు తదితరులు తదితరులు సోమేశ్వర లింగమును పూజించారని తెలుపుటకు కొలనుపాకలోని శాసనాలు, ఆయా దేవతలచే ప్రతిష్ఠింపబడిన శివలింగాలే ప్రత్యక్ష సాక్ష్యాలు. అయితే సోమేశ్వర లింగము స్వయంభూలింగమని పేర్కొనినందువలన చంద్రుడు ఈ లింగమును స్థాపించినాడనే విషయం కేవలం ఊహాత్మకమేనని చెప్పవచ్చు. చంద్రుని కంటే ముందే అక్కడ స్వయంభు రూపంలో శివలింగం ఉండి యుండవచ్చు. అటువంటి లింగమును చంద్రుడు పూజించి యుండవచ్చు.

చంద్రుడు పూజించి ఫలితము పొందినందువలన, ఆ లింగమునకు "సోమేశ్వర లింగము" అనే పేరు ప్రాప్తించి యుండవచ్చు. లేదా శాపవిమోచనానికై, కొల్లిపాకలో కఠోర తపస్సు నాచరించినందువలన, చంద్రుని భక్తికి మెచ్చి, ఈశ్వరుడు అక్కడ స్వయంభువుగా వెలసి యుండవచ్చు. అటువంటి స్వయంభూలింగాన్ని పూజించిన చంద్రుడు శాపవిముక్తుడై యుండవచ్చునని, చంద్రుడొనరించిన పూజతో ఈ స్వయంభూ లింగము "సోమేశ్వర లింగము" అనే పేరుతో ప్రసిద్ధి గాంచి యుండవచ్చునని, అటువంటి సోమేశ్వర లింగము ఆనాటి నుండి నేటి వరకు కోరిన భక్తాదుల కోరికల నీడేర్చు కల్పతరువై, దేదీప్యమానముగా వెలుగొందుచున్నది.

చంద్రుడు ప్రతిష్ఠించినాడని చెప్పుటకన్నా, చంద్రునితో పూజలందుకొనినందువలన కొలనుపాకలో విరాజిల్లుతున్న జగత్ ప్రభువుకు సోమేశ్వరుడనే పేరు వచ్చిందని చెప్పుట సమంజసంగా ఉంటుంది.

కొలనుపాక పూర్వపు నామధేయములు:

కొలనుపాక పరిసర ప్రాంతాలలో లభించిన అనేక తామ్ర, శిలాశాసనాలలో "కొల్లిపాక" అనే నామమే కనబడుతుంది. ఈ ప్రాంతంలో తెలుగులో గల శాసనాలే కాకుండా కన్నడ, తమిళ భాషలలో గల శాసనాలు లభ్యమయినాయి. ఈ శాసనాలలో "కుల్యపాక", "కొళ్ళిపాక", "కొళ్ళిపాక్కై" అనే పేర్లు కనబడుతున్నాయి. ఇవి కాకుండా "కుల్పాక, కుల్యాపాకె, కొలన్పాక" అనే నామధేయములు కూడా శాసనాలలో కనబడుతున్నాయి.

కుల్యపాక, కొలనుపాక అనే పేర్లు సరియైనవిగా పేర్కొనవచ్చు. ఈ ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన "కొలను" ఉన్నందువలన, ఈ క్షేత్రం తీర్థక్షేత్రమైనందువలన "కొలనుపాక" అని పేర్కొనుట సమంజసమే.

కొన్ని శాసనాలలో "కొల్లిపాకి" అని కూడా కలదు. ఇతిహాసపరంగా చూసినట్లయితే "కొలనుపాక"కు విశిష్టమైన స్థానమున్నది. పూర్వం అనేక చక్రవర్తులు, రాజులు, సామంతరాజులు, "కొలనుపాక"ను కేంద్రంగా చేసుకొని, రాజ్య పరిపాలన చేసినట్లు అక్కడ లభించిన శిలాశాసనములనుసరించి తెలుస్తుంది.

కళ్యాణ చాళుక్యుల కాలంలో ఈ ప్రాంతం కన్నడ రాజ్యంలో ఒక భాగంగా ఉండేదని శాసనాల ద్వారా తెలుస్తుంది. చాళుక్యులు "కొల్లిపాకి"ని కేంద్రంగా చేసుకొని, సమర్థవంతమైన పాలన కొనసాగించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తుంది. ఒకటవ సోమేశ్వర, రెండవ సోమేశ్వర, మూడవ సోమేశ్వర, ఆరవ విక్రమాదిత్య రాజుల కాలం నాటి అనేక కన్నడ శాసనాలు "కొలనుపాక" క్షేత్ర పరిసర ప్రాంతాలలో లభించాయి. ఈ రాజులందరు శ్రీసోమేశ్వరుని సేవించి, తరించిన వారే.

శ్రీజగద్గురు రేణుకాచార్యుల అవతారము:

శ్లో॥ శ్రీమచ్ఛివాచార విచారదీక్షం
సశిష్య సత్ర్పీణన పూర్ణపక్షం ।
దుర్వార కామాది విదార దక్షం
భజామ్యహం రేణుక కల్పవృక్షం ॥

శ్రీకర భాష్యమ్

శివాగమాలననుసరించి, శ్రీరేణుకాచార్యులవారి అవతారము పరమశివుని సద్యోజాత ముఖం నుండి జరిగినట్లు తెలుస్తుంది. అదేవిధంగా ప్రతియుగము ప్రారంభంలో శ్రీమదాచార్య జగద్గురు రేణుకులు భూలోకంలో అవతరించి, వీరశైవ ధర్మమును స్థాపించినట్లు ఐతిహ్యం వలన తెలుస్తుంది.

ఆంధ్రదేశంలో ప్రసిద్ధిగాంచిన నల్లగొండ జిల్లాలోని "కొలనుపాక"లో గల సోమేశ్వరలింగంనుండి జగదాది జగద్గురువైన శ్రీరేణుకాచార్యులవారు ఉద్భవించారు.

శ్రీరేణుకాచార్యులు కృతయుగంలో ఏకాక్షర శివాచార్యులుగాను, త్రేతాయుగంలో ఏకవక్త్ర శివాచార్యులుగాను, ద్వాపరయుగంలో రేవణ సిద్ధులుగాను, కలియుగంలో రేణుకాచార్యులుగాను కొలనుపాకలోని సోమేశ్వరలింగంనుండి ప్రాదుర్భవించి, వీరశైవ ధర్మ ప్రచారం చేసిన శివాగమంలో స్పష్టంగా లిఖించబడింది.

"శ్రీమద్రేణుక గీత" గా చెప్పబడిన సిద్ధాంత శిఖామణిలో శ్రీజగద్గురు రేణుకాచార్యుల అవతారమును గురించి, అవతారము వెనుకగల ఉద్దేశ్యము గురించి వివరింపబడింది.

శ్లో॥ మదద్వైత పరం శాస్త్రం వేదవేదాంత సమ్మతం
స్థాపయిష్యసి భూలోకే సర్వేషాం హితకారకం
అథత్రిలింగ విషయే కుల్యపాకాభిదే స్థలే
సోమేశ్వర మహాలింగాత్ ప్రాదురాసీత్ సరేణుక:

"త్రిలింగ విషయమే కుల్యపాకాభిదే స్థలే" అని స్పష్టంగా సిద్ధాంత శిఖామణిలో పేర్కొన్నందువలన, తెలుగుదేశంలోని "కుల్యపాక"లో శ్రీ రేణుకులు సోమేశ్వరలింగం నుండి ఉద్భవించినారనడంలో ఎలాంటి సందేహం లేదు.

శ్రీరేణుకాచార్యులు అవతరించిన విధమును తెలిపే తెలుగు సాహిత్యంలోని కొన్ని పద్యములు.

ఉ॥ ఎంతవిచిత్ర తేజమిదియెన్నడు నెవ్వరెరుంగరబ్జినీ
కాంతసహస్ర బింబరుకల్పమఖండమనల్పమిట్లు లిం
గాంతర సీమవెల్వడి శివాలయమంతయునిండె గారణం
బింత యెరుంగమంచు జనులెల్ల వచించునుండి రిత్తరిన్

సీ॥ పృథుభుజోపరిభాగ దృతహరిద్రుబికంథ
వితత ఫాలస్థలవీక్షణంబు
మహిత లింగాంకిత మస్తకంబురుజటా
నికర కల్పిత మహామకుట వరము
నవరత్నఖండ మండల కుండల యుగంబు
రుద్రాక్షమాలికా రుచిరవక్ష
మమల భస్మత్రిపుండ్రాంక శరీరము

తే.గీ॥ హాసవదనంబు కరుణా దృగంచలము
భూరితేజంబు గల దివ్య పురుషుడొకడు
కలశజలధినల సుధాకరుడు వోలె
నమ్మహాలింగ మందపుడవతరించె

ఉ॥ మించిన మేడ్క దేవతలు మేదుర రీతిప్రసూన వృష్టిగ
ల్పించిరి దేవ దుందుభులు పెల్లుగ మ్రోగెను నర్తనంబుగా
వించిరి నిర్జరాంగనలు వీచెనుగంధ సమీరముల్
శించె మఖాగ్నులున్‌దెసలు జెందె
ప్రమోదములోకమయ్యెడన్

విచిత్రమైన తేజస్సుతో, ఎవ్వరు ఎన్నడు కనివిని ఎఱుగనిదని రేణుకాచార్యులు ఉద్భవించిన సమయమని పై పద్యములలోని వర్ణనలు తెలియజేస్తున్నాయి.

అతిప్రాచీనకాలంలోనే "వీరశైవ ధర్మం"అన్ని వర్ణాల వారిని సమానంగా గౌరవించింది. అష్టాదశ వర్ణముల వారికి గురుత్వం వహించడానికి గాను అష్టాదశ మఠములను "కొలనుపాక" లో శ్రీరేణుకాచార్యులవారు నెలకొల్పినారు.

శ్రీరేణుకాచార్యులవారు సూత్రభాష్యమును రచించినారు. దీనికి "రేణుక భాష్యమని" పేరు కలదు. రేణుకాచార్యులు రచించిన "సిద్ధాంత శిఖామణి" వీరశైవ లోకమున బహుళ ప్రసిద్ధమే. శ్రీకృష్ణుడు అర్జునునకు గీతోపదేశం చేసిన విధంగానే రేణుకుడ అగస్త్యునకు ఉపదేశించిన శివసిద్ధాంత శాస్త్రమును శియోగి శివాచార్యుడనే జంగమ పుంగవుడు సంగ్రహించి దానికి "సిద్ధాంత శిఖామణి" అని నామకరణం చేశారు.

శ్రీ రేణుకులవారు అగస్త్యునకు ఉపదేశించారనడంలో నిజం లేదనే వారు కూడా ఉన్నారు. రేణుకాచార్యులెక్కడ? అగస్త్యుడెక్కడ? వీరిరువురి కాలం సరిపోతుందా? అనే ప్రశ్నలుదయిస్తాయి. పూర్వం అణిమాది అష్టసిద్ధిశక్తులను, యోగవిద్యా రహస్యాలను సాధించిన వారెందరో ఉన్నారు. వారి సరసనే రేణుకులను, అగస్త్యునకు "వీరశైవ సిద్ధాంతము"ను వివరాంచారనడంలో ఎలాంటి సందేహముద్భవించదు.

"సిద్ధాంత శిఖామణి, రేణుక విజయము, వేదాంత సార వీరశైవ చింతామణి" మొదలగు అనేక గ్రంథాలలో శ్రీరేణుకులవారు అగస్త్య మహర్షికి వీరశైవ సిద్ధాంతమునుపదేశించినట్లు స్పష్టంగా ఉన్నది.

శ్రీరేణుకాచిర్యులు అగస్త్య మహర్షికి వీరశైవ సిద్ధాంతాన్ని బోధించిన దృష్టాంతం వలన సాహిత్యపరంగా కొలనుపాక అతి ప్రాచీనకాలంలో ప్రఖ్యాతి గాంచినదనిస్పష్టమవుతుంది.

శ్రీరేణుకుల ఉపదేశమును పొందిన అగస్త్యుడు "శైవవృత్తి"ని రచించాడు. ఇందులో బ్రహ్మ సూత్రములు వివరింపబడ్డాయి. ఈ శైవవృత్తిని అనుసరించి శ్రీపతి పండితారాధ్యుడు సుప్రసిద్ధమైన శ్రీకర భాష్యమును రచించాడు.

శ్లో॥అగస్త్యముని చంద్రేణ కృతాం వైయాసికాం శుభాం
సూత్రవృత్తిం సమాలోక్యం కృతం భాష్యం శివంకరమ్

**శ్రీకర భాష్యమ్**

అగస్త్య రేణుకుల సంబంధాన్ని తెలిపే మరొక ప్రమాణం కూడా ఉన్నది. శివదీక్షా సంస్కార సమయంలో పంచకలశ స్థాపన తప్పకుండా చేయవలసి ఉంటుంది. పంచకలశ పూజా సమయంలో ఆయా ఆచార్యులకు సంబంధించిన ఋత్విక్కులను పూజించవలసి ఉంటుంది. ఈ పరంపరలో "రేవణ, రుద్ర, నీలముని, ఘంటాసిద్ధ, సారంగ, వృద్ధాగస్త్య" అనే వంశస్థులు రేణుకాచార్య పరంపరకు చెందినవారు. ఈ విషయం సుప్రసిద్ధమైన శివతత్త్వ రత్నాకరమనే గ్రంథంలో ఉన్నది. వీరశైవాచార కౌస్తుభమనే గ్రంథము కూడా ఈ విషయాన్ని సమర్థించింది.

కొలనుపాకలో వెలసిన సోమేశ్వర లింగ సంభవులైన శ్రీరేణుకులు అగస్త్యునకు శైవసిద్ధాంతము నుపదేశించినట్లు తెలుగు సాహిత్యంలోని కొన్ని పద్యాలు.

తే.గీ॥పొందవలె ముందు సద్గురు పూర్ణకరుణ
సాధనచతుష్టయమును విజ్ఞాన నిరతి
నతడె పోధన్యతముడు గృతార్థుడవని
వాని జన్మంబు సఫలంబు మౌనివర్య

కం॥పరమేశ్వర సమ్మతమై
పరగున్ సౌఖ్యంబు ధరణి బహుశాస్త్రోక్త
స్ఫురదురు యోగోత్తమమై
పరమంబై నిత్య సౌఖ్య పదవీ ప్రదమై

తే.గీ॥తనరు నయ్యది పాంచరాత్ర త్రిరాత్ర
సంజ్ఞ బశుపతిమతహిత సంప్రదాయ
సహితమై యందు ముఖ్యమైన శైవతంత్ర
మమరు శ్రుతిదైవత ప్రమాణముగ జగతి

సీ॥శియోగివర్యుల జేరి నానెరిగించు
నుపదేశ వాక్యంబులోలి వినుచు
త్రికరణశుద్ధిగ శ్రీగిరీశునియందు
భక్తిగలిగినవాడు భక్తవరుడు
శ్రవణ సంకీర్తన స్మరణాంఘ్రి సేవ
నార్చన వందనంబులు దాస్యంబు సఖ్య
మాత్మనివేదనంబను నివి తొమ్మిది
దైవత భక్తి ప్రధాన విధులు
పాపకర్ముల కది దుర్లభంబు పుణ్య
కర్ములకు సులభమంది గలుగునాత
డధముడైన నుత్తముడైన నవనిబరమ
భక్తుడని పల్కుదురు బుధప్రవరులనఘ

వారణాసిలోని రాజేశ్వరీ ముద్రాక్షరశాలలో ప్రచురించిన గ్రంథంలో "తేనాతప్తతనూరజ్ఞ" మొదలైన "దీక్షయాసహిత: సాక్షాతాప్నుయాల్లింగ ముత్తమ" మిత్యంతే నాగస్త్యం ప్రతిరేణుకేన పవిత్రశ్రుతి లింగధారణ పరమా వ్యాఖ్యా నాత్తథాచాయమర్థ:" అనే వాక్యముల ప్రమాణం వలన రేణుకాగస్త్యుల సంబంధం స్వమతీయులలోనే కాకుండా పరమతీయులలో కూడా విశ్రుతమని చెప్పవచ్చు.

**ముగింపు:** ఆర్యధర్మోద్ధారకుడు, అద్వైతమతస్థాపకుడైన శ్రీశంకరాచార్యుల గురించి తెలియని వారెవ్వరుండరు. శ్రీశంకరాచార్యులవారి తత్వం కేవలాద్వైతం. అనగా కేవలం జ్ఞానం చేతనే ముక్తి అని, జ్ఞానకర్మలు పరస్పర విరుద్ధములని వ్రాసిన తరువాత ఆత్మ ప్రత్యక్ష విషయంలో శంకరునకు బాధ తప్పలేదు.

**ఆధార గ్రంథాలు**

1.ఆంధ్రుల చరిత్ర సంస్కృతి ఖండవల్లి లక్ష్మీరంజనం, బాలేందుశేఖరం.
2.ఆంధ్రుల సాంఘిక చరిత్ర సురవరం ప్రతాపరెడ్డి.
3.కొలనుపాక చరిత్ర శాసనాలు విరువంటి గోపాలకృష్ణ.
4.కొలనుపాక పురావస్తు ప్రదర్శనశాల ఎన్.రమాకాంత

★ ★ ★

# భావ వీణ BHAVA VEENA

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

Journal of Telugu Literary, Culture & Language Study

July (2) 2019

తెలుగు సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక






Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet, GUNTUR - 522 002.
Andhra Pradesh. Cell : 7386529274, 7989781963. E-mail : parisodhanatelugu@gmail.com.